19-12Pg1exHMNWJQEO/P:Layout 1 1/1/02 7:36 AM Page 1

ఆదివారం
గత వారంలోన్ని పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
19-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 319, పేజీలు : 16 వెల : 6.50

**జ్ఞానవాపి కేసులో కోర్టుకు ఎఎస్ఐ నివేదిక** 5లో

**క్రిస్మస్ వేడుకల్లో కాల్పులు: 16 మంది మృతి**

# ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ

● వైద్య సేవల కోసం 55 నెలల్లో రూ. 32,279 కోట్ల వ్యయం ● 4.52 కోట్ల మందికి ఆరోగ్యశ్రీ సేవలు ● 'కంటి వెలుగు'లో 5 లక్షల మందికి కళ్లజోళ్లు ● గుంటూరు, కర్నూలు, విశాఖ, కడప, కాకినాడ, అనంతపురంలో ఆరు కేన్సర్ కేర్ సెంటర్లు ● జనవరి 1 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం: సిఎం జగన్



సోమవారం లబ్దిదారులకు నూతన ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యరంగంలో తమ ప్రభుత్వ దేశంలోనే ఎక్కడా లేని రీతిలో పలు విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి తెలిపారు.గత 55నెలల తమ పాలనలో వైద్య వ్యవస్థలో సంస్కరణలపై మొత్తం రూ.32,279 కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు. ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరాపరిధిలో తమప్రభుత్వం ఏటా రూ.4,100 కోట్లు వ్యయం చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ కింద పలు అంశాల్లో ప్రయోజనం కలిగించే నూతన స్మార్ట్‌కార్డులు రూపొందించామన్నారు. కంటి వెలుగు పరిధిలో 5లక్షల మందికి కళ్ళజోళ్ళు అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. సంక్రాంతినాటికి ఈ జోళ్ల అందించే కార్యక్రమం పూర్తి చేసే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు.హృద్రోగ బాధితుల కోసం విశాఖ, గుంటూరు, కర్నూలులో మూడు వైద్యహబ్‌లు ఏర్పాటు చేసామన్నారు. గుంటూరు, కర్నూలు, విశాఖ, కడప, కాకినాడ, అనంతపురంలో ఆరు కేన్సర్ కేర్‌సెంటర్లు ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత చికిత్సల వ్యయపరిమితిని ప్రభుత్వం రూ.25లక్షలకు పెంచింది.మరింత మెరుగైన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీతో పాటు లబ్దిదారులకు దిక్సూచి మాదిరిగా పని చేసే ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతి ఒక్కరి సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించే కార్యక్రమాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది. దీనివలన ఆరోగ్యశ్రీ పరిధిలో ఉచిత వైద్యసేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలి అనే సందేహాలకు సమాధానం లభిస్తోంది.

ఈ యాప్ గురించి ప్రతి ఇంట్లో వివరించే కార్యక్రమంతో పాటు నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీకి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.సోమవారం తాడేపల్లిలోని తన మజిలీ కార్యాలయం నుంచి సిఎం జగన్ ఈ కార్యక్రమాలన్నింటిని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ≫4



ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రాన్ని సోమవారం వారణాసిలో ప్రారంభించిన ప్రధాని మోదీ. చిత్రంలో యుపి సిఎం ఆదిత్యనాథ్ తదితరులు 5లో

## ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం

# పార్టీ ఎమ్మెల్యేలతో సిఎం వరుస భేటీలు

**రానున్న ఎన్నికల నేపథ్యంలో వారితో విడివిడిగా చర్చలు**

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఏడాది జరుగునున్న సార్వత్రిక ఎన్నికలకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. ఎంఎల్‌ఏలతో వరుస భేటీలను నిర్వహిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితిపై ఆయన ఇప్పటికే నివేదికలను తెప్పించుకున్నారు. ఎక్కడ ఏ శాసన సభ్యుడు సమర్ధవంతంగా వ్యవహరిస్తున్నారో, ఎవ్వరికి విజయ అవకాశాలున్నాయో ఆయన నివేదికలనను తెప్పించుకుని అధ్యయనం చేస్తున్నారు. రాష్ట్రంలో పార్టీ మొత్తం అసెంబ్లీ స్థానాల్లో గెలవాలన్న లక్ష్యంతో పనిచేయా లని ఆయన పార్టీ క్యాడర్‌కు, ప్రజాప్రతినిధులకు పిలుపు నిచ్చారు.ఈ క్రమంలో 11 నియోజక వర్గాలకు ఇన్‌చార్జీలను మార్చారు.అంటే అభ్యర్థులను మార్చారు. మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగు నాగార్జున,విడదల రజనిలను వేరే నియోజకవర్గాల అభ్యర్థులుగా నియమించారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రజల్లో పార్టీ గత ఎన్నికల తరువాత బలీష్టంగా ఉందనే నివేదికలను క్షుణంగా అధ్యయనం చేసిన తరువాతనే ఆయన అభ్యర్థులను మార్చారని పార్టీలో కీలకనేతలుగా వ్యవహరిస్తున్న వారి వ్యాఖ్య, తమను నియోజక వర్గం మార్చినా అక్కడ తాము గెలుస్తామని మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగ నాగార్జున, విడదల రజనీ దీమాను వ్యక్తం చేసారు. సిఎం జగన్ మరో 30వరకు నియోజక వర్గాల అభ్యర్థులను మారుస్తారనే కథనాలు ప్రచారంలో ఉన్నాయి.వారిలో కొద్దిమంది అసలు టిక్కెటు ఎక్కడా లభించదనే ఊహాగానాలున్నాయి.ఈ నేపథ్యంలో సిఎం జగన్ సోమవారం పలువురు ఎంఎల్‌ఏలను ఒక్కొక్కరిగా తన కార్యాలయానికి పిలుపించుకుని వరుస భేటీలు నిర్వహించినట్లు కీలక సమాచారం.వారి,వారి నియోజకవర్గాల పరిస్థితులపై సిఎం జగన్ సమీక్షను నిర్వహించినట్లు చెబుతున్నారు.ఆయా నియోజకవర్గాలో పార్టీకున్న గుర్తింపు,ఎంఎల్‌ఏల గ్రాఫ్ గురించి కీలకంగా సిఎం జగన్ మాట్లాడినట్లు సమాచారం. నేడు ఆయన పోలవరం ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు,పిఠాపురం,జగ్గంపేట,ప్రత్తిపాడు,గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యేలకు సిఎం జగన్ కార్యాలయం నుంచి పిలుపు అందింది.వీరితో సిఎం జగన్ విడి.విడిగానే ఎక్కువ సమయం తీసుకుని మాట్లాడినట్లు కీలక సమాచారం.గోదావరి జిల్లాల్లో రాజకీయ పరిస్థితులపై ఆయన ఎంఎల్‌ఏలే ఆశ్చర్యపోయే అంశాలు సీఎం జగన్ వారికిచెప్పినట్లు సమాచారం.మనం గతంలో కన్నా ఆ జిల్లాలో ఎక్కువ సీట్లు గెలుస్తామనే ≫2

## 79 మంది ఎంపీల సస్పెన్షన్

**భద్రతా వైఫల్యంపై కొనసాగుతున్న ఆందోళనలు**

**హోంమంత్రి అమిత్‌షా సభలో ప్రకటన చేయాల్సిందే: పట్టు వదలని విపక్షాలు**

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘన తీవ్రమైనదని, దీనిపై చర్చ అవసరం లేదని, సమగ్ర విచారణ జరగాలని ప్రధానమంత్రి మోడీ పిలుపునిచ్చినప్పటికీ ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వెనక్కి తగ్గడం లేదు. పార్లమెంట్ ఉభయ సభల్లో మొత్తం 79 మంది ఎంపిలను సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రకటన చేయాలని విపక్ష ఎంపిలు పట్టువిడుపులు లేని ధోరణిలోఆందోళన సాగిస్తుండటంతో తాజాగా 30 మందికిపైగా ఎంపిలు సస్పెండయ్యారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగిసేంత వరకూ వీరి సస్పెన్షన్ అమలులో ఉంటుంది. పార్లమెంట్‌లో గతవారం సంభవించిన భద్రతా వైఫల్యం ఘటనపై ఉభయ సభల్లో ఆందోళనలు కొనసాగుతున్నాయి. విపక్షాల నిరసనలతో సోమవారం కూడా లోకసభ, రాజ్యసభల్లో కార్యకలాపాలు స్తంభించాయి. మరోవైపు, లోకసభలో ఆందోళనచేస్తున్న విపక్ష ఎంపిలపై స్పీకర్ మళ్లీ సస్పెన్షన్ వేటు వేశారు. కాగా, ఇదే ≫2

# కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ..



సోమవారం విశాఖ జిల్లా యువగళం పాదయాత్రలో లోకేష్, కుటుంబ సభ్యులు, అచ్చెన్నాయుడు తదితరులు

**226 రోజుల్లో 3132 కి.మీ. సాగిన యువగళం పాదయాత్ర**

**విశాఖ జిల్లాలో విజయవంతంగా పూర్తి**

**భవిష్యత్తులో సాధించే విజయాలకు ఇది పునాది: నారా లోకేష్**

**విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్మోహన్ రెడ్డి అవినీతి, అరాచకపాలనలో బాధితులుగా మారిన ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చేందుకు లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం విశాఖ జిల్లా అగనంపూడి వద్ద విజయవంతంగా పూర్తయింది. ఈ ఏడాది జనవరి 27 తేదిన కుప్పం శ్రీవరదరాజు స్వామి పాదాల చెంద నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర 5 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజాచైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిపాల్టీలు, 2028 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కిలోమీటర్లు మేర యువగళం పాదయాత్ర సాగింది. ఉద్యోగాలు లేక నిరాశ నిస్పృహాలతో కొట్టుమిట్టాడుతున్న యువతవైపు .. ఇంటి నుంచి బయటకు వెళ్తే తిరిగి క్షేమంగా తిరిగివస్తామనే గ్యారంటీలేక భయాందోళనలతో బతుకుతున్న మహిళలు, మరోవైపు అడ్డగోలు బాదుడుతో బతుకుభారంగా మారిన జనం మరో వైపు.. ఇలా అడుగడుగునా అభద్రతాభావం, నిరాశ నిస్పృహాలతో కొట్టుమిట్టాడుతున్నప్రజలకు నేనున్నానంటూ లోకేష్ భరోసానిచ్చారు. ప్రజలు కష్టాలు వింటూ , కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర్ణవిజయం సాధించింది. యువగళం పాదయాత్ర జగన్మోహన్ రెడ్డి మాదిరి శని, ఆదివారాల్లో వీక్లీ ఆఫ్‌లతో ఆషామాషీగా ముందుకు సాగలేదు. పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు, తారకరత్న మరణం వంటి అనివార్యమైన పరిస్థితుల్లో మినహా ఎటువంటి విరామలేకుండా నారాలోకేష్ పాదయాత్ర సాగింది. రాయలసీమలో 48 డిగ్రీల మండుటెండుల్లో సైతం యువగళం ఆగలేదు.

ఎమ్మిగూరు నియోజకవర్గంలో జోరువర్షాన్ని సైతం యాత్రను కొనసాగించారు. పాదయాత్ర నంద్యాల చేరుకున్న సమయంలో అభిమాన్లు తాకిడికి చేయి నొప్పితో బాధపడుతున్న సమయంలో కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు చెప్పినా యువనేత లెక్కచేయలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైన ఉక్కు సంకల్పంతో లక్ష్యం దిశగా పయనించారు లోకేష్. యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ 70బహిరంగసభలు, 155 ముఖా ≫6



కోతకు గురవుతున్న ఉప్పాడ తీరప్రాంతం

# తెగిపోయిన రక్షణ 'వల'యం!

**కోతకు గురవుతున్న ఉప్పాడ, కోనపాపపేట తీరం, మత్స్యకార గృహాలు**

**శాశ్వత పరిష్కారం శూన్యం**

**ప్రకటనలకే పరిమితమైన నాయకుల హామీ**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 18, ప్రభాతవార్త:** అందమైన సుందర ఉప్పాడ తీర ప్రాంతం తుఫానులు, అల్పపీడనాలు కారణంగా ఇప్పటికే తన సహజత్వాన్ని కొల్పోవడంతో పాటు ఉనికిని కూడా కొల్పోబోతోంది. నిత్యం విరుచుకుపడే సముద్ర కెరటాల తాకిడితో మత్స్యకార గ్రామాలు ప్రమాదకర స్థితిలోకి వెళ్లిపోయాయి. తుఫానులు వచ్చినప్పుడు హడావిడి చేసే నాయకులు, అధికారులు మాటలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. తుఫానువచ్చిన ప్రతీసారి హామీలు యధావిధిగానే ఇస్తున్నారే తప్ప ఆచరణలోకి మాత్రం నోచుకోవడం లేదు, ఉప్పాడతో పాటు శివారు గ్రామాల రక్షణకు రక్షణ గోడ ఏర్పాటు చేస్తామని గత టిడిపి పాలనలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, ప్రస్తుత అధికార పార్టీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు మత్స్యకారులకు ఇచ్చినహామీ ఆచరణలోకిమాత్రం తీసుకు రాలేక పోయాను. ఇరువురు కూడా ప్రతీ ≫2

# భారీ పేలుళ్లకు ఐసిస్ కుట్ర?



కర్ణాటకలో ఎన్ఐఎ సోదాలు జరుపుతున్న దృశ్యం

**కర్ణాటక, మహారాష్ట్ర, బీహార్, మధ్యప్రదేశ్, ఛతీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్‌లలో ఎన్ఐఎ సోదాలు**

**బళ్లారిలో ఎనిమిది మంది ఉగ్రవాదుల అరెస్టు, భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం**

**పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతో లింకులున్నట్లు నిర్ధారించిన ఎన్ఐఎ**

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** మధ్య ఆసియాతో పాటు యూరప్ దేశాలలో గతంలో వరుస పేలుళ్లకు పాల్పడిన ఇస్లామిక్ స్టేట్స్ (ఐసిస్) ఉగ్రవాదులు భారత్‌లో మరోసారి వరుస పేలుళ్ల జరిపేందుకు కుట్ర పన్నారు. కర్ణాటకలోని బళ్లారి కేంద్రంగా జరిగిన ఈ కుట్రను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సోమవారం భగ్నం చేసింది. ఈ సందర్భంగా బళ్లారిలో ఐసిఎస్ నాయకుడు మినాజ్ అకా మహమ్మద్ సులేమాన్ సహా ఎనిమిది మందిని అరెస్టు చేసిన ఎన్ఐఎ అధికారులు పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఇదే సమయంలో కర్ణాటక, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్‌లోని 19 చోట్ల సోదాలు కూడా నిర్వహించిన ఎన్ఐఎ అధికారులు ఐసిఎస్ కుట్రకు సంబంధించిన అనేక విషయాలను రట్టు చేశారు. భారత్‌పై నిషిద్ధ ఐసిఎస్ ఉగ్రవాదుల కుట్రలు ఆగడం లేదు. ఇప్పటి వరకు తమ సంస్థ తరపున ఉగ్రవాదులను భర్తీ చేసుకుంటూ వారిచేత పేలుళ్లకు పాల్పడిన ఐసిస్ తాజాగా ఏడాది క్రితం నిషేధానికి గురైన మరో ఉగ్రవాద సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతో చేతులు కలిపినట్లు ఎన్ఐఎ విచారణలో తేలింది. తమపై కేంద్రం నిషేధం విధించడంతో పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా తన పేరును పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాగా మార్చుకోగా ఈ సంస్థతో ఐసిఎస్ చేతులు కలిపి తాజాగా దేశ వ్యాప్తంగా పలుచోట్ల పేలుళ్లకు కుట్ర పన్నింది. కర్ణాటకలోని బళ్లారి కేంద్రంగా జరిగిన ఈ కుట్రను ఎన్ఐఎ భగ్నం చేసింది. ఈ సందర్భంగా సోమవారం నాడు ఎన్ఐఎ అధికారులు బళ్లారితోపాటు కర్ణాటకలోని పలు ప్రాంతాలు, బిహార్, మధ్యప్రదేశ్, ఛతీస్‌ఘడ్, ఒడిషా, మహారాష్ట్రలోని పూణె, ≫2



## 'డాన్' దావూద్‌పై విష ప్రయోగం?

**తీవ్ర అస్వస్థతతో కరాచీలోని ఆస్పత్రిలో చేరిక**

**ఇస్లామాబాద్, డిసెంబరు 18:** పరారీలో ఉన్న అండర్ వరల్డ్ డాన్,ముంబయి పేలుళ్ల సూత్రధారి దావూద్ ఇబ్రహీం తీవ్ర అనారోగ్యంతో కరాచీలోని ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం. అతనిపై విష ప్రయోగం జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. భారీ భద్రత నడుమ అతడికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లుగా ఆంగ్ల మీడియా కథనాలు వెలువడుతున్నాయి. రెండు రోజుల క్రితమే అతడిని ఆస్పత్రిలో చేర్చారట. మీడియా కథనాల ప్రకారం ..కరాచీలోని ఓ ఆస్పత్రిలో ఫ్లోర్ మొత్తం ఖాళీ చేసి కేవలం దావూద్ ఒక్కడినే ఉంచి చికిత్స అందిస్తున్నట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మీడియాల కథనాల ప్రకారం కరాచీలోని ఓ ఆస్పత్రిలో ఫ్లోర్ మొత్తం ఖాళీ చేసి కేవలం దావూద్ ఒక్కడినే ఉంచి చికిత్స అందిస్తున్నారు. కేవలం వైద్యులు, కుటుంబ సభ్యులు మాత్రమే ఆ అంతస్తుకు అనుమతి స్తున్నారు. అయితే, ఈ వార్తలపై ఎలాంటి అధికార ధ్రువీకరణ లేదు. వీటిపై దావూద్ సమీప బంధువులనుంచి సమాచారం సేకరించేందుకు ముంబయి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మరో వైపు, పాకిస్థాన్‌లో రాత్రి నుంచే ఇంటర్నెట్ సేవ లకు అంతరాయం కలిగిట్లు తెలుస్తోంది. యూట్యూబ్,ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వెబ్‌సైట్‌లు కూడా డౌన్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా కరాచీ,లాహోర్, రావల్పిండి వంటి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయినట్లు పాక్‌మీడియా కథనాలు వెల్లడించాయి.

# మళ్లీ ముసురుతున్న కరోనా

**రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం**

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. కేరళలో కొత్త సబ్ వేరియంట్ వెలుగు చూసిన దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో కరోనా సమయంలో తీసుకున్న జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలను హెచ్చరిస్తూ తాజా అడ్వైజరీ జారీ చేసింది. రానున్న పండుగల సీజన్‌లో వైరస్ కట్టడి చర్యలను ముమ్మరంగా చేపట్టాలని సూచించింది. ఇన్‌ఫ్లుయెంజా తరహా కేసులను జిల్లాస్థాయిలోనే నమోదు చేసి వాటిపై పర్యవేక్షణ ఉంచాలని తెలిపింది. కరోనా వైరస్ కొత్త సబ్ వేరియంట్ జేఎన్1 కేసులు ఇటీవల కేరళలో వెలుగు చూసిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన కేంద్ర ఆరోగ్యశాఖ భారత్ సహా 38 దేశాల్లో ఈ కొత్త వేరియంట్ గుర్తించినట్లు వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్రాలను హెచ్చరించింది. అప్రమత్తంగా ఉంటూ, కొత్త కేసులపై నిఘా ఉంచాలని ఆదేశించింది. ఆర్‌టీపీసీఆర్ టెస్టులు ఎక్కువ సంఖ్యలో చేయాలని వేరియంట్ తెలుసుకునేందుకు జీనోమ్ సీక్వెన్స్ టెస్టులు నిర్వహించాలని సూచించింది. వృద్దులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవాళ్ల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని తాజా అడ్వైజరీలో కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది.

# ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ




ఆరోగ్యశ్రీ నూతన స్మార్ట్‌కార్డుల పంపిణీని వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సిఎం జగన్

≫ కార్యాలయంలో అందుబాటులో ఉన్న పలువురు లబ్దిదారులకు సిఎం జగన్ నూతన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందజేసారు.రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు,నగరపాలక సంస్థల కమీషనర్‌లు,వైద్యాధికారులతో సిఎం జగన్ వర్చువల్‌గా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వహయాంలో వైద్య ఆరోగ్యరంగంలో పలు కీలక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.నేటి నుంచి కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికి పంపిణీ చేస్తారన్నారు.కనీసం ఇంటికి ఒకరికి ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తామన్నారు.తద్వారా 1.48కోట్ల కుటుంబాలకు,4.52 కోట్ల మంది లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీసేవలపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దిశ యాప్ తరహాలో ప్రతి ఇంటివారు విధిగా ఆరోగ్యశ్రీయాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలన్నారు.ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్,లబ్దిదారుని ఫోటో, కుటుంబ యాజమాని పేరు,ఫోన్ నెంబర్, కుటుంబ సభ్యులు వివరాలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో పొందుపరిచిన లబ్దిదారుని ఆరోగ్య వివరాలతో అభా ఐడి ఉంటుందన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులో పొందుపరిచిన క్యూఆర్‌కోడ్‌తో లాగిన అవ్వడం ద్వారా రోగి చేయించుకుననే వ్యాధి నిర్ధారణ పరీక్షలు,తీసుకుంటున్న వైద్యం,చికిత్సలు,డాక్టర్ సిఫార్సులు, సమీపంలోని ఆస్పత్రులు,ఆ ఆస్పత్రులకు చేరేందుకు గూగుల్ మాప్స్ ద్వారా అనుసంధానించబడిన మార్గాలు,ఆరోగ్యమిత్ర కాంటాక్ట్ నెంబర్లు తెలుసుకునే వెసులుబాటు,తద్వారా రోగి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లుకు,సిబ్బందికి పూర్తి అవగాహన,మెరుగైన ఉచిత వైద్యం అందించేందుకు సులభతరం అవుతుందన్నారు.

ఇప్పుడు ఆరోగ్యశ్రీ పథకం పరిధిలో రూ.25లక్షల వరకు ఉచిత వైద్యం, ఇప్పటికే కేన్సర్ వంటి వ్యాధులకు ఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్సను ప్రభుత్వం అందిస్తోందన్నారు.వ్యాధి నివారణ సేవల్లో (ప్రివెంటీవ్ హెల్త్ కేర్)లో ఎపి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆరోగ్యశ్రీకార్డులకు సంబంధించి ఈ-కెవైసీ చేయడం జరుగుతుందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ ప్రోగామ్ ద్వారా వైద్యసేవల్లో మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో మాదిరిగా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరంలేకుండా,మీ ఊరిలోనే మీ ఇంటి ముంగిట ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్,ప్రతి మండలానికి కనీసం రెండు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ప్రతి పిహెచ్‌సీలో ఇద్దరు ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.ఒక 104 సంచార వైద్యశాలతో వైద్యుల అనుసంధానం జరుగుతుందన్నారు.

ఒక వైద్యుడు ఆరోగ్య కేంద్రంలో ఉంటే మరొక డాక్టరు తనకు కేటాయించిన గ్రామాలలోని డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్,పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి వైద్యసేవలు అందిస్తున్నాయన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని ఏ ఒక్క పోస్టూ ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశంతో కొత్తగా 53,126 మందికిపైగా వైద్యసిబ్బందిని నియమించిన వైఎస్ జగన్ ప్రభుత్వం సగటున దేశంలోనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్పెషలిస్టు వైద్యుల కొరత 61శాతంగా ఉంటే మన రాష్ట్రంలో అది కేవలం 4శాతం మాత్రమే కావడం మనకు గర్వకారణమన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2లో భాగంగా వచ్చే జనవరి1 నుంచి ప్రతి వారం గ్రామీణ ప్రాంతాల్లో మండలానికి ఒక గ్రామ సచివాలయంలో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి వారం ఒక వార్డు పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ సూచనమేరకు సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా విలేజీ క్లినిక్కులకు మందులు చేరవేసి, అక్కడి నుంచి ఏఎన్‌ఎంల ద్వారా సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు నేరుగా ఇంటి వద్దనే ప్రపంచ ఆరోగ్య సంస్థ,జీఎంపీ ప్రమాణాలు గల మందులు ఉచితంగా అందించే ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు.మందులు అయిపోయిన తరువాత వాటి కోసం ఎక్కడికి వెళ్లాల్సిన అవసరంలేకుండా విలేజీ క్లినిక్స్,ఫ్యామిలీ డాక్టర్‌తో అనుసంధానం చేసి నేరుగా ఇంటికే వచ్చి అందించే సదుపాయం కల్పించామన్నారు.గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ వైద్యసేవలు అరకొరగానే ఉండేవన్నారు.ప్రాణాలు నిలుపుకోవడానికి ప్రజలు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.కేన్సర్ వంటి వ్యాధులకు ప్రత్యేకంగా ఏ విధమైన వెసులుబాటు లేదన్నారు.

ఆరోగ్యశ్రీ కోసం గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం ఏటా రూ.1,304 కోట్లు వ్యయం చేసిందన్నారు.1059 చికిత్సలకు మాత్రమే ఆరోగ్యశ్రీ పరిమితి చేసారన్నారు.అందుకు భిన్నంగా తమ ప్రభుత్వం వైద్యం ఖర్చు రూ.1000దాటిన చికిత్సలకు ఒక్క పైసా కుడా ఖర్చులేకుండా ఉచితంగా వైద్యం అందించాలనే తాపత్రాయంతో చికిత్స వ్యయం పరిమితిని పెంచామన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు అపరిమితంగా ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.నెట్ వర్కు ఆస్పత్రుల సంఖ్య 2,304కి పెంపు చేసామన్నారు.ఆరోగ్యశ్రీ సేవలు పొందిన వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని తరువాత ఆస్పత్రులకు క్రమ తప్పకుండా బిల్లులు చెల్లిస్తున్నామన్నారు.

గత ప్రభుత్వ బకాయిలు రూ.680కోట్లు కుడా చెల్లించిన ఘనత మన ప్రభుత్వానిదన్నారు.మన రాష్ట్రంతో పాటు హైదరాబాద్‌లో 85,బెంగుళూరులో 35,. చెన్నయిలో 16 ఆసుపత్రులలో 716 ప్రోసీజర్లలో చికిత్సలు ఆరోగ్యశ్రీ పరిధిలో జరుగుతున్నాయన్నారు.వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా రోజుకు రూ.225 చొప్పున నెలకు రూ.5వేలు ఇస్తున్నామన్నారు.వైద్యుల సూచన మేరకు ఇలా ఎన్ని రోజులైనా ఆరోగ్య ఆసరా అందిసా_మన్నారు.ఇప్పటి వరకు ఆరోగ్య ఆసరా పరిధిలో 25,27,870 మందికి రూ.1,310 కోట్లు ప్రయోజనం కల్పించామన్నారు.చికిత్స పూర్తయి ఇంటికి వెళ్లే రోగులకు రూ.300 చార్జీలు అందిస్తున్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో పారదర్శకత ఉండాలన్నారు.ఎక్కడైన అవినీతి జరిగినట్లు ఉంటే,తక్షణం 104 నెంబరుకు ఫోన్ చేయాలన్నారు.దీని ద్వారా జగన్‌కు చెబుదాంకు సమాచారం అందడం జరుగుతుందన్నారు,సంబంధిత పరిస్థితిని చక్కదిద్దుతామన్నారు.ఆపత్కాలంలో ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేలా 1,704 వాహనాలు 104,108 సేవల కోసం కొనుగోలు చేసి వినియోగిస్తున్నామన్నారు.తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌తో కలిసి అందుబాటులో ఉన్న మొత్తం వాహనాలు 2,204 అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,132 విలేజీ హెల్త్ క్లినిక్‌లు,పట్టణ ప్రాంతాల్లో 542 అర్బన్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.

రూ.785 కోట్లతో ఉద్దానం ప్రాంతంలో డాక్టర్ వైఎస్సార్ సుజలధార సురక్షిత మంచినీటి ప్రాజెక్టు,పలాసలో కిడ్నీ రీసెర్చ్,సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేసామన్నారు.గిరిజన ప్రాంతాలైన సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం,బుట్టాయిగూడెం,దోర్నాలల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టామన్నారు.పాడేరు,పార్వతీపురం,నర్సీపట్టణం,గిరిజన ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.పిల్లల హార్ట్ ఆస్పత్రిని తిరుపతిలో,మానసిక ఆరోగ్యకేంద్రాన్ని కడపలో.,కిడ్నీ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని పలాసలో అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా సీఎం జగన్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌ను తద్వారా ఆర్థికంగా పరిపుష్టమైన రాష్ట్రాన్ని రూపొందించాలనుకుంటున్నారన్నారు.దేశంలోనే ఎక్కడలేని రీతిలో సామాన్యులకు సైతం ఖరీదైన వైద్యం అందుబాటులోకి తీసుకుని వచ్చిన ఘనత సిఎం జగనదన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ,వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ముఖ్య తిరుమల కృష్ణబాబు,డీజీపీ కెవి రాజేంద్రనాద్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వర్చువల్‌గా నెల్లూరు,విశాఖల నుంచి మం త్రులు గుడివాడ అమర్నాథ్, కాకాని గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:18/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 863577
2nd Prize Rs.7000/- 86875
3rd Prize Rs.3500/-
03990 05897 11006 22105 25677
42840 45659 46276 94705 97756
4th Prize Rs.200/-
0101 1218 1705 4952 7299 7570 7593
8436 9051 9282
5th Prize Rs.100/-
0334 0585 0731 2170 3145 3809 4013
4446 5518 5754
6th Prize Rs.50/-
0242 1518 3097 4539 5577 7050 8985
0406 1688 3326 4551 5778 7117 9031
0644 1754 3592 4562 5819 7192 9126
0673 1772 3606 4721 6103 7503 9217
0766 1996 3699 4782 6126 7728 9469
0860 2010 3845 4818 6189 7814 9586
1242 2032 3958 4833 6210 7840 9608
1257 2039 3980 4936 6381 7860 9634
1267 2148 4002 4940 6710 7975 9689
1347 2151 4084 5044 6819 8092 9722
1390 2207 4133 5054 6846 8115
1400 2374 4326 5102 6855 8264
1476 2578 4367 5179 6872 8374
1477 2690 4477 5258 6894 8521
1504 2799 4537 5540 7020 8601

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 723625
2nd Prize Rs.7000/- 51058
3rd Prize Rs.3500/-
03111 13751 14116 20185 25962
30281 49616 52205 83261 97505
4th Prize Rs.200/-
0712 1227 1450 3620 4078 4638 5388
5609 5627 9960
5th Prize Rs.100/-
1266 2970 3464 3605 4270 5010 7076
8559 9233 9453
6th Prize Rs.50/-
0067 1436 3669 4975 6711 8258 9143
0134 1702 3712 5619 6862 8372 9225
0202 2165 3808 5834 6872 8497 9429
0251 2349 3929 5898 7051 8512 9441
0566 2656 3987 6035 7104 8562 9467
0671 2707 3998 6122 7158 8640 9472
0689 2942 4104 6187 7499 8641 9597
0720 3096 4130 6220 7535 8644 9746
0760 3239 4230 6223 7561 8796 9976
0829 3272 4272 6241 7594 8804 9977
1152 3302 4357 6345 7596 8838
1159 3329 4378 6394 7941 8869
1236 3455 4696 6466 7998 8894
1302 3482 4789 6585 8177 9023
1341 3524 4843 6695 8229 9069

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:18/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 136214
2nd Prize Rs.7000/- 26290
3rd Prize Rs.3500/-
40205 43797 55112 63994 66736
69252 75568 81277 88748 96579
4th Prize Rs.200/-
0474 1164 2792 3887 4400 4787 4914
6147 6521 9349
5th Prize Rs.100/-
1489 1490 2007 2381 3630 4879 7452
7592 8195 9706
6th Prize Rs.50/-
0049 1622 2583 3974 5386 6813 8797
0192 1738 2609 4090 5493 7349 8805
0264 1809 2872 4104 5587 7376 8862
0569 1887 3052 4134 5608 7482 9260
0868 1922 3070 4229 5655 7518 9311
1090 1928 3083 4356 5805 7540 9488
1129 1943 3162 4495 5819 7649 9591
1132 2070 3177 4587 6075 7803 9653
1196 2238 3226 4683 6220 7976 9835
1199 2337 3249 4694 6318 7994 9852
1280 2391 3425 4718 6327 8138
1496 2423 3554 4888 6680 8269
1548 2432 3642 4997 6689 8365
1593 2457 3854 5134 6700 8403
1603 2575 3918 5164 6800 8773

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 247441
2nd Prize Rs.7000/- 42333
3rd Prize Rs.3500/-
02937 14815 14924 20916 33017
44211 50247 60451 85344 90747
4th Prize Rs.200/-
1605 2574 4063 4552 5255 5799 6408
8423 9543 9680
5th Prize Rs.100/-
0828 4480 4976 5496 6477 6831 7737
8119 8264 9327
6th Prize Rs.50/-
0042 1540 3231 5467 6784 7706 8637
0098 1545 3304 5500 6829 7741 8801
0131 1554 3391 5577 6877 7775 8864
0250 1625 3420 5986 6895 7806 8992
0276 1643 3424 6162 6903 7859 9064
0417 1894 3460 6228 6928 7889 9334
0564 2002 3630 6241 6939 8095 9346
0713 2109 3731 6342 7089 8117 9480
0810 2288 3937 6427 7182 8120 9559
0854 2436 4260 6488 7256 8131 9733
1136 2907 4460 6535 7302 8255
1161 2932 4583 6543 7513 8366
1266 3083 4956 6550 7523 8463
1397 3137 5429 6593 7538 8477
1528 3183 5454 6715 7676 8485

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:18/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 316118
2nd Prize Rs.7000/- 14030
3rd Prize Rs.3500/-
08210 15726 23001 25337 32914
37126 52170 60575 90989 90997
4th Prize Rs.200/-
2069 2395 2584 5007 5107 5206 5494
6642 8475 9865
5th Prize Rs.100/-
1419 4588 5871 6009 6544 7819 8070
8241 8905 9973
6th Prize Rs.50/-
0172 2063 3602 4647 6267 7680 8784
0295 2175 3631 4750 6329 7760 8798
0437 2203 3755 5235 6359 7815 9044
0472 2366 3988 5458 6409 7942 9133
0494 2694 4041 5551 6451 7981 9374
0649 2730 4076 5658 6620 8128 9488
0701 2859 4156 5772 6641 8148 9607
0793 3006 4230 5866 6708 8171 9642
0980 3037 4299 5915 6749 8176 9813
1007 3066 4342 5996 7164 8181 9832
1442 3201 4400 6038 7243 8194
1627 3245 4448 6067 7315 8390
1819 3300 4504 6139 7376 8465
1869 3437 4523 6162 7497 8764
1884 3595 4578 6173 7586 8767

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 952312
2nd Prize Rs.7000/- 61294
3rd Prize Rs.3500/-
03280 08095 19566 20083 45246
51078 58883 83553 86774 88340
4th Prize Rs.200/-
0458 1916 3186 6085 6615 6904 7260
7420 7616 8563
5th Prize Rs.100/-
1906 2830 4088 5208 5607 5980 6589
7518 7772 9119
6th Prize Rs.50/-
0014 1252 2448 3871 5317 6945 8911
0025 1321 2505 4098 5332 7107 9108
0040 1331 2530 4106 5678 7135 9228
0058 1533 2597 4155 5688 7198 9315
0103 1588 2633 4222 5929 7267 9470
0106 1730 2738 4289 5977 7402 9585
0141 1868 2899 4469 6139 7527 9683
0168 1884 2970 4538 6163 7671 9822
0236 1988 3065 4629 6195 7907 9839
0844 2090 3449 4833 6198 8102 9890
0898 2112 3549 4879 6676 8211
0927 2199 3562 4947 6763 8529
1045 2204 3690 4964 6769 8668
1088 2346 3781 5080 6869 8779
1211 2404 3789 5223 6898 8792

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:18/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 482349
2nd Prize Rs.7000/- 02802
3rd Prize Rs.3500/-
02012 03465 11270 16201 24631
35393 65304 75681 76608 85255
4th Prize Rs.200/-
0585 2381 5268 5359 5882 7772 8431
8706 9825 9913
5th Prize Rs.100/-
1272 1334 1625 2387 3446 3853 5504
6753 9351 9616
6th Prize Rs.50/-
0014 1641 3622 4992 6083 7153 8841
0042 1788 3689 5033 6491 7242 8872
0092 1996 3714 5238 6500 7280 9051
0203 2041 3906 5432 6620 7368 9068
0283 2307 3998 5500 6652 7508 9237
0323 2764 4035 5512 6686 7579 9270
0558 2803 4079 5596 6747 7729 9425
0696 2862 4097 5598 6837 7827 9764
0839 2940 4145 5712 6855 8103 9945
0906 3002 4224 5723 6934 8110 9989
0963 3065 4558 5730 6986 8428
1068 3124 4611 5785 7041 8432
1078 3314 4801 5788 7062 8690
1230 3460 4872 5796 7071 8701
1322 3468 4920 6075 7123 8801

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 396349
2nd Prize Rs.7000/- 03603
3rd Prize Rs.3500/-
08797 17818 24559 25027 41852
42094 53470 71836 78341 89938
4th Prize Rs.200/-
0325 0977 0998 3164 4190 4963 7835
8453 8759 9580
5th Prize Rs.100/-
0877 1994 3717 4436 6238 7203 7217
7421 8439 8505
6th Prize Rs.50/-
0101 2180 3914 5123 6242 8177 9578
0223 2339 3937 5175 6289 8231 9624
0244 2465 4033 5454 6398 8289 9653
0247 2476 4416 5555 6423 8342 9698
0464 2924 4461 5675 6450 8411 9718
0721 2957 4520 5683 6459 8494 9721
0810 3003 4573 5707 6484 8623 9755
0828 3136 4628 5717 6763 8657 9934
0860 3375 4688 5927 6872 8683 9963
0945 3596 4727 5980 6968 8702 9974
1365 3636 4826 6132 7127 8707
1470 3652 4869 6153 7214 8853
1627 3669 4958 6163 7560 9125
1965 3761 4966 6173 7587 9147
2032 3815 4976 6207 8110 9435

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:18/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 328253
2nd Prize Rs.7000/- 24114
3rd Prize Rs.3500/-
00716 07522 32471 36545 48944
49121 63235 77833 78036 83379
4th Prize Rs.200/-
0561 0994 1017 2264 2292 3554 5019
5443 5728 9438
5th Prize Rs.100/-
0085 0755 2597 2894 2920 5101 5953
6686 8821 9970
6th Prize Rs.50/-
0194 1450 2923 4222 6418 7548 8895
0205 1860 3111 4334 6476 7839 9037
0334 2014 3157 4667 6514 7912 9107
0411 2033 3368 4770 6541 8003 9125
0433 2087 3424 4837 6871 8007 9216
0477 2255 3427 5099 6885 8251 9658
0516 2270 3520 5535 6894 8255 9708
0532 2353 3605 5685 6988 8368 9748
0619 2361 3793 5797 7038 8455 9828
0703 2393 3848 5820 7044 8545 9939
0848 2595 3862 5894 7065 8578
0993 2606 3930 5919 7239 8787
1012 2650 4071 5975 7268 8820
1198 2777 4195 6299 7326 8841
1327 2877 4206 6399 7481 8878

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 536387
2nd Prize Rs.7000/- 42813
3rd Prize Rs.3500/-
02350 18572 20361 34790 44257
57310 67957 71362 71707 96647
4th Prize Rs.200/-
0117 2675 3102 4527 4615 5182 6559
6586 6924 7317
5th Prize Rs.100/-
0817 1791 2235 2310 2744 3094 6427
7907 8288 9115
6th Prize Rs.50/-
0026 1764 2991 4827 6332 7432 8983
0234 1952 3128 5054 6357 7504 8998
0297 2054 3203 5066 6364 7564 9040
0420 2133 3234 5086 6379 7600 9159
0519 2193 3299 5091 6428 7911 9398
0566 2335 3427 5238 6579 8039 9434
0660 2391 3483 5283 6587 8104 9438
0747 2392 3554 5314 6640 8203 9453
0857 2394 3809 5398 6728 8220 9454
0876 2397 3956 5418 6751 8417 9768
1094 2612 4204 5420 6811 8424
1242 2626 4362 5538 6895 8757
1260 2645 4445 5632 7014 8768
1517 2745 4583 5917 7142 8849
1673 2975 4624 6176 7425 8934

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:18/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 831745
2nd Prize Rs.7000/- 86594
3rd Prize Rs.3500/-
18273 29948 31617 42345 42743
53427 64116 64815 75772 97344
4th Prize Rs.200/-
0830 1442 2116 2574 3851 4081 7216
7934 9073 9972
5th Prize Rs.100/-
1294 2457 3334 4397 4487 5813 7989
8452 8598 9883
6th Prize Rs.50/-
0030 1346 2750 4820 6742 7938 9129
0130 1382 2756 4903 6822 8031 9141
0174 1445 2947 5122 6838 8043 9241
0277 1506 3124 5219 7091 8227 9461
0322 1548 3653 5284 7114 8301 9500
0344 1595 3654 5653 7234 8443 9516
0436 1824 3671 5815 7291 8467 9653
0451 1937 3724 5873 7420 8494 9768
0481 2058 3750 6145 7532 8498 9828
0574 2134 3986 6153 7550 8516 9992
0992 2190 4179 6291 7602 8522
1012 2332 4231 6306 7623 8684
1056 2340 4415 6537 7714 8797
1092 2531 4524 6632 7735 8931
1261 2534 4579 6646 7783 8954

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 685127
2nd Prize Rs.7000/- 63150
3rd Prize Rs.3500/-
17155 17742 28154 39606 41701
52588 63810 74618 85653 96431
4th Prize Rs.200/-
0390 0933 2324 2342 4670 5498 5951
6938 7548 8971
5th Prize Rs.100/-
3316 3963 5883 5934 6440 6751 7818
9367 9501 9859
6th Prize Rs.50/-
0104 1621 3309 5105 6296 7687 9036
0209 1625 3311 5123 6363 7791 9037
0275 1749 3366 5167 6423 7839 9058
0281 1763 3626 5205 6818 7986 9209
0348 1788 3992 5216 6840 8041 9230
0366 1826 4148 5228 6902 8060 9658
0452 2036 4172 5378 6997 8093 9673
0476 2129 4202 5395 7112 8135 9786
0559 2169 4425 5466 7126 8474 9819
0631 2406 4431 5642 7242 8561 9820
1041 2444 4878 5872 7314 8628
1095 2456 4903 5981 7359 8719
1303 2700 4905 6109 7440 8758
1382 2886 4981 6272 7645 8831
1596 3027 5010 6283 7668 8948



సోమవారం హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి ముర్ముకు ఘనంగా స్వాగతం పలుకుతున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై, సిఎం రేవంత్

# హైదరాబాద్‌లో రాష్ట్రపతి ముర్ము

## స్వాగతం పలికిన గవర్నర్ తమిళిసై, సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 18:** శీతాకాల విడది కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో ఐదు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో... సోమవారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు... రాష్ట్రగవర్నర్ తమిళిసై సౌందర రాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,డిజిపి రవి గుప్తా ఇతర అధికారులు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం ఆమె నేరుగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళ్లారు.

# 79 మంది ఎంపీల సస్పెన్షన్

≫ కారణంతో గత వారంలో 13 మంది ఎంపిలపై సస్పెన్షన్ వేటు పడింది. వీరితోపాటు ప్రివిలేజ్ కమిటీ వద్ద నివేదిక పెండింగ్‌లో ఉన్నందున మరో ముగ్గురు ఎంపిలు సస్పెన్షన్‌లో ఉన్నారు. మొత్తంగా 46 మంది ఎంపిలపై ఈ సమావేశాల్లో వేటు పడగా, వీరిలో 43 మంది భద్రతా ఉల్లంఘనపై హోంమంత్రి ప్రకటనకు డిమాండ్ చేస్తూ సస్పెండ్ అయ్యారు. కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్‌చౌధరి సహా 33 మందిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. వీరిలో 30 మందిని ఈ శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేయగా.. మరో ముగ్గురి సస్పెన్షన్ అంశం పెండింగ్‌లో ఉన్నట్లు అధికారిక వర్గాల సమాచారం. ఎంపిలు కె జయకుమార్, విజయ్ వసంత్, అబ్దుల్ ఖలీఖ్ స్పీకర్ పోడియంను ఎక్కి నినాదాలు చేశారు. వీరి సస్పెన్షన్‌కు సంబంధించి ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్‌కు గురైన వారిలో కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌధరి, ఆ పార్టీ ఎంపి గౌరవ్ గొగొయ్, డిఎంకె ఎంపిలు ఎ. రాజా, టిఆర్ బాలు, దయానిధి మారన్, టిఎంసి ఎంపిలు సౌగత్‌రాయ్, కల్యాణ్‌బెనర్జీ, కకోలి ఘోష్, శతాబ్ది రాయ్ తదితరులు ఉన్నారు. సభాపతతి ఆదేశాలు ధిక్కరించిన సభ్యుల సస్పెన్షన్‌కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణి ఓటుతో లోక్‌సభ ఆమోదించింది. తర్వాత స్పీకర్ ఓంబిర్లా తన నిర్ణయాన్ని ప్రకటించారు.

కాగా, లోక్‌సభలో ఇప్పటికే 13 మంది విపక్ష ఎంపిలపై సస్పెన్షన్ వేటు పడిన విషయం విదితమే. గత గురువారం వారిపై వేటు వేశారు. దీంతో ఈ సమావేశాల్లో ఇప్పటివరకు మొత్తం 46 మందిని లోక్‌సభ నుంచి సస్పెండన చేసినట్టయింది. మరోవైపు, రాజ్యసభలో టిఎంసి ఎంపి డెరెక్ ఓబ్రియెన్‌పై ఈ శీతాకాల సమావేశాలు ముగిసేవరకు సస్పెన్షన్ అమలులో ఉంది.

**లోక్‌సభ రేపటికి వాయిదా..**

'భద్రతా వైఫల్యం'పై ఉభయ సభల్లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగుతున్నాయియి. ఈ ఘటనపై కేంద్రం సభలో ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబట్టాయి. దీంతో లోక్‌సభ రేపటికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ కార్యకలాలు స్తంభించాయి.

**రాజ్యసభ నుంచి 46 మంది ఎంపిల సస్పెన్షన్**

ఇదిలా ఉండగా రాజ్యసభలో నుంచి 46 మంది ఎంపిలను చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ సస్పెండ్ చేశారు. శీతాకాల సమావేశాల వరకు ఈ సస్పెన్షన్ విధించారు. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రతిపక్షాలు ఆందోళనలు కొనసాగిస్తుండడంతో సభా కార్యకలాపాలకు అంతరాయం కలుగడంతో స్తంభించిపోతున్నాయి. ఈ క్రమంలో పలుసార్లు ఇవాళ సభను చైర్మన్ వాయిదా వేశారు. సభ్యులను సర్దిచెప్పినా వినకపోవడంతో సభ నుంచి సస్పెండ్ చేశారు.

# వరుస భేటీలు

≫ అంశాన్ని ఆయన వారికి వివరించినట్లు చెబుతున్నారు.మరో నలుగురు ఎంఎల్‌ఏలతో మంగళవారం సిఎం జగన్ ప్రత్యేకంగా మాట్లాడే అవకాశం ఉందంటున్నారు.సిఎం జగన్ పలువురు సిట్టింగ్ ఎంఎల్‌ఏలను పక్కన పెడతారనే ఊహాగానాలు వస్తున్న దశలో ఆయన వరుసగా శాసన సభ్యులను పిలిపించుకుని మాట్లాడుతున్నారు.

# కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు ఆందోళన కొనసాగుతుంది. సోమవారం ఏడవ రోజున ఈ ఆందో ళనలో భాగంగా రాష్ట్రవ్యాప_ంగా అంగన్ వాడీ కార్యకర్తలు సీడీపీవో, మండల రెవెన్యూ, పరిషత్ కేంద్రాలు ఆందోళనలు చేస్తున్నారు.వారితో పాటుగా అంగన్‌వాడీ హెల్పర్లు ఈ నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.ప్రభుత్వం స్పందించే వరకు తాము ఆందోళన కొనసాగుతుందన్నారు.వేతనాల పెంపు, గ్రాట్యుటీ,ఫింఛను అమలు తదితర డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు.తమకు కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించాలన్నారు.గతంలో తెలంగాణా రాష్ట్రంకంటే రూ.వెయ్యి ఎక్కువగా జీతం ఇస్తామన్నారని,ఇప్పుడు ఆ మాట ఊసేత్తడంలేదన్నారు. సీఎం జగన్ గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీనే మేము నేరవేర్చమని అడుగుతున్నామని అంగన్‌వాడీ కార్యకర్తలు అంటున్నారు.

# తెగిపోయిన రక్షణ 'వల'యం!

≫ సారి రక్షణ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని టెండర్లు పిలవడమే తరువాయని చెబుతున్నారే తప్ప అమలులోకి తీసుకురావడం లేదు. కాలయాపన జరుగుతుండటంతో నానాటికి ఉప్పాడ తీరం కనుమరుగైపోతున్నది. 2004 ముందే టిడిపి ప్రభుత్వం హయాంలో ఉప్పాత తీర రక్షణకు ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తరుపున వైఎస్ రాజశేఖరరెడ్డి పర్యటన ఉప్పాడ మీదుగా సాగడంతో సముద్ర కోత నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని మత్స్యకార నాయకులు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి కాగానే ఇచ్చిన మాట ప్రకారం ఉప్పాడ తీర రక్షణకు చర్యలు చేపట్టారు. ఉప్పాడ తీరానికి రక్షణగా సుమారు రూ.12కోట్లతో జియోట్యూబ్ రక్షణ గోడ నిర్మాణానికి అప్పటి సంపర ఎమ్మెల్యే అనిశెట్టి బుల్లెబ్బాయిరెడ్డి, కాకినాడ ఎంపి కేంద్ర రవాణాశాఖ సహాయమంత్రి మల్లిపూడడి మంగపతి పళ్ళంరాజులు శంకుస్థాపన చేశారు. నిర్మించిన ఈ రక్షణ గోడతో తీరాన్ని కొంతవరకు రక్షణ కలిగించింది. క్రమేపి ఉధృత కెరటాలతో నిర్మించిన రక్షణ గోడ నైలాన్ తాడులు తెగిపోవడంతో గోడ చెల్లాచెదురై పోయింది.ప్రస్తుతం గోడ ఆనవాళ్ళు మాత్రమే మిగిలి నేతల హామీలా వెక్కిరిస్తోంది. రాజశేఖరరెడ్డి తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే వర్మ మత్స్యకార గ్రామాల రక్షణకి చర్యలు చేపడుతున్నామని హామీ ఇచ్చారు. పలుమార్లు అధికారులను తీసుకువచ్చి తీరప్రాంత రక్షణకు తగిన చర్యలు తీసుకోవడానికి అంచనాలు రూపొందించడం కూడా జరిగిందని ఆయన మాటల్లోనే వివరించారు. ఆయన అధికారంలో ఉండగా ఆ హామీ అటకెక్కింది. మత్స్యకారుల రక్షణ మాత్రం కెరటాల మాటున నీటిమూటలాగే మిగిలిపోయింది. ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సిపి ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా పలుమార్లు రక్షణ గోడకు చర్యలు తీసుకుంటామని సముద్రం సాక్షిగా హామీలను గుప్పించారు. అధికారం చేపట్టి నాలుగున్నరేళ్ల గడిచినా ఆ హామీ నేటికి కార్యరూపం దాల్చక పోవడంతో పాటు ఆ అవకాశమే లేదు. రెండు ప్రధాన పార్టీల ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో మత స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యకారుల ప్రధాన సమస్య అయిన సముద్రం కోత నుండి గ్రామాలను రక్షించడం కడలి కెరటం లాగే వచ్చి వెళ్లి పోతుందంటున్నారు.

# భారీ పేలుళ్లకు ఐసిస్ కుట్ర?

≫ముంబాయి, నాగ్‌పూర్, జార్ఖాండ్‌లోని ఇంకొన్ని ప్రాంతాలలో సోదాలు నిర్వహించారు. మొత్తం 19 చోట్ల ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. బళ్లారిలో ఐసిస్ తరపున కీలకంగా పనిచే స్తున్న మినాజ్ అకా మహమ్మద్ సులేమాన్ సహా ఎనిమిది మందిని ఈ సందర్భంగా అరెస్టు చేశారు. స్థానిక పోలీసులతో కలిసి ఎన్ఐఏ అధికారులు దాడులు చేశారు. దాడుల సందర్భంగా సల్ఫర్, పొటాషియం నైట్రేట్, గన్‌పౌడర్, పదునైన కత్తులు, ఐఇడి బాంబులు, ఇంకొంత ఆయుధ సామాగ్రిని, భారత మిలటరీ యూనిఫాంలు పెద్ద ఎత్తున ఎన్ఐఏ అధికారులు జప్తుచేశారు. బళ్లారిలో జప్తు చేసిన మందుగుండు సామాగ్రితో వందల సంఖ్యలో బాంబులు తయారు చేయవచ్చని ఎన్ఐఏ అధికారులు చెబుతున్నారు. పట్టుబడ్డ మందుగుండు సామాగ్రిని ఎఫ్ఎస్ఎల్‌కు తరలించారు. ఉగ్రవాదులు తమ మధ్య సమాచార మార్పిడికి ఐఎం యాప్‌లను తొలిసారిగా వాడారని తేలింది, కుట్ర అమలు విషయాన్ని దీనిద్వారానే వారు మార్పిడి చేసుకున్నారు. దేశ వ్యాప్తంగా పలుచోట్ల 1993 ముంబాయి తరహాలో వరుస పేలుళ్లకు పాల్పడాలని ఐసిఎస్ ఉగ్రవాదులు, పిఎఫ్ఐ ఉగ్రవాదులు కలిసి వ్యూహాలు రచించినట్లు ఎన్ఐఏ తేల్చింది. కాగా మహారాష్ట్రలో అంతకు ముందు వారం రోజుల క్రితం మహారాష్ట్రలో నిర్వహించిన దాడుల్లో 15 మంది ఐసిస్ ఉగ్రవాదులను ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేయగా వీరిని విచారించిన తరువాత వెలుగు చూసిన సమా చారం ఆధారంగా తాజా దాడులు నిర్వహించారు. పట్టుబడ్డ ఉగ్రవాదులను ఎన్ఐఏ అధికారులు రహస్య ప్రాంతానికి తరలించి విచారించసాగారు.

## వారం - వర్జ్యం

తేది : 19-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
సప్తమి మ.1.07, పూర్వాభాద్ర
రా.12.02, వ.ఉ.7.24-8.55,
దు.ఉ.8.44-9.28, 2) రా.10.47-11.38
శుభసమయం ఉ.5.30-6.15,మూల కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఉన్నత స్థానంలోని వారికి సలహాదారునిగా రాణించే సూచనలు.వాహన యోగ సూచన.

**వృషభం :** అవాంతరాలను అధిగమించి కార్యవిజయాలను సాధిస్తారు. వస్తువుల కొనుగోలు.

**మిథునం :** మొండిబాకీలను రాబట్టుకోవడానికి చేసే ప్రయత్నాలు కొంత వరకు ఫలిస్తాయి.

**కర్కాటకం :** వ్యాపార విస్తరణా అంశాలు కలిసి వస్తాయి. అభిప్రాయ భేదాలు తొలగిపోతాయి.

**సింహం :** కోపాన్ని ఆవేశాన్ని మీ అదుపులో ఉంచుకొనగలిగితే మంచి ఫలితాలు పొందుతారు.

**కన్య :** ఆర్థిక వ్యవహారాలలో నింపాదిగా వ్యవహరిస్తారు. ఋణాలు చాలావరకు తీరుస్తారు.

**తుల :** ఎగుమతి, దిగుమతి వ్యాపారులకు అనుకూలం. ఉద్యోగ అవకాశాలు లాభసాటిగా ఉంటాయి.

**వృశ్చికం :** సన్నిహితులలో ఒకరికి మీరు ఆర్థిక సహాయాన్ని అందిస్తారు. దైవదర్శనం.

**ధనుస్సు :** ఒకే చట్రంలో జీవితం మూస పోసిన విధంగా సాగుతోందని భావిస్తారు.

**మకరం :** ఆదాయ పరిధిని విస్తృత పరచుకోవడానికి క్రొంగొత్త మార్గాలు లభిస్తాయి.

**కుంభం :** అనాలోచిత నిర్ణయాలు చోటు చేసుకుంటాయి. ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి.

**మీనం :** పజాసంబంధాలను మరింతగా విస్తృతపరచుకోవడానికి గాను ఆరాటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

19-12Pg3exHMNWJQEBPRCKLTFF:Layout 1 1/1/02 7:35 AM Page 1



# 23నుండి పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు

**టోకెన్, టిక్కెట్ ఉన్న భక్తులకే ఆలయంలోనికి ప్రవేశం**

**ఎలాంటి సిఫార్సులేఖలు అంగీకరించం**

**పదిరోజుల దర్శనంలో ఒకే ఫలితం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి**



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియలతో బాటు మరో ఎనిమిదిరోజులు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని వైకుంఠద్వారాలను తెరిచి భక్తులకు దర్శనం కల్పిస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. వైకుంఠద్వారంలో స్వామివారిని దర్శించుకుంటే భక్తులు పుణ్యప్రదంగా, అదృష్టంగా భావిస్తారు. ఈనెల 23వతేదీ శనివారం వేకువజామున నుండి జనవరి 1వతేదీ సోమవారం అర్ధరాత్రి వరకు ఆలయంలోపల వైకుంఠద్వారాలను తెరచి ఉంచుతామన్నారు. పదిరోజుల పాటు ప్రొటోకాల్ పరిధిలోని విఐపిలకు, సామాన్యభక్తులకు కల్పించనున్న దర్శనాలు, సౌకర్యాలపై సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహాకిశోర్, సిఇ నాగేశ్వరరావు, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, గోవిందరాజ దీక్షితులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఎఒ శేషశైలేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. వైష్ణవాలయాల సంప్రదాయాలను పాటిస్తూ తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 22వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు వైకుంఠద్వారాలను తెరచి దర్శనాలు ప్రారంభిస్తామన్నారు. జనవరి 1వతేదీ అర్ధరాత్రి 12గంటలకు ఈ వైకుంఠద్వారాలను మూసివేస్తా మన్నారు. పదిరోజుల దర్శనాలకు తిరుమలలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**స్వయంగా వస్తేనే విఐపిలకు బ్రేక్‌దర్శనాలు:** వైకుంఠద్వార దర్శనాలకు అత్యంత ప్రాధాన్యత ఉండటంతో ప్రొటోకాల్ పరిధిలోని విఐపిలు స్వయంగా వస్తేనే వారితోబాటు పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తామని ఇఒ ధర్మారెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి సిఫార్సు లేఖలు అంగీకరించబోమన్నారు. గతంలోలాగే ఈ ఏడాది కూడా విఐపిలకు దర్శనాలు ఉంటా యన్నారు. పదిరోజుల్లో ఏదో ఒకరోజు దర్శనం చేసుకోవడానికి ప్రణాళికలు రూపొందించు కోవాలని విజ్ఞప్తి చేశారు. దర్శనం టోకెన్లు కలిగిన భక్తులు 24గంటల ముందు మాత్రమే తిరుమలకు రావాలని, అప్పుడే ఆలయంలోనికి అనుమతిస్తామన్నారు. టోకెన్లు లేని భక్తులు తిరు మలకు రావచ్చని,అయితే దర్శనం కల్పించ లేమ న్నారు.తలనీలాలు సమర్పించి ఇతర సంద ర్శ నీయ ప్రాంతాలను దర్శించుకోవచ్చన్నారు. టైమ్ స్లాట్ టోకెన్లుపొందిన భక్తులు దర్శన సమయానికిమాత్రమే ఆలయంలోనికి రావాలని కోరారు.

**22నుండి ఆఫ్‌లైన్‌లో టోకెన్లుజారీ:** తిరుమల ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఈనెల 22వతేదీ మధ్యాహ్నం 2గంటల నుండి టోకెన్లను తిరుపతిలోని 9 కేంద్రాల్లో 90 కౌంటర్లద్వారా టోకెన్లు పూర్తయ్యేవరకు 4,23,500 సర్వదర్శనం టోకెన్లు మంజూరు చేస్తామన్నారు.

టోకెన్లు కలిగిన భక్తులకు తిరు మలలో గదులు కేటాయించడం జరుగుతుంద న్నారు.తిరుమలలో గదులు పరిమితంగా ఉండ టంతో తిరుపతిలోనూ బసచేయాలని ఇఒ ధర్మారెడ్డి విజ్ఞప్తిచేశారు. వైకుంఠ ఏకాదశి 23వతేదీ ఉదయం భూదేవిశ్రీదేవిసమేత మలయప్పస్వామి స్వర్ణరథంపై ఊరేగుతారని, 24వతేదీ ద్వాదశిన ఉదయం చక్రత్తాళ్వార్‌కు పుష్కరిణిలో చక్రస్నానం మహోత్సవం జరుగుతుందని తెలిపారు. పదిరోజుల్లో ఏరోజు స్వామి వారిని దర్శించుకున్నా ఒకే ఫలితం లభిస్తుందని చెప్పారు.

# పరిశ్రమలకు నిలయం, పోరాటాల గడ్డ

**ఏఐటియుసి జిల్లా మహాసభల్లో వక్తలు**




శ్రీకాళహస్తిజిల్లా మహాసభల్లో మాట్లాడుతున్న నాగసుబ్బారెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశ్రమలకు నిలయమని, అలాగే ఆది నుంచి పోరాటాల గడ్డ అని ఏఐటియుసి జిల్లా మహాసభల్లో వక్తలు పేర్కొన్నారు. ఇక్కడి మహేష్ కళ్యాణ్ సదన్‌లో ఏఐటియుసి జిల్లా మహాసభలు జరుగుతున్నాయి.శ్రీకాళహస్తి నియోజకవర్గ పాలనలో అరాచకాలు పెచ్చుపెరిగాయని,కార్మికులకు న్యాయం జరగటం లేదని కార్మిక పోరాటాలను ఉధృతం చేయటానికి సిద్ధం చేస్తున్నామని ప్రకటించారు.మహాసభల్లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కార్యదర్శిమురళి, ఉమ్మడి చిత్తూరుజిల్లా నిర్మాణ బాధ్యులు నాగసుబ్బారెడ్డి మాట్లాడారు.104 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటియూసి తిరుపతి జిల్లా మహాసభలు పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో నిర్వహించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశ్రమలకు నిలయమన్నారు. ఉద్యమాలకు అడ్డాగా ఉందన్నారు.ఇలాంటి చోట సంఘ నిర్మాణం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమ విస్తరణకు కొత్త సంఘాల ఏర్పాటు ఆవశ్యకతను గురించి వక్తలు వివరించారు. కార్మిక వర్గాలపై పాలకులు వివక్షత చూపతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పాలకుల నియంతృత్వ పోకడలతో సమ్మె హక్కును కూడా కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. న్యాయమైన తమ సమస్యల పరిష్కారానికి పాలకులు స్పందించనపుడు శాంతియుతంగా సమ్మెలు, ఆందోళనలు చేయటం జరుగుతుందని దానిని కూడా కాలరాయటం దారుణమన్నారు. ఇలాంటి తరుణంలో అసం ఘటిత కార్మికులు ఏకత్రాటిపైకి వచ్చి పాలకులకు బుద్ధి చెప్పాలన్నారు. లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు పోరాటం చేయాలన్నారు. తిరుపతి జిల్లా పరిశ్రమల కేంద్రంగా ఉందని ఇక్కడ ఏఐటియూసిని తిరుగులేని శక్తిగా కార్మికులకుఅండగా నిలిచేందుకు ప్రతి కార్మికుడు సహకరించాలని సమావేశంలో వక్తలు పిలుపు నిచ్చారు.నేడు రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలు చోటు చేసుకున్నాయని వీటికి సంబంధించి ప్రతి కార్మికునికి అర్థమయ్యేలా చైతన్యవంతుల్ని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నేడు రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసారు. లేదంటే అంగన్‌వాడిలకు అండగా ఏఐటియూసి ఉద్యమంలోకి దిగుతుందని సభల్లో ప్రకటించారు.ఈ సభా కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ, సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య, జిల్లా ఆఫీసు బేరర్స్ ఉలిపి శ్రీరాములు, చంద్రశేఖర్‌రెడ్డి, సిహెచ్, శివకుమార్, ఎన్‌డి రవి, వైయస్ మణి, శివ, కే.వై.రాజా, చల పతి, చంద్రబాబు, చాముండేశ్వరి,ఉదయ్, చంద్రయ్య, నాగేంద్ర, జాన్, కత్తిరవి,శశికుమార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## గవర్నర్ జస్టీస్ నజీర్‌కు సాదరస్వాగతం: నేడు వెంకన్న దర్శనం

**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగవర్నర్ జస్టీస్ అబ్దుల్‌నజీర్ సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. ఇక్కడి రచన విశ్రాంతి గృహం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్చాలతో సాదర స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేయనున్న గవర్నర్ మంగళవారం ఉదయం ఆలయంలోనికి చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. గవర్నర్ పర్యటనతో టిటిడి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రెండురోజుల పర్యటనలో భాగంగా తిరుపతిలో జరిగిన వికసిత భారత్ సంకల్పయాత్రలో గవర్నర్ పాల్గొని యాత్ర రథాలను ప్రారంభించారు.

## వెంకన్న ఆశీస్సులకోసం ధనుర్మాసంలో పాదయాత్ర

**కాలినడకన అన్నమయ్యమార్గంలో తిరుమలకు ఆకేపాటి**



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామిపై వేలకీర్తనలు రచించి ఆలపించిన పదకవితాపితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు నడచిన కాలిబాటలో ప్రతి ఏడాది నడచుకుని వచ్చి దేవదేవుడుని దర్శించుకోవడం ఆనవాయితీ అని ఉమ్మడి కడపజిల్లా జడ్పీఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి తెలిపారు. ధనుర్మాసంలో పవిత్రంగా కాలిబాట మార్గంలో వేలాదిమంది స్థానికులతో కలసి నడచిరావడం స్వామివారి అనుగ్రహమేనని విశ్వాసం వెలిబుచ్చారు. మూడు రోజులు కాలినడకన వచ్చి సోమవారం సాయంత్రం తిరుమల పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపం వద్దకు చేరుకున్నారు.ఇక్కడ ఆయనకు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి కోడూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. సుమారు 3వేలమంది భక్తులతో కలసి నడచి వచ్చిన ఆకేపాటిని పలకరించి స్వామివారి దర్శనం వివరాలు తెలుసుకున్నారు.

వీరంతా సాధారణ దర్శనంలో క్యూలైన్లో వెళ్ళి ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

# భార్యనుగొంతు కోసి హత్య చేసిన భర్త

**కుటుంబ కలహాలే కారణమంటున్న పోలీసులు**



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** భార్యపై అనుమానంతో భర్త భార్యను గొంతు గోసి హత్య చేసిన సంఘటన సోమవారం ఉదయం ప్రకాశం జిల్లా టంగుటూరులోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోగల పోతల చెంచయ్య వెస్ట్ కాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోతల చెంచయ్య వెస్ట్ కాలనీలో సంతోషమ్మ(30) ఆమంచి బాబు అనే ఇరువురు దంపతులు కాలనీలో నివసిస్తున్నారని, ఏమైందో గాని సోమవారం ఉదయం 9గంటల సమయంలో భర్త ఆమంచి బాబు భార్య సంతోషమ్మను గొంతు కోసి హత్య చేసి బాత్రూమ్‌లో పడవేసి పరారైనట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలియగానే సింగరాయకొండ సీఐ రంగనాథ్,ఎస్సై ఖాదర్‌భాషా పోలీసు సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జాతీయ స్థాయిలో అద్భుతాలు సృష్టించిన ఇంధన శాఖ అధికారులకు సీఎం జగన్ అభినందన

**వరుసగా ఎపికి రెండోసారి జాతీయ ఇంధన కన్జర్వేషన్ అవార్డు-2023 అవార్డు**



జాతీయ స్థాయిలో సాధించిన ఇంధన సామర్థ్య అవార్డుతో సీఎం జగన్‌ను కలిసిన అధికారులు

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయిలో ఇంధనశాఖ అద్భుతాలను సాధిస్తున్న ఆ శాఖ అధికార యంత్రాన్ని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందించారు. ఏపీకి అత్యుత్తమ ఇంధన సామర్థ్య అవార్డు లభించింది.ఇటీవల ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ చేతుల మీదుగా ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి కె.విజయానంద్ ఈ అవార్డును అందుకున్నారు.ఆయనతో ఏపీఎస్ఈసీఎం చీఫ్ ఎగ్జ్యూటివ్ ఆఫీసర్ బిఏవీపీ కుమార్‌రెడ్డి అవార్డు ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం విజయానంద్ ఈ అవార్డును సీఎం జగన్ కలిసి చూపించారు. ప్రతిష్ఠాత్మక జాతీయ ఇంధన కన్జర్వేషన్ అవార్డు-2023ని మన రాష్ట్రానికి వరుసగా రెండవ పరాయ్యం లభించినట్లు వివరించారు.వారిని సీఎం జగన్ ప్రశంసిస్తూ ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఇటువంటి మరిన్ని విజయాలను ఇంధన శాఖ సాధించాలని సీఎం జగన్ అన్నారు.ఇంధన నియంత్రణ,పొదుపు అత్యంత అవశ్యకంశాలు అన్నారు.ఏపీలో ఇంధన ఉత్పాదక సామర్ధ్యంలో ఇన్నోవేటివ్ ఆలోచన లను అమలు చేయాలన్నారు.

డిస్కం అధికారుల నడుమ సమన్వయత ఉంటే మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామన్నారు. తమను ఎంతగానో ప్రోత్స హిస్తున్న ఇంధన శాఖ అధికారులు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఏపీ జెన్‌కో ఎండీ కెవిఎన్ చక్రధర్ బాబు,ఏపీ ట్రాన్స్ కో జెఎండీ(విజిలెన్స్, సెక్యూరిటీ) తదితరులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# మృత్యుంజయునికి అభిషేకాలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకళ్యాణోత్సవం దృశ్యం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఒక ఉత్సవం నిర్వహించడం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చక ద్రూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణ లతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు

**లారీతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం**

**పోలీసుల అదుపులో 16 మంది తమిళనాడు వాసులు**

**సత్యవేడు, డిశంబరు 18, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని ఇందిరానగర్ వద్ద ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేసుకున్న ఓప్రయివేట్ ఎర్రచందనం గోడౌన్ నుండి ఎర్రచందనం దుంగలను చోరీకి పాల్పడి, లారీలో అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుండగులుపై సోమవారం ఉదయం టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. సినీఫక్కీలో లారీని వెంబడించి లారీతో సహా నాలుగు టన్నులకు పైగా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఎర్రచదనం అక్రమ రవాణాకు పాల్పడిన 16 మంది తమిళనాడు ప్రాంతానికి చెందిన ఎర్రచందనం అక్రమరవాణా దొంగల ముఠా సభ్యులుగా టాస్క్‌ఫోర్స్ అధికారులు గుర్తించారు. పట్టుబడిన వారిలో ఒకరు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఉన్నట్లు సమాచారం. ముందస్తు సమాఛారంతో వారం రోజులుగా ఇక్కడే పాగా వేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు, సోమవారం వేకువజామున ఎర్రచందనం గోడౌన్ కాపలాదారులను కట్టివేసి ఎర్రచందనం దుంగల అక్రమ రవాణాకు పాల్పడిన దుండగులపై చాకచక్యంగా దాడులు నిర్వహించడం జరిగింది. దాదాపు 30మంది టాస్క్‌ఫోర్స్ అధికారులు, స్థానిక సిఐ శివకుమార్ రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐ నాగార్జున్ రెడ్డి, ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు ఈ దాడుల్లో పాల్గొనగా, టాస్క్‌ఫోర్స్ అధికారులు ఈకేసును స్థానిక పోలీసులకు అప్పగించారు.



సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన జనసేన కృష్ణాజిల్లా పెడన నేతలు

# సిఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన జనసేన నేతలు

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ కీలకనేతలు సోమవారం సీఎం జగన్ సమక్షంలో అధికార వైఎస్సార్సీలో చేరారు.తన మజిలీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సీఎం జగన్. పెడనకు చెందిన యడ్లపల్లి రామ్‌సుధీర్‌తో పాటుగా లోకేష్,పొలగాని లక్ష్మీనారాయణ,మద్దాల పవన్, తోట జగదీష్, ప్రసాద్‌లు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన అనంతరం యడ్లపల్లి రామ్‌సుధీర్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల మనోభావాలతో సంబంధం లేకుండా టీడీపీలో జనసేన దాదాపు కలిపేసిన పవన్ కల్యాణ్ తమను నమ్మించి మోసగించాడన్నారు. బీసీ. ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, అగ్రవర్ణ పేదల సంక్షేమానికి రాజకీయాలకతీతంగా సీఎం జగన్ సంక్షేమాన్ని అందిస్తున్నారన్నారు.ఆయన ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుంటే పవన్,టీడీపీ నేత చంద్రబాబుతో కలిసి వాటిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారన్నారు. తాము రాజకీయాల్లో ఉన్నంత కాలం సీఎం జగన్ వెంటే నడుస్తామన్నారు. ఇప్పటి వరకు పవన్‌తో కలిసి నడిసి తప్పు చేసామన్నారు.రాజకీయాలకతీతంగా అన్ని వర్గాలకు మంచి చేస్తున్న సీఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు,మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ విధానాలు నచ్చకనే ఇప్పటివరకు ఆయనను వెన్నంటి ఉన్నవారంతా జనసేన నుంచి బయటకు వస్తున్నారన్నారు.పార్టీలోకి నూతనంగా వచ్చిన వారందరికి ఆయన స్వాగతం పలికారు.

# విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థిగా బిసిని నిలబెడితే స్వాగతిస్తా: కేశినేనినాని



**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పార్లమెంటుకు బిసిని తెలుగుదేశం అభ్యర్ధిగా నిలిపితే స్వాగతిస్తానని ఎంపీ కేశినేని నాని స్పష్టం చేసారు.కాల్‌మనీ రాకెట్లుగాళ్ళను, భూకబ్జాదారులను బీసీ అభ్యర్థుల పేరిట నిలబడితే పరిస్థితులు మరో విధంగా ఉంటాయన్నారు. పార్టీల మధ్య పొత్తులపై విజయవాడ ఎంపీ కేశినేని నాని ఆశక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో పొత్తులు కొత్తకాదన్నారు. బిజెపి కూడా అనేక పార్టీలతో పొత్తులు పెట్టుకుని అధికారంలోకి వచ్చిందన్నారు. భావ సారూప్యత ఉన్న పార్టీలు కలవడం ద్వారా ప్రజలకు, రాష్ట్రానికి మంచి జరుగుతుందని తెలిపారు. ప్రాంతం, రాష్ట్రం,దేశం మంచి కోరుకునే వారు కలుస్తారన్నారు. కొన్ని సార్లు పొత్తులపై కొంతమంది విమర్శలు చేస్తారన్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం టీడీపీ జనసేన కలిసి పని చేస్తాయని కేశినేని నాని స్పష్టం చేశారు. బీసీ లంటే నీతి, నిజాయతీతో పని చేసేవారు. మా గోగుల రమణ ఐదేళ్లు డిప్యూటీ మేయర్‌గా నిజాయితీకి నిదర్శనంగా నిలిచారు. కాల్‌మనీ, సెక్స్ రాకెట్, గూండాగిరీలు ఉన్న వాళ్లు బీసీలు కాదు.నిరుపేదలు అయినా క్యారెక్టర్ ఉంటే కాళ్లకు దండం పెడతాం.ప్రజలను పీడించి, అక్రమంగా వేలకోట్ల రూపాయలుదోచుకున్న వారు బీసీలు కాదు. పార్టీకోసం పనిచేసే బీసీలు విజయవాడలో చాలా మంది ఉన్నారు.ఇటువంటి వారి గెలుపునకు నేనే పనిచేస్తా అని ఎంపీ కేశినేని నాని పేర్కొన్నారు. టీడీపీలో కొందరు భూకబ్జాదారులు, అవినీతి పరులన్నారని,వారిని పార్టీకి దూరంగా ఉంచడం మంచిదన్నారు.



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

# వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రజలతో ఉయ్యాల జంపాల

**బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆక్షేపణ**

**పార్వతీపురం (మన్యం జిల్లా) డిసెంబర్ 18 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలతో ఉయ్యాల జంపాల ఆట ఆడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆక్షేపించారు. సోమవారం ఆమె పార్వతీపురంలోని స్థానిక అడ్డాపుశీల వద్ద నిర్మిస్తున్న టిడ్కో గృహాలను సందర్శించారు. టిడ్కో గృహాలను 2000 సంవత్సరంలో అందించాల్సి ఉండగా ఇప్పటికీ పూర్తి అవ్వకపోవడంపై ఆమె మండిపడ్డారు. టిడ్కో అధికారులు ఇళ్ళ నిర్మాణం రెండు నెలల్లో పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని ఆమెకు చెప్పారు.అయితే, ఇప్పటికి కరెంటు పనులు, ప్లంబింగ్ పనులు పూర్తవ్వలేదని, ఇవన్నీ పూర్తి కాకుండా ఎలా అందచేగలరని ఆమె ఈ సందర్భంగా అధి కారులపై మండిపడ్డారు. టిడ్కో గృహాల సందర్శన అనం తరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా తీసుకుని టిడ్కో గృహాలను నిర్మిస్తుంటే ఆ గృహాలు మొత్తం రాష్ట్ర ప్రభుత్వ నిర్మించి పేదలకు ఇస్తు న్నట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ ప్రభు త్వ హయాంలో ఎటు చూసినా అవినీతే కనిపి స్తోందని, ప్రజలెవరికీ న్యాయం చేసే పరిస్థి తి లేదన్నారు.

రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్టు తెలి పారు. పార్టీని బలోపేతం చేసే దిశగా తమ వంతు కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ**

**ఇ-వేలం ప్రకటన**

No.PSOCII/25/e-auction/2023-24, తేది: 16.12.2023

ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే అనే ప్రాతిపదికన కరీంనగర్ & ఉప్పల్ నందు గల పనికి రాని వాహనాలు/బస్ బాడీస్/మెటీరియల్/టైర్లు/టైర్ మెటీరియల్ మొదలగు వాటి ఇ-వేలం M/s NCDEX e Markets Ltd. Hyd వారిచే దిగువ తెలిపిన తేదీలలో నిర్వహించబడును. 1) కరీంనగర్ (KRMR): 20.12.2023, 2) ఉప్పల్ (HZ/UPL): 28.12.2023. ఇతర వివరములకు www.neml.in (ఫోన్ నెం.8121156977 & 7569819838) మరియు TSRTC వెబ్‌సైట్: https://tsrtc.telangana.gov.in (Tenders)ను చూడగలరు.

సం/- చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్

DIPR.No.8754-PP/CL/Advt/1/2023-24, తేది: 18.12.2023

# ఉచితంగా ఇంటి స్థలాలంటూ నిరుపేదలకు ఆశలు!



మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

### ఒక్కొక్కరి వద్ద రూ.200 తీసుకొని హద్దులతో 120 గజాల భూమి అప్పగింత

### జగిత్యాలకు భారీగా తరలివచ్చిన మహిళలు.. ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

### ఏడుగురు సిపిఎం నాయకులపై కేసు నమోదు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఉచితంగా ఇంటి స్థలాలు ఇస్తున్నామని తెలుపడంతో అనేకమంది మహిళలు తరలివచ్చి ధరఖాస్తు చేసుకుంటున్నారు. జగిత్యాల జిల్లా రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులో 220 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. కాగా గత మూడు నెలల నుండి సిపిఎం నాయకులు ఈ ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు ఉచితంగా 120 గజాల ప్లాటు ఇస్తున్నామని తెలప దంతో జగిత్యాల జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి అనేకమంది మహిళలు తరలిరాగా వారి వద్ద నుండి రూ.200 తీసుకుంటూ 120 గజాల ఇంటి స్థలానికి హద్దులపెట్టి వారి పేర్లు నమోదు చేసుకుంటు న్నారు. ఇట్టి విషయం తెలియడంతో సోమవారం జగిత్యాల జిల్లా నుండి కాక సిరిసిల్ల, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, పెద్దపల్లి తదితర జిల్లాల నుండి మహిళలు సుమారు 5000 మంది వరకు జగిత్యాల చేరుకున్నారు. మొదట కలెక్టర్ కార్యాలయం అక్కడ పోలీస్ బందోబస్తు ఎక్కువగా ఉండడం చేత కలెక్టర్‌ను కలవలేకపోయారు. అక్కడ నుండి ఆర్డీవో కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించారు. అనంతరం ఒక్కొక్కరి వద్ద నుండి ధరఖాస్తులు తీసుకొని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. పట్టించుకోని రెవెన్యూ అధికారులు,గత మూడు నెలల నుండి ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు ఇస్తున్నట్లు సిపిఎం నాయకులు ప్రచారం చేయడంతో అనేకమంది తరలివస్తూ రూ.200 వారి వద్ద తీసుకొని 120 గజాల భూమి హద్దులు పెట్టి వారి పేరు నమోదు చేసుకుని వారికి అప్పగించడంతో ఆ స్థలంలో గుడిసెలు నిర్మించు కున్నారు. ప్రభుత్వం భూమి కేటాయింపుపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈరోజు 5000 పైన మహిళలు జగిత్యాలకు వచ్చి ధర్నాలు చేయడం ఎంత వరకు సమంజసం అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో మహిళల ర్యాలీ, ధర్నా**

ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పిలుపునివ్వగా వివిధ ప్రాంతాల నుంచి మహిళలు జగిత్యాలకు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆ ధార్‌కార్డులు, ధరఖాస్తులతో జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. కలెక్టరేట్ నుంచి భారీ ర్యాలీగా యావర్‌రోడ్డు మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లిన మహిళలు ధర్నా చేపట్టి అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. మహిళలతో కలిసి సిపిఎం రాష్ట్ర,జిల్లా నాయకులు హాజరై వారితో ర్యాలీలో పాల్గొన్నారు. నర్సింగాపూర్‌లోని ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకునేందుకు ప్రోత్సహించిన ఏడుగురు సిపిఎం నాయకులపై జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# కిటకిటలాడుతున్న ఆర్టీసి బస్సులు

### ● జీరో టికెట్ జారీతో తేలిన లెక్క

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణలో మహాలక్ష్మి పథకం ఆర్టీసీ బస్సులపై పెద్ద ప్రభావమే చూపిస్తోంది. గతంతో పోలిస్తే ప్రతీ రోజు 13 లక్షల మేర ప్రయాణికుల సంఖ్య పెరిగింది. అదనంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న వారిలో 90 శాతం మహిళలే అని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. ఈ కారణంగా ఆర్టీసీకి రోజువారీ ఆదాయం దాదాపు రూ.4.50 కోట్లు పెరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించినందున టికెట్ రూపంలో నేరుగా ఆర్టీసీకి ఆదాయం తగ్గింది. అయితే, ఈ పథకంతో ఆర్టీసీ కోల్పోయే ఆదాయాన్ని ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేయనున్నందున సంస్థకు అదనపు ఆదాయం సమకూరుతుంది. గతంలో సాధారణ రోజుల్లో ఆర్టీసీకి ప్రతీ రోజూ రూ.13 నుంచి 14 కోట్ల వరకు ఆదాయం వస్తుండగా, ఇప్పుడది రూ.18.25 కోట్లకు చేరుతోంది. గతంలో సాధారణ రోజుల్లో ప్రతీ రోజు ఆర్టీసీ బస్సుల్లో 25 నుంచి 30 లక్షల మంది ప్రయాణించే వారు. ఇప్పుడా సంఖ్య 43 లక్షలు దాటుతోందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. దీంతో ఈ పథకం ప్రారంభమయ్యాక 40 శాతం పెరిగినట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా ఆర్టీసీ బస్సుల్లో సోమవారం రద్దీ అధికంగా ఉంటుంది. మామూలు రోజుల్లో సగటున 28 లక్షల మంది ప్రయాణిస్తే సోమవారాల్లో ఆ సంఖ్య దాదాపు 6 లక్షలు అధికంగా ఉంటుంది. గత సోమవారం 51 లక్షల మంది ప్రయాణించినట్లు ఆర్టీసీ అధికారులు తేల్చారు. మూడు రోజుల నుంచి జీరో టికెట్ జారీతో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళుతున్నారు ? ఎంతమంది ప్రయాణిస్తున్నారు అనే అంశాలపై ఆర్టీసీ అధికారులకు స్పష్టత వచ్చింది. దీనికి ఎంత చెల్లించాలో లెక్కించి ప్రభుత్వం ఆ మొత్తాన్ని ఆర్టీసీకి చెల్లించనుంది.

# జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలి

### గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయండి

### అధికారులతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు పాలన అందించే విదంగా అధికారులు ప్రజలకు జవాబుదారి తనంతో విధులునిర్వహించాలని గ్రామాల అబివృద్ధి కోస వాటి అవసరాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథని మండల పరిషత్తు అధ్యక్షుడు కొండ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్తు సర్వసబ్య సమావేశానికి ఆయన ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మండలస్థాయి అధికారులకు ప్రజలు వినతి పత్రాలు అందిస్తే వాటిని సత్వరమే పరిష్కారం అయ్యేవిదంగా చూడాలన్నారు. ముఖ్యంగా రెవెనూ య అధికారులు ఈవిషయంలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికల తరువాత ప్రజల నిర్ణయం మేరకు నూతన ప్రభుత్వం ఏర్పాటైందని ఇక పై మంథని నియోజకవర్గంలో వ్యక్తి కేంద్రంగా కాకుండా ప్రజల కేంద్రంగా ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగుతుందన్నారు. ప్రభుత్వ పాలనలో అన్ని జవాబుదారి తనం తీసుకవస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ అధికారలు ఇకనుండి నిబంధనలకు అనుగుణంగా విధులను నిర్వహించాలన్నారు. అధికారులపైన ఏలాంటి రాజకీయ ఒతి _డిలు ఉండవని ప్రజలకు సుపరిపాలన అందించటంలో తనవంతు పూర్తి సహకారం ఉంటుందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారెంటీల అమలు దిశగా ప్రభుత్వం



మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. అర్హులైన వారందరికి ఆరుగ్యారెంటీలు అందేవిధంగా అధికారులు తమవంతు కృషిచేయాలన్నారు. మంథని అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోవటం జరుగుతుందని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిదులు కేటాయించి త్వరిత గతిన అభివృద్ధ అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు గ్రామాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు.

# 20న డిఇఇసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్

### 30న సీట్ల కేటాయింపు

### డిఇఇ సెట్ కన్వీనర్ శ్రీనివాసాచారి

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని డైట్ కాలేజీల్లో డీఈఈసెట్‌లో ప్రవేశాల కోసం గతంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కాని వారు ఈ నెల 20న జిల్లాల్లోని డైట్ కాలేజీల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం హాజరుకావాలని డీఈఈసెట్ కన్వీనర్ శ్రీనివాసాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీటు కోసం వెబ్ ఆప్షన్లను ఈ నెల 22 నుంచి 27 వరకు ఇవ్వాలని సూచించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 30న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన అభ్యర్థులు జనవరి 1, నుంచి 3 వరకు ఫైనల్ అడ్మిషన్ లెటర్‌ను డౌన్‌లోడ్ చేసుకొని జనవరి 5 లోపుగా కాలేజీల్లో చేరాలని పేర్కొన్నారు. జనవరి 8 నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. 2023-25 విద్యా సంవత్సరంకు సంబంధించిన అడ్మిషన్లను పూర్తి చేయనున్నట్టు చెప్పారు.



# రవాణా, బిసి శాఖ మంత్రిగా పొన్నం బాధ్యతల స్వీకారం

### టిఎస్ఆర్టీసి, రవాణా శాఖకు చెందిన మూడు ఫైళ్లపై సంతకం

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు సోమవారం ఆయన తెలంగాణ సచివాలయంలోని తన చాంబర్‌లో వేద పండితుల పూజా కార్యక్రమంతో బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పొన్నం కుటుంబ సభ్యులు, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కాగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పొన్నం టీఎస్ఆర్టీసీ, రవాణా శాఖకు సంబంధించిన మూడు ఫైళ్లపై సంతకం చేశారు. మొదటగా ఆర్టీసీ ఫైల్‌పై రూ.375 కోట్ల నిధులు విడుదల చేస్తూ మొదటిసంతకం చేశారు. మంత్రితో రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్ సంతకం చేయించారు. ఆర్టీసీకి 3వ త్రైమాసిక బడ్జెట్ కింద పలు రాయితీలకై రూ.375 కోట్ల నిధులు మంత్రి పొన్నం విడుదల చేశారు. బస్‌పాస్‌లకు రాయితీల ఖర్చు రీయింబర్స్‌మెంట్ కోసం రూ.212.50 కోట్లను విడుదల చేస్తూ ఒక ఫైలుపై సంతకం చేశారు. అలాగే, అదే సంవత్సరానికి గాను రూ.162.50ను విడుదల చేస్తూ మరొక ఫైల్‌పై ఎల్. రాజ్యలక్ష్మి, హెడ్ ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్‌కు రూ.లక్ష మెడికల్ క్లెయిమ్ మంజూరు చేస్తూ మూడో ఫైల్‌పై సంతకం చేశారు. అలాగే, కరోనా సమయంలో మృతి చెందిన రవాణా శాఖ ఉద్యోగి పండు బాబు కుటుంబానికి రూ.లక్ష పరిహారంకు సంబంధించిన ఫైల్‌పై కూడా పొన్నం సంతకం చేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పొన్నంను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వివేక్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో పాటు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, వాణి ప్రసాద్, టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆసిఫాబాద్ జడ్‌పి ఛైర్‌పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘానికి బిఎస్‌పి డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ పదవికి తక్షణమే ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి కందికంటి విజయ్‌కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం ఏజెన్సీ ఏరియాలోని ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పదవి ఎస్టీ(మహిళ)కు రిజర్వు చేయబడ్డస్థానంలో జనరల్ కేటగిరీకి చెందిన ప్రస్తుత జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కోనేరు కృష్ణారావును తాత్కాలికంగా ఛైర్మన్‌గా ఎంపిక చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. రాజ్యాంగం ప్రకారం ఆదివాసీ గిరిజన మహిళలకు కేటాయించిన స్థానంలో దక్కిన హక్కులను ఆధిపత్య వర్గాలు తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జిల్లాలో మొత్తం 15 జడ్‌పీటీసీలకు గానూ నలుగురు ఆదివాసీ గిరిజన మహిళలు జడ్‌పీటీసీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎటువంటి కాలయాపన చేయకుండా తక్షణమే ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించి ఆస్థానంలో ఎస్టీ(మహిళ)ను ఎంపిక చేయాలని కోరారు. ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి ఎన్నికలు జరిగేలా చూడాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.




నర్సాపూర్‌లో భూనిర్వాసిత రైతుల పాదయాత్ర

# కొండపోచమ్మ సాగర్ కెనాల్ ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలి

### భూనిర్వాసితుల భూములను కాపాడాలంటూ రైతుల పాదయాత్ర

**నర్సాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** కొండపోచమ్మ సాగర్ సంగారెడ్డి కెనాల్ మెయిన్ ప్రాజెక్ట్ కాలువ రిచ్ 2 కాలువ పనులు రద్దు చేయాలని. భూసేకరణ నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల రైతులు కాళేశ్వరం బాధితుల భూసాధన కమిటీ అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుద్దాం భూములను కాపాడుదా మన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం పలు గ్రామాల రైతులు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర మండల పరిధిలోని పెద్ద చింతకుంట శివారులోని జలహనుమాన్ ఆలయం వద్ద ప్రారంభమై హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వరకు కొనసాగనుంది. ఈ పాదయాత్రలో తిమ్మాపూర్, పిల్లుట్ల, బ్రాహ్మణపల్లి, గొల్లపల్లి లింగాపూర్, పెద్దచింతకుంట, చిన్నచింతకుంట గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. రైతులు మాట్లాడుతూ మా గ్రామాల నుండి వెళుతున్న కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్ట్ పనులు నిలిపి వేయాలని ప్రాజెక్ట్ ను పూర్తిగా రద్దు చేయాలన్నారు.

# మంత్రుల పేషీల్లో మునుపటి సిబ్బందికి బైబై

### పాతవారిని పక్కన పెట్టాల్సిందే

### పిఎ, ఓఎస్డీ, పిఆర్వోల నియమాకంలో ఆంక్షలు

### ముఖ్యమంత్రి కార్యాలయ పర్యవేక్షణలో రిక్రూట్‌మెంట్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** ఇప్పటికే అధికారుల ప్రక్షాళన ప్రారంభించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తాజాగా మంత్రుల పేషీల్లో సిబ్బంది నియామకం విషయంలోనూ దృష్టి సారించింది. మంత్రుల కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది నియామకం విషయంలో పలు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మంత్రుల పేషీల్లో సిబ్బంది నియామకం పట్ల పలు ఆంక్షలు విధించింది. ఇష్టానుసారంగా సిబ్బందిని నియమించుకునే వీలు లేకుండా పరిమితులు విధించింది. పర్సనల్ సెక్రటరీ (పీఎస్‌న), ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్‌డీ) నుండి పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (పీఆర్వో) వరకూ ఎవరిని నియమిస్తున్నా ముందు ముఖ్యమంత్రి కార్యాలయం అనుమతి తప్పనిసరి చేసింది. సీఎం కార్యాలయ అధికారుల పర్యవేక్షణ, అనుమతిని తప్పనిసరి చేసింది. మంత్రులు సిఫారసు చేసిన వారిపై అవసరమైతే ఇంటిలిజెన్సీతో విచారణ చేయించిన తదుపరే వారిచ్చే నివేదిక ఆధారంగా ముఖ్యమంత్రి కార్యాలయం సంబంధిత సిబ్బందికి అనుమతిని ఇవ్వనుంది. గత ప్రభుత్వంలో మంత్రుల వద్ద పని చేసిన వారినెవరినీ ప్రస్తుత మంత్రులెవరూ నియమించు కోరాదని సీఎం కార్యాలయం నుండి అంతర్గతంగా స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. ప్రధానంగా గత ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు కలిగిన వారు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని నిర్ణయించింది. గత ప్రభుత్వ హయంలో పలువురు మంత్రుల పీఏ, పీఎస్, పీఆర్వోలపై విమర్శలు వచ్చాయి. సీఎం పీఏగా అజిత్‌రెడ్డిని ఉన్నపళంగా పక్కన పెట్టారు. సీఎం పీఆర్వో విజయకుమార్ అకస్మాత్తుగా రిజైన్ చేశారు. అదేవిధంగా మంత్రుల పేషీల్లో మియాపూర్ భూ కుంభకోణంలో పీఎస్ పాత్ర, మరో మంత్రి పేషీలో పనిచేసిన హరీష్, అశోక్‌లను క్యాసినో కేసులో ఈ డీ విచారించడం, ఇంకో మంత్రి పీఆర్వో సెటిల్‌మెంటలు వంటి పలు సంఘటనలు గత ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చాయి. అటువంటి సంఘటనలు ప్రస్తుత ప్రభుత్వంలో పునరావృతం కాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. అంతేకాకుండా మంత్రుల కార్యాలయాల్లో జరిగే కార్యకలాపాలను ప్రతిక్షాలకు లీక్ చేసేవారు, ఇతర పార్టీల సానుభూతి పరులకు ఎక్కడా చోటు లేకుండా సిబ్బంది నియామకం పట్ల ఆచి తూచి నిర్ణయం తీసుకోవాలని సూచనలు చేసినట్లు సమాచారం. మంత్రుల వద్ద పనిచేసేందుకు ఆసక్తి చూపే అధికారులు, సిబ్బంది పట్ల జాగరూకతతో, వారి గుణగణాలు, చివరకు వారి కుటుంబ సభ్యుల వివరాలను కూడా సేకరించాల్సి ఉంటుంది. ప్రతీ మంత్రీ తమ పేషీల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది వివరాలను ముందుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి విధిగా పంపాల్సి ఉంటుంది. ఇంటిలిజెన్సీ వర్గాల నుండి రిపోర్టు తెప్పించుకుని వాటిని పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే వారి నియామకం పట్ల తుది నిర్ణయం తీసుకోనుంది.

# లిఫ్ట్ ఇస్తానని మాయమాటలు చెప్పి యువతిపై అర్థరాత్రి సామూహిక అత్యాచారం



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఎసిపి జైపాల్‌రెడ్డి

### ఐదుగురు నిందితుల అరెస్టు, రిమాండ్

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 18, ప్రభాతవార్త:** తార్నాకలో లిఫ్ట్ పేరిట ఓ యువతిపై ఐదుగురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ సంఘటన లాలాగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ నెల 7న ఘటన జరిగినా పోలీసులు గోప్యంగా ఉంచారు. ఘటన గురించి ఈస్ట్‌జోన్ ఎసిపి జయపాల్‌రెడ్డి, సిఐ మధులత తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 7న అర్థరాత్రి లాలాగూడ రైల్వేక్వార్టర్స్ వద్ద లాలాపేట్‌కు చెందిన ఓ యువతి ఒంటరిగా నడుచుకుంటూ వెళుతుండగా ఆమె వద్దకు లాలాపేటకు చెందిన బర్మా ఏసు (32) ఆక్టివాపై వచ్చి తాను డ్రాప్ చేస్తానంటూ మాయ మాటలు చెప్పడమే కాకుండా తార్నాకలో దింపుతానని లిఫ్ట్ ఇచ్చాడు. అయితే ఆమెను మాటల్లోపెట్టి ప్రశాంత్‌నగర్‌లోని రైల్వే క్వార్టర్స్ ప్రాంతం లోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. వెంటనే తన స్నేహితులైన మల్కాజిగిరి చెందిన సేతు మధుయాదవ్ (31), మౌలాలి ప్రశాంత్‌నగర్‌కు చెందిన సిరిగిరి ప్రశాంత్‌కుమార్ అలియాస్ మిల్కీ బాయ్(20), పస్తం తరుణ్ కుమార్ అలియాస్ పూరి(20), ఉప్పుగూడకు చెందిన కేజోజు రోహిత్ అలియాస్ టక్కర్ కిట్టు(19)లను ఫోన్‌చేసి రప్పించుకున్నాడు. ఆ తర్వాత ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. అనంతరం నిందితులు ద్విచక్రవాహనంపై ఆమెను తార్నాకలో వదిలిపెట్టి వెళ్లారు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారు. దీంతో బాధితురాలు భయం తో మిన్నకుండిపోయింది. అయితే కుటుంబసభ్యులు ఆమె అన్య మనస్కంగా, మూభావంగా ఉండటంతో గమనించి ప్రశ్నించగా అసలు విష యం బయటపడింది. దీంతో బాధితురాలి కుటుంబసభ్యులు వెంటనే లాలాగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు 10 రోజుల తరువాత నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. విలేకరుల సమావేశంలో డిఐ ప్రభాకర్, ఎస్సైలు నాగరాజు, సాహెద్ పాష, ప్రకాశ్ రెడ్డి, ఆంజనేయులుతోపాటు క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

# కాల్వపల్లి గ్రామమంతా వింత వ్యాధి?

### భయాందోళనలో గ్రామస్తులు...

### ఒకరికి వస్తే ఇంట్లో అందరికీ వచ్చినట్టే

### ముందు జ్వరం, కీళ్లవాపు, దురద, నొప్పులు

### గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు?

**గరిడేపల్లి, డిసెంబరు 18, ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కాల్వపల్లి గ్రామంలో అంతుచిక్కని వ్యాధి కలవరం సృష్టిస్తుంది. గ్రామంలోని ఒక వీధిలో మొదలైన ఈవింత వ్యాధి 20రోజులలో గ్రామం మొత్తం వ్యాపించింది. దీంతో గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈవ్యాధి ఇంటిలో ఒకరికి వస్తే చాలు ఇంటిల్లిపాది వ్యాపిస్తుంది. దీంతో గ్రా మస్తులు ఏం చేయాలో పాలుపోని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. జ్వరంతో మొదలయ్యి రెండు రోజుల్లో జ్వరం తగ్గి అనంతరం కీళ్ల వాపు,విపరీతమైన నొప్పులు వస్తున్నాయని, ఈకీళ్లవాపు నొప్పులు వచ్చిన వారిలో కొంతమంది నడిచే పరిస్థితి కూడా లేదని గ్రామస్తులు తెలిపారు. స్థానిక ఆర్ఎంపిలతో పాటు హుజుర్‌నగర్, కోదాడు, ఖమ్మం ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకున్నప్పటికి పలితం లేదని, ఇరవై రోజులైనా నొప్పులు తగ్గటం లేదని తెలిపారు. విషయం తెలిసిన వైద్య బృందం ఒకరోజు క్యాంపు నిర్వహించి రక్తనమూనాలు సేకరించా రు. అయితే రక్త పరీక్షల్లో ఏమి తేలలేదని, కేవలం వైరల్ ఫీవర్ అంటున్నారని గ్రామస్తులు తెలిపారు. అయితే ఒకరితో మొదలయ్యి నేడు ఊరంతా పాకిందని దాదాపు గ్రామంలో ఈవ్యాధి సోకని వారు ఎవరులేరని మాజి స ర్పంచు సూరయ్య తెలిపారు. ఈవ్యాధి సోకిన వారిని ఎవరైన చూసేందుకు వస్తే వారికి కూడా వ్యాపిస్తున్న విషయాన్ని గమనించినట్లు ఆయన తెలిపారు. అదే గ్రామానికి చెందిన సత్యనారాయణ అనే బస్సు డ్రైవర్ ఈవ్యాధి బారిన పడి 20రోజులయ్యిందని ఖమ్మం ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్నట్లు తెలిపారు. అక్కడ రక్త పరీక్షలో వైరల్ జ్వరంగా తేలినట్లు వైద్యులు తెలిపినట్లు చెప్పారు. అయితే జ్వరం తగ్గిన అనంతరం భరించలేనంత కీళ్ల నొప్పులు, వాపులు, దురద వసుందని జ్వరం తగ్గి 20 రోజులు దాటినా ఇప్పటికి కీళ్ల నొప్పులు తగ్గలేదని తెలిపారు.



కాల్వపల్లిలో ఈ వ్యాధి సోకి వాపుతో ఒక వ్యక్తి కాళ్లు

**మండల వైద్యాధికారి వివరణ**

మండలంలోని కాల్వపల్లిలో ఈరకమైన వ్యాధి సోకిన విషయం వాస్తవమేనని తెలిపారు. ఈవిషయం తెలిసిన వెం టనే అప్రమత్తమై గ్రామంలో రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. అయితే రక్త పరీక్షల్లో డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా లాంటి వ్యాధులున్నట్లు తేలలేదని తెలిపారు. ఈవిషయాన్ని జిల్లా వైద్యాధికారులకు తెలియచేసినట్లు తెలిపారు. కాల్వపల్లిలో మంగళ వారం నుంచి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం



## వారణాసిలో ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

**వారణాసి,డిసెంబరు 18:** ప్రధాని మోడీ రెండు రోజుల పర్యటనలో భాగంగా తన నియోజకవర్గం వారణాసిలో ఉన్నారు. దీనిలో భాగంగా సోమవారం ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యానకేంద్రమైన స్వర్‌వేద్ మహామందిరాన్ని ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి ఈ కేంద్రాన్ని పరిశీలించారు. ఒకేసారి 20వేల మంది ఏకకాలంలో ధ్యానం చేసుకునేందుకు వీలుగా దీనిని నిర్మించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ 'ఇక్కడ గడిపే ప్రతిక్షణం అద్భుతంగా ఉంటుంది.

కాశీ నాకెప్పుడూ సొంతింటికొచ్చిన అనుభూతి నిస్తుంది. సాధువుల మార్గదర్శకత్వంలో నూతన నిర్మాణాలు, అభివృద్ధి విషయంలో కాశీ ప్రజలు సరికొత్త రికార్డులు సృష్టించారు. అందుకు ఈ మహామందిరం ఓ నిదర్శనం' అని నరేంద్ర మోడీ అన్నారు. అలాగే వారణాసినుంచి ఢిల్లీ మధ్య నడిచే రెండో వందే భారత్ రైలును ప్రారంభించనున్నారు. ఉత్తర రైల్వే వర్గాల కథనం ప్రకారం ఆ రైలు కాషాయ రంగులో ఉండనుంది. డిసెంబరు 10 నుంచి ఈ రైలు సేవలు అందించనుంది. ఇక ఆదివారం సాయంత్రం నమో ఘాట్ వద్ద కాశీ తమిళ సంగమం రెండో ఎడిషన్‌ను ప్రధాని ప్రారంభించారు. దీనిలో భాగంగా డిసెంబరు 17-30 మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందుకోసం తమిళనాడు నుంచి వందల సంఖ్యలో ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సందర్భంగా మోడీ ప్రసంగాన్ని కృత్రిమ మేధ సాయంతో అనువదించారు. 'తమిళనాడు నుంచి వచ్చిన వారంతా ఇయర్ ఫోన్స్ ధరించాలని కోరుతున్నాను. ఈ సాంకేతికత నా హిందీ ప్రసంగాన్ని తమిళంలో అనువదిస్తుంది. ఇది నాకు తొలి అనుభవం' అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువకావడానికి ఈ సాంకేతికత ఉపకరిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కాశీ తమిళ సంగమం ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఇది వారణాసి నుంచి కన్యాకుమారి మధ్య రాకపోకలు సాగిస్తుంది.

# బైడెన్ కాన్వాయ్‌ని ఢీకొన్న కారు

**విల్మింగ్టన్, డిసెంబరు 18:** అగ్రరాజ్యం అమెరికాలో భద్రతా వైఫల్య ఘటన కలకలం రేపింది. అధ్యక్షుడు జో బైడెన్ కాన్వాయ్‌లోని వాహనాన్ని ఓ ప్రైవేట్ కారు ఢీకొంది. శ్వేతసౌధం తెలిపిన వివరాల ప్రకారం, అధ్యక్షుడు జో బైడెన్, ఆయన సతీమణి జిల్ ఆదివారం రాత్రి డెలావర్‌లోని తమ పార్టీ ప్రచార కార్యాలయానికి వెళ్లారు. అక్కడ డిన్నర్ ముగించుకుని బైడెన్ దంపతులు ఆఫీసు బయట ఉన్న కాన్వాయ్ వద్దకు వస్తుండగా, ఓ కారు వేగంగా దూసుకొచ్చి యుఎస్ సీక్రెట్ సర్వీస్ వాహనాన్ని ఢీకొంది. అనంతరం మరో వాహనంపైకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించింది. ఆ సమయంలో జిల్ బైడెన్ అధ్యక్ష వాహనంలో కూర్చుని ఉండగా, జో బైడెన్ వాహనానికి సమీపంలోనే ఉన్నారు. బైడెన్‌కు కేవలం 130 అడుగుల దూరంలో ఈ ఘటన జరిగింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది బైడెన్‌ను వేగంగా అధ్యక్ష వాహనంలోకి తీసుకెళ్లారు. మరోవైపు ఘటనకు పాల్పడిన వాహనాన్ని సీక్రెట్ సర్వీస్ సిబ్బంది చుట్టుముట్టి సదరు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఘటన నేపథ్యంలో బైడెన్ దంపతులను వెంటనే వైట్‌హౌస్‌కు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. అధ్యక్షుడు, ప్రథమ మహిళ సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు.

# న్యూఇయర్ వేడుకల్లో భారీగా డ్రగ్స్?

## రాచకొండ పోలీసులకు పట్టుబడ్డ రాజస్థాన్ స్మగ్లర్లు



రాజస్థాన్ స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను మీడియాకు చూపుతున్న రాచకొండ కొత్వాల్ సుధీర్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ సరఫరా చేసేందుకు రాజస్తాన్‌కు చెందిన ఇద్దరు స్మగ్లర్లు ఓపియంతో పాటు పాపి స్ట్రాను రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు తీసుకురాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న రాచకొండ పోలీసులు ఇద్దరు నేరగాళ్లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 58 లక్షల రూపాయల విలువైన మూడున్నర కిలోల ఓపియం, 45 గ్రాముల పాపిస్ట్రాతో పాటు రెండు లక్షల 85 వేల రూపాయల నగదు ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను రాచకొండ కొత్వాల్ గొట్టె సుధీర్ బాబు సోమవారం మీడియాకు వెల్లడించారు. రాజస్తాన్‌లోని జోద్‌పూర్‌కు చెందిన శశిపాల్ బిష్ణోయ్(31) కొంతకాలంగా శివార్లలోని కొంపల్లిలో వుంటూ చిన్నపాటి పనులు చేస్తున్నాడు. ఇతను గతంలో నేరెడ్‌మెట్‌లో ఓపియం స్మగ్లింగ్ కేసులో అరెస్టయ్యాడు. ఒకసారి జైలుకు వెళ్లినప్పటికీ ఇతను తన తీరును మార్చుకోకుండా మళ్లీ డ్రగ్స్ దందాను సాగించాలని భావించాడు. ఇందుకోసం ఏఎస్ రావు నగర్‌లో వుంటున్న రాజస్థాన్ వాసి మదన్‌లాల్ బిష్ణోయ్ (36)తో మంతనాలు జరిపాడు. నూతన సంవత్సరం దగ్గర పడుతుండడంతో జంట నగరాలలో డ్రగ్స్‌కు మంచి డిమాండ్ వున్న విషయాన్ని శశిపాల్ బిష్ణోయ్ తెలుసుకుని రాజస్తాన్‌లోని జోద్‌పూర్‌లో తనకు తెలిసిన డ్రగ్స్ స్మగ్లర్ల నుంచి తక్కువ ధరకు మూడున్నర కిలోల ఓపియంతో పాటు 45 గ్రాముల పాపిస్ట్రాను కొనుగోలు చేశాడు. ఈ మాదకద్రవ్యాలను రాజస్తాన్ నుంచి బస్సులో హైదరాబాద్‌కు తరలించాడు, ట్రావెల్ బ్యాగ్‌లో దీనిని దాచి వుంచి నగరానికి తరలించిన తరువాత తన మిత్రుడు మదన్‌లాల్ బిష్ణోయ్‌తో కలిసి ఈ సరుకును తమకు నమ్మకంగా వుండే వారికి అధిక ధరకు అమ్మేందుకు యత్నించాడు.

దీనిపై పక్కా సమాచారం అందుకున్న మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులు సోమవారం ఉదయం ఏఎస్‌రావు నగర్ వద్ద ఒక ద్విచక్ర వాహనంపై వెళుతున్న శశిపాల్ బిష్ణోయ్, మదన్‌లాల్ బిష్ణోయ్‌లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద వున్న ట్రావెల్ బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో మూడున్నర కిలోల ఓపియం, 45 గ్రాముల పాపిస్ట్రాతో పాటు రెండు లక్షల 85 వేల రూపాయల నగదు లభ్యమయ్యింది. పట్టుబడ్డ ఓపియం, పాపిస్ట్రా నూతన సంవత్సర వేడుకల్లో అమ్మేందుకు వీరు తెచ్చినట్లు తేలింది.

పట్టుబడ్డ నిందితులవద్ద రెండు సెల్‌ఫోన్లు వుండగా వాటిని జప్తు చేశారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం నేరెడ్‌మెట్ పోలీసులకు అప్పగించారు. కాగా రాజస్థాన్ స్మగ్లర్లను అరెస్టు చేసి భారీగా ఓపియం సహా పాపిస్ట్రాను పట్టుకున్న మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులను కమిషనర్ సుధీర్‌బాబు అభినందించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి ఎస్ఓటి డిసిపి సుధీర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జ్ఞానవాపి కేసులో కీలక మలుపు

## వారణాసి కోర్టుకు సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించిన ఎఎస్ఐ

**వారణాసి, డిసెంబర్ 18:** జ్ఞానవాపి మసీదుపై శాస్త్రీయ సర్వే నివేదికను భారత పురావస్తు శాఖ సోమవారం వారణాసిజిల్లా కోర్టుకు సమర్పించింది. సీల్డ్ కవర్‌లో ఈ నివేదికను ఆర్కియాలజికల్ సర్వే స్టాండింగ్ కౌన్సిల్ అమిత్ శ్రీవాత్సవ అందజేశారు. వారణాసి జ్ఞానవాపి మసీదు కాంప్లెక్స్ సర్వే నివేదికను సమర్పించేందుకు కోర్టు గత వారంలో ఎఎస్ఐకి వారం రోజులపాటు గడువు పొడిగించింది. కోర్టుకు సోమవారం నాడు సర్వే నివేదికను అందజేసినట్లు హిందూ వర్గం తరఫు న్యాయవాది మదన్ మోహన్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. సుప్రసిద్ధ కాశీవిశ్వనాథ్ ఆలయానికి ఆనుకుని ఉన్న జానవాపి మసీదును 17వ శతాబ్దంలో నిర్మించడానికి ముందు అక్కడ హిందూ ఆలయం ఉండేదా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు ఎఎస్ఐ ఈ శాస్త్రీయ సర్వేను నిర్వహించింది. శాస్త్రీయ సర్వేకు వారణాసి జిల్లా కోర్టు అనుమతించడం, జిల్లా కోర్టు తీర్పును అలహాబాద్ హైకోర్టు సమర్థించడంతో, హైకోర్టు తీర్పును జ్ఞానవాపి కమిటీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. సుప్రీంకోర్టు సైతం హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో శాస్త్రీయ సర్వే ప్రారంభానికి ఆటంకాలు తొలగిపోయాయి.

# మరో వందే భారత్ రైలు ప్రారంభించిన ప్రధాని మోడీ



**వారణాసి, డిసెంబర్ 18:** ప్రధాని నరేంద్ర మోడీ మరో వందే భారత్ రైలును పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు వారణాసి -ఢిల్లీ మధ్య సర్వీసులందించనుంది.ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్ పర్యటన కొనసాగుతోంది. నియోజకవర్గం వారణాసిలో సోమవారం ఆయన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారణాసి నుంచి ఢిల్లీకి మరో కొత్త వందేభారత్ రైలును ప్రధాని ప్రారంభించారు. అధునాతన చేర్లతో తీర్చిదిద్దిన ఈ రైలుకు పచ్చజెండా ఊపారు. అలాగే, పలు గూడ్స్ రైళ్లను సైతం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యతో పాటు పలువురు పాల్గొన్నారు. వారణాసి-ఢిల్లీ మార్గంలో ఇప్పటికే ఒక వందేభారత్ రైలు నడుస్తుండగా.. ఇది రెండోది. ఈ రైలులో వైఫై సేవలతోపాటు టాయిలెట్లు, డిఫ్యూజ్డ్ ఎల్ఐడి లైటింగ్, ప్రతి సీటువద్ద ఛార్జింగ్ పాయింట్లు, టచ్ బేస్డ్ రీడింగ్ లైట్లు వంటి అధునాతన సౌకర్యాలు ఈ రైలులో ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం సర్వీసులందిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 34 రైళ్లు ఉండగా.. తాజాగా ప్రారంభించిన రైలుతో మొత్తం వందే ఎక్స్‌ప్రెస్‌ల సంఖ్య 35కి చేరింది.

ఈ రైలు మంగళవారం మినహా ఆరు రోజుల్లో 6 గంటలకు వారణాసిలో బయల్దేరి రాత్రి 11.05 గంటలకు తిరిగి వారణాసి చేరుకుంటుంది. అలాగే, దేశంలో తొలిసారి 2019 ఫిబ్రవరిలో మొదలైన వందే భారత్ రైలు గురువారం మినహా ఢిల్లీలో ప్రతిరోజు ఉదయం 6గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 2గం.లకు వారణాసి చేరుకుంటుంది. తర్వాత మధ్యాహ్నం3గం.కు బయల్దేరి రాత్రి 11 గంటలకు తిరిగి చేరుకుంది.

# క్రిస్మస్ వేడుకల్లో కాల్పులు

## 16 మంది మృతి

**మెక్సికో, డిసెంబరు 18:** క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో చోటు చేసుకున్న కాల్పుల ఘటనలో 16 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. మెక్సికోలోని గ్వానాజువాటో రాష్ట్రంలోని సాల్వటియెర్రా నగరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మెక్సికో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం రాత్రి సాల్వటియెర్రా నగరంలో ఓ ప్రాంతంలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు నిర్వహించారు.

వేడుకలు ముగిసిన తర్వాత అక్కణ్నుంచి వెళ్లిపోతున్న వారిపై ఆరుగురు వ్యక్తులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 16 మంది మృతి చెందగా, 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరణించిన వారిలో ఎక్కువమంది యువతీయువకులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాల్పులు జరిపిన వ్యక్తులను నిర్వాహకులు వేడుకకు ఆహ్వానించలేదని, వారి గుర్తింపును ప్రశ్నించడంతో కాల్పులు జరిపినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# హిందువులు హలాల్ మాంసం తినొద్దు



## కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ సంచలన వ్యాఖ్యలు

**పాట్నా, డిసెంబరు 18:** హిందువులు హలాల్ మాంసం తినడం మానేయాలని కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దేశ వ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారాయి. బిహార్‌లోని తన సొంత పార్లమెంటు నియోజకవర్గమైన బెగుసరాయ్‌లో పర్యటించిన గిరిరాజ్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ముస్లింల ఆహారపు అలవాట్లపైనా కేంద్రమంత్రి స్పందించారు. తాను ముస్లింలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. ముస్లింలు.. వారి మతాచారాల ప్రకారం హలాల్ చేసిన మాంసాన్ని మాత్రమే తింటారని పేర్కొన్నారు. అలాంటి వారిని తాను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. సనాతన ధర్మంలో ఎప్పటి నుంచో జంతుబలి ఉందని గిరిరాజ్‌సింగ్ వెల్లడించారు. మత ఆచారం ప్రకారం హలాల్ చేసిన మాంసాన్ని తినే ముస్లింలను తాను గౌరవిస్తానని చెప్పారు. ఈ క్రమంలోనే హిందువులు వెంటనే హలాల్ మాంసాన్ని తినడం ఆపేయాలని హితవు పలికారు. హిందువులు జట్కా మాంసాన్ని మాత్రమే తినాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ కోరారు.

ఒక్క వేటుతో జంతువును చంపేసి దాని నుంచి వచ్చిన మాంసాన్ని జట్కా మాంసం అన్నారు. హిందువులు తమ ఆహార ఆచారాలకు కట్టుబడి ఉండాలని కేంద్రమంత్రి సూచించారు. ఈ సందర్భంగా హలాల్ మాంసాన్ని తినం అని ప్రతిజ్ఞ చేయాలని తన మద్దతుదారులను గిరిరాజ్ సింగ్ కోరారు. హిందువులు హలాల్ మాంసాన్ని తిని తమను తాము భ్రష్టు పట్టించుకోకూడదంటూ కేంద్రమంత్రి హితవు పలికారు. ఎల్లప్పుడు జట్కా మాంసం తినేందుకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ క్రమంలోనే కేవలం జట్కా మాంసాన్ని అమ్మేందుకు రిటైల్ ఔట్‌లెట్‌లను ఏర్పాటు చేసే కొత్త వ్యాపార మార్గాల వైపు మళ్లాలని వ్యాపారులకు కేంద్ర మంత్రి సూచించారు. ఈ విషయంపై కొన్ని వారాల క్రితమే బిహార్ సిఎం నితీష్‌కుమార్‌కు కూడా గిరిరాజ్ సింగ్ లేఖ రాశారు. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ సర్కార్ లాగా హలాల్ అని లేబుల్ చేసిన ఆహార ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం విధించాలని కేంద్రమంత్రి విజ్ఞప్తి చేశారు. హిందువులు ఖాళీ సమయాల్లో సాయంత్రం పూట దేవాలయాన్ని సందర్శించాలని స్థానికులకు సూచించారు.

ఇక పార్లమెంట్‌లో భద్రతా వైఫలం కుట్ర వెనుక ఉన్నదెవరో త్వరలో బయటపడుతుందని గిరిరాజ్ సింగ్ తెలిపారు. పార్లమెంట్‌లో జరిగిన దాడి.. రైతుల ఉద్యమం లాంటిదేనని పేర్కొన్నారు. ఇందులోకూడా టూల్‌కిట్ గ్యాంగ్ హస్తం ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. పార్లమెంట్‌లో దాడి ఘటనపై విచారణ జరుగుతోందని.. ఘటనకు కారణమైన వాళ్లు ఎవరో త్వరలో తేలుతుందని పేర్కొన్నారు.

రైతుల ఉద్యమ సమయంలో టూల్‌కిట్ గ్యాంగ్ ఎలా బయటపడిందో అలాగే పార్లమెంట్ ఘటన వెనుక ఉన్నదెవరో త్వరలో తెలుస్తుందని కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ స్పష్టం చేశారు.



# క్వీన్స్‌లాండ్‌లో భారీ వరదలు

## విమానాశ్రయంలోకి వర్షం నీరు

**కాన్‌బెర్రా, డిసెంబరు 18:** ఆస్ట్రేలియాలోని ఉత్తర క్వీన్స్‌లాండ్‌లో జాస్పర్ తుఫాన్ కారణంగా రికార్డుస్థాయిలో వర్షాలు కురిశాయి. 1977లో నమోదైన భారీ వరదల రికార్డును ఇవి దాటేసి ఉంటాయని క్వీన్స్‌లాండ్ ప్రీమియర్ జాన్ మైల్స్ పేర్కొన్నారు. 24 గంటల వ్యవధిలో బ్లాక్ మౌంటైన్‌లో 625 మిల్లీమీటర్ల వర్షం పడినట్లు అక్కడి వాతావరణ శాఖ వెల్లడించింది. మరికొన్ని ప్రాంతాల్లో 300 మిల్లీమీటర్ల మేర వర్షం కురిసినట్లు తెలిపింది. తుఫాన్ మొదలైన నాటి నుంచి 20 చోట్ల మీటరుకుపైగా వర్షపాతం నమోదైనట్లు పేర్కొంది. డెయిన్‌ట్రీ నదీ పరీవాహక ప్రాంతంలో మొత్తం 820 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డైంది. ఇటీవల కాలంలో ఆస్ట్రేలియాలో ఒక ప్రదేశం ఈ స్థాయిలో వర్షపాతం చవిచూడడం ఇదే తొలిసారి అని అధికారులు భావిస్తున్నారు. ఫలితంగా నదులు, కాల్వలు కట్టలు తెంచుకొన్నాయి. కెయిర్న్స్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఇక్కడ కొన్ని విమానాలు రెక్కల వరకు నీట మునిగాయి. కెయిర్న్స్ నగరంలో ఏకంగా 2 మీటర్ల వర్షపాతం నమోదైంది.

దీంతో అక్కడ భారీ వరదలు విరుచుకుపడ్డాయి. భారీ సంఖ్యలో ప్రజలు ఇళ్లను వీడి సురక్షిత ప్రాంతా లకు తరలివెళ్లారు. మరికొందరు అక్కడే చిక్కుకుపోయారు. వైద్యశాలలు కూడా నీట మునిగాయి. కెయిర్న్స్ నగరంలోకి మొసళ్లు కొట్టుకొచ్చాయి. ఇప్పటికే సహాయక బృందాలు రంగంలోకి దిగినట్లు అధికారులు వెల్లడించారు. నగరంలో దాదాపు 300 మందిని రక్షించారు. పోర్ట్ డగ్లస్‌కు ఉత్తరాన ఉన్న వుజాల్‌వుజాల్ నగరం పూర్తిగా నీటిలో చిక్కుకుపోయింది. దీనికి బాహ్యాప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ వరదలకు ఎంత లేదన్నా బిలియన్ డాలర్ల వరకు నష్టం వాటిల్లినట్లు భావిస్తున్నారు.



# తమిళనాడులో భారీ వర్షాలు

## జనజీవనం అస్తవ్యస్తం

**చెన్నై, డిసెంబరు 18:** తమిళనాడును భారీ వర్షాలు ముంచెత్తాయి. ఫలితంగా ప్రధాన రహదారులన్నీ జలమయంగా మారాయి. దాంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ వానలతో దక్షిణ తమిళనాడుకుచెందిన తిరునెల్వేలి, తూత్తుకుడి, తెన్కాసి, కన్యాకుమారి జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఆయా జిల్లాలో సోమవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల కార్యకలాపాలు నిలిచిపోయాయి. విమానాలు, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షాల కారణంగా పాపనాశం, పెరుంజని, పెచుపారై డ్యాముల నుంచి నీటిని వదలడంతో తిరునెల్వేలి, తూత్తుకుడి, తెన్కాసి జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీగా వరదచేరింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లు నీట మునిగాయి. సోమవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అవసరమైతే ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను తరలించడానికి సిద్ధంగా ఉండాలని ఆయా జిల్లాల కలెక్టర్లను స్టాలిన్ ఆదేశించారు. ప్రస్తుతం భారీస్థాయిలో ఎన్డీఆర్ఎఫ్, పోలీసు బలగాలను మోహరించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరించారు.

ఈనెల ప్రారంభంలో మిగ్‌జాం తుపాను ప్రభావంతో తమిళనాడు ఉక్కిరిబిక్కిరైంది. దాని నుంచి కోలుకుంటున్న సమయంలో మళ్లీ భారీ వర్షాలు తమిళనాడును అతలాకుతలం చేస్తున్నాయి. తూత్తుకుడిలో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని విమానాలను దారి మళ్లించారు. మరికొన్ని సర్వీసులను రద్దు చేశారు. వందేభారత్ సహా 17 రైళ్లు రద్దయ్యాయి.



# అర్ధరాత్రి ఒంటి గంట వరకూ న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి

**కర్ణాటక, డిసెంబరు 18:** కొత్త యేడాది అంటే ఐటి సిటీలో ఉత్సవ వాతావరణం నెలకొంటుంది. డిసెంబరు ఆఖరి రోజు సాయంత్రం నుంచి జనవరి 1వ తేదీ తెల్లవారే వరకూ రోడ్లు, కూడళ్లలో నగర వాసులు మజాచేస్తారు. ఈనేపథ్యంలో రాబోయే నూతన సంవత్సర సంబురాలపై బిబిఎంపి, పోలీస్ శాఖ మార్గదర్శకాలను విడుదల చేశాయి. 31వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంటలోగా న్యూ ఇయర్ వేడుకలను ముగించాలి. బెంగళూరు ఎంజీ రోడ్డు, బ్రిగేడ్ రోడ్డు, ఇందిరా నగర్‌లో న్యూ ఇయర్ సంబురాలకు అనుమతి ఉంది. ఆ రోజు రాత్రి 10 గంటల అనంతరం 31వ తేదీ రాత్రి నగరంలోని ప్రముఖ ఫ్లై ఓవర్లు బంద్. ఎంజీ రోడ్డు, బ్రిగేడ్ రోడ్డులో 200కుపైగా సిసిటివి అమర్చడంతో ఎలంటి అసాంఘిక ఘటనలు జరగకుండా నియంత్రణ. రాత్రి 8 గంటల నుంచి ఈ రోడ్లలో వాహన సంచారం నిషేధం. సంబురాలకు వచ్చే వారికి ప్రత్యేక పార్కింగ్ వ్యవస్థ. మహిళల భద్రత కోసం భారీగా మహిళా పోలీసుల మోహరింపు. అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత బార్, పబ్‌లను మూసివేయాలి. సామూహిక న్యూ ఇయర్ విందు వినోదాలకు అనుమతి తప్పనిసరి. లౌడ్ స్పీకర్లు, టపాసులు కాల్చడంపై ఆంక్షలు. రాత్రి ఒంటి గంట వరకు మెట్రో రైలు, సిటీ బస్సులు తిరుగుతాయి.

# ఢిల్లీ సిఎంకు మరోసారి ఇడి నోటీసులు!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 18:** ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో విచారణ కోసం ఈ నెల 21న తమ ముందు హాజరుకావాలని ఇడి తన నోటీసులలో పేర్కొన్నది.

కాగా, ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇప్పటికే ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్ ఈ కేసులో అరెస్టయ్యారు. సిఎం కేజ్రీవాల్‌ను ఇప్పటికే ఈ కేసులో ఒకసారి విచారించగా ఇప్పుడు మరోసారి నోటీసులు పంపింది.

19-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 7:16 AM Page 1





హుండీ లెక్కింపులు పర్యవేక్షిస్తున్న ఇఓ

# వైభవంగా శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణోత్సవం

## హుండీ లెక్కింపుల ద్వారా రు.4కోట్లు ఆదాయం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను సోమవారం నాడు లెక్కించగా రు.4కోట్ల 24 లక్షల 12 వేల 325లు లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. బంగారం 670 గ్రాములు, వెండి 8కెజిల 150 గ్రాములు హుండీల ద్వారా భక్తులు సమర్పించుకున్నారన్నారు. మొత్తం 27 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకలు



దాతలకు దుర్గమ్మ మొమెంటో అందజేస్తున్న దృశ్యం

లెక్కించామన్నారు. ఇక విదేశీ కరెన్సీలో 865 యుఎస్ఎ డాలర్లు, 75 ఇంగ్లాండ్ పౌండ్లు, 20 కెనడా డాలర్లు, 95 ఆస్ట్రేలియా డాలర్లు, 10 ఐర్లాండ్ పౌండ్లు, 5 యురోలు, 68 సింగపూర్ డాలర్లు, 10 ఇరాన్ రియాల్స్, 17 మలేషియా రింగెట్లు, 102 క్వతార్ రియాల్స్, 445 యుఎఇ దిర్హమ్స్, 7 కువైట్ దీనార్లు భక్తులు కానుకలుగా దుర్గమ్మకు సమర్పించారన్నారు. ఇక ఆన్‌లైన్ ద్వారా రు.1,31,417ల విరాళాలు అందాయన్నారు.

**వైభవంగా సుబ్రహ్మణేశ్వరుని కళ్యాణోత్సవం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్లకు సోమవారం వైభవంగా కళ్యాణోత్సవాన్ని ఆగమ పండితులు నిర్వహించారు. మార్గశిర శుద్ద షష్టి సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణోత్సవంలో ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను ముచ్చటగా ముస్తాబు చేసి వేదికపై వేంచేపు చేశారు. వేదమంత్రాల పఠనాలతో శ్రీ స్వామి వారి తరపున అమ్మవార్లకు మంగళసూత్రధారణ గావించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**దుర్గమ్మ సేవలో ఎండోమెంట్ కమిషనర్:** దుర్గమ్మను సోమవారం రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ దర్శించుకున్నారు. దుర్గమ్మ దర్శనం అనంతరం ఆయనకు ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబులు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందజేయగా వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి సోమవారం విజయవాడకు చెందిన డివిఎన్ పోతరాజురు.1,01,116ల విరాళాన్ని అందచేశారు. వారికి దుర్గమ్మదర్శనం ప్రత్యేకంగా కలిగించిన తరువాత ప్రసాదం, మెమంటో, శేషవస్త్రాలను అందజేశారు.వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# 'యువగళం-నవశకం'ను చరిత్రాత్మకంగా నిలుపుదాం

**20న విజయనగరం జిల్లా పోలపల్లిలో భారీ ఏర్పాట్లు**

**హాజరుకానున్న చంద్రబాబు, పవన్, నందమూరి బాలకృష్ణ**

**19న వివిధ ప్రాంతాల నుంచి 5 ప్రత్యేక రైళ్లు**

**ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెల్లడి**

**అమరావతి, డిసెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర ముగిసిన సందర్భంగా బహిరంగ సభను చరిత్రలో నిలుపుదామని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఒక్క అడుగుతో మొదలై యువత ఆకాంక్షలకు, ఆశయాలకు నిలువుటద్దంగా 'యువ



గళం' నిలిచిందన్నారు. 226 రోజులపాటు ప్రజలకు భరోసా కల్పిస్తూ 3,132 కిలోమీటర్లు విజయవంతంగా సాగిందన్నారు. ఈనెల 20న విజయనగరం జిల్లా పోలిపల్లిలో నిర్వహిస్తున్న యువగళం-నవశకం సభను చారిత్రాత్మకంగా నిలుపుదామన్నారు.. కార్యక్రమంలో తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యేనందమూరి బాలకృష్ణ,పార్టీనాయకులు, కార్యర్తలు హాజరుకానున్నారని తెలిపారు.

**'యువగళం-నవశకం' సభకు ప్రత్యేక రైళ్లు:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించాలన్న లక్ష్యంతో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజల మద్దతుతో విజయవంతమైందని అచ్చెన్నాయుడు వివరించారు.. ఈనెల 20న విజయనగరంజిల్లా పోలిపల్లిలో జరిగే సభకు హాజరయ్యేందుకు ప్రజలు,కార్యకర్తలు, అభిమానుల కోసం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 5 ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేసినట్టు ఆయన తెలిపారు. ఈ రైళ్లు 19వ తేదీన ఆయా ప్రాంతాలనుంచి స్టార్ట్ అవుతాయని చెప్పారు. ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని పెద్దఎత్తున సభకుహాజరై విజయవంతం చేయాలని కోరారు.

**రైళ్లు బయలుదేరు వివరాలు:** 1వ రైలు చిత్తూరు నుంచి ఉదయం 11 గంటలు బయలుదేరుతుందని, ఉదయం 11 గంటలకు శ్రీపాకలలో ఆగుతుందన్నారు. మధ్యాహ్నం 1.45కి రేణిగుంటలో ఆగుతుందన్నారు. 2వ రైలు తిరుపతి నుంచి మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరుతుందని తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు శ్రీకాళహస్తిలో ఆగుతుందని, అనంతరం సాయంత్రం 4 గంటలకు గూడూరులో ఆగుతుందన్నారు. 3వ రైలు రైల్వే కోడూరు నుంచి ఉదయం 7 గంటలకు బయలుదేరి రాజంపేటలో ఉదయం 7.30కి ఆగుతుందని, పొద్దుటూరులో ఉదయం 9.10కి చేరుకుంటుందన్నారు. జమ్మలమడుగులో ఉదయం 9.40కి ఆగుతుందన్నారు. 4వ రైలు ధర్మవరం నుంచి ఉదయం 7 గంటలకు బయలుదేరి అనంత పురంలో ఉదయం 7.45కి ఆగుతుందన్నారు. గుత్తిలోఉదయం 9.15కి ఆగుతుందన్నారు. 5వ రైలు నెల్లూరు నుంచి రాత్రి 8 గంటలకు బయల ుదేరి, కావలిలో రాత్రి 8.30కి ఆగి,ఒంగోలులో రాత్రి 9.30కి ఆగుతుందని అచ్చెన్నాయుడు వెల్లడించారు.

# అభిమానం పేరుతో పిచ్చిచేష్టలు సరికాదు

**ఆర్టీసి ఎండి సజ్జనార్**

**బస్సుల ధ్వంసం ఘటనలో కేసు నమోదు**

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** అభిమానం పేరుతో చేసే పిచ్చిచేష్టలు సమాజానికి శ్రేయస్కరం కాదని టిఎస్ఆర్టీసి ఎండి విసి సజ్జనార్ అన్నారు. ప్రజలను సురక్షితంగా, క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చే ఆర్టీసి బస్సులపై దాడి చేయడమంటే సమాజంపై దాడిచేసినట్లేనని పేర్కొన్నారు. బిగ్‌బాస్ ఫినాలే పూర్తి అయిన తరువాత విజేతగా నిలిచిన పల్లవి ప్రశాంత్, రన్నరప్ అమర్ అభిమానుల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవలో ఆర్టీసీ బస్సుల అద్దాలను ఫ్యాన్స్ ధ్వంసం చేశారు. తాజాగా ఈ ఘటనపై సజ్జనార్ స్పందించారు. అభిమానం పేరుతో ఫ్యాన్స్ చేసే గొడవలను టిఎస్ఆర్టీసి యాజమాన్యం ఏమాత్రం ఉపేక్షించదని స్పష్టం చేశారు. ఆర్టీసి బస్సులు ప్రజల ఆస్తి అనీ, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు. కాగా, ఫ్యాన్స్ దాడి ఘటనలో ఆరు ఆర్టీసి బస్సులు ధ్వంసం అయ్యాయి. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆర్టీసి అధికారులు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఆరు బస్సులు, ఒక పోలీసు వాహనం, రెండు ప్రైవేట్ వాహనాలను అభిమానులు ధ్వంసం చేశారనీ, సిసిటివి, విడియో ఆధారాలతో పోలీసులు నిందితుడిని గుర్తించినట్లు సమాచారం.

# బిగ్‌బాస్ అభిమానుల దాడిలో ఆరు ఆర్టీసి బస్సులు ధ్వంసం

**రెండు పోలీస్ వాహనాలపై కూడా దాడి**

**కంటెస్టెంట్ల కార్లు ధ్వంసం.. పలు సెక్షన్ల కింద కేసులు నమోదు**

**హైదరాబాద్ (ఫిల్మ్ నగర్), డిసెంబరు 18, ప్రభాతవార్త:** శనివారం రాత్రి బిగ్‌బాస్ ఫైనల్ ముగిసిన అనంతరం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్ వెలుపల జనం అతు య్సాహం చూపించారు. స్టూడియో నుంచి బయటికొచ్చే కార్లపై



దాడికి తెగబడ్డారు. ఆదివారం ఫైనల్స్ జరిగిన విష యం తెలిసిందే. ఈ ఫైనల్ నేపథ్యంలో బిగ్‌బాస్ 7 షూటింగ్ జరుగుతున్న అన్నపూర్ణ స్టూడియోకు అమర్, ప్రశాంత్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అయితే పల్లవి ప్రశాంత్ బిగ్‌బాస్ సీజన్ 7 విజేత అని ప్రకటించగానే ప్రశాంత్ అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాలలో విజేత రన్నర్ ఆఫ్ ఇరువురి అభిమానుల మధ్య అత్యుత్సాహంతో మొదలైన వాగ్వాదం పరస్పరదాడులకు దారితీసింది. ఒకరినొకరు తోసుకుంటూ పిడుగుద్దులు గుద్దుకున్నారు. తొలత రన్నరఫ్ అమర్‌దీప్ కారు అద్దాలను ధ్వంసం చేశారు. కాసేపటికి బయటికొచ్చిన ఈ సీజన్ కంటెస్టెంట్ ఆశ్విని శ్రీపాత, సీజన్ కంటెస్టెంట్ గీతురాయల్ వాహనాలపై దాడి చేశారు. స్టూడియో ముందు నుంచి అటుగా వెళుతున్న ఆరు ఆర్టీసి బస్సులపై దాడికి తెగించారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో టిఎస్ఆర్టిసి అధికారులు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చట్టప్రకారం చర్య తీసుకోవాలని కోరారు. ఇక ఈ దాడులను సుమోటుగా స్వీకరించి జూబ్లీహిల్స్ పోలీసులు పల్లవి ప్రశాంత్‌తో పాటు అతని అభిమానులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కౌలు రైతులకు రైతుభరోసా పెట్టుబడి సాయానికి దరఖాస్తు చేసుకోండి

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుభరోసా అర్హులైన అభ్యర్దులంతా తక్షణం దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమీషనర్ చేవూరి హరికిరణ్ కోరారు.సోమవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన 2019 నుండి ప్రతి సంవత్సరం మూడు విడతలలో వైయస్ఆర్ రైతు భరోసా పథకం లబ్ది 13,500/- అర్హులైన కుటుంబాలకు అందించడం జరుగుతుందని వివరించారు.. అదే విధంగా 2023-24 సంవత్సరంలో కూడా ఇప్పటికే రెండు విడతల లబ్ధి రైతులకుఅందించడం జరిగింది.మూడో విడత లబ్ధి జనవరి 2024లో అందించాల్సి ఉన్నది.అందుకు గాను అర్హులై ఉండి కూడా ఈ సంవత్సరం లో లబ్ది పొందని కౌలు రైతుల/అటవీ భూమి సాగుదారులకొరకు 17.12.2023 నుండి నమోదు చేసుకొనుటకు రైతు భరోసా పోర్టల్లో అవకాశం కల్పించడం జరిగినది. కావున అట్టికౌలు రైతులు లేదా అటవీ భూమి సాగుదారులెవరైనా ఉన్నట్లైతే సంబంధిత రైతు భరోసా కేంద్రం లోని వ్యవసాయసహాయకులను సంప్రదించి మీ యొక్క వివరాలను నమోదు చేసుకోవలసిందిగా కోరుచున్నాము.కౌలు రైతులు వారి వివరాలు నమోదు చేసుకొనుటకు కౌలు ఒప్పంద పత్రమైన పంట సాగుదారు హక్కు పత్రం (సి సి ఆర్ సి)మరియు ఆధార్ నకలు, అటవీ భూమి సాగుదారులు సంబంధిత పట్టా మరియు ఆధార్ నకలుతో నమోదుచేసుకోవలసి ఉంటుంది. ఈ అవకాశం 30 డిసెంబరు 2023 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది కావున అర్హులైన రైతులందరూ సద్వినియోగ పరచుకోవలసిందిగా కోరారు.

# కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ..

≫ ముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, 8 రచ్చ బండ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి రాతపూర్వకంగా 4,353 వినతిపత్రాలు అందాయి. లక్షలాది ప్రజలు నేరుగా లోకేష్ కలుసుకుని తమ కష్టాలను చెప్పుకున్నారు. లోకేష్‌ను కుటుంబ సభ్యుడిగా మాదిరిగా భావించి బాధలు చెప్పుకుంటూ నీరాజనాలు పట్టారు. 226 రోజులు సుదీర్ఘ పాదయాత్రలో కోటిన్నరమందిప్రజలు యువనేతతో కనెక్ట్ అయ్యారు. జనగళమే యువగళంగా సాగిన లోకేష్ పాదయాత్ర ప్రజాచైతన్యం సాధించడంలో అంచనాలకు మించి విజయవంతమైంది. చైతన్యానికి మారుపేరు విజయవాడ వంటి నగరంలో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి తెల్లవాఁజామున 3.30 వరకు ఎదురుచూడటం యువనేత లోకేష్‌పై నెలకొన్న అభిమానం, నమ్మకానికి అద్దంపడుతోంది. యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయదుందుభి మోగించడంతో అధికారపార్టీలో ప్రకంపనలు చెలరేగాయి. లోకేష్ పాదయాత్ర ప్రజాచైనత్యంలో సంపూర్ణంగా విజయం సాధించింది. లోకేష్ తాను పాదయాత్ర నిర్వహించే అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బహిరంగసభలు నిర్వహించి మాటలతూటలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించారు. ఇప్పటివరకు పాదయాత్ర సాగిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 70 చోట్ల బహిరంగ సభల్లో ప్రసంగించారు. రాష్ట్రంలో నాలుగేన్నరేళ్ల సీఎంజగన్ పాలనా వైఫల్యాలు, దోపిడీ విధానాలు, ఎండగట్టడమేగాక, ప్రతి బహిరంగ సభలో ఆయనా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతి ఆధారాలతో సహా బట్టబయలు చేస్తుండటంతో అధికారపార్టీ నేతలకు ముచ్చెమటలు పడుతున్నాయి. సమాధానం చెప్పలేని అధికారపార్టీ ఎమ్మెల్యేలు వ్యక్తిగత దూషణలతో ఎదురుదాడికి దిగారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోవచ్చాక ఆయా నియోజకవర్గాలో తాము ఏంచేస్తామని స్పష్టంగా చెబుతూ రాబోయే ఎన్నికలో టిడిపి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరిన తీరు ప్రజలను ఆకట్టుకుంది. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి, వైఎస్సార్సీ ప్రభుత్వం కొనసాగుతున్న విధ్వంసం , అవినీతి సెల్ఫీలతో వివరిస్తూ ప్రజల్ని చైతన్యపరిచారు. లోకేష్ సెల్ఫీ చాలెంజ్‌లు అధికారపార్టీని ఉక్కిరిబిక్కిరి చేశాయి. 226 రోజుల సుదీర్ఘ పాదయాత్రలో లోకేష్ తో 3.5 లక్షలమందికిపైగా అభిమాన్లు ఫోటోలు దిగారు. సెల్ఫీవిత్ లోకేష్ కార్యక్రమంతోపాటు దారిపొడవునా తనను కలిసేందుకు వచ్చిన ఏ ఒక్కరినీ నిరాశపర్చకుండా ఓపికగా ఫోటోలు దిగారు.పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన క్లిష్టసమస్యలపై లోకేష్ వేగంగా స్పందించారు. వివిధ సమస్యలపై ప్రభుత్వానికి 600కు పైగా లేఖలు రాశారు. కమ్యూనిటీ పరంగా సమస్యలతోపాటు పెన్షన్లు, ఇళ్లు, విద్య, వైద్యపరమైన పలు వ్యక్తిగతమైన వినతిపత్రాలు కూడా యంత్రాంగానికి రిఫర్ చేసి లేఖలు రాశారు. పాదయాత్రలో కొనసాగుతున్న సమయంలో లోకేష్‌ను లక్షలాది ప్రజలు కలుసుకుని తమ సమస్యలను చెప్పుకున్నారు. మరికొందరు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కన్నీళ్లు పెట్టుకున్న సమయంలో వారిని ఊరడించి నేనున్నానంటూ అండగా నిలచారు. సమస్య తీవ్రతనుబట్టి ప్రతి జిల్లాలోనూ లోకేష్ వ్యక్తిగత నిధులతో సాయం అందించారు. సంబంధిత బాధితుల వివరాలు తీసుకుని, వారికిసాయం అందించేవరకు సహాయకుల ద్వారావాకబుచేస్తూఆపన్నులో ధైర్యంనింపారు.

**యువగళం సైనికులకు కృతజఞతాభినందనలు - నారా లోకేష్ :** అధికార పార్టీ సైకోలు ఎన్నో కవ్వింపు చర్యలకు పాల్పడినా సంయమనతో లక్ష్యాన్ని చేరుకునేందుకు సహకరించారు, వారిద్దరికీ కృతజ్ఞతాభినందనలను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. ఈ సుదీర్ఘమైన మజిలీలో యువగళం పవిత్రయజ్ఞాన్ని ముందుకు నడిపించడంలో యువగళం కమిటీల పాత్ర అనిర్వచనీయమన్నారు. యాత్ర కొనసాగుతున్న సమయంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రేయింబళ్లు నా వెన్నంటే ఉంటూ సేవలందించారన్నారు. దాదాపు ఏడాదిపాటు కుటుంబాలకు దూరంగా ఉండి అందించిన సేవలు జీవితంలో మరువలేనన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి సాధించబోయే అప్రతిహతమైన విజయాలకు మన యువగళం పునాది వేసిందని ఆయన పేర్కొన్నారు. మరో మూడు నెలల్లో చంద్రన్న నేతృత్వంలో ఏర్పాటుయ్యే ప్రజా ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. చారిత్రాత్మకమైన యువగళం క్రతువులో భాగస్వాములైన ప్రధాన సమన వ్యయకర్త కిలారీ రాజేష్, వివిధ కమిటీల సమన్వయకర్తలు, వివిధ కమిటీల సమన్వయకర్తలు,సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కచ్చితమైన లెక్కలు ఇవ్వండి

**అధికారులు జవాబుదారీగా ఉండాలి**

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి**

**పాలేరు నియోజకవర్గ సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి**



**ఖమ్మం,డిసెంబరు 18, ప్రభాతవార్త :** అధికారులు ప్రజలకు జవాబు దారిగా ఉండాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నూతన కల్కెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలు ఆశించిన ఆశయాల మేరకు, వారి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని అన్నారు. ప్రతీ అంశంలో రాష్ట్ర వ్యాప్తంగా శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. అధికారులు తమ తమ శాఖలకు సంబంధించి ఖచ్చితమైన లెక్కలు ఇవ్వాలన్నారు. సమీక్షలో పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, రోడ్లు భవనాలు, డబుల్‌బెడ్ ఇళ్లు , వైద్యం, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్ శాఖల పనులపై సమీక్ష చేశారు. మిషన్ భగీరథ ద్వారా క్షేత్ర స్థాయిలో ఎంత మంది ప్రజలు, ఎన్ని గృహాలకు తాగునీటి సరఫరా చేస్తున్నది నివేదిక సమ ర్పించాలన్నారు. విద్యుత్ ఎన్ని గంటలు ఇస్తున్నది తెలపాలన్నారు. జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలకు స్థల కేటాయింపు, ఫ్యాకల్టీ, పూర్తి స్థాయిలో కళాశాల నడిచేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్‌కు సంబంధించి 2 సబ్ డివిజన్లు ఉన్నట్లు, 143 గ్రామ పంచాయతీలు ఉండగా, 95 గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు ఉండగా, 43 భవనాలు ఇజిఎస్ కింద మంజూరయి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మిగిలిన 5 గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి ఇజిఎస్ కింద ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు కింద 2 ప్యాకేజీల పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరం లేని చోట భూసేకరణలు చేసిన దగ్గర అవసరాలకు పనికివచ్చే భూములను చుట్టుపక్కల గ్రామాల నిరుపేదలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా నియోజకవర్గ పరిధిలో 5 కాలనీల్లో 97 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు, 2 కాలనీల్లో సంక్రాంతి లోగా పూర్తయే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికి కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్లు, గ్రామ సభ ద్వారా, లాటరీ ద్వారా, ఏ ప్రాతిపదికన కేటాయించింది నివేదిక సమర్పించాలన్నారు. తహశీల్దార్లు ఇప్పటికి జారీచేసిన పొజిషన్ సర్టిఫికెట్లు, పాస్ బుక్‌లు పునఃపరిశీలించి తప్పులు జరిగితే సరిదిద్దాలన్నారు. అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వైద్యానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఎంతమంది సిబ్బంది ఉన్నది, ఎంత మంది ఖాళీలు ఉన్నవి నివేదిక ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చూడాలన్నారు. ఆర్థిక వ్యవస్థను అతికొద్ది రోజుల్లో గాడిలోకి తెస్తామని, వేతనాలు 1-5వ తేదీలోగా ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రారంభమయి 50 శాతానికిపైగా పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని, మంజూరయిన పనులు పునః సమీక్షించి, ప్రాధాన్యత ప్రకారంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

**పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో**

# బూత్ కమిటీలు, మండల కమిటీల ఏర్పాటు

**రాష్ట్రంలో పర్యటించనున్న నడ్డా, అమిత్ షా**

**బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునిల్ బన్సాల్**

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పాత, కొత్త నేల కలయికతో బూత్ కమిటీలు, మండల కమిటీలను ఏర్పాటు పూర్తిచేసి పని విభజన చేయాలని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునిల్ బన్సాల్ ఆదేశించారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సునిల్ బన్సాల్ ముఖ్యఅతిథి హాజరై పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన అంశాలపై కార్యకర్తలను దిశానిర్దేవనం చేశారు. ఈనెలాఖరులో పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాగానీ, కేంద్రహోంమంత్రి అమిత్ షాగానీ పర్యటనకు రానున్నట్లు తెలిపారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పార్టీ సమాయత్తంపై హైదరా బాద్‌లోనే చర్చించనున్నా మన్నారు. అత్యధిక ఎంపి స్థానాల్లో గెలుపొందడమే లక్ష్యంగా, పార్టీ శ్రేణులకు జాతీయ నాయకత్వం దిశానిర్ధేశనం చేయనుంది.

# సింగరేణి ఎన్నికలపై కౌంటర్ దాఖలు చేయండి

**ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు**

**విచారణ 21కి వాయిదా**

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను వాయిదా కోరటంపై కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 21 కి వాయిదా వేసింది. ఈ నెల 27 న ఎన్నికలు జరపాలని నోటిఫికేషన్ జారీ అయిన విషయం తెలిసిందే. కొత్త ప్రభుత్వం ఏర్పడినందున పోలింగ్ సిబ్బంది, కేంద్రాల ఏర్పాటుకు కొంత సమయం అవసరమని, అందుకే ఎన్నికలు మార్చి నెలలో నిర్వహించేందుకు అనుమతించాలని అభ్యర్థిస్తూ తెలంగాణ ఇందన శాఖ కార్యదర్శి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా గతంలో జరిగిన విచారణ సందర్భంగా శాసనసభ ఎన్నికలతో సంబంధం లేకుండా ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయాన్ని కోర్టు ప్రశ్నించింది. కౌంటర దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను కోర్టు వాయిదా వేసింది.

వాస్తవంగా 2017లోనే గుర్తింపు సంఘం ఎన్నికలు జరగాల్సి ఉంది. పలు కారణాలతో వాయిదా పడుతూ వస్తున్నాయి. అక్టోబర్‌లోనే ఎన్నికలు జరగాల్సి ఉండగా శాసనసభ ఎన్నికలు ఉన్నందున ఈ నెల 27కి వాయిదా పడ్డాయి. ఈసారి ఎన్నికలు వాయిదా వేయాలని కోరుతూ సర్కారే కోర్టును ఆశ్రయించింది. కాగా, ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని కార్మిక సంఘాలు హోరెత్తిస్తున్నాయి. కోర్టు తీర్పు ఎలా ఉంటుంది....ఈ నెల 27న ఎన్నికలు జరపాలని ఆదేశిస్తుందా? లేదా అనే విషయం సింగరేణి పరిధిలో ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

# ప్రిన్సిపల్ సెక్రటరీగా పదోన్నతి పొందిన శ్రీదేవసేన

**పదోన్నతితో పాఠశాల విద్యలో కమిషనర్‌గా కొనసాగింపు**

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్య డైరక్టర్‌గా కొనసాగుతున్న 2008 బ్యాచ్‌కి చెందిన ఐఎఎస్ అధికారిణి శ్రీదేవసేనకి పదోన్నతి లభించింది. ఐఏఎస్‌గా 15 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న నేపథ్యంలో లెవల్ 14 పే మాట్రిక్స్ గా పదోన్నతి పొందారు. దీంతో ఇప్పటి వరకు పాఠశాల విద్య డైరక్టర్‌గా కొనసాగిన శ్రీదేవసేన ఇకపై పదోన్నతి పొందిన అనంతరం పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగనున్నారు. శ్రీదేవసేనకి పదోన్నతి పొందిన అనంతరం బదలీ కాకుండా ప్రస్తుతం కొనసాగుతున్న పోస్టులోనే పాఠశాల విద్య డైరక్టర్ నుంచి పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతారని సోమవారం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొంది.

# హాస్టళ్లలో సౌకర్యాలపై నిపుణుల కమిటీ

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలల్లో వసతులు, విద్యాబోధన ఇతర ఆంశాలపై అధ్యయనానికి నిపుణుల కమిటీ వేయాలని హైకోర్టు నిర్ణయించింది. తదుపరి విచారణ సందర్భంగా ఈ మేరకు ఆదేశాలు జారీ చేయనున్నట్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే తెలిపారు. పాఠశాలల్లో వసతులు, బోధనా సిబ్బంది లేమిపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్)ను సిజె నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారించింది. పిటిషనర్ల తరపున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. నేషనల్ కమిషన్ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ యాక్ట్, 2019ను అమలు చేయడం లేదని, వందలాది పాఠశాలల్లో సౌకర్యాల కరవయ్యాయని, కొన్ని పాఠశాలల్లో విద్యార్థినుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని నివేదించారు. ఇదే పరిస్థితి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కూడా ఉందని విన్నవించారు. వాదనలు విన్న ధర్మాసనం వచ్చే విచారణ సందర్భంగా నిపుణుల కమిటీని వేస్తామని, కమిటీ నివేదిక ఆధారంగా తగు ఆదేశాలను జారీ చేస్తామని సిజె చెప్పారు. తదుపరి విచారణను రెండు వారాలు వాయిదా వేశారు.

# అసెంబ్లీ సమావేశాల తర్వాతే టిఎస్ కేబినెట్ విస్తరణ?

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి పది రోజులు పూర్తి కావడంతో రెండో విడత మంత్రివర్గ విస్తరణపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ సాగుతోంది. రాష్ట్ర కేబినెట్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు 17 మంది మంత్రులు ఉండాలి. అయితే, కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మాత్రమే మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మరో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. అసెంబ్లీ సమావేశాల తర్వాత మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో అధిష్ఠానంతో సీఎం రేవంత్ చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. మంత్రి పదవులు కోసం పోటీ పడుతున్న వారి జాబితా పెద్దగానే ఉన్నప్పటికీ సామాజిక వర్గాలు, సీనియార్టీ, ఏళ్ల తరబడి పార్టీని నమ్ముకుని వారికి మంత్రి పదవులు దక్కే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# సీఎం పుట్టినరోజు సందర్భంగా బాక్సింగ్ పోటీలు



## - ఏపి మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి



విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఈనెల 21 ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విశాఖ బీచ్ రోడ్డు వైఎంసిఏ హోటల్ ఎదురుగా ప్రతీ సంవత్సరం లానే ఈ సంవత్సరం కూడా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, కెవిఆర్ ఎస్టేట్ చైర్మన్ ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాయల వెంకటరెడ్డి నిర్వహిస్తున్న ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాక్సింగ్ పోటీలు ఈనెల 19, 20, 21 జరుగుతున్న కారణంగా శరవేగంగా ముస్తాబు చేయడం జరుగుతుందని తెలిపారు.

# జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

## - ఏపికి జగనే ఎందుకు కావాలి - 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు



11లో

# జనగళమై సాగిన...

# లోకేష్ 'యువగళం'



- టిడిపి యువనేతకు బ్రహ్మరథం
- లోకేష్‌తో కలిసి నడిచిన కుటుంబ సభ్యులు
- పల్లా నేతృత్వంలో లోకేష్‌కు ఘన స్వాగతం







11లో

# విశాఖ ఉక్కుకు భూములు బదలాయించం

## - గ్లోబల్ బయోఫ్యూయల్స్ కూటమిలో 22 దేశాలు - ఎంపి విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి సేకరించిన భూములను ఆ కర్మాగారానికి బదిలీ చేసే ప్రతిపాదన ఏదీ లేదని ఉక్కు శాఖమంత్రి ఫగన్ సింగ్ కుకలస్తే స్పష్టం చేశారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం సేకరించిన భూములను ఆ ప్లాంట్‌కు బదలాయించడం ద్వారా దాని ఆస్తులు విలువను రుణ శక్తిని పెంపొందించడానికి అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం అందుకు నిరాకరించడానికి కారణాలు ఏమిటి అంటూ విజయసాయి రెడ్డి ప్రశ్నించారు. దీనికి మంత్రి వివరణ ఇస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రభుత్వం భూములపై సర్వహక్కులను కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖకు బదలాయించడం జరిగింది. స్టీల్ ప్రాజెక్ట్ కోసం ఆ భూములను వినియోగించుకోవడానికి వీలుగా ఉక్కు మంత్రిత్వ శాఖ ఆర్ఐఎన్ఎల్‌కు పవర్ ఆఫ్ అటార్నీ జారీ చేసింది. అందువలన ఆ భూములపై మిగతా 11లో

# అడుగడుగునా అపూర్వ స్పందన

## - నాలుగో రోజు పాదయాత్రకు నీరాజనం పలికిన ప్రజలు - 8 కిలోమీటర్లు కొనసాగిన ఎంపి ఎంవీవీ పాదయాత్ర





11లో

# కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ..

## - 5 కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించిన యువగళం
## - 226 రోజుల్లో 3132 కిలోమీటర్ల సాగిన పాదయాత్ర



11లో

# నియంతృత్వంపై యుద్ధమే 'యువగళం'

## - తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్
## -'జయహో లోకేష్' నినాదాలతో దద్దరిల్లిన పైలాన్ ఆవిష్కరణ ప్రదేశం





11లో

# బిల్డప్ బాబాయ్ కబుర్లొద్దు... ముందు రోడ్లు వెయ్యి జగన్!

గాజువాక, డిసెంబర్18, ప్రభాతవార్త



కల్లబొల్లి కబుర్లతో ప్రజలను తప్పు దారి పట్టించడం మానుకోవాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జగన్ ప్రభుత్వంపై జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విరుచుకు పడ్డారు. సోమవారం గాజువాక ప్రధాన కూడలి వద్దకు చేరిన యువగళం పాదయాత్రలో పాడు బడిన, గుంతలు పడిన ప్రధాన రహదారులను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతూ ఇది రాష్ట్రంలోని మారుమూల ఏజన్సీ ప్రాంతంలోని పాడు బడ్డ రహదారి కాదు...గ్రేటర్ విశాఖ పరిధిలో నిత్యం ట్రాఫిక్‌తో రద్దీగా ఉండే స్టీల్‌ప్లాంట్ సమీపంలోని గాజువాక కణితిరోడ్డు. ప్రజల నుంచి పన్ను మీద పన్నులతో కోట్లాది రూపాయలు దోచుకుంటున్న సైకో ప్రభుత్వం విశాఖలాంటి మెట్రోపాలిటన్ నగరాల్లో రోడ్ల మరమత్తులు కూడా చేయకుండా గాలికోదిలేసిందని, విశాఖ మహానగర రోడ్లపై తట్టమట్టి పోయడం చేతగాని దద్దమ్మ ముఖ్యమంత్రి రాజధాని చేసేస్తానంటూ బిల్డప్ బాబాయ్ కబుర్లు చెబుతున్నాడని అన్నాడు.10కి.మీ. దూరానికి హెలికాప్టర్‌లో వెళ్లే ఈ రిచెస్ట్ సి.యం.కి నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు తెలుస్తాయా..? ఒక్క సారి ఆలోచించండి విశాఖ ప్రజలారా.....! అని అన్నారు.

# బీసీల వెన్ను విరుస్తావా సైకో జగన్..?!

గాజువాక, డిసెంబర్18, ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే తెదేపా సీనియర్ నేత పల్లా శ్రీనివాసరావు నిర్మిస్తున్న భవనాన్ని వైకాపా ప్రభుత్వం కూల్చిన చోట భవనాన్ని చూపిస్తూ యువగళం పాదయాత్ర సంధర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగట్టారు. గాజువాక సెంటర్‌లో అన్ని అనుమతులు, నిబంధనల మేరకే టిడిపి సీనియర్ నేత పల్లా శ్రీనివాసరావు తమ సొంతస్థలంలో భవనాన్ని నిర్మించుకున్నాడు. స్టీల్‌ప్లాంట్ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటున్నాడని కక్షగట్టిన సైకో జగన్ 2020లో కుంటి సాకులతో ఆయన నిర్మించుకున్న భవనాన్ని కూల్చివేసాడని, బీసీల బ్యాక్ బోన్ అంటూ వేదికపై లెక్చర్లు ఇస్తున్న జగన్..నాలుగున్నర ఏళ్ళ పాలనలో అడుఅడుగున బీసీలను అణచివేత చర్యలకు పాల్పడుతున్నాడని అన్నారు. బీసీల ఆస్తులను ధ్వంసం చేయడమే కాకుండా, వారిపై తప్పుడు కేసులు బనాయించారని అన్నారు. ఎస్సీ,ఎస్టీ బిసిల ఓట్లతో అధికారం చేపట్టిన జగన్ వారిపై ఉక్కుపాదం మోపుతూ రాక్షసానందం పొందుతున్నాడని అన్నారు. నియంత పాలనకు సాక్షిభూతంగా నిలుస్తున్న ఈ శిధిలాలతోనే బీసీలంతా కలిసి నీ అరాచక ప్రభుత్వానికి పాడి కట్టడం ఖాయం....రాజిపెట్టుకో జగన్మోహన్‌రెడ్డి అని లోకేష్ ఘాటుగా హెచ్చరించారు.

# ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి



11లో

# యువగళం పాదయాత్ర ముగింపులో గంటా





11లో

# ఎస్పీ చరణ్‌కు ఘన సత్కారం

జగదాంబ,డిసెంబర్ 18,ప్రభాతవార్త



విశాఖలో జరగనున్న ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేసిన గానగంధర్వుడు దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తనయుడు ఎస్పీ చరణ్‌కు ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఎస్పీబి ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా పూలబొకేలతోను, శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో అద్దంకి శ్రీనివాసరావు (శర్మ ఆప్టికల్స్ వాసు),కబడ్డీ శ్రీనివాస్ (రైల్వే) తదితరులు పాల్గొని మాట్లాడుతూ చరణ్ భవిష్యత్‌లో బరాన్నా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. సినీ రంగంలో అందరి హీరోలకు తన తండ్రి ఎస్పీ బాలు మాదిరిగా చరణ్ పాటలు పాడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీబాలసుబ్రహ్మణ్యం అభిమానులు పూడిపెద్ది సాయికుమార్, పోగెట్టి వెంకట్, మురళీ, వనమా శ్రీనివాస్, భాగవతుల శంకర్, నీలు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక ఇసుజు ఐ-కేర్ వింటర్ సర్వీస్ క్యాంప్ ప్రారంభం

జగదాంబ, డిసెంబర్ 18,ప్రభాతవార్త

ఇసుజు మోటార్స్ ఇండియా తమ వార్షిక ఇసుజు ఐ–కేర్ వింటర్ సర్వీస్ క్యాంప్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఇది ఇసుజు డిమాక్స్ పికప్, ఎస్‌యు వీల శ్రేణిలో కస్టమర్‌లకు ఆకర్షనీయమైన ప్రయోజనాలను , నివారణ నిర్వహణ తనిఖీలను అందిస్తుంది. ఇసుజు సర్వీస్‌వద్ద, కేరింగ్ నెవర్‌స్టాప్స్ ,ఈ శీతాకాలంలో ఇసుజు కస్టమర్‌లకు చురుకైన సేవ, యాజమాన్య అనునభవాన్ని అందించాలనే దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.'ఇసుజు కేర్ కార్యక్రమంలో భాగగా నిర్వహించే ఈ శీతాకాలపు శిబిరంను అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వస్ అవుట్‌లెట్‌లలో 18 నుండి 23 డిసెంబర్ మధ్య ( ఈ రెండు రోజులు కలుపుకొని) నిర్వహించబడుతుంది. ఈ కాలంలో కస్టమర్‌లు తమ వాహనాలకు ప్రత్యేక ఆఫర్‌లు, ప్రయోజనాలను కూడా పొందవచ్చు. ఈ శిబిరాన్ని సందర్శించే వినియోగదారులు ఉచిత 37 పాయింట్ సమగ్ర తనిఖీ, ఉచిత టాప్‌వాష్ లేబర్‌పై 10 శాతం తగ్గింపు, విడిభాగాలపై 5 శాతం తగ్గింపు, లూబ్స్ అండ్ ఫ్లూయిడ్స్‌పై 5 శాతం తగ్గిగంపు తదితర పలు రాయితీలు అందుకుంటారని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.

# పురవీధుల్లో ఘనంగా శ్రీగీతా శోభాయాత్ర

జగదాంబ, డిసెంబర్ 18,ప్రభాతవార్త



శ్రీగీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీగీతా జయంతిని పురస్కరించుకుని విశాఖ పురవీధులలో శ్రీగీతా శోభాయాత్ర ఘనంగా జరిగింది. అంబికాబాగ్ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం వద్ద ప్రారంభమై వన్‌టౌన్ ఏరియాలో గల శ్రీగీతా భవన్ వద్ద ముగిసింది. శ్రీగీతా ప్రచార సమితి మహిళా సామూహికంగా భగవద్గీత శ్లోకాలు పారాయణం, శ్రీవిష్ణు సహస్రనామాలను పఠించారు. గోవింద నామ సంకీర్తన చేసారు. శ్రీగీతా ప్రచార సమితి గౌరవాధ్యక్షులు వై.కృష్ణమూర్తి అధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావులు శ్రీగీతా శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించగా, శ్రీగీతా ప్రచార సమిగి కమిటీ ఉపాధ్యక్షులు పి.జగన్‌మోహన్‌రావు, కార్యదర్శి ఎం.వనజాదేవి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్, కోశాధికారి జివిఆర్ ప్రసాద్ నగరానికి చెందిన ప్రముఖులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గీతా ఉపదేశం చేస్తున్నట్టుగా శ్రీకృష్ణార్జునుల వేషధారణ ప్రత్యేకతను సంతరించుకుంది.

# క్రైస్తవ్యం అంటేనే కృతజ్ఞతకు,ప్రేమకు చిహ్నం

జగదాంబ, డిసెంబర్ 18,ప్రభాతవార్త



క్రైస్ట్ లూథరన్‌చర్చి ఆధ్వర్యంలో చర్చి పాస్టర్ రెవరెండ్ ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ్యం అంటేనే కృతజ్ఞతకు,ప్రేమకు చిహ్నామన్నారు.ఆ విధంగా ప్రతి క్రైస్తవుడు ఈ సమాజంలో మంచి మనసు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా. బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతు సుమారు 200 మంది సేవకులు, నాయకులు హాజరైన సమావేశంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రతిరోజు దేవుని ఆరాధిస్తేనే మనం నిజమైన క్రైస్తవులుగా గుర్తించబడతామన్నారు.రాష్ట్ర సిఎం జగన్మోహనరెడ్డి రెండోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సిఎం అయ్యేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. తనకు రెండోసారి ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవుల సంక్షేమానికి వైఎస్ జగన్ నాలుగువందల కోట్లు కేటాయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.ఈ ముఖ్యమంత్రి మాటల ముఖ్యమంత్రికాదని, చేతల సిఎం అని కొనియాడారు. మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ కుందూణాన్‌వెస్లీ, కాకినాడ జిల్లా మానిటరింగ్ అండ్ ఇంప్లిమెంటింగ్ సభ్యులు , వివిధ ఫెలోషిప్ నాయకులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో పాస్టర్లు పాల్గొన్నారు. సభానంతరం ఏపి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్‌వెస్లీని ఘనంగా సన్మానించారు.

# సిఎం సభకు అధికసంఖ్యలో జనసమీకరణ!



కొయ్యూరు, డిసెంబర్18, ప్రభాతవార్త

ఈనెల 21న విశాఖపట్టణంలో సిఎం జగన్ ముఖ్యఅతిథిగా జరగనున్న భారీబహిరంగ సభకు మండలంనుండి అధికసంఖ్యలో జనసమీకరణ చేస్తున్నట్లు ఎంపిపి బడుగురమేష్ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ–గిరిజన ప్రాంత అభివృద్ధికోసం, గిరిజనుల అభ్యున్నతికోసం ఎన్నో ప్రత్యేకపథకాలు అమలుచేస్తూ, గిరిజన పక్షపాతిగా ముద్రపడిన సిఎంజగన్ ఏజెన్సీ పర్యటనను విజయవంతం చేయాల్సిన అవసరం ఒక్క వైసిపిశ్రేణులపైనేకాక గిరిజనబిడ్డలందరిపైనా ఉందన్నారు. ఈ సిఎం పర్యటన విజయవంతానికి వైసిపిశ్రేణులు, కృషిచేయాలని ఎంపిపిరమేష్ కోరారు. కాగా సిఎంజగన్ పర్యటనను విజయవంతం చేసేందుకుగాను మండలం నుండి తమవంతు కృషిచేస్తున్నట్లు కొయ్యూరు పిఎసిఎస్ చైర్మన్ సుమర్ల సూరిబాబు మరొక ప్రకటనలో తెలిపారు.

# సముచిత' స్థానానికై' చైతన్యమవుదాం..!



కొయ్యూరు, డిసెంబర్18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనుల్లో తమ సామాజికవర్గానికి కూడా రాజకీయంగా సముచితస్థానం సాధించేదిశగా చైతన్యవంతమవుదామంటూ పలువురు కమ్మర సామాజికవర్గ నేతలు తీర్మానించినట్లు తెలుస్తోంది. ఇటీవల మండలంలోని బొంకులపాలెంలో కమ్మర సామాజికవర్గానికి చెందిన ఉద్యోగులు, వ్యాపారులు, రాజకీయనేతలు, ప్రజాప్రతినిధులు, కార్మికులు అంతా కలిసి ఆత్మీయసమ్మేళనం నిర్వహించుకున్నారు. పైకి పిక్నిక్ రూపంలో నిర్వహించిన ఈ సమ్మేళనంలో లోలోపల అనేక ఆసక్తికర అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అల్లూరిజిల్లాలోని 22మండలాల్లో భగత, కొండదొర, వాల్మీకిల మాదిరిగా అటుతరువాత కమ్మర సామాజికవర్గం కూడా గణనీయంగానే ఉన్నప్పటికీ ఈ సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు రాజకీయంగా చెప్పుకోదగ్గ స్థానాలకు అధిరోహించకపోవడంపై ఈ సామాజికవర్గనేతలు కొంత అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. ఇకపై కమ్మర సామాజికవర్గానికి కూడా రాజకీయంగా సముచితస్థానం దక్కించుకునేవరకు అందరూ చైతన్యవంతమవ్వాలని ఈ సమ్మేళనంలో నేతలు తీర్మానించినట్లు తెలుస్తోంది. కమ్మర సామాజికవర్గమంతా ఆత్మీయసమ్మేళనం పేరిట నిర్వహించిన ఈ సమావేశం రానున్న సార్వత్రిక ఎన్నికలదృష్ట్యా రాజకీయంగా ఎటువంటి ప్రభావాన్ని చూపుతుందో వేచిచూడాల్సిందే మరి.

# ఏడోరోజు కొనసాగిన 'అంగనవాడీ'నిరసనలు

కొయ్యూరు, డిసెంబర్18, ప్రభాతవార్త




వేతనాలు పెంచాలంటూ, ఉద్యోగభద్రత కల్పించాలంటూ అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరశనకార్యక్రమాలో భాగంగా ఏడోరోజైన సోమవారం మండలంలో కొనసాగాయి. పలు అంగనవాడీ కేంద్రాలకు చెందిన కార్యకర్తలు, హెల్పర్లు సిఐటియునేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు, ముత్యాలమ్మ, అచ్చియమ్మ తదితరుల నేతృత్వంలో వివిధ రూపాలలో నిరశన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం నిరశన శిబిరంలో కూర్చుని తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలంటూ డిమాండ్‌చేసారు. ఇదిలా ఉండగా రాజేంద్రపాలెంలో అంగనవాడికేంద్రానికి వెళ్లిన సచివాలయసిబ్బందిని పలువురు పిల్లల తల్లులు అడ్డుకున్నారు. దీనితో చేసేదిలేక సచివాలయసిబ్బంది వెనుదిరిగినట్లు తెలుస్తోంది. ఈ సంధర్భంగా సిఐటియునేతలు మాట్లాడుతూ–ప్రభుత్వం సామరస్య పూర్వకంగా సమస్యను పరిష్కరించాలి తప్పా, రెచ్చగొట్టేధోరణి విడనాడాలని హితవు పలికారు.

# అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తికే టికెట్!

## - మాజీమంత్రికి విన్నవించిన పాడేరు టిడిపి సీనియర్లు



కొయ్యూరు, డిసెంబర్18, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పాడేరునియోజకవర్గం నుండి అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తికే టిడిపి టికెట్ కేటాయించాలంటూ నియోజకవర్గటిడిపి సీనియర్‌నేతలు సోమవారం మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబుకు విన్నవించినట్టు తెలిపారు. పాడేరు టిడిపి టికెట్ గిడ్డిఈశ్వరికేనని ఆదివారం మాజీమంత్రి నక్కాఆనందబాబు ప్రకటించినట్టు ప్రచారమైన నేపధ్యంలో టిడిపి సీనియర్ నేతలు మణికుమారి. వంజంగి కాంతమ్మ, బొర్రా విజయరాణి, ఎంవివి ప్రసాద్, గాడిశ్రీరామ్మూర్తి, అనిశెట్టి చిరంజీవి, మేడిబోయినచిన్నా, కాకూరుచంద్రరావు, పాంగిరాజుబాబు, ఖాన్ మొదలైననేతలు మాజీమంత్రి నక్కా ఆనందబాబును సోమవారం విశాఖలో కలిసి ఈమేరకు విన్నవించినట్టు తెలిసిందే. దీనికి ఇంకా టికెట్ ఎవరికీ ఖరారు కాలేదంటూ, పార్టీఅధినేత చంద్రబాబు నిర్ణయం మేరకే టికెట్ కేటాయింపు ఉంటుందంటూ మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు బదులిచ్చినట్టు నేతలు వివరించారు.

# నూకరాయితోటలో క్రిస్మస్ వేడుకలు

కొయ్యూరు, డిసెంబర్18, ప్రభాతవార్త



మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయితీ నూకరాయితోట గ్రామంలో సోమవారం రాజేంద్రపాలెం గ్రామానికిచెందిన యునైటెడ్‌చర్చి ప్రతినిధుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. దైవసేవకులు, జోసెఫ్, చౌదరిపద్మ, మొట్టడం దొరబాబు, దొరబాబు తదితరులు గ్రామంలో క్రిస్మస్‌కేక్ కట్‌చేసి, పలువురికి చీరలు, దుప్పట్లు పంచిపెట్టారు. లోకంలో ప్రతీఒక్కరూ ప్రేమ, అభిమానం, దయాగుణం, సాయం తదితర గుణాలను అలవర్చుకుంటే సమాజంలో శాంతి,సమానత్వం పెంపొందించబడతాయన్న ప్రభువైన యేసుక్రీస్తు వ్యాఖ్యలను గ్రామస్థులకు వివరించారు. స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జగనన్న పాలవెల్లువపై శిక్షణ

కశింకోట , డిసెంబరు 18, ప్రభాతవార్త

జగనన్న పాలవెల్లువ ద్వారా అమూల్ డైరీకి పాలు పోసిన మహిళ రైతులకు గ్రామ సంఘం సహాయకులకి (విఓఏ)లకు మండల పశు వైద్యులు అల్పనజా, చైతన్య మేడమ్‌తో 41 సెంటర్లలో పాలు పోసిన మహిళలకి విఓఏ లకు సీసీ లకు మహిళా పాడి రైతుల అభివృద్ధి జగనన్న పాల వెల్లువ ప్రాజెక్ట్ లో లక్ష్యంలు సహకార సంఘాలు ఏర్పాటు విధానం జగనన్న పాల వెల్లువ పురోగతి మహిళా సంఘాల ద్వార పాడి రైతులకు బ్యాంక్ లు ద్వారా రుణాలు మహిళా రైతులకు లాయల్టీ ఇన్సెంటివ్ బోనస్‌లు బీమాలు పశుగ్రాసం పసు పోషణ పశువులు కొనుగోళ్లుకి మార్గదర్శికాలు మొదలగు అంశాలు పై శిక్షణ ఇవ్వటం జరిగింది. కార్యక్రమంలో మండల మహిళ సమాఖ్య ట్రెజరర్ జి.పార్వతి ఏ.పీ.ఎం శ్రీనివాసరావు సీసీలు,వీఓఏలు హాజరయ్యారు.

# ప్రతిఘటనతోనే దళిత హక్కుల సాధన

జగదాంబ, డిసెంబర్ 18,ప్రభాతవార్త



ప్రతిఘటనా ఉద్యమాలతోనే దళిత, బహుజన హక్కులను సాధించగలమని పలు దళిత, ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు. నగరంలోని డాబాగార్డెన్స్ ప్రేమసమాజం హాల్లో (దళిత విముక్తి 25 ఏళ్ల ప్రస్థానం సందర్భంగా ఆదివారం ప్రతిఘటనా సదస్సు ఆదివారం ప్రతిఘటనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్, పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివా ళులరి ్పంచారు.అనేక పోరాటాలలో అమరులైన దళిత అమర వీరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన పూర్వ ఐఏఎస్ అధికారి డాక్టర్ పి.జె.సుధాకర్ మట్లాడుతూ భారతదేశంలో కులమే అన్ని సమస్యలకు మూలంగా ఉందన్నారు. అందుకే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కులవ్యవస ్థను ధ్వంసం చేయాలని పిలుపునిచ్చారని వివరించారు.లీడర్ పత్రిక ఎడిటర్ వివిరమణమూర్తి మాట్లాడుతూ దళితులను బానిసలుగా చూస్తున్నారని అంబేడ్కర్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా 75 ఏళ్ళుగా పాలన కొనసాగుతుందన్నారు.అంబేడ్కర్ సొసైటీ అద్యక్షుడు బొడ్డుకళ్యాణరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చివేసి దాని స్థానంలో మనువాదాన్ని తీసుకొచ్చే కుట్రసాగుతుందని దీన్ని దళితులంతా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. పిఒడబ్ల్యు రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి మాట్లాడుతూ స్త్రీల హక్కులు మానవ హక్కులే అని పోరాడిన మహానీయుడు అంబేడ్కర్ అన్నారు. భారత నాస్తిక సమాజం అద్యక్షుడు జీడిసారయ్య మాట్లాడుతూ అంబేడ్కర్,పూలే పెరియార్ వంటి ఎందరో మహానీయులు మనువాదానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. మూడనమ్మకాల వల్ల ప్రజలు అనేక రకాలుగా నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నాయకులు వివిఎస్‌నకృష్ణ, ప్రొఫెసర్ ఎస్.సూరప్పుడు తదితరులు ప్రసంగించారు. దళిత విముక్తి ప్రతినిధులు బంకపల్లి అప్పారావు, బి.సన్యాసమ్మ, కె.కుమార్, యు.శివ, రామకృష్ణ పాల్గొన్నారు.

# మోకాళ్లపై నిలబడి అంగన్వాడీల నిరసన

విశాఖసిటీ , డిసెంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం మొండి వైఖరి కారణంగా అంగన్వాడీల సమ్మె ఏడవ రోజుకి చేరుకుంది. ఈ సమ్మె సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ ,మినీ వర్కర్స్ జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్ద కు సమ్మె శిబిరానికి చేరుకున్నారు. ప్రభుత్వం యొక్క మొండి వైఖరికి నిరసనగా మోకాళ్లపై నిలబడి ధర్నా నిర్వహించారు. సోమవారం దీక్షా శిబిరానికి జీవిఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.వెంకట్‌రెడ్డి ,హెచ్‌పీసీఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ , ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వికుమార్ , ఆంధ్రయూనివర్ సిటీ మాజీ ఆచార్యులు సూరప్పుడు మాస్టారు. యుటియుసి నాయకురాలు ప్రమీల , ఏఐడిఎస్ఓ అధ్యక్షులు అఖిలేష్, ఎల్ఐసి వర్కింగ్ ఉమెన్ కో ఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సూర్యప్రభ , ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు మల్లయ్య , ఏఐటియూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే స్వికుమార్ శిబిరాన్ని సందర్శించి తమ మద్దతును ప్రకటించారు.

# అమెజాన్ శీతాకాలం హూమ్ షాపింగ్

ఆరిలోవ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

నివసించేచోట సౌకర్యవంతమైన పరిసరాలతో, క్రిస్మస్ పండుగ భావనలతో నింపుకోవడానికి అమెజాన్ హూం షాపింగ్ ప్రత్యేక సేల్స్ నిర్వహిస్తుందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ శీతాకాలంలో అమెజాన డాట్ ఇన్స్ హూమ్ షాపింగ్ స్ప్రి ఇంటిని వెచ్చనైన ఆహ్వానం పలికే కేంద్రంగా మార్చుకోవచ్చని గీజన్స్, రూమీటర్స్, ఇంకా ఎన్నో శీతాకాలం అవసరాలపై గొప్ప ఆఫర్స్ పొందవచ్చని ప్రముఖ బ్రాండ్స్ హావెల్స్, లూమినస్ ఇంకా ప్రముఖ బ్రాండ్స్ నుండి శీతాకాలం అవసరాలు పై మంత్రముగ్ధులను చేసే డిస్కౌంట్స్ పొందవచ్చని కన్స్యూమర్ , కిచెన్, అవుట్ డోర్ ఉత్పత్తులలో 70 శాతం వరకు తగ్గింపుతో పాటు సిటి బ్యాంక్ , కోటక్బ్యాంక్, బ్యాంక్క ఆఫ్ బరోడా, ఇంకా ఎన్నో వాటి నుండి తక్షణ బ్యాంక్ డిస్కౌంట్ 10 శాతం కూడా పొందవచ్చునన్నారు.

# జలజీవన్ మిషన్ పనులు వినియోగిస్తే ఊరుకోం

## - మండల పరిషత్‌లో ప్రజాప్రతినిధులు ధ్వజం



రాజవొమ్మంగి, డిసెంబరు 18, ప్రభాతవార్త

జలజీవన్ మిషన్ పనుల్లో మహిళలను బాగస్వాములు చేయడం మంచిదే కాని ద్వాక్రా సొమ్ములు పనులకు వినియోగిస్తే ఊరుకోమని యంపిటిసిలు గొల్లపూడి పెద్దిరాజు, మీనవల్లి సుబ్బారావులు అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో ధ్వజమెత్తారు. సోమవారం రాజవొమ్మంగి మండలపరిషత్ సర్వసభ్య సమావేశం యంపిపి గోము వెంకటలక్ష్మి అద్యక్షతన జరిగింది. ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ సీతారాంనాయక్ మాట్లాడుతూ మండలంలో 56 జలజీవన్ మిషన్‌ల్లో 30 టెండర్లు ద్వారా మరో 26 పనులు మహిళలు బాగస్వాములతో చేయడం జరుగుతుందని తెలిపారు. స్పష్టంగా పనులుపై చెప్పాలని యంపిపి గోము వెంకటలక్ష్మి ఏఇని అడగటం జరిగింది. ప్రస్తుతం టెండర్లుకు ఎవరూ ముందుకు రావడం లేదని ఏఇ అన్నారు. రాష్ట్రస్థాయి అధికారుల నుండి స్పష్టమైన ఆదేశాలు రాలేదన్నారు. బడ్జెట్ కావాలని ఏఇఒ అన్నారు. ద్వాక్రా మహిళల కమిటీని తీర్మానం చేసి ఇచ్చామని, ఎన్నికలు వచ్చే లోపు పనులు మొదలు పెడతారని పెద్దిరాజు అన్నారు. అసంపూర్తిఅంగన్వాడీ భవనాలను వినియోగంలోకి తెస్తామని చెప్పి నేటికీ ప్రారంబించలేదని పెద్దిరాజు అన్నారు. గత ప్రభుత్వంలో మరుగుదొడ్లు పూర్తి కాకుండా నిధులు కాజేసారని నేటికీ చర్యలు లేవని గడుఒకుర్తి, చెరుకుంపాలెంల సర్పంచులు సవిరాల చంద్రుడు, దాసరి నాగేశ్వరరావు అన్నారు. మీకు చేతకాకవదిలి వేసారని లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు ఎద్దేవా చేసారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని మీకు ఎలా తెలుసు అని దాసరి నాగేశ్వరరావు ఏఇఇ ప్రశ్నించారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఏఇ వీరభద్రరావు మాట్లాడుతూ మహిళలు భాగస్వాములను చేయడం వలన డబ్బులు మిగిలి అభివృద్ధి పనులను చేయడానికి దోహదపడుతుందని వివరణ ఇచ్చారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కొళాయిలు ద్వారా జరిగిన పనులుతో బాటు నాలుగేళ్ళలో ఈప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెప్పాలని సర్పంచ్ చంద్రుడు అన్నారు. వెలుగు ఏపియం ఆదినారాయణ మాట్లాడుతూ 860 మంది మహిళలకు రూ.6కోట్ల 60లక్షలు రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. గృహ నిర్మాణ శాఖ ఏఇ జె.వెంకట్రాజుప్రభుత్వ పథకంలో ఇళ్ళ నిర్మాణ ప్రగతిని వివరించారు. లాగరాయి పిహెచ్‌సి డా.ఉషశ్రీ మాట్లాడుతూ జగన్నన సురక్ష పథకంలో కంటి ఆపురేషన్లు గుర్తించినవారికి జనవరి30 తేదీ, ఫిబ్రవరి ఆరో తేదీన ఆపురేషన్లకు తీసుకుని వెళ్తారన్నారు. తుపాన్‌లో జరిగిన పంటనష్టంపై పరిహారాన్ని చెప్పాలని దూసరపాము యంపిటిసి నల్లా సత్యనారాయణ ప్రశ్నించారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం పంటనష్టం ఇవ్వడం జరుగుతుందని ఏఓ రమేష్‌నాయుడు వివరించారు.సబ్‌ప్లాన్ నిధులుతో గిరిజన రైతులకు ఇచ్చిన బరకాలు, స్ప్రేయర్ల సమాచారాన్ని గిరిజన ప్రజాప్రతినిధులను చెప్పరా అంటూ కొండపల్లి సర్పంచ్ కుంజం జగన్నాథం మండల వ్యవసాయాధికారి రమేష్‌నాయుడుని ప్రశ్నించారు. హైవే పనులు వలన త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తంటికొండ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి అన్నారు. ఉపాధిహామీ ప్రగతిని ఏపిఓ సురేష్‌కుమార్ తెలిపారు. అంగన్‌వాడీ పథకాలను సిడిపిఓ దేవమణి వివరించారు. సమావేశంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, యంపిటిసిలు కనిగిరి గంగదుర్గ,సుంద్రు లోవలక్ష్మి గొల్లపూడి పెద్దిరాజు, నల్లా సత్యనారాయణ, ఆవుగడ్డ నిర్మలాదేవి, కానెం అచ్చియ్యమ్మ, మీనవల్లి సుబ్బారావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, కుంజం జగన్నాథం, బూసరి సత్యనారాయణ, ఆగూరి సుబ్బలక్ష్మి, కించు వెంకటలక్ష్మి, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పశ్చిమంలో వైకాపా జెండా ఎగర వేద్దాం

## - నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పిలుపు





విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

పశ్చిమంలో వైకాపా జెండా ఎగురవేద్దామని నియోజకవర్గంలో ఉంటానని హామీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం ఉదయం 91వ వార్డులో జివిఎంసీ కోఆప్షన్ సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు బెహరా భాస్కర్‌రావు ఆధ్వర్యంలో సచివాలయం సుసర్ల కాలనీ పరిధిలో గోపాలపట్నం పోలీస్ స్టేషన్ డౌన్లో లో విద్యానగర్లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా సుమారు 400మంది లబ్ధిదారులకు జగనన్న బ్రౌచర్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి సమస్యను



నా సమస్యగా భావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తాను అని అన్నారు.ఆయన వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు నియోజకవర్గంలో భవిష్యత్తులో మరిన్ని రూ.కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి గేదెల మురళికృష్ణ , 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాస్, 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు , స్థానిక నాయకులు సచివాలయం సిబ్బంది, ఆర్‌పిలు పెద్ద ఎత్తు_న కార్యకర్తలు, మహిళలు స్థానిక ప్రజానికం వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం బహిరంగ సభను విజయవంతం చేయాలి

## - తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పిలుపు

విశాఖసిటీ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్రంలో జరిగిన ఓట్ల కుంభకోణంపై తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు యువగళం పాదయాత్రలో తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కలసి వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ నెల 20 వ తేదీన విజయనగరం జిల్లా పోలీపల్లిలో నిర్వహించే యువగళం బహిరంగ సభకు ప్రజలు లక్షల సంఖ్యలో తరలిరావాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పిలుపునిచ్చారు. యువగళం బహిరంగ సభకు టిడిపి అధినేత నారా చంద్రబాబు కూడా హాజరవుతున్నారని వైఎస్‌జగన్‌మోమన్‌రెడ్డి లాంటి అరాచక ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరన్నారు. ఎన్నికలలో ఓటమి చెందుతాయనే భయంతో రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షలకు పై చిలుకు ఓట్లను అక్రమంగా తొలగించారని ఆరోపించారు. ఈ పరిస్థితులలో రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గద్దె దిగితేనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ నేపధ్యంలో పోలిపల్లి లో జరిగే బహిరంగ సభకు మన ఇంటి కార్యక్రమంలా భావించి ప్రతి ఒక్కరూ రావాలన్నారు. వైఎస్‌జగన్ ఎన్ని అక్రమాలకు పాల్పడినా రాబోయే రోజులలో తెలుగుదేశం జనసేన కూటమి ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, డాక్టర్ పపూర్‌నికుంజ్, పి.మురళి మోహన్, బి.శ్రీనివాస్, ఎమ్.వినోద్, ఎమ్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని అడ్డంకులొచ్చినా.. సభ నిర్వహించి తీరుతాం

## - టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు



విశాఖసిటీ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సభ జరగకుండా చూసేందుకు జగన్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సులు వాటిని ఎవరైనా అద్దెకు తీసుకోవచ్చని, వాటిని యువగళం పాదయాత్రకు పంపించకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కాలేజీ బస్సులు రాకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా సభ నిర్వహిస్తామన్నారు. ట్రాక్టర్లు, సొంత వాహనాపై, నడుచుకుంటూ వచ్చే దానికి సిద్ధంగా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. చింతకాయల అయ్యన్నపాత్రుడు, కళా వెంకట్రావు, యనమల రామకృష్ణుడు, అశోక్ గజపతిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర సంబంధిత టెక్నాలజీ భారీ విస్తరణకు ప్రణాళికలు

ఆరిలోవ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

సెంటెనా గ్రూప్ కంపెనీకి చెందిన మెరైన్ ఎక్విప్‌మెంట్ అండ్ మెరైన్ స్పేర్ పార్ట్స్ సప్లయర్ అండ్ సిస్టమ్ ఇంటిగ్రేటర్ మరిట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (యంఐపియల్) విశాఖ నగరంలో తన భారీ విస్తరణకు ప్రణాళికలు చేపట్టడం ద్వారా భారీ టర్నోవర్ సాధించే దిశగా అడుగులు వేస్తూ నగర ంలో సముద్ర సంబంధిత టెక్నాలజీ ఆర్డర్లను అనేక రెట్లు పెంచుకోవాలని చూస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు. కంపెనీ ప్రస్తుతం తన ఉత్పత్తులను హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌కు సరఫరా చేస్తోందని భారత రక్షణ దళాల నుండి కూడా ఆర్డర్‌లను చురుకుగా కొనసాగిస్తోందన్నారు. విశాఖ భారతదేశంలోని ప్రధాన నౌకాదళ స్థావరం నౌకానిర్మాణ కేంద్రంగా ఉన్నందున తమకు ముఖ్యమైన మార్కెట్ అని లోతైన నీటి నౌకాశ్రయం కావడం వల్ల ఇది గొప్ప సామర్థ్యాన్ని అందిస్తుందని రాబోయే సంవత్సరంలో నగరం నుండి తమ టర్నోవర్‌ని రెట్టింపు చేయాలని చూస్తున్నామన్నారు. రక్షణ దళాలతో ఆర్డర్ల కోసం చర్చలు జరుపు తున్నామని దాదాపు అన్ని మెరైన్ నావిగేషన్ అనలాగ్ రాడార్ స్కానర్‌లను సజావుగా ఏకీకృతం చేయగల సామర్థ్యంపై చాలా గర్వపడుతున్నామని మారిట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ వెంకటేశన్ అన్నారు.

## గుడ్‌మార్నింగ్ నార్త్ కార్యక్రమంలో పాల్గొన్న కె.కె.రాజు

ఆరిలోవ, డిసెంబర్ 18, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం గుడ్ మార్నింగ్ నార్త్ కార్యక్రమంలో భాగంగా 48, 49వ వార్డుల పరిధి ఊర్వశీ జంక్షన్ బర్మా క్యాంప్, శ్రీనివాసనగర ప్రాంతాలలో సోమవారం డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, 48వ వార్డు ఇంచార్జి నీలి రవి తో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈసందర్భంగా 2కోట్ల 16లక్షల రూపాయలతో వ్యయంతో నూతనంగా ఊర్వశి జంక్షన నుంచి బర్మా క్యాంప్ శ్రీనివాస్‌నగర్ మధుసూదన్ నగర్ వరకు 40అడుగుల బీటీ రోడ్డ విస్తరణ పనులను పరిశీలించారు. స్థానికంగా ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకొని వాటిని కూడా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు ఈకార్యక్రమంలో డిఈ భరణి, టిపిఒ విజయ్, కుమార్ ఏఈలు మోహన్ రాధిక, సాయినాద్ డైరెక్టర్ రాయుడు, శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి యం లక్ష్మీ, కర్రి రామారెడ్డి రాజాన గంగరాజు, బూలోక రుత్తల రాంబాబు, అప్పారావు, పి పద్మ శంకర్ నరేష్, రాఘవులు హేమంత్ జాన్సన్ భరత్ రాజేశ్, సిహెచ్ శ్రీనను, సచివాలయం కన్వీనర్లు కార్యకర్తలు సచివాలయం కన్వీనర్లు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, పీస్‌రేటు కార్మికులు సమస్యల పరిష్కరించాలి

విశాఖసిటీ, డిసెంబర్ 18, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు, షిఫ్ ఆపరేటర్లు, మీటర్‌రీడర్స్, సెక్షన్ ఆపరేటర్ స్టోర్స్‌లో పనిచేస్తున్న హమాలీలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ కార్యాలయం వద్ద (గ్రీన్‌పార్క్ ఎదురుగా) యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నా ఉద్దేశించి యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్‌యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు ఆర్‌కె ఎస్‌వి కుమార్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి తమ పాదయాత్రలోనూ, అసెంబ్లీలోనూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, మీటర్‌రీడర్స్ విపరీత దోపిడీకి గురౌతున్నారని తాను అధికారంలోనికి వస్తే దళారి వ్యవస్థను రద్దు చేసి కాంట్రాక్ట్ కార్మిటాక్ట్ కార్మికులం దరినీ దశలు వారీగా సంస్థలో విలీనం చేస్తామని హీమీ ఇచ్చార న్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా గడిచిన నేటికి కా ంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరిం చలేదన్నారు. మీటరు రీడర్స్‌కు పీసురేటు విధానాన్ని రద్దు చేసి నెలవారీ జీతాలు చెల్లించాలని కోరారు.

## సీజన్‌కి అతిపెద్ద సేల్‌ను ప్రకటించిన లైఫ్ స్టైల్

జగదాంబ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

తాజా ధోరణులకు సంబంధించి భారతదేశపు సుప్రసిద్ద ప్యాషన్ కేంద్రంగా వెలుగొందుతున్న లైఫ్‌స్టైల్, అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సేల్‌ను నేడు ప్రకటించింది. లైఫ్‌స్టైల్ వద్ద ఉగోళ్ళు రిపిన వినియోగదారులకు 50 శాతం వరకు రాయితీ పొందడంతోపాటుగామరెన్నో ఉతసహపూరితమైన డీల్స్‌ను జాశైలిలో అత్యున్నత ప్యాషన్ బ్రాండ్ల వ్యాప్తంగా పొందవచ్చు. ప్రముఖ జాతీయ, అంతర్జాతీయప్యాషన్ బ్రాండ్‌ల నుండితాజా ట్రెండ్‌ల యొక్కవిస్తృతమైన ఎంపికతో, ఇఫ్‌సెల్ యొక్కసేల్ ఫ్యాషన్ ప్రియులకు వారి వార్డ్‌రోబ్‌లను సమున్నతం చేయడానికి గొప్ప అవకాశాన్ని అందిస్తుంది.

## జిందాల్ స్టీల్‌తో చీకటి ఒప్పందం బయట పెట్టాలి

### కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బతీసి కుట్రలు ఆపాలి :సీపీఎం డిమాండ్


విశాఖసిటీ, డిసెంబర్ 18, ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జిందాల్ స్టీల్‌తో జరిగిన చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేసి విశాఖ ఉక్కును పూర్తి స్థాయి సామర్ధ్యంతో నడిపేందుకు చర్యలు వెంటనే చేపట్టాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్కే ఎస్‌వికుమార్‌తో కలిసి సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. విశాఖ ఉక్కును స్ట్రాటజిక్ సెల్ పేరుతో 100శాతం అమ్మకానికి పెట్టిన కేంద్రబిజెపి ప్రభుత్వం ప్లాంట్‌ను, కార్మికులను సంక్షోభంలోకి నెడుతోందని చెప్పారు. సంత్సరానికి 2 లక్షల టన్నుల ఉత్పత్తి చేసే బ్లాస్ట్‌ఫర్నేస్ 3ని గత 2 సంత్సరాలుగా మూసి వేసిందని ఏడాది కోటిటన్నులు ఖనిజం ప్లాంటుకు అవసరం అని తెలిపారు. దీనిని కిరండోల్‌బచేలీ బైలాడిల్లా గనుల నుండి ఇంతవరకు సరఫరా చేసేవారని కాని ఈ ఏడాది 40 లక్షలటన్నులు మాత్రమే సరఫరా చేసారని ఆయన వివరించారు. ఈ గనులు ప్రవేటు వారికి ఇచ్చి స్టీల్‌ప్లాంట్‌కు బల్లారి కుమారస్వామి, దోనమల్లై గనుల నుండి ఖనిజం తెచ్చుకోమంటు న్నారని దీని వలన రవాణా ఖర్చు ఉత్పత్తి ఖర్చు పెరిగిప్లాంట్ నష్టాల్లోకి పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాస్ట్‌ఫర్నేస్ నడపాలని పేరుతో జిందాల్ స్టీల్‌తో రహస్యమంతనాలు జరుపుతోందని ప్లాంట్‌ను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర కొనసాగిస్తోందని ఎందుకు బైలాడిల్లా గనులు నుండి ఖనిజం ఇవ్వరని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రబిజెపి ప్రభుత్వం ప్లాంటును జిందాల్, ఇతర ప్రయివేట్ శక్తులకు కట్టబెట్టే కుట్ర లను ఆపి ప్లాంటును పూర్తిస్థాయి సామర్ధ్యంతో నడిపే విధంగా అని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నా రు. లేని పక్షంలో ప్రజా ప్రతిఘటన తగిన మూల్యం చెల్లించుకోవాల్సివస్తుందని హెచ్చరిస్తున్నామని తెలిపారు.

## శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో జాతీయ కవలల దినోత్సవం

విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త




జాతీయ కవలల దినోత్సవం పురస్కరించు కొని శ్రీప్రకాష్ విద్యానికేతన్ విశాఖలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీప్రకాష్ లోఉన్న 24మంది కవల విద్యార్థిని విద్యార్థులు ఒకే రకమైన దుస్తులు ధరించి ఆశ్చర్యపరిచారు. కవల లకు వివిధ రకాలైన పోటీలను నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అద్భుత కవలలు గుర్తింపు పొందిన కవలలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బి రాజశేఖర్, డాక్టర రామ గణేష్ లు హాజరయ్యారు. విజేతలైన కవలలకు వీరి చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగిందని వీరి కోసం ప్రత్యేకమైన జ్ఞాపికలను తయారుచేయించి ఇచ్చారు. ఈకార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ కవలలను అభినందించారు.



## స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదిక అందించాలి : జిల్లా ఎస్పీ మురళీకృష్ణ

విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 45ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మురళీకృష్ణ నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులు సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా ఎస్పీ సానుకూలంగా స్పందించి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి వారి సమస్యల పట్ల చర్యలు తీసుకొని బాధితులకు తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ (క్రైమ్స్)పి సత్యనారాయణ రావు, ఎస్పి బి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## బిల్డప్ బాబాయ్ కబుర్లొద్దు... ముందు రోడ్లు వెయ్యి జగన్

విశాఖసిటీ, డిసెంబర్ 18, ప్రభాతవార్త



రాష్ట్రంలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని పాడుబడ్డ రహదారి కాదని నారా లోకేష్ దుయ్యబట్టారు. యువగళంలో భాగంగా ఆయన రోడ్డుపై పడిన గొయ్యి వద్ద కూర్చొని అక్షరాలా గ్రేటర్ విశాఖ పరిధిలో నిత్యం ట్రాఫిక్ తో రద్దీగా ఉండే స్టీల్‌ప్లాంట్ సమీపంలోని గాజువాక కణితిరోడ్డు , ప్రజల నుంచి పన్ను మీద పన్నుతో కోట్లాదిరూపాయలు దోచుకుంటున్న సైకో ప్రభుత్వం విశాఖలాంటి మెట్రో పాలిటన్ నగరాల్లో రోడ్లు మరమ్మతులు కూడా చేయకుండా గాలికొదిలేసిందని దుయ్యబట్టారు. విశాఖ మహానగర రోడ్లపై తట్లమట్టిపోయడం చేతగాని దద్దమ్మ ముఖ్యమ ంత్రి రాజధాని చేసేస్తానంటూ బిల్డప్ బాబాయ్ కబుర్లు చెబుతున్నాడని అన్నారు. 10 కిలోమీటర్ల దూరానికి హెలీకాప్టర్ లో వెళ్లే ఈ రిచెస్ట్ సిఎంకి నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు తెలుస్తాయా ఆలోచించండి అని విశాఖ ప్రజలకు నారా లోకేష్ సూచించారు.

## సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం, అన్నప్రసాద వితరణ

జగదాంబ, డిసెంబర్ 18, ప్రభాతవార్త



సుబ్రహ్మణ్యస్వామి వారి షష్టి సందర్భంగా 39వ వార్డు లోని పాతకృష్ణ టాకీస్ వద్ద ఉన్న స్వామి వారి ఆలయం వద్ద కళ్యాణం, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సోషల్ వర్కర్, మత్స్యకార నాయకులు తిత్తిసాయి బలరాం, భక్తులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు విజయవంతం చేయండి

### అనుబంధ విభాగాల అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులు కోలా గురువులు పిలుపు

విశాఖసిటీ, డిసెంబర్ 18, ప్రభాతవార్త



వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహనరెడ్డి జన్మ దినాన్ని పురస్కరించుకుని జిల్లా అంతటట ఘనంగా వేడుకలు జరిపి విజయవంతం చేయాలని వైఎస్సార్సీపి విశాఖ పట ్నం జిల్లా అధ్యక్షులు కోలా గురువులు అనుబంధ విభాగాల అధ్యక్షులకు పిలుపునిచ్చారు. ఈరోజు సోమవారం ఎండాడ లా కాలేజీ రోడ్లో గల వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జరిగిన అనుబంధ విభాగాల అధ్యక్షులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ గురువారం జగన్మోహనరెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లాలో గల అన్ని నియోజక వర్గాల్లోను అలాగే ప్రతి వార్డులోను కూడా జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరపాలని కోరారు. ఆ రోజు పార్టీ కార్లాయంలో ఉదయం జరిగే పలుకార్యక్రమాల్లో జిల్లాలో గల పార్లమెంట్‌సభ్యులు, శాసన సభ్యులు, శాసనమండలిసభ్యులు, నియోజకవ్గం సమన్వయకర్తలు, నగర మేయర్, వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, జిల్లా కమిటి, వార్డు కమిటి సభ్యులు పాల్గొంటారని తెలిపారు. అనుబంధ విభాగం అధ్యక్షులు ఆళ్ళ శివగణేష్,కృపాజ్యోతి, కలదండి బద్రీనాథ్, బొండా ఉమామహేశ్వర రావు, బోని శివరామకృష్ణపెంద్ర అప్పన్న, చిక్కాల సత్యనారాయణ, మారుతీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

### ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో కెకె రాజు

విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం అని విశాఖ ఉత్తరనియోజకవర్గం సమన్వయ కర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా 55వ వార్డు కార్పొరేటర్ కెవియన్ శశికళ ఆధ్వర్యంలో 55వ వార్డు సచివాలయం పరిధి ధర్మానగర్ శివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ప్రారంభమయింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని ముందుగా సచివాలయం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి పనులు వివరాలు బోర్డు ఓపినింగ్, చేసి అనంతరం జెండా ఆవిష్కరణచేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడాలేని విధంగా ఎని ్నకల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కె పి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాసరావు, జెసిఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు, 55వ వార్డు నాయకులు వై సిందార్ధ రాజు గంగా మహేష్, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, బద్రి సొండి సురేష్, ఆళ్ళ గోపి, శివ ప్రసాద్, పోలరాజు, కరుణ లక్ష్మీ, నాగలక్ష్మీ, అనురాధ, పద్మప్రియ పెద్దలు సచివాలయం కన్వీనర్లు గృహ సాధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీతంలో అమెరికన్ నిపుణుడి ప్రసంగం

విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



అమెరికాలోని ప్రసిద్ధ కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ బల్క్‌సాలిడ్ ఇన్నొవేషన్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ దండు రాజు సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఏర్పాటు చేసిన కార యక్రమంలో స్మార్ట్ మ్యాను ఫ్యాక్చరింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ తదితర అంశాలపై ఆయన ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులను వివరించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈసందర్భంగా గీతం ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ సెంటర్ సహ ఇతర విభాగాలను సందర్శించారు గీతం విశ్వవిద్యాలయం విద్యార్థులకు మేథో సహకారాన్ని అందచేస్తామని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్ మెకానికల్ ఇంజనీరింగ్ అధిపతి ప్రొఫెసర్ శ్రీనివాస్ ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ డైరెక్టర జివి ఆర్ శర్మ పాల్గొన్నారు.

## యువగళం సైనికులకు కృతజ్ఞతాభినందనలు

విశాఖసిటీ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అరాచకపాలనపై ప్రజాచైతన్యమే లక్ష్యంగా ఈ ఏడాది జనవరి 27వ తేదీన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంతనుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర 226రోజులు, 3132 కిలోమీటర్లు అవి శ్రాంతంగా కొనసాగి విశాఖజిల్లా అగనంపూడి వద్ద దిగ్విజయంగా పూర్తయింది. ఈ సుదీర్ఘమేన మజిలీలో యువగళం పవిత్రయజ్ఞాన్ని ముందుకు నడిపించడంలో యువగళం కమిటీల పాత్ర అనిర్వచనీయం, అధికారపార్టీ సైకోలు ఎన్నో కవ్వింపు చర్యలకు పాల్పడినా సంయమనతో లక్ష్యాన్ని చేరు కునేందుకు సహకరించారు. యాత్ర కొనసాగుతున్న సమయంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రేయింబవళ్లు నా వెన్నంటే ఉంటూ సేవలందించారు. దాదాపు ఏడాదిపాటు కుటుంబాలకు దూరంగా మీరు అందించిన సేవలు జీవితంలో మరువలేను ,రాబోయేరోజుల్లో తెలుగుదేశం పార్టీ సాధించబోయే అప్రతిహతమైన విజ యాలకు మన యువగళం పునాది వేసింది మరో 3 నెలల్లో చంద్రన్న నేతృత్వన ఏర్పాటయ్యే ప్రజా ప్రభు త్వం మీకు అండగా నిలుస్తుందని లోకేష్‌చెప్పారు. చారిత్రాత్మకమైన యువగళం క్రతువులో భాగస్వాములైన ప్రధాన సమన్వయకర్త కిలారి రాజేష్, వివిధ కమిటీల సమన్వయకర్తలు సభ్యులకు ఆయన కృతజ్ఞతాభి నందనలు తెలిపారు. యువగళం విజయవంతంలో కీలకపాత్ర వహించిన కమిటీలు... యువగళం మెయిన్ కోఆర్డినేటర్ - కిలారు రాజేష్ వ్యక్తిగత సహాయక బృందం - తాతా నరేష్, కుందనపల్లి వినయ్, పిన్నింటి మూర్తి వాలంటీర్స్ కమిటీ - అనిమిని రవినాయుడు. మానం ప్రణవ్‌గోపాల్ ఫుడ్ కమిటీ -మద్దిపట్ల సూర్యప్రకాష్, లక్ష్మిపతి మీడియా కమిటీ-మెయిన్ కో-ఆర్డినేటర్ బి.వి.వెంకటరాముడు. కాసరనేని జశ్వంత్ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ - కృష్ణారావు, కిషోర్, మునీంద్రచల్లా, మధుసూధన్‌రావు, ఫోటోగ్రాఫర్స్ సంతోష్, శ్రీనివాస్, కాళీప్రసాద్ అలంబకరణ కమిటీ - బ్రహ్మం చౌదరి, మలిశెట్టి వెంకటేష్, అడ్వాన్స్ టీమ్ కమిటీ- దూండీరాకేష్, నిమ్మగడ్డ చైతన్య, శ్రీరంగం నవీన్‌కుమార్, చంద్రశేఖర్, నారాయణస్వామి, కోలా రంజీత్ కుమార్, ప్రత్తిపాటి శ్రీనివాస్, రూట్ కోఆర్డినేషన్ కమిటీ - కస్తూరి కోటేశ్వరరావు(కెకె) ,కర్నాటి అమర్నాథ్ రెడ్డి, కరపత్రాల పంపిణీ కమిటీ -అడుసుమిల్లి విజయ్,వెంకటప్ప, వంశీ, చీరాలనరేష్, యార్లగడ్డ మనోజ్, సెల్ఫీ కోఆర్డినేషన్‌కమిటీ- వెల్లంపల్లి సూర్య, శ్రీధర్ చౌదరి, ప్రదీప్, వసతుల కమిటీ- జంగాల వెంకటేష్, నారా ప్రశాంత్, లీలాధర్, బాబి, రమేష్, తాగునీటి వసతి కమిటీ- భాస్కర్, చిరుమాళ్ల వెంకట్, అనిల్ సోషల్ మీడియా - అర్జున్

## కైలాసగిరిలో 20కేజీల గంజాయి పట్టివేత...

ఆరిలోవ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

విశాఖ కైలాసగిరి చైక్‌పోస్టు వద్ద 20 కెజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే శనివారం సాయంత్రం ఒడిశాకు చెందిన వాహనాన్ని సాదరణ తనిఖీలలో భాగంగా పోలీసులు అనుమానంతో ఆపి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో ఆ వాహనం నుండి ముందుగా చిన్న చిన్న గంజాయి ప్యాకిట్లు బయటపడ్డాయి. దీంతో పోలీసులు లోతుగా పరిశీలించగా సుమారు 20 కెజీల గంజాయి స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకున్నట్లు సమాచారం. అయితే కైలాసగిరి కొండపై నుండి ఈ వాహనం రావడంతో కొండపై నుండి ఎవరైనా గ ంజాయి తరలిస్తున్నారా.. లేక కొండపై ఎక్కడైన స్థావరం ఏర్పాటు చేసుకొని గంజాయి రవాణా చేస్తున్నారా.. అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## గీతంలో ఐసిసి 9వ వార్షిక సమావేశాలు

విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



కంట్రోల్ సొసైటీ అధ్వర్యంలో ఏటా దేశంలోని ప్రఖ్యాత విద్యా సంస్థలలో నిర్వహించే ఇండి యన్ కంట్రోల్ కాన్ఫ్‌డెన్స్ (ఐసిసి) 9వ వార్షిక సమావేశాలు సోమవారం గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలో ప్రారంభం అయ్యాయి గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానందసిద్దపట్టం ముఖ్య అతిధిగా హాజరై గీతం పరిశోధనలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సిహెచ్ విజయశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశాలలో సైన్స్ ఇంజనీరింగ్ రిసెర్చ్ బోర్డు నిపుణుడు, ఐఐటీ హైదరాబాద్ విశిష్టల ప్రొఫెసర్ ఎమ్ విద్యాసాగర్, పాల్గొని ప్రసంగించారు. మూడు రోజులపాటు జరిగే ఈసమావేశంలో దేశ విదేశాలకు చెందిన 150మంది సాంకేతిక నిపుణులు పాల్గొని యంత్రాలను పనిచేయడంలో కంట్రోల్ ఇంజనీరింగ్, అప్లైడ్ మేథమెటిక్స్ అంశాలను చర్చించడంతో పాటు డ్రోన్ హార్డ్‌వేర్ పరిజ్ఞానం ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అంశాలపై ప్రముఖల ప్రసంగాలను ఏర్పాటు చేశారు. ప్రఖ్యాత హార్వంర్డ్ పరిజ్ఞానం ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అంశాలపై ప్రముఖల ప్రసంగాలను ఏర్పాటు చేశారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం పర్డువిశ్వవిద్యాలయాలతో పాటు దేశంలోని ఐఐటిల నుంచి పరిశోధకులు హాజరాయా ్యరు టిసిఎస్ రీసెర్చ్ ఎడూటెక్ క్వాలిసిన్, మేథ్‌వర్క్స్ వంటి ప్రముఖ పరిశ్రమల నిపుణులు పాల్గొన్నారు.

## 20న లోకేష్ యువగళం పోలిపల్లిలో ముగింపు సభ విజయవంతం చేయండి

### టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్

విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువగళం పాదయాత్ర అనకాపల్లి జిల్లాలో ప్రజలు తెలుగు దేశం పార్టీ నియోజకవర్గం ఇన్చార్జిలు నాయకులు కార ్యకర్తలు మహిళా సభ్యులు వివిధ సామాజిక వర్గాల ప్రజలు అసంఘటిత కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా భోగాపురం మండలం పోలిపల్లిలో యువగళం ముగింపు ఎన్నికల శంఖారావం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తద్వారా అధికార వైసీపీకి జగన్ రెడ్డికి నిద్ర లేకుండా చేయాలని నాగజగదీష్ పిలుపు నిచ్చారు గత నాలుగు సంవత్సరాల ఎనిమిది మాసాలుగా కళ్ళు మూసుకుని పరిపాలన సాగిస్తున్న వైసీపీ వాళ్లకు యువగళం పాదయాత్రను చూసి బెంబేలెత్తిపోయి వాళ్లలో వైబ్రేషన్ రావడంతో పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్ అసమర్థత పాలన వల్ల కొత్త ఇన్చార్జిని వేస్తున్నారంటే వైపీపీ పార్టీకి అర్థమైందని ఇక ప్రజల్లో తీవ్ర వ్యతిరేక భావం రావడంతో తామే నాయకులను తమకే జనం వస్తారని భ్రమలో బతుకుతున్నారని నాగజగదీష్ ఏద్దేవా చేశారు. 3132కిలోమీటర్ల పాదయాత్ర అన్ని వర్గాల నుంచి మంచి స్పందన వచ్చిందని తాము ఈ ప్రభుత్వం వల్ల ఎదుర్కొంటున్న బాధలను సమస్యలను విన్నవించుకున్నారని వాటిని సానుకూలంగా విని మూడు మాసాల్లో మన ప్రభుత్వం వస్తుందని జగన్ దురా ్మర్గ పాలనకు చమర గీతం పాడదామని టీడీపీ జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో ఆరాచక పాలన పోయి చంద్రన్న రాజ్యం వస్తుందని అన్నిసమస్యలకు న్యాయం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారని జిల్లాలో పొలం పనులు జరుగుతున్న వాటిని వదులుకొని వాయిదా వేసుకుని లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నారని లోకేష్ ను చూసేందుకు ఆయన చెప్పే మాటలు వినేందుకు ఉత్సాహంగా యువతి యువకులు పాల్గొన్నారని అన్నారు. పట్టణ శాఖ అధ్యక్షులు డా.కెకెవిఏ నారాయణరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీలబాబు, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి సాలుపు నాయుడు జిల్లా నాయకులు మల్లా శివన్నారాయణ పాల్గొన్నారు.

## నగరంలో రోడ్లు కూడళ్ల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి

### జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో చేపట్టిన పలు రోడ్లు కూడళ్ళ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జోన్ 5లో గల అక్కయ్యపాలెం గిరి ప్రదక్షిణరోడ్డు సీతమ్మధార సత్యం జంక్షన్ రోడ్లుఓ జరుగుతున్న పనులను ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించార ముందుగా కమిషనర్ జోన్ 5 పరిధిలో గల దొండపర్తి జంక్షన్ నుంచి అక్కయ్యపాలెం మీదుగా నేషనల్ హైవే వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ కాలువలు పుల్వాత్ల నిర్మానం సెంటర్ మీడియన్ అక్కయ్యపాలెం 80అడుగుల రోడ్డు వద్ద కూడలి అభివృద్ధి పనులను పరిశీలించి పనులు మందకొడిగా సాగుతున్నాయని త్వరితగతిన పూర్తి చేసి డిసెంబర్ 31వ తేదీ నాటికి అందుబాటులోకి తీసుకురావాలని రోడ్డును అడ్డంగా ఉన్న పలు విద్యుత్ స్తంభాలను మార్చివేసి అవసరమైన చోట ఏర్పాటు చేయాలని అక్రమణలు ఉన్న చోట వెంటనే తొలగించాలని పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్ కు ఏసిపి రామకృష్ణకు కమిషనర్ ఆదేశించారు అనంతరం మద్రిపాలెం జంక్షన్ మారియట్ హోటల్ నుంచి మాధవధార, మురళి నగర్ మీదుగా సీతమ్మధార అల్లూరి సీతారామరాజు జంక్షన్ వరకు పలుచోట్ల రోడ్డు విస్తరణ, కాలువలు పుల్వాతుల నిర్మాణం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు అవసరమైన చోట సెంటర్ మీడియన్ అభివృద్ధి పనులను చేపట్టుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎస్ ఇ వేణుగోపాల్ కు కమిషనర్ అదేశించారు. అల్లూరి సీతారామరాజు జంక్షన్ నుంచి సత్యం జంక్షన్ వరకు రుగుతున్న రోడ్డు విస్తరణ కాలువ నిర్మాణం పనులను కమిషనర్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ మత్స్యరాజు ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ హయాంలలోనే కొనసాగిస్తం : నారాలోకేష్

### జిందాల్‌కు విక్రయంపై జాతీయ స్థాయిలో చర్చిస్తామన్న లోకేష్

### -యువగళం పాదయాత్రలో ఉక్కు కార్మికనాయకులతో నారా

జ్ఞానాపురం,డిసెంబర్ 18, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వ హాయంలోనే నడిపించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా స్టీల్‌ప్లాంట్ కోసం అహర్నిశలు పోరాటం చేస్తున్న కార్మికులు నారా లోకేష్‌ను సోమవారం స్టీల్‌ప్లాంట్ ప్రాంతంలో కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నారా లోకేష్ మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్‌ను జిందాల్ సంస్థకు విక్రయించే కుట్రను కేంద్ర ప్రభుత్వం తాజాగా తెరమీదకు తీసుకొచ్చినట్టు కార్మికులు లోకేష్‌కు వివరించారు. దీనిపై తాను జాతీయస్థాయిలో మాట్లాడతానన్నారు. గతంలో కూడా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వైపు వెళ్లితే తెలుగుదేశం పార్టీ మాత్రమే పోరాడి ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా కృషి చేసిందన్నారు. స్టీల్‌ప్లాంట్ విషయంలో తెలుగుదేశం పార్టీ స్టాండ్ స్పష్టంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు ఉక్కు పరిశ్రమలు రావడాన్ని తాము వ్యతిరేఖించడం లేదని, అలాగే ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉక్కు పరిశ్రమలను కార్పోరేట్లకు కట్టబెడితే సహించేది లేదన్నారు. నవరత్నాల హోదా, సెయిల్‌లో విలీనం, జిందాల్‌కు విక్రయించడం వంటి అంశాలు జాతీయస్థాయిలో చర్చించాల్సి ఉందన్నారు. సెయిల్‌లో విలీనం చేయడం ద్వారా విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మంచిదేగా అనడంతో కార్మికులు కూడా ఈ అంశానికి ప్రాదాన్యత కంటే అప్పులు, వడ్డీలు తదితర ఇతర అంశాలు కూడా ముడిపడి ఉన్నట్టు లోకేష్‌కు వివరించారు. 22వేల కోట్ల అప్పుపు కార్మికులు ప్రస్తావించగా తనకు దానిపై పూర్తిగా అవగాహన ఉన్నట్టు లోకేష్ తెలిపారు. ఎంతో మంది ప్రాణత్యాగాల ద్వారా సమకూరిన స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడిచేలా తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. తాము తొలినాళ్ళ నుంచి పోరాటంలో ముందు వరుసలోనే ఉన్నట్టు నారా లోకేష్ తెలిపారు. అలాగే గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు స్టీల్‌ప్లాంట్ కోసం అహర్నిశలు శ్రమించడం మీరు చూస్తున్నారు కదా అనడంతో కార్మికులు కూడా పల్లాను అబినందించారు. తెలుగుదేశం పార్టీ టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు విల్లా రామ్మోహానరావు, మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, అన్ని ట్రేడ్ యూనియన్ నాయకులు, జనసేన ట్రేడ్ యూనియన్ నాయకులు ఇతరులు బారీగా పాల్గొన్నారు.

## వైఇఎస్ ఆధ్వర్యంలో వనభోజనాలు

జ్ఞానాపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

విశాఖ జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం (వైఇఎస్) ఈ నెల 31వ తేదీ ఆదివారం వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు వైఇఎస్ ప్రధాన కార్యదర్శి డొక్కర శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల వైఇఎస్ జరిగిన సర్వసభ్య సమావేశంలో వనభోజన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో ఈ నెల 31వ తేదీన శివాజీపార్కులో నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లాలో ఉన్న ప్రతి ఉద్యోగి పాల్గోనవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక , ఆటలు ఇతరత్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంలో ఉదో ్యగులు మద్య అంతరాలు లేకుండా కలిసిమెలిసి సంతోషంగా జీవించేందుకు దోహదపడుతుందన్నారు. సర్వసభ్య సమావేశంలో వైఇఎస్ గౌరవ అధ్యక్షులు ప్రగతి చిన్నారావు, అధ్యక్షులు ఉరుకూటి రాజారావు, జోగ నూకరాజు, ఒమ్మి వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరాలకు ప్రధాన కార్యదర్శి డొక్కర శ్రీనివాసరావు సెల్ 8143446565 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి పూజా కార్యక్రమం...

నక్కపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త



సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త శ్రీపాద సత్య దేవ శర్మ ఆధ్వర్యంలో వందలాదిగా తరలివచ్చిన భక్తులు ఈ పూజా కార్యక్రమం జరిగింది.

## వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి అంగన్వాడీలే బుద్ధిచెప్తారు



వి.ఆర్.పురం, డిసెంబర్ 18,ప్రభాతవార్త

తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, గడిచిన ఏడు రోజులుగా ఎముకలు కోరికే చలిని లెక్కచేయకుండా నిరసన చేపడుతున్న అంగాన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, సిఐటి యు జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో అంగన్ వాడేలే జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. రేఖపల్లిలోని అమర వీరుల స్థూపం వద్ద సిఐటియూ ఆధ్వర్యంలో గత ఏడు రోజులుగా నిరవదిక నిరసన దీక్ష చేస్తున్న అంగన్‌వాడీల దీక్షా శిబి రాన్ని సోమవారం సిపిఎం, టిడిపి, గిరిజన సంఘం నాయకులు సందర్శించి, అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. నిరసన కారులనుద్దేశించి గిరిజన సంఘం మండల కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో అంగన్‌వాడీలకు అనేక వాగ్దానాలు చేసి, ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తరువాత మోసం చేశారని ఆరోపించారు. ప్రభుత్వం ఎన్నికలలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. అంగన్‌వాడీలకు మద్దతు తెలిపినవారిలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావు, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, మండల నాయకులు పంకు సత్తిబాబు, వాళ్ళ కృష్ణారెడ్డి, సి.హెచ్. సుబ్బారావు, చల్లా హాజరత్, గుండిపుడి లక్మణ్ రావు, ఖాదర్, గొర్రె వెంకటేశ్వర్లు, కారం సత్తి బాబు తదితరులు ఉన్నారు. నిరసన దీక్షలో అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సున్నం రంగమ్మ, ముసురు రాజేశ్వరి, కనకమహాలక్ష్మీ, రాములమ్మ, పద్మ పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి జనసేన నేతల చేయూత



వి.ఆర్.పురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని సీతంపేట గ్రామంలో ఇటీవల ప్రమాదవ శాస్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ము త్యాల చిన్న వెంకటేశ్వర్లు కుటుంభానికి, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు రూ.10వేల ఆర్థిక చేయుత అందించడంతో పాటు, వివిధ నిత్యావసర వస్తువులను అందించారు. సోమవారం ఆ పార్టీ నాయకుల బృందం సీతంపేట గ్రామాన్ని సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. పరామర్శించడం జరిగింది. జనసేన నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి, రంపచోడవ రం మండల అధ్యక్షులు పాపోలు శ్రీను, ఎటపాక మండల అధ్యక్షులు మారాసు గంగాధర్, చింతూరు మండల నాయకులు పెద్దా కొనతం శ్రీనివాస్, మండల నాయకులు కెచ్చల పోసిరెడ్డి, బాగుల అంజన రావు, మండల యూత్ నాయకులు పెద పెట్ల పవన్ కళ్యాణ్, కోట్ల సాయిబాబు, ముంజపు సాయి, పండు దుర్గా ప్రసాద్, వెంకన్న, వాళ్ళ సాగర్, నందు, సాయి, వంశీ కుమార్, శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు.

## వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 200 మందికి బట్టలు పంపిణీ



అనంతగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

గుమ్మ పంచాయితీ చేరుకుబిడ్డ ఎంపీపీ పాఠశాలలో 80 మంది స్కూల్ పిల్లలకు గ్రామంలో గల 120 మంది గిరిజ నులకు బట్టలు పంపిణీ కార్యక్రమం జరిగింది. విశాఖ పట్నంకు చెందిన వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మల్ల అనుష చేతులమీదుగా బట్టలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో సేవ కార్యక్రమలు చేయటం చాలా సంతో షాన్ని ఇస్తుందని ఆమె అన్నారు. గత 15సం.గా ట్రస్ట్ ద్వార సేవ కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. బట్టల పంపిణీకి ముందు స్కూలు పిల్లలకు గ్రామస్థ లకు సుమారు 300 మందికు ఆహారం ఏర్పాటు చేశారు. ట్రస్ట్ సభ్యులకు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ మేనేజర్ పిలా హరిప్రసాద్, రవి కిరణ్, గాలి నరేంద్ర ఉపాధ్యాయులు దేముడు సుధ రాణి శివ శ్రీను గ్రామస్థులు జగరపు శ్రీను బిడ్డ చిన్న దేముడు బిడ్డ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం

### బహిరంగసభకు తరలి వెళ్దాం.. జయప్రదం చేద్దాం : కొప్పిశెట్టి పిలుపు



నక్కపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

యువగళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర ముగింపు సభ కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని విజయవంతం చేసే విషయంలో సైనికుల్లా పనిచేయాలని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం ముగింపు సభకు వెళ్లే విషయంపై పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నారా లోకేష్ బాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం – నవశకం భారీ బహిరంగ సభ 20న విజయనగరం జిల్లా, భోగాపురం నియోజకవర్గం, పోలిపల్లిలో జరుగుతుందని, పెద్దఎత్తున జరిగే ఈ సభకు టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యురాలు, వంగలపూడి అనిత నాయకత్వంలో వేలాదిగా తరలివెళ్లాలని కోరారు. ఈ ముగింపు సభకు తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, హిందూపురం శాసనసభ్యులు, యువరత్న నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిధిలుగా పాల్గొంటారని వెంకటేష్ చెప్పారు. ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభిమానులు ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాలుగున్నరేళ్ల వైకాపా దుష్టపాలనకు చరమగీతం యువగళం. దుష్టుల పాలన నుండి రామ రాజ్యం స్థాపన కోసం కలసికట్టుగా ప్రయాణం చేస్తున్న తెలుగుదేశం, జనసేన కలయికకు మనందరం మద్దతుగా నిలబడి యువగళం – నవశకం భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనటట్లు కృషి చేయాలని కోరారు. టిడిపి జిల్లా మండల పార్టీ నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, కురం దాసు నూకరాజు, సిహెచ్ఆర్ఎస్ఎన్ రాజు (పెంకులరాజు) గింజల లక్ష్మణరావు, గోసల చిన్న తాతారావు, నానేపల్లి రాఘవులు, వైబోయిన వెంకటరమణ, వెదుళ్ళ పాపారావు, అయినంపూడి అప్పలరాజు, గింజల శ్రీను, వెలగ శ్రీనివాసరావు, కొరిమి సూర్య గణేష్ తదితరులు ఉన్నారు.

## ఆకేటిని సత్కరించిన టిడిపి నాయకులు...



నక్కపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా జనసేన పార్టీ రూరల్ కమిటీ కార్యదర్శిగా నియమితు లైన కాగిత ఎంపిటిసి ఆకేటి గోవిందరావును నక్కపల్లి మండలం టిడిపి నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో గోవిందరావు కలసిన పార్టీ నాయకులు ఉప్మాక వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సిహెచ్ రామ సూర్యనారాయణ రాజు (పెంకుల రాజు), ఉప్మాక టిడిపి నాయకుడు కొప్పిశెట్టి కొండబాబు, వేంపాడు టిడిపి నాయకుడు అయినంపూడి అప్పలరాజు, గొడిచర్ల నుంచి టిడిపి నాయకుడు వైబోయిన వెంకట రమణ మాజీ సర్పంచ్ వెదుళ్ళ పాపారావు శాలువాతో సత్కరించి గోవిందరావుకు అభినందనలు తెలిపారు. కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో జనసేన పార్టీలో జనసైనికులను తమ అమూల్యమైన ఆలోచన శక్తితో పార్టీ కార్యక్రమాల సూచనలను, ప్రజా సమస్యలపై ఏ విధంగా పోరాటం చేసి సాధించాలో జనసైనికులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన గోవింద రావు లాంటి నాయకుడు పార్టీలో జనసైనికులు గుర్తింపు సంపాదించడం సంతోషకరమన్నారు.

## తిరస్కరించిన అర్జీలకు వివరణ ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

### ఈరోజు స్పందనకు 360 అర్జీలు వచ్చాయి



అనకాపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలలో తిరస్కరించిన వాటి లో అందుకు గల కారణాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. స్పందన అర్జీలను వేగంగా పరిష్కరించాలన్నారు. ఈరోజు స్పందనకు 360 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువగా భూ సమస్యలు, రేషన్ కార్డుల దరఖాస్తులు ఉన్నాయి. కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డిఆర్ఓ బి.దయానిధి, ఈ ఎస్‌డబ్ల్యూఏస్ ప్రత్యేక అధికారి మంజులవాణి దరఖాస్తులను స్వీకరించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై ప్రభుత్వ ఉక్కుపాదం

### దౌర్జన్యంగా అంగన్వాడి కేంద్రాలను తెరిపించిన ప్రభుత్వ సిబ్బంది



మునగపాక, డిసెంబర్ 18, ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలంటూ గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ఉక్కు పాదం మోపింది. అంగన్వాడీలు జిల్లా కేంద్రమైన అనకాపల్లి ఆర్డీవో ఆఫీస్ వద్ద సోమవారం నిరసన తెలిపేందుకు వెళ్లడంతో ఇదే అదునుగా భావించిన ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ సిబ్బంది తహశీల్దార్, ఎమ్మెల్యే, ఎంపీడీఓ, అంగన్వాడీ కేంద్రాల సూపర్వైజర్ వంటి అధికారులు పోలీస్ ప్రొటెక్షన్లో మండల కేంద్రమైన మునగపాకలో ఉన్న సుమారు 10 అంగన్వాడీ కేంద్రాల తలుపుల పగలగొట్టేందుకు సిద్ధమయ్యారు. దీనితో ప్రతిపక్ష పార్టీలు తెలుగుదేశం, జనసేన పార్టీలు స్థానిక నాయకులు కార్యకర్తలు అంగన్వాడీ కేంద్రాల వద్దకు చేరుకొని సిబ్బంది దౌర్జన్యాన్ని ప్రతిఘటించారు. అంగన్వాడీ కార్యకర్తలు లేకుండా వారి సమ్మతమైన డిమాండ్లు పరిష్కరించకుండా ఏ విధంగా తలుపులు తెరుస్తారని ప్రశ్నించారు. అయినప్పటికీ పోలీసు సిబ్బంది ప్రతిపక్ష నాయకులను నిర్బంధించి అంగన్వాడీ కేంద్రాల తలుపులను తెరిపించారు. విషయం తెలిసిన అంగన్వాడీ కార్యకర్తలు తొందరగా తమ విధుల నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రం వద్దకు చేరుకొని తమ కోరికలపై సానుకూలంగా స్పందించకుండా ఈ విధంగా నిర్బంధించడం అన్యాయమని తక్షణమే ప్రభుత్వం స్పందించకుంటే రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించక తప్పదని వారు హెచ్చరించారు. మండల టీడీపీ అధ్యక్షులు అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు,మండల జనసేన అధ్యక్షులు టెక్కలి పరుశురాం, జిల్లా జనసేన పార్టీ సహాయ కార్యదర్శి ఆదారి శ్రీకాంత్, దాడి మునిసినాయుడు, ఎస్.బ్రహ్మాజీ, ఆదారి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పథకంలో రూ.25 లక్షల వరకు చికిత్స

### ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకోండి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో ఇకపై రూ.25 లక్షల వరకు చికిత్స పొందవచ్చని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. అలాగే కుటుంబంలోని ఒక్కరైనా ఆరోగ్యశ్రీ యాప్‌ను తప్పక తమ ఫోన్ లోనికి డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుటుంబంలో ఎవరికైనా అనారోగ్య సమస్య ఎదురైనా దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురైనా ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా చికిత్స పొందవచ్చునని చికిత్సకు అయ్యే ఖర్చు రూ.25 లక్షల వరకు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఇప్పుడు ఆరోగ్య శ్రీ ద్వారా క్యాన్సర్ గుండె మార్పిడి చికిత్సలు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్యం పొందడం మరింత సులభతరం చేయడం జరిగిందని, 104 కాల్ సెంటర్, హెల్త్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ఆరోగ్యశ్రీ సేవలు పొందవచ్చు అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఏఎన్ఎం ఆశా వర్కర్లు ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్లోడ్ చేస్తారని చెప్పారు. ఆరోగ్యశ్రీ కార్డు ఇప్పుడు స్మార్ట్ కార్డుగా రూపొందించడం జరిగిందని అందులో కార్డుదారుడి ఆరోగ్య విషయాలు అన్నీ ఉంటాయని చెప్పారు. ప్రభుత్వం ఇప్పుడు ఆరోగ్య ఆసరా పథకాన్ని కూడా ప్రారంభిస్తున్నదని, ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యం పొంది డిశ్చార్జ్ అయిన తరువాత విశ్రాంత సమయంలో జీవనోపాధి కోల్పోయే పరిస్థితి కలగకుండా ఉండేందుకు రూ. 5వేలు వరకు ఆర్థిక సహాయం బ్యాంకు ఖాతా ద్వారా అందిస్తారని చెప్పారు. ఈ పథకంలో 1519 రకాల చికిత్సలకు ఈ సహాయం వస్తుందన్నారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ సేవలు సంతృప్తికరంగా లేకపోయినట్లయితే ఫిర్యాదు చేసుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నారని చెప్పారు. వైద్యం పొందే సమయంలో ఆరోగ్య మిత్ర కానీ హాస్పిటల్ వారు గానీ మరెవరైనా లంచం అడిగితే 14400 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. అంతకుముందు జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణ తో కలిసి ఆయన ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. తరువాత ఆరోగ్యశ్రీ సేవలను గూర్చి తెలియజేసే ఫోల్డర్ విడుదల చేశారు. డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఏ.హేమంత్ గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి డి.ఎల్.ఓ డాక్టర్ బాలాజీ డీఎన్ఎంఓ డాక్టర్ కిషోర్ కుమార్, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో సర్వే డేటా ప్రాసెసింగ్ సెంటర్ : ప్రారంభించిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్

అనకాపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్వే, భూమి రికార్డుల శాఖ డేటా ప్రాసెసింగ్ సెంటర్ గదిని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి రిబ్బన్ కత్తిరించగా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి ఫలకాన్ని ఆవిష్కరించారు. ఇక్కడ జగనన్న భూ హక్కు భూ రక్ష కార్యక్రమంలో జరిపిన రీ సర్వే అనుసరించి గుర్తించిన గ్రామ, సర్వేనెంబర్ సరిహద్దులను అక్షాంశ రేఖాంశములతో ప్రభుత్వ భూమి, ఎల్‌పిఎం ల్యాండ్ పార్సిల్ మ్యాప్ సాఫ్ట్వేర్ రూపంలో పొందుపరుస్తారని ఏ.డి. ఎస్.గోపాలరాజు తెలిపారు. తరువాత వీటిద్వారా భూమి పట్టాలను క్యూఆర్ కోడ్‌తో సహా అందించడం జరుగుతుందన్నారు.

## వాలంటీర్లకు అంగన్వాడీ సెంటర్ల బాధ్యతలు అప్పగింత



ఎస్.రాయవరం, డిశంబరు18, ప్రభాతవార్త

గడచిన నాలుగురోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తుండడంతో ఆ బాధ్యతలను వాలంటీర్లకు ప్రభుత్వం అప్పగించినట్లు నక్కపల్లి ఐసిడియస్ సూపర్వైజర్ ఎంబి నిషా తెలిపారు. సోమవారం మధ్యాహ్నం కొరుప్రోలు గ్రామంలోని మూడు అంగన్వాడీ సెంటర్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక అధికారులు గ్రామస్థులతో కలసి తాళాలు బద్దలు కొట్టారు. అనంతరం స్టాకు రిజిష్టర్‌ను తనిఖీ నిర్వహించి, స్టాకు వాలంటీర్లకు అప్పగించారు. మెనూ ప్రకారం పిల్లలకు ఏమేమి వండాలో తెలియ చేశారు. అత్యవసర పరిస్థితులలో స్థానిక అధికారులు అందుబాటులో ఉంటారని ప్రభుత్వం అప్పగించిన పనిని శ్రద్దగా చేయాలని సూచించారు. ఈమె వెంట గ్రామ కార్యదర్శి రామలక్ష్మి, ఇంఛార్జ్ మహిళా పోలీసు ఎం.నాగ సోమేశ్వరి,వెల్ఫేర్ ఇంఛార్జ్ రమణ వాలంటీర్లు పి రజని, దివ్య, వీఆర్ ఏ అప్పారావు గ్రామస్థులు కట్టా దుర్గారావు, రైవాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బోటు బోల్తా పడి మత్స్యకారుడు మృతి



ఎస్.రాయవరం, డిసెంబరు18, ప్రభాతవార్త

చేపల వేటకు వెళ్తూ బోటు బోల్తా పడిన ఘటనలో మత్స్యకారుడు మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ పి.ప్రసాదరావు తెలిపారు. సోమవారం తెల్లవారు ఝూమున మత్స్యకార గ్రామమైన కొత్తరేవు పోలవరం గ్రామానికి చెందిన బొడ్డు నూకరాజు తండ్రి సత్తియ్య (50) వేటకై బోటులో బయలు దేరినట్లు తెలిపారు. అయితే అలల ఉధృతికి బోటు బోల్తా పడడంతో సముద్రంలో పడిపోయి మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులిచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహానికి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు.

## ఫ్లోరోసిస్‌పై అవగాహన



మునగపాక, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మునగపాక ఎంపీపీ స్కూల్స్ 1,3 పిల్లలకు ఫ్లోరోసిస్‌పై అవగాహన, పరీక్షలు జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డా.విశ్వనాధం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విటమిన్–సి, కాల్షియం ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా ఫ్లోరోసిస్ సోకకుండా నివారించ వచ్చునని, ఈ వ్యాధి వలన దంతాలు, ఎముకలు దెబ్బతింటాయని, కాల్షియం అధికంగా ఉండే పాలు, గ్రుడ్లు, పెరుగు, రాగిజావ వంటి ఆహార పదార్థాలు నిత్యం ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ జీ.అనురాధ, ఆరోగ్య పర్యవేక్షకులు ఎం. ఉమా మహేష్,ఎంఎల్పిహెచ్లు సంతోషి, ఉమా చంద్రిక, ఏఎన్ఎంలు ఆదిలక్ష్మి, దేవకీ, రేవతి పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి షష్టి మహోత్సవాలు



నర్సీపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం నందు సుబ్రహ్మణ్యస్వామి షష్టి సందర్భంగా ఈరోజు తెల్లవారుజాము నుండి స్వామివారికి అభిషేకాలు, పూజలు చేసుకునేందుకు భక్తులు బారులు తీరారు.అలాగే ఈరోజు మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు. ఈ అన్నదాన కార్యక్రమానికి దాదాపు 6,500 మంది హాజరయ్యారు. ఆలయ ప్రధాన పూజారి శేఖర్ స్వామి మాట్లాడుతూ సుబ్రహ్మణ్యస్వామి షష్టి సందర్భంగా మూడు రోజులపాటు ఆ స్వామివారికి రాహు కేతు పూజలు, హెూమం, పాలతో క్షీరాభిషేకం, సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం నిర్వహించడం జరిగిందని ఈరోజు షష్టి సందర్భంగా తెల్లవారుజాము నుండి స్వామి వారికి అభిషేకాలు, పూజలు నిర్వహించడం జరిగిందని ప్రతి సంవత్సరంలో వలె ఈ సంవత్సరం కూడా భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు తమ సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మణికంఠ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కేజే పురంలో ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి షష్టి వేడుకలు



మాడుగుల, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మాడుగుల మండలం కస్పాజగన్నాధపురం, శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో వేంచేసియున్న శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి మందిరంలో సోమవారం సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచామృత అభిషేకాలు, హెూమాది కార్యక్రమాలు నిర్వహిం చారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆర్.రామకొండలో ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

## భాగ్యలక్ష్మికి జీవన సాఫల్య పురస్కారం



గాజువాక, డిసెంబర్ 18,ప్రభాతవార్త

ప్రముఖ జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన స్త్రీ వన్ ఇండియా ప్రతి సంవత్సరం ఇచ్చే విమెన్ అచీవర్స్ అవార్డులను 2023వ సంవత్సరానికి గాను ఆదివారం విశాఖపట్నంలోని నోవోటెల్ హెూటల్లో నిర్వహించింది. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 26 మంది మహిళలకు ఈ అవార్డులను అందజేసింది. ఈ అవార్డులు అన్నిటిలోకి అత్యంత ప్రతిష్టాత్మకమైన జీవన సాఫల్య పురస్కారాన్ని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మికి అందజేసి సత్కరించింది. గత 30 సంవత్సరా లుగా విద్య, యువజన, సామాజిక, సేవా రంగాల్లో ఆమె చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా మహిళల అభివృద్ధికి ఆమె చేసిన కృషిని వారు కొని యాడారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇటువంటి అవార్డులు బాధ్యతలను పెంచుతాయని అన్నారు. మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, సెయింట్ ఆన్స్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ సిస్టర్ ట్రిసా మేరీ, సంస్థ వ్యవస్థాపకురాలు స్టెల్లా మైకేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మిని పలువురు పారిశ్రామిక ప్రాంత మహిళలు, అధ్యాపకులు, విద్యార్థులు, జాతీయసేవా పథకం వాలంటీర్లు అభినందించారు.

## స్కూల్ గేమ్స్ క్రికెట్లో నారాయణ స్కూల్ విద్యార్థి ప్రతిభ



గాజువాక, డిసెంబర్ 18,ప్రభాతవార్త

గాజువాక నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8వతరగతి చదువుచున్న జె బి రంగ రామానుజన్, నంద్యలలో జరిగిన ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, అండర్ –14 క్రికెట్ పోటీలలో విశాఖ జిల్లా తరుపున పాల్గొని ఏపీ స్టేట్ టీమ్కు ఎంపికై నేషనల్ గేమ్స్‌లో ఆడటానికి అర్హత సంపాదించాడు. వీరి బృందం ద్వితీయ స్థానం నిలిచింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ బి.లక్ష్మి ప్రసాదరావు, కోచ్ కె.సింహాచలం, అకాడెమిక్ డీన్ కె.సురేష్, రీజనల్ ఐ.జి.ఎం. మాధవీలత, ఎజిఎం రాజ్‌కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.

## చేయి చేయి కలుపుదాం.....శిష్టకరణ ఓబీసీ సాధిద్దాం



గాజువాక, డిసెంబర్ 18,ప్రభాతవార్త

శిష్టకరణాలు ఐక్యంగా ఉండి ఓబీసీ సాదిద్దామని, అతి త్వర లోనే ఓబీసీ సాధన సాధ్యపడుతుందని శిష్టకరణాల ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ ఎన్.గజపతిరావు పేర్కొన్నారు. కూర్మన్నపాలెం శిష్టకరణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో దువ్వాడలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూర్మన్నపాలెం అసోసియేషన్ ఆధ్వర్యంలో విశేష కార్యక్రమాలు చేపడుతుండటం ఎంతో అభినందనీయమని, ఇతర శాఖలకు ఆదర్శనీయమన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, పేదలకు సహాయం చేయటం మంచి కార్యక్రమాలన్నారు. శిష్టకరణాలు ఐక్యంగా ఉండాలని, తద్వారా సమస్యలు పరిష్కారానికి వీలు కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కూర్మన్నపాలెం అసోసియేషన్ కార్యదర్శి డి.సత్యారావు, అధ్యక్షుడు గంగవరం గోపి, వివిధ సంఘాల ప్రతినిధులు మంత్రి శ్యామ్ ప్రసాద్, మంత్రి నరసింహా మూర్తి, మంత్రి మోహన్రావు పట్నాయక్, డి.గురునాధం, ఉర్లం ప్రసాద్, శేఖరమంత్రి శ్రీనివాసరావు, పోట్నూరి నాగేంద్ర, దుగ్గివలస దివాకర్, మానాపురం శివాజీ పట్నాయక్, ఎంపీ. జనార్దన్, కె.తిరుపతి రావు, సత్యారావు, కృష్ణారావు, హరి, రాజేశ్వరరావు, బుచ్చిబాబు, మంత్రి గోపి, మంత్రి శంకర్నారాయణ, మానాపురం శ్రీనివాసపట్నాయక్, డి.కళ్యాణి, శేఖరమంత్రి వరలక్ష్మి పాల్గొన్నారు.

## మహిళ మేడలో బంగారు గొలుసు చోరీ



గాజువాక, డిసెంబర్ 18,ప్రభాతవార్త

ఇంట్లో ఉన్న మహిళకు మాయమాటలు చెప్పి మేడలోని బంగారు గొలుసును గుర్తు తెలియని దుండగుడు చోరీకి పాల్పడ్డాడు. మల్కాపురం పోలిస్‌స్టేషన్ పరిధి శ్రీహరిపురం వుడాకాలనీ ఎంఐజి సోమవారం అర్ధరాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం శ్రీహరిపురం గుల్లలపాలెం వుడాకాలనీలో హైమావతి నర్సింగ్ హెూమ్ నిర్వాహకులు డాక్టర్ నరసింగ రావు భార్యతో నివాసం ఉంటున్నారు. డా.నర్సింగరావు సతీమణి శైలజ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి మెడలోని నాలుగు తులాల బంగారు చైన్ దొంగత నానికి పాల్పడ్డాడు. దీంతో బాధితురాలు శైలజ లబోదిబో అనడంతో విషయం తెలుసుకున్న భర్త డాక్టర్ నరసింగరావు మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో సంఘటన స్థలానికి హార్బర్ ఏడిసి పి గంగాధరావు సిఐ శ్రీనివాసరావు ఎస్సై శంకరావు చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉందని పోలీసులు తెలిపారు.

## డిప్యూటీ సిఎంని కలిసిన మాడుగుల నూతన వ్యవసాయ కమిటీ చైర్మన్



మాడుగుల, డిసెంబర్18, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును సోమవారం మాడుగుల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కొండలరావు తారువ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని సాలువతో సత్కరించారు. గతంలో చోడవరం మాడుగుల కలిపి ఉన్న మార్కెట్ కమిటీని నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా మాడుగులలో 20 మంది సభ్యులతో కూడిన నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయడం పట్ల నూతన మార్కెట్ కమిటీ నియమించి చైర్మెన్‌గా సేనాపతి కొండలరావునీ నియమించారు. ఆయన ఉప ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మాడుగుల నియోజక వర్గ రైతులకు మార్కెట్ కమిటీ ద్వారా అందించవలసిన సేవలపై చర్చించారు. అయన వెంట వైసీపీ సీనియర్ నాయకులు కరణం రాము ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను తెరిపించిన అధికారులు



మాడుగుల, డిసెంబరు 18, ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కారం కోరుతూ గతవారం రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ఆందోళన బాట పట్టడంతో కేంద్రాలు మూతపడ్డాయి. దీంతో చిన్నారులకు పౌష్టికాహారం అందకుండా పోయింది. ఇందుకు స్పందించిన ప్రభుత్వం వెంటనే అంగన్వాడి కేంద్రాలు తెరిపించాలని ఆదేశించింది. దీంతో సోమవారం స్థానిక తహశీల్దార్ పివి రత్నం, ఎండిఓ మీనా కుమారి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో గల అంగన్వాడి కేంద్రాలను స్థానిక గ్రామ కార్యదర్శులు చేత తెరిపించారు. మండలంలో మొత్తం 96 కేంద్రాలు తెరచుకున్నాయి. అంగన్వాడి కార్యకర్తలు సమ్మె విరమించే వరకు కేంద్రాలు స్థానిక వాలంటీర్ల పర్యవేక్షణలో నిర్వహించాలని ఆదేశించారు. కేంద్రాల్లో గల పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం దగ్గర్లో గల పాఠశాల ద్వారా అందజేయాలని సూచించింది. దీంతో అధికారులు ఆ దిశగా చర్యలు చేపడుతున్నారు.

## వివిధ పరిశ్రమల సంస్థలతో సీపీ రవిశంకర్ సమావేశం

### విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ నూతన వెబ్‌సైట్‌ను ప్రారంభించిన సీపీ రవిశంకర్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఏ.రవిశంకర్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ పరిశ్రమల సంస్థలతో పరస్పర సమావేశం విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వి.సి.ఎస్.సి) చొరవతో నిర్భహించారు. పోలీసులకు, పరిశ్రమల సంస్థలకూ అనుసంధాన సంస్థగా ఉంటూ పారిశ్రామిక భద్రత, మహిళల భద్రతను మెరుగు పరచడంలో వి.సి.ఎస్.సి ఎంతో వినియోగ పడుతుందని ఈ సందర్భంగా సీపీ రవిశంకర్ చెప్పారు. సైబర్ సెక్యూరిటీ మోసాలు, మహిళల భద్రత, మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారాలు, ఇతర పారిశ్రామిక భద్రతా చర్యల డొమైన్‌లలో వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వి.సి.ఎస్.సి ప్రజా భాగస్వామ్యాన్ని తీసుకువస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజా భద్రతా చర్యలను మెరుగుపరచడానికి మెరుగైన పోలీసింగ్ కోసం విశాఖ సిటీ పోలీసులు అమలు చేస్తున్న కొత్త స్మార్ట్ పోలీసింగ్ కార్యక్రమాల గురించి సీపీ వివరించారు. ప్రమాదాలను తగ్గించడానికి, ప్రాణాలను రక్షించడానికి నగరం చుట్టుపక్కల గుర్తించబడిన స్ట్రెచ్‌లలో రహదారి భద్రతను మెరుగుపరచడానికి పోలీసులతో భాగస్వామిగా ఉండటానికి పరిశ్రమల మద్దతును సీపీ రవిశంకర్ కోరారు. విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.వైజాగ్‌సెక్యూరిటీ కౌసిల్. ఓఆర్జీ కొత్త వెబ్‌సైట్‌ను సీపీ రవిశంకర్ ప్రారంభించారు. విశాఖ పోలీసులకు వివిధ కార్యక లాపాలు, కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి పౌరులు తమను తాము స్వచ్ఛంద సేవకులుగా ఈ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. వి.సి.ఎస్.సి సెక్రటరీ ఎ.కృష్ణ బాలాజీ, ఇతర ఆఫీస్ బేరర్లు ధీరజ్, ఆర్. ఎల్.నారాయణ, లక్ష్మి ముక్కవిల్లి కూడా ఈ పరస్పర సమావేశంలో సభను ఉద్దేశించి ప్రసంగించారు. విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ అనేది లాభాపేక్ష లేని కౌన్సిల్, నగరంలో గల ఎం.ఎస్.ఎం. ఈ పరిశ్రమలు, ఐటి పరిశ్రమ, మానిఫ్యాక్చరింగ్ పరిశ్రమలు, పాఠశాలలు అండ్ కళాశాలలు, ఆసుపత్రులు, హెూటళ్ల వ్యాపారులు, వాణిజ్య సంస్థలు, ఇతర సేవా పరిశ్రమలు, విశాఖపట్నం సిటీ పోలీసు పరస్పరం సహకరించుకొంటూ నగరంలో భద్రతను మరింత పెంపొందించుతూ ప్రజలకు, సమాజానికి సమష్టి కృషితో సేవలందించడమే అని స్పష్టం చేశారు.

## దొంగలకు సంకెళ్లు

### 7 కేసులలో 10 మంది అరెస్ట్ -రూ.6,10,000ల చోరీ సొత్తు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పలు చోరీ కేసుల్లో నేరస్తులను అరెస్ట్ చేశారు. సోమవారం సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్స్ ఏడిసిపి నాగన్న వివరాలను తెలియజేసారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో 7 కేసుల్లో 10 మంది నేరస్తులను అరెస్ట్ చేసి వారి నుండి రూ.6,10,000ల చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

**ఆటో దొంగలు అరెస్ట్..**

టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి భూపేష్ నగర్‌లో కేరళ మసీద్ దగ్గరలో ఈ నెల 13న జోరీగల గణేష్(28) తన మహీంద్రా అల్ఫా ఆటోను పార్క్ చేసాడు. తర్వాత చూసుకొని సరికి ఆటో దొంగలించబడినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 11న కొబ్బరితోట ప్రాంతంలో నాయిన శంకర్‌కు చెందిన ఆటోను దొంగిలించారు. ఈ రెండు కేసులను విచారించగా నేరస్తుడు కంచరపాలెంకు చెందిన అలుమురి నాగరాజు అలియాస్ చంటి(48)గా గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని రెండుఆటోలను స్వాధీనం చేసుకొన్నారు.

**ఇద్దరు నేరస్తులు అరెస్ట్..**

డిఆర్ఎం కార్యాలయం సమీపంలో మోహిని బ్రహ్ అనే వ్యక్తి ఇంట్లో దొంగలు పడి టీవీ, కంపెనీ టివి రెండు ఎయిర్ కండీషనర్ అవుట్ డోర్ యూనిట్స్, గ్యాస్ సిలిండర్, సైకిల్ దొంగాలించారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో నిందితులు బుర్ర రామకృష్ణ(25), ఈశ్వర్ గోపాల్ వేణు(33)లను అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాదీనం చేసుకొన్నారు.

**కారు దొంగ అరెస్ట్**

తమ్మినేని హరి ప్రసాద్(40)తన కారును గ్రీన్ ఎమరాల్డ్ ఆడ్రియం అపార్ట్ మెంట్, వాల్తేర్ అప్ లాండ్స్, ఎదురుగా పార్క్ చేయగా దొంగలించబడింది. ఈ కేసులో నిందితులు ఆబోతుల భోగేశ్వర్ ( 24) నాయన లక్ష్మన్(47)లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుండి చోరీ సొత్తును స్వాదీనం చేసుకొన్నారు.

**పలు దొంగతనాల కేసుల్లో ఐదుగురు అరెస్ట్**

భీమిలీకి చెందిన తమ్మిన ఆంజనేయులు(46)కు చెందిన వాటర్ సర్వీసింగ్ సెంటర్లో దొంగలు పడి విలువైన సామగ్రిని దొంగిలించారు. కొమ్మాదికి చెందిన నేర్ల కీర్తి చంద్ర వరప్రసాద్ తాళ్లవలస గ్రామపంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నాడు. ఈ మేరకు గుర్తు తెలియని దొంగలు విలువైన ప్రభుత్వ స్థలంలోని వ్యర్థ పదార్థాల నిర్వహణ షెడ్‌పై కప్పుగా ఉంచిన 40 షీట్స్ దొంగలించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వేములవలసకు చెందిన పడాల లావణ్య సాయిబాబు(27)కు చెందిన ఎస్ఎస్ఆర్ ఎంటర్ ప్రైజెస్ అను ఎలక్ట్రికల్ షాప్‌లో దొంగలు పడి ఎలక్ట్రికల్ సామాన్లను దొంగిలించారు. ఏ కేసులో నిందితులుగొంప, శ్రీను(27), వేచలాపు రామసత్యం(32), కాకర సతీష్ అలియాస్ కల్తీ (20), శరగడ అప్పలరాజు(24), అక్కరమని ప్రసాద్(24)లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుండి చోరీ సొత్తును స్వాదీనం చేసుకొన్నారు.

# జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి అవసరమని ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో సోమవారం 86వ వార్డు వైసీపీ ఇంచార్జి దామా సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఇంచార్జి ఊరుకూటి రామచంద్రరావు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. గత నాలుగున్నరేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో భరత్‌నగర్‌- 2 సచివాలయం పరిధిలో జరిగిన సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగనో మ్మన్‌రెడ్డి పనిచేస్తున్నారని, అందుకే ప్రజలందరూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌కి జగనే ముఖ్యమంత్రి కావాలని రావాలని కోరుకోంటున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వెలుగుల పరశురాముడు, చేగొండి శ్రీనివాసరావు, మండల ప్రెసిడెంట్ గోవింద్, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్, పట్నాయక్ సచివాలయ కన్వీనర్లు బాలకృష్ణ, మాటూరి శ్రీనివాసరావు, వరలక్ష్మీ, దేవా, పత్తిపాటి శ్రీనివాసులు నరేంద్ర వాలంటర్లీ, గృహ సారధులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కుకు భూములు బదలాయించం

7వ పేజీ తరువాయి..

యాజమాన్యం హక్కులను ఆర్ఐఎన్ఎల్‌కు బదిలీ చేసే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద లేదని మంత్రి స్పష్టం చేశారు. రౌర్కెలా స్టీల్ ప్లాంట్ మినహా స్టీల్ ఆథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) దేశంలోని వివిధ ప్రాంతాలలో నెలకొల్పిన స్టీల్‌ప్లాంట్ భూములపై సర్వహక్కులు ఆయా ప్లాంట్ ఇస్కో స్టీల్ ప్లాంట్ దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్ ఇస్కో స్టీల్ ప్లాంట్ సేలం స్టీల్ ప్లాంట్ అలాయి స్టీల్ ప్లాంట్ , విశ్వేశ్వరయ ఐరన్ స్టీల్ ప్లాంట్ లే యాజమాన్య హక్కులు కలిగి ఉన్నాయి. రౌర్కెలా స్టీల్ ప్లాంట్ భూములు మాత్రం లీజ పద్దతిలో కొనసాగితున్నాయని మంత్రి పేర్కొన్నారు.

**గ్లోబల్ బయోఫ్యూల్స్ కూటమిలో 22 దేశాలు**

బయోఫ్యూయల్స్ (జీవ ఇంధనాలు) వినియోగం అభివృద్ధిని వేగవంతం చేసే ప్రక్రియలో ప్రపంచ దేశాల సహకారాన్ని బలోపేతం చేసే దిశగా భారత్ చొరవతో ప్రారంభమైన గ్లోబల్ బయోఫ్యూయల్స్ కూటమిలో సభ్యత్వం పొందినట్లు కేంద్ర పెట్రోలియం సహజవాయువు శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తెలీ పేర్కొన్నారు. రాజ్యసభలో విజయసాయిరెడ్డి అడిగినప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన జీ 20 సమ్మిట్లో 19దేశాలు 12 అంతర్జాతీయ సంస్థల సహకారంతో గ్లోబల్ బయోఫ్యూయల్ కూటమిని ప్రారంబించటన్లు తెలిపారు కూటమి ప్రారంభించినప్పటి నుంచి సభ్యత్వ దేశాల సంఖ్య క్రమంగా పెరుగుతోందని చెప్పారు. స్టేక్‌హోల్డర్స్ విస్తృత భాగస్వామ్యంతో బయోఫ్యూయల్‌సకు సంబంధించి కెపాసిటీ బిల్డింగ్ సన్నాహాలను సులభతరం చేయడం జాతీయ కార్యక్రమాలు పాలసీ పాఠాలు పంచుకోవడానికి సాంకేతిక సహాయం అందించడం సాంకేతికత పురోగతి స్థిరమైన జీవ ఇంధనాల వాడకాన్ని విస్తృతం చేయడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా జీవ ఇంధన వాడకాన్ని వేగవంతం చేయాలని గ్లోబల్ బయో ఫ్యూయల్ అలయన్స్ భావిస్తోందిని మంత్రి వివరించారు. అలాగే బయోఫ్యూయల్స్ నైపుణ్య కేంద్రంగా విజ్ఞానాన్ని అందించేందుకు జీబీఏ కేంద్ర బిందువుగా వ్యవహరించాలని భావిస్తున్నట్లు తెలిపారు. భారతదేవ చొరవతో ప్రారంభమైన జీబీఏను ముందుకు తీసుకువెళ్లేందుకు ఇండో పసిఫిక్ ఎకనామిక్ ఫోరం ఫర్ ప్రాస్పరిటీ (ఐపీఈఎఫ్) మలేషియా రౌండ్‌లో ఇండియా బయోఫ్యూయల్ కోపరేటివ్ వర్క్ ప్రోగ్రాం ను ప్రతిపాదించినట్లు మంత్రి తెలిపారు. ఆసక్తి కలిగిన ఐపీఈఎఫ్ సభ్యులను ప్రోత్సహించడం జీవ ఇంధన ఉత్పత్తికి సంబంధించి అత్యంత సమర్థవంతమైన పద్ధతులు అభివృద్ధి చేయడం బయోఫ్యూల్ వర్తకంలో సప్లైచైన్స్‌ను గుర్తించడం ప్రాంతీయ ఫీడ్ స్టాక్ ఏర్పాటు కోపరేటివ్ వర్క్ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఐపీఈఎఫ్ దేశాల నుంచి వనరులు నైపుణ్యాలను సమీకరించడం ద్వారా జీవ ఇంధన రంగంలో స్థిరమైన వినూత్నమైన పరిష్కారాలను అభివృద్ధి చేయడం సిడబ్ల్యుపి ప్రధాన ఉద్దేశ్యమన్నారు. దీనికి అందనంగా జాయింట్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ పైలట్ ప్రాజెక్టు లు నాలెడ్జ్ షేరింగ్ కెపాసిటీ బిల్డింగ్ ద్వారా క్లీన్ ఎనర్జీ రంగలో కోలాబోరేటివ్ వెంచర్స్ ద్వారా సాంకేతిక బదిలీలో ఇండియా విజేతగా నిలుస్తోందని మంత్రి తెలిపారు.

# అడుగడుగునా అపూర్వ స్పందన

ఆరిలోవ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ చేపడుతున్న పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. 4వ రోజు స్థానిక 13వ వార్డులో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో కనకమహాలక్ష్మినగర్, శివాజీనగర్ 1, శివాజీ నగర్ 2, శ్రీకాంత్‌నగర్ భగత్ సింగ్ నగర్ -2 ప్రాంతాలలో పాదయాత్రగా ఎంవీవీ సత్యనారాయణ ప్రతి గడపకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంవీవీ మాట్లాడుతూ ఆరిలోవలో నాలుగు రోజులు నుంచి చేస్తున్న పాదయాత్రకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారన్నారు. ప్రతి రోజు ఉదయం 7 గంటలకు మొదలుకొని సాయంత్రం వరకు నిర్వహించిన 4వ రోజు పాదయాత్రలో భాగంగా ప్రజలు దారి పొడుగునా ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన భరోసానే ఎన్నికల మేనిఫెస్టో గా పెట్టిన సీఎం జగన్.. మేనిఫెస్టోలో 98 శాతం పూర్తి చేశారని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, బలవంతుడైన జగనన్న ను ఎదుర్కోలేక.. పార్టీని ఇబ్బంది పెట్టేలా చేస్తున్నారని ఆరోపించారు. ఐదేళ్ళ ముందు 3645 కిలో మీటర్లు పాదయాత్ర చేయాలని జగన్ సాహసోపితమైన నిర్ణయం తీసుకున్నారని, సీఎం జగన్ గుండె నిబ్బరం, ధైర్యంతో చేసిన పాదయాత్ర ఏపీకి సంక్షేమ పాలన తెచ్చిందన్నారు. జగన్ సామాజిక విప్లవానికి తెర తీశారని అన్నారు. సీఎం జగన్ అందరికీ సముచితమైన స్థానం ఇవ్వడం ఒక చరిత్రని తెలిపారు. ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమం సీఎం జగన్ చేశారని, గత ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలను వెన్ను విరిచారని విమర్శించారు. గడప గడపకు వెళితే అందరూ ధైర్యంగా జగన్ మాకు అన్నీ ఇచ్చారు.. మరల జగన్ రావాలని అంటున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఏపీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ని గెలిపించుకునే విధంగా, తూర్పులోని అభివృద్ధి కొరకు నిత్యము అహర్నిశలు పాటుపడుతానని, 2024 ఎన్నికలలో తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి

విశాఖసిటీ , డిసెంబర్ 18, ప్రభాతవార్త

సుబ్రహ్మణ్య షష్టిని భక్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నవాల్తేరులో గల ఈస్ట్‌పిరిడి బాబా ఆలయంలో షష్టి ని నిర్వహించారు. వేకువజామునుండి ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకములు నిర్వహించి పూజలు చేసారు. మధ్యహ్నం స్వామివారి మహదాధాన భక్తులు ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు దంపతులచే ప్రత్యే పూజలు చేసి భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

# యువగళం పాదయాత్ర ముగింపులో గంటా

విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సోమవారం ముగింపు సందర్భంగా గాజువాక నియోజకవర్గం కూర్మన్నపాలెం వద్ద పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆయన కుమారుడు గంటా రవితేజ మాజీ మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మాజీ మంత్రి కళావెంకటరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు విశాఖ పార్లమెంటరీ పార్టీ ఇన్చార్జి శ్రీభరత్,మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత , జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్ రావు ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నియంతృత్వంపై యుద్ధమే 'యువగళం'

గాజువాక, డిసెంబర్ 18, ప్రభాతవార్త:

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి..యువనేత నారా లోకేష్ తలపెట్టిన 'యువగళం' చారిత్రాత్మక ఘట్టం సోమవారం సాయంత్రం దిగ్విజయంగా ముగిసింది. తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో తలపెట్టిన 'వస్తున్నా మీకోసం' పాదయాత్ర ముగించిన ప్రదేశంలోనే పైలాన్ ఆవిష్కరణ జరిగింది. కార్యకర్తల నినాదాలు, బాణా సంచా మోతలతో పైలాన్ ఆవిష్కరణ ప్రాంతం దద్దరిల్లింది. అతిరథ మహారథులు, నందమూరి, నారా కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు,అభిమానులు అశేష జనవాహిని నడుమ యువగళం చారిత్రాత్మక ఘట్టం దిగ్విజయంగా ముగిసింది. గాజువాక నియోజకవర్గం అగనంపూడి శివాజీనగర్ వద్ద ముగిసిన ఈ ఘట్టంలో యువనేత తల్లి నారా భువనేశ్వరి, అత్త నందమూరి వసుంధరాదేవి, ఇతర కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు, అభిమానులు, ప్రజలు సంఘీభావం తెలుపుతూ లోకేష్ వెంట నడిచారు. ఏపీ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు గాజువాకకు తరలివచ్చారు. దీంతో గాజువాక ప్రధాన రహదారి జనసంద్రంగా మారింది. యువ నేతతో కలిసి నడిచేందుకు యువతీయువకులు, మహిళలు పోటీపడ్డారు. యువగళం పాదయాత్రలో భాగస్వామ్యం అయిన ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు, సిబ్బంది అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ నియంతృత్వంపై ప్రజా యుద్ధమే యువగళం. ప్రజాగళమై, ప్రజలే బలమై 226రోజులు 3,132 కిమీ పాదయాత్ర నిర్విరామంగా కొనసాగింది. అసమర్థుడు, గద్దెనెక్కి ప్రజాస్వామ్యం పై చేసిన దాడి. వ్యవస్థ విధ్వంసానికి కళ్లారా చూశాను. భవిష్యత్తుపై ఆశలు కోల్పోయిన యువతకు భరోసా ఇచ్చాను. పాదయాత్రలో నేను ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటాను అని నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు, తెదేపా మాజీ అధ్యక్షుడు కిమిడి కళావెంకటరావు, ఉభయ గోదావరి జిల్లాల సమన్వయకర్త ప్రత్తిపాటి పుల్లారావు, భరత్, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, అమర్‌నాథ్‌రెడ్డి, టిడి జనార్దన్, వంగలపూడి అనిత, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, ఎమ్మెల్సీ గంటా శ్రీనివాసరావు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వామి, ఏలూరి సాంబశివరావు, మాజీ మంత్రి కొండ్రు మురళి, గాజువాక తెదేపా ఇన్‌ఛార్జ్ పల్లా శ్రీనివాసరావు,మాజీ ఎమ్మెల్యే కొండబాబు, జోత్యుల నవీన్ లతో పాటు స్థానిక తెదేపా కార్పోరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, బొండా జగన్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వేల సంఖ్యలో పాల్గొన్నారు.

# కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ..

విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి

సీఎం జగన్మోహన్ రెడ్డి అవినీతి, ఆరాచకపాలనలో బాధితులుగా మారిన ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చేందుకు లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతంగా సోమవారం విశాఖ జిల్లా అగనంపూడి వద్ద విజయవంతంగా పూర్తయింది. ఈ ఏడాది జనవరి 27 తేదిన కుప్పం శ్రీవరదరాజు స్వామి పాదాల చెంద నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర 5 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజాచైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిపాల్టీలు, 2028 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కిలోమీటర్లు మేర యువగళం పాదయాత్ర సాగింది. ఉద్యోగాలు లేక నిరాశనిస్పృహాలతోకొట్టుమిట్టాడుతున్న యువతవైపు .. ఇంటి నుంచి బయటకు వెళ్తే తిరిగి క్షేమంగా తిరిగివస్తామనే గ్యారంటీలేక భయాందోళనలతో బతుకుతున్న మహిళలు, మరోవైపు అడ్డగోలుబాదుడుతో బతుకుభారంగా మారిన జనం మరో వైపు.. ఇలా అడుగడుగునా ఆభద్రతాభావం , నిరాశనిస్పృహాలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు నేనున్నానంటూ లోకేష్ భరోసానిచ్చారు. ప్రజలు కష్టాలు వింటూ , కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర్ణవిజయం సాధించింది. యువగళం పాదయాత్ర జగనోమ్మహన్ రెడ్డి మాదిరి శని, ఆదివారాల్లో వీక్లీ ఆఫ్‌లతో ఆషామాషీగా ముందుకు సాగలేదు. పార్టీ అధినేత చంద్రబాబు అరెసుట , తారకరత్న మరణం వంటి అనివార్యమైన పరిస్థితుల్లో మినహా ఎటువంటి విరామలేకుండా నారాలోకేష్ పాదయాత్ర సాగింది. రాయలసీమలో 48 డిగ్రీల మండుటెండుల్లో సైతం యువగళం ఆగలేదు. ఎమ్మిగూరు నియోజకవర్గంలో జోరువర్షాన్ని సౌతం యాత్రను కొనసాగించారు. పాదయాత్ర నంద్యాల చేరుకున్న సమయంలో అభిమాన్లు తాకిడి కి చేయినొప్పితో బాధపడుతున్న సమయంలో కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు చెప్పినా యువనేత లెక్కచేయలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైన ఉక్కుసంకల్పంతో లక్ష్యం దిశగా పయనించారు లోకేష్.యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ 70 బహిరంగసభలు, 155 ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, 8 రచ్చ బండ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి రాతపూర్వకంగా 4,353 వినతిపత్రాలు అందాయి. లక్షలాది ప్రజలు నేరుగా లోకేష్ కలుసుకుని తమ కష్టాలను చెప్పుకున్నారు. లోకేష్‌ను కుటుంబసభ్యుడిగా మాదిరిగా భావించి బాధలు చెప్పుకుంటూ నీరాజనాలు పట్టారు. 226 రోజులు సుదీర్ఘ పాదయాత్రలో కోటిన్నరమందిప్రజలు యువనేతతో కనెక్ట్ అయ్యారు. జనగళమే యువగళంగా సాగిన లోకేష్ పాదయాత్ర ప్రజాచైతన్యం సాధించడంలో అంచనాలకు మించి విజయవంతమైంది. యువగళం పాదయాత్రకు ప్రజలు వస్తున్న అనూహ్యామైన స్పందనతో ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదలైంది. భీమవరం, ఉంగుటూరు , గన్నవరం, నూజివీడు నియోజకవర్గాల్లో వైసీపీ ముష్కరమూకలు, పోలీసులు కలిసి పసుపుసైనికులను రెచ్చగొట్టే తిరిగే వారిపైనా తప్పుడు కేసులు బనాయించారు. 40 మంది యవగళం వాలంటీర్లను నాన్ బెయిల్‌బుల్‌కేసులు పెట్టి రాజమండ్రి జైలుకు పంపారు. విదేశాల్లో ఉన్నవారితో సహా 46 మంది కీలకనాయకులపై తప్పుడు కేసులు పెట్టడం అధికారపార్టీలో నెలకొన్న భయానికి అద్దంపడుతోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో యువనేత ప్రచారం రథం మొదలు నిలబడే స్టూల్‌వరకు అన్నీ లాగేసి గొంతునొక్కేప్రయత్నం చేశారు. లోకేష్ ఏమాత్రం వెన్నుచూపకుండా కోట్లాదిమంది ప్రజలు గొంతకనే తన గళంగా వినిపిస్తూ రెట్టింపు ఉత్సాహంతో ముందుకుసాగారు. యాత్రను అడ్డుకునేందుకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తగ్గేదేలేదంటూ పట్టువదలని విక్రమార్కుడిలా లోకేష్ ముందుకు సాగిన తీరు టీడీపీకేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపింది.యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు అధికారపార్టీ చేయని కుట్రలు లేవు. అయితే ఉక్కు సంకల్పంతో యజ్ఞంలా సాగుతున్న యువగళాన్ని అడ్డుకోవడంవైసీపీ ముష్కరమూకల వల్ల కాలేదు. చైతన్యానికి మారుపేరు విజయవాడ వంటి నగరంలో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి తెల్లవారుజామున 3.30 వరకు ఎదురుచూడటం యువనేత లోకేష్‌పై నెలకొన్న అభిమానం, నమ్మకానికి అద్దంపడుతోంది. యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయదుందుభి మోగించడంతో అధికారపార్టీలో ప్రకంపనలు చెలరేగాయి. లోకేష్ పాదయాత్ర ప్రజాచైనత్యంలో సంపూర్ణంగా విజయం సాధించింది. లోకేష్ తాను పాదయాత్ర నిర్వహించే అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బహిరంగసభలు నిర్వహించి మాటలతూటలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించారు. ఇప్పటివరకు పాదయాత్ర సాగిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 70 చోట్ల బహిరంగ సభల్లో ప్రసంగించారు. రాష్ట్రంలో నాలుగేన్నరళ్ల సీఎంజగన్ పాలనా వైఫల్యాలు, దోపిడీ విధానాలు, ఎండగట్టడమేగాక, ప్రతి బహిరంగ సభలో ఆయనా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతి ఆధారాలతో సహా బట్టబయలు చేస్తుండటంతో అధికారపార్టీ నేతలకు ముచ్చెమటలు పడుతున్నాయి. సమాధానం చెప్పలేని అధికారపార్టీ ఎమ్మెల్యేలు వ్యక్తిగత దూషణలతో ఎదురుదాడికి దిగారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోవచ్చాక ఆయా నియోజకవర్గాలో తాము ఏంచేస్తామని స్పష్టంగా చెబుతూ రాబోయే ఎన్నికలో టీడీపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరిన తీరు ప్రజలను ఆకట్టుకుంది. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, వైసీపీ ప్రభుత్వం కొనసాగుతున్న విధ్వంసం , అవినీతి సెల్ఫీలతో వివరిస్తూ ప్రజల్ని చైతన్యపరిచారు. లోకేష్ సెల్ఫీ చాలెంజ్‌లు అధికారపార్టీని ఉక్కిరిబిక్కిరి చేశాయి. 226 రోజుల సుదీర్ఘ పాదయాత్రలో లోకేష్ తో 3.5 లక్షల మందికిపైగా అభిమాన్లు ఫోటోలు దిగారు. సెల్ఫీవిత్ లోకేష్ కార్యక్రమంతోపాటు దారిపొడవునా తనను కలిసేందుకు వచ్చిన ఏ ఒక్కరినీ నిరాశపర్చకుండా ఓపికగా ఫోటోలు దిగారు.పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన క్లిష్టసమస్యలపై లోకేష్ వేగంగా స్పందించారు. వివిధ సమస్యలపై ప్రభుత్వానికి 600కు పైగా లేఖలు రాశారు. కమ్యూనిటీ పరంగా సమస్యలతోపాటు పెన్షన్లు, ఇళ్లు, విద్య, వైద్యపరమైన పలు వ్యక్తిగతమైన వినతిపత్రాలు కూడా యంత్రాంగానికి రిఫర్ చేసి లేఖలు రాశారు. పాదయాత్రలో కొనసాగుతున్న సమయంలో లోకేష్‌ను లక్షలాది ప్రజలు కలుసుకుని తమ సమస్యలను చెప్పుకున్నారు. మరికొందరు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కన్నీళ్లు పెట్టుకున్న సమయంలో వారిని ఊరడించి నేనున్నానంటూ అండగా నిలచారు. సమస్య తీవ్రతనుబట్టి ప్రతి జిల్లాలోనూ లోకేష్ వ్యక్తిగత నిధులతో సాయం అందించారు. సంబంధిత బాధితుల వివరాలు తీసుకుని , వారికి సాయం అందించేవరకు సహాయకుల ద్వారా వాకబుచేస్తూ ఆపన్నులో ధైర్యంనింపారు. ఇదీలా ఉండగా, యువగళం విజయవంతంలో కీలకపాత్ర వహించిన కమిటీలు . యువగళం మెయిన్ కోఆర్డినేటర్ కిలారి రాజేష్, వ్యక్తిగత సహాయక బృందం -తాతా నరేష్, కుంచనపల్లి వినయ్, పిన్నింటి మూర్తి, వాలంటీర్స్ కమిటీ -అనిమిని రవినాయుడు, మానం ప్రణయ్ గోపాల్, ఫుడ్ కమిటీ - మద్దిపట్ల సూర్యప్రకాష్, మీడియా కమిటీ- మెయిన్ కోఆర్డినేటర్ బివి.వెంకటరాముడు, కాసరనేని జశ్వంత్, పబ్లిక్ రిలేషన్స్ కమిటీ -కృష్ణారావు, కిషోర్, మునీంద్ర, చల్లా మధుసూధన్ రావు, ఫోటోగ్రాఫర్స్ -సంతోష్, శ్రీనివాస్, కాశీప్రసాద్, ఆలంకరణ కమిటీ -బ్రహ్మం చౌదరి, మలిశెట్టి వెంకటేష్, అడ్వాన్స్ టీమ్ కమిటీ 'దూండీ రాకేష్, నిమ్మగడ్డ చైతన్య, శ్రీరంగం నవీన్ కుమార్, చంద్రశేఖర్, నారాయణస్వామి, కోలా రంజిత్ కుమార్, ప్రత్తిపాటి శ్రీనివాస్ , కరపత్రాల పంపిణీ కమిటీ - అడుసుపల్లి విజయ్, వెంకటప్ప, వంశీ, చీరాల నరేష్, యార్లగడ్డ మనోజ్, సెల్ఫీ కోఆర్డినేషన్ కమిటీ వెల్లంపల్లి సూర్వ శ్రీధర్ చౌదరి, ప్రదీప్, వసతుల కమిటీ -జంగాల వెంకటేష్, నారా ప్రశాంత్, లీలాధర్, బాబి, రమేష్, తాగునీటి వసతి కమిటీ - భాస్కర్, చిరుమాళ్ల వెంకట్, అనిల్, సోషల్ మీడియా -అర్జున్ .

**యువగళం సైనికులకు కృతజ్ఞతాభినందనలు - నారా లోకేష్**

అధికార పార్టీ సైకోలు ఎన్నో కవ్వింపు చర్యలకు పాల్పడినా సంయమనతో లక్ష్యాన్ని చేరుకునేందుకు సహకరించారు, వారిద్దరికీ కృతజ్ఞతాభినందనలను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. ఈ సుదీర్ఘమైన మజిలీలో యువగళం పవిత్రయజ్ఞాన్ని ముందుకు నడిపించడంలో యువగళం కమిటీల పాత్ర అనిర్వచనీయమన్నారు. యాత్ర కొనసాగుతున్న సమయంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రేయింబళ్లు నా వెన్నంటే ఉంటూ సేవలందించారన్నారు. దాదాపు ఏడాదిపాటు కుటుంబాలకు దూరంగా ఉండి అందించిన సేవలు జీవితంలో మరువలేనన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ సాధించబోయే అప్రతిహతమైన విజయాలకు మన యువగళం పునాది వేసిందని ఆయన పేర్కొన్నారు. మరో మూడు నెలల్లో చంద్రన్న నేతృత్వంలో ఏర్పాటుయ్యే ప్రజా ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. చారిత్రాత్మకమైన యువగళం క్రతువులో భాగస్వాములైన ప్రధాన సమన వ్యయకర్త కిలారీ రాజేష్, వివిధ కమిటీల సమన్వయకర్తలు, వివిధ కమిటీల సమన్వయకర్తలు, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం అందించాలి

రంపచోడవరం, డిసెంబరు 18, ప్రభాతవార్త

అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్స్ మిని అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని చేపట్టిన సమ్మె నేటికి ఏడవరోజుకు చేరుకుంది. సోమవారం సమ్మెలో భాగంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ఆధ్వర్యంఓ రంపచొడవరం స్థానిక ఐటిడిఏ కార్యలయం అంబేద్కర్ సెంటర్ మీదగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు భారి ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ పిఒ కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఐటిడిఏ ముందు బైఠాయిచారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ అంగన్వాడీలు గత ఆరురోజులుగా శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే వారిని రెచ్చగొట్టె విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అంగన్వాడీలు ఒక పక్కన తమ డిమాండ్ల కోసం పోరాడుతుంటే ప్రభుత్వం మాత్రం అంగన్వాడీ కేంద్రాల తాళాలను బద్దలు కొట్టించే పనిలో నిమగ్నమై ఉందని ఆయన అన్నారు.ఈ విధంగా తాళాలను బద్దలు కొట్టడం అంగన్వాడికేంద్రాలను ఓపెన్ చేయకుండా చూస్తామని ఐటిడిఏ పిఒ స్పష్టమైన హామి ఇస్తేనే ఈ నిరసన నిలుపుదల చేస్తామని అలాగే అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. ఏడు మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

# విద్యుత్ కన్జర్వేషన్‌పై వర్క్‌షాప్



జగదాంబ, డిసెంబర్ 18,ప్రభాతవార్త

మురళీనగర్ సెక్షన్ కంచరపాలెం సబ్‌డివిజన్ జోన్-2 డివిజన్‌లో ఎస్‌హెచ్‌జిలతో ఎనర్జీ కన్జర్వేషన్‌పై సిజిఎం ఒ.సింహాద్రి, ఎస్ఇ/ఒ/ విశాఖపట్నం ఎల్.మహేంద్రనాధ్, ఇఇ/ఒ/జోన్-2 విశాఖలో వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో విద్యుత్ వాడకంలో పొదుపుపట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు.

# జనగళమై సాగిన....లోకేష్ 'యువగళం'

గాజువాక,డిసెంబర్18,ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర గాజువాక నియోజకవర్గంలో కోలాహలంగా సాగింది. అడుగడుగున యువనేత నారాలోకేష్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. యువగళం పాదయాత్ర ముగింపు రోజైన సోమవారం లోకేష్‌తో భార్య బ్రహ్మణి, తల్లి నారా భువనేశ్వరి ఇతర కుటుంబ సభ్యులతో కలిసి యువనేత లోకేష్ అడుగులు వేసారు. టిడిపి యువనేత నారా లోకేష్ ఈ ఏడాది జనవరి 27వ తేదీన యువగళం పాదయాత్ర చేపట్టి ప్రజాక్షేత్రంలోకి వాచ్చారు. మొత్తం 97నియోజకవర్గల్లో 226రోజులు పాటు పాదయాత్ర చేశారు. పాదయాత్రలో భాగంగా ఆయన 3,132 కిలోమీటర్లు నడిచారు. తొలి నుంచి నేటి వరకు ఆయనకు ప్రజలు, కార్యకర్తలు, మహిళలు, నిరుద్యోగులు, మైనార్టీలు, బీసీలు, కార్మికులు బ్రహ్మరథం పట్టారు. గాజువాక నియోజకవర్గం విశాఖ సిడబ్లూసి-1 క్యాంపు సైట్ నుంచి చివరిరోజు ఉదయం నుంచి ప్రారంభమైన లోకేష్ యువగళం పాదయాత్ర నెహ్రుపార్కు, తెలుగుతల్లి విగ్రహం, దుర్గానగర్, వైజంక్షన్, లయన్స్, హనుమాన్ టెంపుల్, జగ్గుజంక్షన్,కెనరాబ్యాంక్,చినగంట్యాడ, ఎస్ఎఫ్ఎస్ స్కూల్,హనుమాన్ కమ్యూనిటీ, వంటిల్లు, ఓల్డ్‌గాజువాక, సి.యం.ఆర్.ఆర్‌కె హస్పిటల్, పోలీస్ స్టేషన్, టియస్ఆర్అండ్‌టిబికే, శ్రీనగర్, వడ్లపూడి,కూర్మన్నపాలెం మీదుగా కొనసాగుతూ మద్యలో ప్రజలతో మమేకమవుతూ,ఉక్కునిర్వాసితులతో, పద్మశాలి సామాజిక వర్గంతో, గంగవరం పోర్టు డి.పి ఉద్యోగులతో, ద్విచక్రవాహనదారులతో, శ్రామికులతో, ఆర్మి ఉద్యోగులతో,రైతులతో,స్వర్ణకారులతో, తలసేమియా రోగులతో, లాయర్లతో, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తదితర వివిద వర్గాల ప్రజలను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ నారా లోకేష్ ముందుకుసాగారు. సాయంత్రం స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ప్రతినిధులతో భేటీ అయ్యారు. అనంతరం విశాఖ శివాజీనగర్ లోని పాదయాత్రను మగించి అక్కడ పైలాన్ ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా ఆయన ఉక్కునిర్వాసితులతో కలిసి మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలలో విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రవేటీకరించేందుకు అంగీకరించబోమని తెలిపారు. భారత దేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఎకైక ఉక్కు కర్మాగారం విశాఖ స్టీల్‌ప్లాంట్ అని దాన్ని రక్షించుకుంటామని అన్నారు. ఇప్పటి వరకు రూ. 40వేల కోట్లను వివిధ పన్నుల రూపంలో కేంద్ర, రాష్ట్రాలకు చెల్లించిందని అన్నారు. పెదగంట్యాడ, గంగవరం, వడ్లపూడి, అగనంపూడి, పంచాయితీల్లోని 64గ్రామలను స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం 26వేల ఎకరాలు తీసుకొని నిర్వాసితులను ఖాళీ చేయించారని వారికి నేటికి న్యాయం జరగలేదని, వారికి న్యాయం తెదేపాతోనే సాధ్యం అని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతిందని అన్నారు. కరోన సమయంలో పనులులేక వందలాది మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు చెందిన 3వేల కోట్ల నిధులను దారిమల్లించాడని అన్నారు. తెదేపా పాలనలో భవన నిర్మాణ కార్మికులకు అనేక సంక్షేమ పథకాలను అందించామని, అవన్నీ జగన్ రద్దు చేసాడని ఆరోపించారు. తెదేపా ప్రభుత్వం వచ్చాక ప్రత్యేక శ్రద్ద తీసుకుంటాం, ఇఎస్ఐ, పీఎఫ్,గుర్తింపు కార్డులు, భీమా పథకాలు అమలుకు చర్యలు చేపడతాం అని అన్నారు. జీవీయంసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆదుకుంటామని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పర్మినెంట్ ఉద్యోగులతో పాటు, ప్రవేటు ఉద్యోగుల దగా పడ్డారని అన్నారు. వారికి ప్రభుత్వం పరంగా రావలసిన అన్ని హక్కులు కల్పిస్తామని, వారి డిమాండ్స్‌ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పద్మశాలి సామాజిక వర్గం వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. న్యాయవాదులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వృత్తిలో వెనుకబడిపోతున్నారని వారి సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తామని అన్నారు. బిసిలకు బ్యాక్ బోన్‌గా ఉంటానని అధికారంలోకి వచ్చిన జగన్ బిసిల వెన్ను విరిస్తున్నాడని అన్నారు. తెదేపా ప్రభుత్వంలో చేనేత కార్మికులకు రూ.110కోట్ల మేర ఋణ మాఫీ చేసామని గుర్తిచేసారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. ద్విచక్రవాహన మెకానిక్‌ల సమస్యలను పరిస్కరిస్తామని వారికి తగిన న్యాయం జరిగేటట్లు చేస్తామని తెలిపారు. నిరుద్యోగులకు బాసట ఉంటామని, వారికి గౌరవ ప్రదమైన ఉపాది కల్పిస్తామని అన్నారు. మూడు నెలలో తెదేపా జనసేన ప్రభుత్వం వస్తుందని, జగన్ పాలనలో ఇబ్బందులకు గురైన అన్ని వర్గాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. బాణా సంచాలతో, పూల వర్షంగా అడుగడున జనసందోహంతో ఉత్సాహభరితంగా కష్టాలను తెలుసుకుంటూ నేనున్నానని భరోషా ఇస్తూ ఆద్యాంతం జనగళమై సాగిన యువగళం నారా లోకేష్ పాదయాత్రలో నారా లోకేష్ కుటుంబసభ్యులు నారా భువనేశ్వరి, బ్రహ్మణి, ఇతర కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, తెదేపా పల్లా శ్రీనివాసరావు, జనసేన నేతలు కోనతాతారావు, మహిళా నేతలు, నాయకులు, వేలాదిగా అభిమానులు, మహిళలు కార్యకర్తలు ఆయన వెంట నడిచారు.


# నష్టపోయిన రైతాంగానికి వెంటనే పరిహారం చెల్లించాలి



మాకవరపాలెం, డిసెంబరు 18 ప్రభాతవార్త :

తుఫాన్ ప్రభావంతో వరి పంట నాశనమై కుదేలైన రైతులను అధుకోవడంతో ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని మండల టిడిపి-జనసేన నాయకులు డిమాండ్ చేసారు.ఈమేరకు సోమవారం స్థానిక రెవిన్యూ కార్యాయలం వద్ద రైతుల తరుపున నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాధాలు చేసారు. ఈసందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు రైతుల పట్ల ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై దుయ్యపట్టారు. తుఫాన్ వచ్చి వరి రైతులు తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ,30వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు.తడిసిన ధాన్యం ముత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు.మండలంలో 2వేల ఎకరాలు భూమిలో వరి పంట పూర్తిగా నష్టం జరిగిందని,దీనిపై ఇంతవరకూ అధికారులు పూర్తిస్థాయి నష్టశాతం అంచనావేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో చెప్పాలని వారు డిమాండ్ చేసారు.తక్షణమే అధికారులు స్పంధించి వరి పంటను నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం లెక్కించాలన్నారు.నిరసన నినాధాలు చేసిన టిడిపి శ్రేణులు రైతు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహాశీల్థార్ ప్రసాద్‌రావుకి అందజేసారు. టిడిపి నాయకులు వబ్బులరెడ్డి గోవింద కేతిరెడ్డి చిరంజీవి చిటికిల బుచ్చియ్యనాయుడు జోగిపాత్రుడు సుర్ల శంకర్‌రావు వబ్బులరెడ్డి వరహాలుబాబు తాతబాబు జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి నమ్మి రమణరాజు మండల జనసేనపార్టీ ప్రధాన కార్యధర్శి చప్పానానాజీ నమ్మి కొండలరావు లోవరాజు అధిక సంఖ్యలో టిడిపి జనసేన నాయకులు హాజరయ్యారు.

# వెలుగు కార్యాలయ పరిధిలో కార్యకలాపాలపై నివేదిక కావాలి



మాకవరపాలెం, డిసెంబరు 18, ప్రభాతవార్త :

మాకవరపాలెం వెలుగు కార్యాలయ పరిదిలో జరుగుతున్న కార్యక్రమాలపై సమాచారం కొరకు ధరఖాస్తు చేసారు. ఈమేరకు సోమవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు అల్లురాము నాయుడు సమక్షంలో టిడిపి శ్రేణులు దరఖాస్తును అందజేసారు. వెలుగు ఎపిఎం చినబాబుకు అందజేసిన ధరఖాస్తులో మహిళా మార్టు ఏర్పాటుకు ఎంతమంది డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు వారి నుంచి వసూలు చేసిన సొమ్ము వివరాలు అందజేయాలన్నారు.2019-2023 డిశంబరు18 వరకు ఎంసిపి లోన్సు ఎంతమంది ఇచ్చారు, స్త్రీ నిధి ఇచ్చిన రుణాలు ఎంత తద్వారా వచ్చిన వడ్డీ వివరాలు తెలియజేయాలి 2019నుంచి 2023డిశంబరు18 వరకూ ఖర్చులు జమా వివరాలు తెలియజేయాలని సమాచార చట్టంలో అడిగారు. టిడిపి నాయకులు వబ్బులిరెడ్డి వెంటరమణ కె.చిరంజీవి కోసూరు శ్రీను చిటికిల బుచ్చిరాంప్రసాద్ జోగిపాత్రుడు సుర్ల శంకర్‌రావు , తాతబాబు లగుడు శ్రీను, గోవింద పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రమణ్యషష్ఠి పూజలు

రాజవొమ్మంగి, డిసెంబరు 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో సోమవారం సుబ్రమణ్యషష్ఠి పూజలు ఘనంగా జరిగాయి. జెడ్డంగి, రాజవొమ్మంగి, వాతంగి వివిధ గ్రామాల్లో సుబ్రమణ్య స్వామి ఆలయాల్లో ఉదయం నుండే పాలాభిషేకాలు, కుంకుమ పూజలను భక్తులు చేసారు. సంతాన, వివాహ, దాంపత్య సమస్యల పరిష్కారానికి సుబ్రమణ్య పూజలను చేస్తారని పండితులు అంటున్నారు. ఎరుపురంగు వస్త్రాలు, బెల్లం నువ్వులు కలిపిన చిమ్మడిని నైవేద్యంగా పెట్టి ఎర్రనిపూలుతో పూజ చేయాలన్నారు. ఉదయం పూజలు చేసిన భక్తులు రాత్రి అల్పాహారాన్ని తీసుకుని చాపపై పడుకోవాలని పండితులు వెల్లడించారు.

# నేడు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలతో ఉచిత గ్యాస్ పంపిణీ

రాజవొమ్మంగి, డిసెంబరు 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 10 గంటలకు ఉమ్మడి తూర్పుగోదావరి ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌బాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతులు మీదుగా ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని మండల వైకాపా కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. సుమారు 264 మంది లబ్ధిదారులు ఉచితంగా గ్యాస్‌స్టవ్, బండలను ఇవ్వడం జరుగుతుందని రామకృష్ణ అన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనాలని కోరుచున్నారు.

## భావితరాలకు స్వర్ణాంధ్ర కావాలంటే జగన్ సీఎం కావాల్సిందే



### పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు

పాయకరావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

భావి తరాలకు స్వర్ణాంధ్ర కావాలంటే రాష్ట్రానికి మరలా జగన్ సీఎం కావాల్సిందేనని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఉద్ఘాటించారు. ఏపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా మండలంలోని పిఎల్ పురం సర్పంచ్ పడాల సోమన్నదొర (దివాణం) ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇన్చార్జ్, మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావు అధ్యక్షతన శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన వైసిపి నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి సచివాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు. ఆ తర్వాత పడాల వాని లక్ష్మీపురం గ్రామానికి మంజూరైన రూ.16.99 కోట్ల విలువ కాగల అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాబురావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కావాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిందేనని నొక్కి వక్కాణించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల వైసీపీ అధ్యక్షులు చిక్కాల రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాల పథకం ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి నాంది పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, జెడ్పీటీసి లంకా సూర్యనారాయణ, వైసిపి జిల్లా ప్రచార పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మండల వైసీపీ నాయకులు, ఉప సర్పంచ్ జగతా శ్రీనివాసరావు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చొడిపిల్లి శ్రీను, పంచాయితీ సర్పంచ్‌లు, ఎంపీటీసిలు వైఎస్ఆర్సీపి నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వార్డ్ కమిటీ కన్వీనర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూసర్వే భూహక్కు విధానంతో రైతులకు యాజమాన్య హక్కులు

### పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు



పాయకరావుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించిన భూసర్వే, భూహక్కు సరికొత్త విధానం ద్వారా సాగు రైతులకు యాజమాన్య హక్కులు ప్రసాదించినట్లు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు తెలిపారు. మండలంలోని పిఎల్ పురం సర్పంచ్ పడాల సోమన్నదొర (దివాణం) ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇన్చార్జ్, మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావు అధ్యక్షతన శనివారం జరిగిన భూ సర్వే భూ హక్కు రైతు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన వైసిపి నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే బాబురావు రైతు యాజమాన్య హక్కులకు సంబంధించి రైతు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు రైతుల భూ యాజమాన్య హక్కులకు సంబంధించి ఎన్నో వివాదాలు, మరెన్నో సమస్యలతో అస్తవ్యస్తంగా ఉన్న భూ సర్వే, రైతు భూహక్కు సరికొత్త విధానాన్ని అమలులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల వైసీపీ అధ్యక్షులు చిక్కాల రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించిన భూ సర్వే, రైతు భూహక్కు పథకాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, జెడ్పీటీసి లంకా సూర్యనారాయణ, వైసిపి జిల్లా ప్రచార పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మండల వైసీపీ నాయకులు, ఉప సర్పంచ్ జగతా శ్రీనివాసరావు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చొడిపిల్లి శ్రీను, పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసిలు వైఎస్ఆర్సీపి నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వార్డ్ కమిటీ కన్వీనర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్ఓఏ విశాఖ సర్కిల్ అధ్యక్షులుగా శ్రీనివాసరావు



అరకులోయ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్ విశాఖపట్నం సర్కిల్ అధ్యక్షులుగా అరకు టీ రేంజ్, ఫారెస్ట్ రేంజ్ అధికారి పి.శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖపట్నంలో ఈ నెల 17న అరణ్య భవన్‌లో జరిగిన ఎన్నికల్లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ విశాఖపట్నం సర్కిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు ఆనందంగా ఉందన్నారు. తనపై నమ్మకం ఉంచి అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని చెప్పారు. కాగా అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన పి. శ్రీనివాసరావుకు అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తమ అభినందనలు తెలియజేశారు.

## అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆందోళన




అరకులోయ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని, మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని, ఇతర న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందించినప్పటికీ స్పందించకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో అంగన్వాడి తల్లులు సమ్మె బాట పట్టారు. దీనిలో భాగంగా సోమవారం న్యాయమైన డిమాండ్లు పరిష్కారానికి మండల కేంద్రంలో వందలాది మంది అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గంట పాటు మానవహారం నిర్వహించి తమ నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు దుర్గ నాగమణి, పాంగి. వెంకటలక్ష్మి, కొర్రా లక్ష్మి నిర్మల, రాధా భారతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లపై, ఆయాల సమస్యలపై కనీసం కన్నెత్తి చూడకుండా చర్యలు పేరుతో మోసం చేస్తుందని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మహిళల కష్టాలు పడకుండదని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, తీయని మాటలు మరచిపోయారా అని వారు ప్రశ్నించారు. మాట తప్పను మడమతిప్పననే మాటకి ఇదేనా నిదర్శనమని ఎద్దేవా చేశారు. సమస్యలు పరిష్కారం చేయాలని శాంతి యుతంగా, రాక పోరాడుతుగా విన్న విస్తే పట్టించుకోకుండా, ఎమ్మెల్యే మేము అందరూ ఉంటే, అధికారులు మాత్రం సమస్యలు పరిష్కరించకుండా అంగన్వాడీ సెంటర్లు తాళాలు బలవంతంగా పగలగొట్టడం సరైనది కాదన్నారు. అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేయకపోతే రాబోయే కాలంలో రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత ప్రస్తుత ప్రభుత్వం కోల్పోతుందని హెచ్చరించారు. నాసిరకమైన పప్పు, గుడ్లు పంపిణీ చేస్తూ ఇబ్బంది పెడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేసి, అనేక సేవలు చేస్తున్న అంగన్వాడి తల్లుల సమస్యలు పరిష్కారం చేయాలని, లేని యెడల ఎంత దూరమైన పోరాటానికి సిద్ధపడుతుందని, ఈ పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా అంగన్వాడీల సమ్మెకు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పొద్దు బాలదేవ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయని యెడల పోరాటం మరింత ఉధృతం చేస్తామని అన్నారు. పాంగి వెంకటలక్ష్మి, వి.భవాని, వంజన, పి.గౌరమ్మ, డి.సంగీత, లలిత, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసిన నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మాత్రమే

### ఆరోగ్యశ్రీ 25లక్షల వరకు ఉచిత వైద్యం పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

నాడు ఆరోగ్యశ్రీ తీసుకొచ్చి మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల పాలిట దేవుడైన నిలిచారని నేడు వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసి జననేత జగన్ మోహన్ రెడ్డి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యం పెంపు కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా జికెవీధి మండల కేంద్రంలో ఉన్న గ్రామ సచివాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు మెరుగుగా, తండ్రి పేదలకు ఒక పథకం పెట్టి మేలు చేస్తే కొడుకుగా జగన్మోహన్ రెడ్డి దానికి మరింత ఊతమిస్తూ అందరి హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. 104, 108, ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలు ఈరోజు ఉచితంగా వైద్యం పొందగలుగుతున్నారన్నారు. కార్పొరేట్ హాస్పిటల్లో కాలు కూడా మోపలేని పేదవారు ఈ రోజు దర్జాగా 25 లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్యం పొందే సౌకర్యాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కల్పించారన్నారు. ఇదివరకు క్యాన్సర్ బాధితులు ఐదు లక్షల వరకు మాత్రమే వైద్యం పొంది పూర్తిగా నయం కాక తర్వాత ఇబ్బందులు పడి ప్రాణాలు కోల్పోయిన వారు ఎంతో మంది ఉన్నారని ఆ పరిస్థితులను చూసి నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ నిబంధనను తొలగించి అపరిమిత వైద్యం చేశారని చెప్పారు. పేదవాడు కూడా ఐదు లక్షల వరకే వైద్యం చేయించుకునే పరిస్థితి నుండి ఈరోజు 25 లక్షల వరకు ఉచితంగా ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ హాస్పటల్లో వైద్యం పొందే సౌకర్యాన్ని తీసుకొచ్చిన జగన్మోహన్ రెడ్డికి గిరిజన ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ లో భాగంగా వైద్యాన్ని ప్రజలకు అందరికీ చేరువ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని దానిలో భాగంగానే ప్రతి పిహెచ్సీ, సిహెచ్ సీలలో అందుబాటులో మందులు వైద్య సేవలు ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో ప్రతిపాదిత ఆసుపత్రులతో 108, 104 అంబులెన్స్ కూడా ఎక్కువ సంఖ్యలో పెంచడం జరిగిందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు 10,000 పెన్షన్, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా డయాలసిస్ చేస్తున్నట్లు తెలిపారు. అప్డేటెడ్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ బాధ్యత సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో పాటు గృహ సారథులు కూడా భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఎంపీపీ బోయిన కుమారి కుమారి, జెడ్పిటిసి కిముడు శివరత్నం, రాజు, జిల్లా నాయకులు కంకిపాటి గిరి ప్రసాద్, అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మచ్చేరాజు, ఎంపిటిసి పసుపులేటి నాగమణి, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన డిప్యూటీ తహాశీల్దార్ రామ్మూర్తికి పీ.ఓ ఘన నివాళి



పాడేరు, డిసెంబర్18, ప్రభాతవార్త

పాడేరుసబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్‌హెచ్ 516 ఈ భూ సేకరణలో అద్భుత సేవలు అందించి ఇటీవలనే అరకులోయ మండల డిప్యూటీ తహశీల్దార్‌గా బదిలీపై వెళ్లి అనారోగ్యంతో ఆదివారం మరణించిన రామ్మూర్తి భౌతికకాయం వద్ద పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ వి.అభిషేక్ శ్రద్ధాంజలి ఘటిం చారు. పీఓ అభిషేక్ డిప్యూటీ తహశీల్దార్ మృతిని కుటుంబానికి ప్రగాడ సంతాప సానుభూతిని తెలిపారు.జిల్లా కలెక్టర్ తక్షణ ఆర్థిక సాయంగా రూ.2 లక్షలను మంజూరు చేసారు, మృతుని దహన సంస్కరణల నిమిత్తం పాడేరు ప్రాజెక్టు ఆఫీసర్ రూ.25 వేలను నగదును మృతుని కుటుంబానికి అందజేశారు. ఏపిఆర్ఎస్ఎ తరుపున రూ.ఐదు వేల నగదు అందజేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షులు బమ్మిడి చిన్నికృష్ణ, కార్యదర్శి వి.త్రినాథ్ రావు నాయుడు, అరకులోయ తహశీల్దార్ వేణుగోపాల్, డుంబ్రిగుడ మండల తహశీల్దార్ నాగమ్మ, రెవెన్యూ సిబ్బంది పాల్గొని తమ ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు.

## పేదవారికి ఆరోగ్యశ్రీ వరం : అరకు శాసనసభ్యులు చెట్టిఫాల్గుణ

పాడేరు, డిసెంబర్18, ప్రభాతవార్త



పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం గొప్ప వరమని అరకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం తాడేపల్లిలోని సి.ఎం.క్యాంప్ కార్యాలయం నుండి ఆరోగ్యశ్రీ అవగాహనా కార్యక్రమం ప్రారంభాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా కలెక్టరేట్ నుండి వీక్షించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు చేరువ చేస్తోందన్నారు. జిల్లాలో ముందుగా 1500 మందికి ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరయ్యాయని చెప్పారు. ఆరోగ్యశ్రీ లబ్దిదారులు మెరుగైన వైద్యసేవలు పొందాలని సూచించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25లక్షలకు పెంచామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 వేల 513 ఆసుపత్రులలో పేదలకు ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యసేవలు అందిస్తున్నామని చెప్పారు. వైద్యం కోసం పేదలు అప్పులు చేయకుండా ఎలాంటి పరిమితులు పెట్టకుండా ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. కాన్సర్ లాంటి వ్యాదులకు ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేసామన్నారు. అనంతరం అరకు శాసన సభ్యులు చేతుల మీదగా లబ్దిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి.అంబేద్కర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాషా, జిల్లా క్షయ నివారణాధికారి డా.టి.విశ్వేశ్వర నాయుడు, డిసిహెచ్ ఎస్ డా.కృష్ణారావు, చెట్టి వినయ్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి: సిఐటియు డిమాండ్

పాడేరు, డిసెంబర్18, ప్రభాతవార్త



ఉపాధిపథకంలో కూలీలకు ఉపాధి కల్పించడంలో కీలక భూమిక పోషిస్తున్న గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు అతి తక్కువ వేతనాలు ఇచ్చి శ్రమను దోచుకుంటుందని సిఐటియు అల్లూరి సీతారామ రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు అన్నారు. సోమవారం ఏపీ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం కలెక్టర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలతో ఉద్యోగులు రూ.6వేల వేతనంతో ఎలా బతకాలని ప్రశ్నించారు. కనీస వేతనం చట్ట ప్రకారం రూ.26వేల వేతనం చెల్లించాలని అదేవిధంగా పని దినాల టార్గెట్ విధానం రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాద వస్తూ మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పది లక్షలు ఎక్స్గ్రేషియా అమలు చేయాలని తెలిపారు. అర్హత కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రాంతంలో వంద రోజులు పని దినాలు అయితే గిరిజన ప్రాంతంలో 150 రోజులు పనులు కల్పిస్తున్నామని అందుకు ప్రభుత్వం అదనంగా వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు 21న చింతపల్లి ముఖ్యమంత్రి జగన్ వస్తున్న సభలో ఫీల్డ్ అసిస్టెంట్లు కనీస వేతనం రూ.26వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే జనవరి 5న విజయవాడ కేంద్రంగా పెద్దఎత్తున ఆందోళనకి సిద్ధం కావాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేసి డిఆర్ఓకి వినతిపత్రం అందించారు. జిల్లా అధ్యక్షులు రామస్వామి, కార్యదర్శి కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, మహేష్, రాణీ, ప్రసాద్, కామేశ్వరరావు, శ్రీను, జగదీష్, జిల్లావ్యాప్తంగా 22 మండలాల నుండి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పనరసయ్య

పాడేరు,డిసెంబర్18, ప్రభాతవార్త



అంగన్వాడీలకు తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా ఉద్దిమిస్తున్న అంగన్వాడీలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నాడని వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. సోమవారం పాడేరు ఆర్డిఓ ఆఫీస్ వద్ద అంగన్వాడీలు ఏడవ రోజు సమ్మె సందర్భంగా అభ్యర్థుల ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దతు పలుకుతూ మాట్లాడారు. సమస్యను పరిష్కరించవలసిన ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లు తాళాల పగలగొట్టాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం అంటే చట్ట విరుద్ధమైన చర్యని అన్నారు. తాళాలు పగలగొట్టాలని చూస్తే ఉద్యమం ఉధృతం అవుతుందని హెచ్చరించారు. జగన్ ప్రభుత్వం చరిత్రను మర్చిపోతుందని గతంలో అంగన్వాడీ పోరాటం వల్ల ప్రభుత్వాలు కూలిపోయాయని జగన్ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. అంగన్వాడి పోరాటానికి సిపిఎం పార్టీ ఎర్రజెండా నిరంతరం అండగా ఉంటుందని ఎర్రజెండా నమ్ముకున్న వాళ్ళు ఎప్పటికీ న్యాయం జరుగుతుందని పోరాటంలో విజయం మనదేనని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 21న చింతపల్లి వస్తున్న ముఖ్యమంత్రి జగన్ అంగన్వాడీలు సంస్థలు పరిష్కరించే విధంగా వేతనం పెంచుతూ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే జగన్ ప్రభుత్వా పతనానికి అంగన్వాడీలు నాంది పలుకుతారని తెలిపారు. అంగన్వాడీలు ఐక్యంగా పోరాడాలని అందుకు సిఐటియు ఇతర కార్మిక సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమానికి మద్దతు వస్తుందని అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసు నుండి పాత బస్టాండ్ మీదుగా ర్యాలీ చేపట్టడం జరిగింది. సబ్ కలెక్టర్ లేకపోవడంతో సిబ్బందికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం పాత బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎల్ సుందర్రావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులు కొండమ్మ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి...

### మండల వైసిపి నాయకులు కార్యకర్తలకు పిలుపు

గొలుగొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త



ఈ నెల 21న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మండల వైసీపీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయం ఎదుట రక్తదాన శిబిరం గోడ పత్రిక ను ఎంపీపీ గజ్జల మణికుమారి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, జిల్లా వైసీపీ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షురాలులో సుజాత, సచివాలయాల కన్వీనర్ కొరుప్రోలు ఫణి శాంతారాం, మండల యూత్ అధ్యక్షుడు రామకృష్ణ నాయుడు, పిట్టా అచ్యుతం, గొలుగొండ సర్పంచ్ కసిపెల్లి అప్పారావుతో కలిసి సంయుక్తంగా గోడ పత్రికను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ క్యాంప్ ఆఫీస్ పెద్దబొడ్డెపల్లి నందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సహాయ సహకారాలు అందించాలని వీరు కోరారు. రక్తదానంతో మరొకరికి ప్రాణదానం చేయవచ్చునని మీరు ఇచ్చే రక్తాన్ని ఎంతోమంది అత్యవసర పరిస్థితుల నుండి కాపాడవచ్చు అని అన్నారు. పార్టీ పరంగా తలపెట్టిన కార్యక్రమాన్ని మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర నామినేట్ పదవుల్లో ఉన్న సభ్యులు మోటివేషన్ చేసి తమతో పాటు అధిక సంఖ్యలో రక్తదానం ఇచ్చేందుకు సభ్యులను పోగు చేయాలని వీరు పిలుపునిచ్చారు.

## అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొడుతున్న సచివాలయ ఉద్యోగులు



గొలుగొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ ఓపక్క నిరసన దీక్ష చేపడుతుంటే... మరోపక్క సచివాలయ ఉద్యోగులు అంగన్వాడి సెంటర్లకు వేసిన తాళాలను పగలగొడుతున్నారు. ప్రభుత్వం అంగన్వాడీ సమ్మెకు స్పందించకపోగా వారు నిర్వహిస్తున్న సెంటర్ల వద్దకు వెళ్లి తాళాలు పగలగొట్టాలని ఆదేశాలతో సచివాలయ ఉద్యోగులు సెంటర్లు తెరిచేందుకు తాళాలను పగలగొడుతున్నారు. గత మూడు రోజులుగా ఇదే ప్రయత్నం జరుగుతూ వస్తుంది. అయితే కొన్ని సెంటర్ల వద్ద ప్రతిఘటన ఎదురవడంతో సచివాలయ ఉద్యోగులు తిరిగారు. సోమవారం మరలా ఇదే ప్రయత్నంగా కొన్ని సెంటర్లను తాళాలు పగలగొట్టి తెరిచారు. ఏఎల్ పురంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ తో పాటు సహాయక సిబ్బంది అంగన్వాడీ జరగడంపై తీవ్ర నిరసన వ్యక్తం అవుతుంది. తోటి ఉద్యోగులు నిరసనకు మద్దతు పలకకపోగా ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే విధంగా ఉద్యోగులు వ్యవహరించడం తీవ్ర విమర్శలకు వ్యతిరేకతకు దారితీస్తుంది. ఇలాగే కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని సిఐటియు తరఫున అంగన్వాడీ యూనియన్లు ప్రతిఘటించేందుకు సిద్ధమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం దొంగతనంగా తన బలగాన్ని ఉపయోగించి సెంటర్లో తీర్చే ప్రయత్నం పిరికిపంద చర్య అని, అంగన్వాడీలు సెంట్రల్ వద్ద ఉన్నప్పుడు తెరవాలని సవాల్ విసిరారు. సచివాలయ సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు ముమ్మాటికీ తగదని ఇందుకు తగిన మూల్యం తప్పదన్నారు.

## జీకేవీధిలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి నిరసన సెగ

### ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకొని నిరసన తెలిపిన అంగన్వాడీలు -అంగన్వాడిల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

పాడేరు నియోజకవర్గ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి జీకేవీధిలో నిరసన సెగ ఎదురైంది. ఏడు రోజులుగా దీక్ష చేపడుతున్న అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంపై జీకేవీధిలో అత్యవసర సమావేశానికి వెళ్తున్న ఎమ్మెల్యే కారుని అడ్డుకున్నారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని నినాదాలు చేశారు. తమకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కారు దిగి ఎమ్మెల్యే వారితో మాట్లాడి అంగన్వాడీల సమస్యలను ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. తమ డిమాండ్లను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తక్షణమే స్పందించి పరిష్కరించకపోతే ముఖ్యమంత్రి చింతపల్లి పర్యటనను అడ్డుకొని తమ నిరసన తెలియజేస్తామన్నారు. పలువురు సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఏడు రోజులుగా చలిలో సైతం లెక్కచేయకుండా అంగన్వాడీలు సమ్మెబాట పడుతుంటే కనీసం కనికరించని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు సమ్మె విరమించబోరని పునర్ఘటించారు. చలనం లేని ప్రభుత్వానికి తమ ఆవేదన అంతుపట్టదా? ఇంతటి నిర్లక్ష్య ధోరణి సమంజసం కాదన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయపడాల్, సిఐటియు జీకేవీధి మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ, గాలికొండ ఎంపిటిసి అంబురంగి బుజ్జిబాబు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవి, టిడిపి మండల అధ్యక్షులు ముక్కలి రమేష్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రమణ్య స్వామి షష్టి వేడుకలు

గాజువాక, డిసెంబర్ 18,ప్రభాతవార్త



జీవీఎంసీ 40వ వార్డు పరిధి ఏకేసి కాలనీ రామాలయంలో సోమవారం సుబ్రహ్మణ్య షష్టి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయధర్మకర్త వార్డ్కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు పాల్గొని స్వామి వారికి పంచామృత అభిషేకాలు పాలభిషేకలతో ప్రత్యేక పూజ నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ ఆలయ ధర్మకర్త గుండపు నాగేశ్వరరావు, సుబ్రమణ్య స్వామి భక్తులు, భవాని భక్తులు, నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ షష్టి పురస్కరించుకొని ప్రజలందరూ భగవంతుని సేవలో ఉంటు స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాల ఆయురారోగ్యాల అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ స్వామి వారిని కోరారు. భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## మూడు లక్షల విలువైన గంజాయి పట్టివేత



మోతుగూడెం, డిసెంబరు, 18 ప్రభాతవార్త

చింతూరు మండలం మోతుగూడెం పోలీసు స్టేషన్ పరిధిలో వున్నా లక్కవరం జంక్షన్ వద్ద సోమవారం సాయంత్రం ఎస్సై గోపాలరావు ఆధ్వర్యంలో అక్రమంగా గంజాయిని ఒడిస్సా నుండి మహారాష్ట్రాకు తరలిస్తున్న ముఠాను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పట్టుబడిన నలుగురు వ్యక్తుల వద్ద 30 కేజిల గంజాయి వున్నదని సుమారు మూడు లక్షలు రూపాయలు ఉంటుందన్నారు. వీరిలో ఒకరు మహారాష్ట్రకు చెందిన ముర్తాజ్ షెక్, చింతూరుకు చెందిన షేక్ ఆలి కారం మనోజ్ కుమార్ తుర్రం మహేష్ వీరిని అరెస్ట్ చెసి రంపచోడవరం కొర్టుకు తరిలిస్తున్నట్లు తెలిపారు. మరారైన మరో వ్యక్తిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు హెడ్ కానిస్టేబుల్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యం సహిత వల్లి, దేవ సేన కళ్యాణం



మాధవధార, డిసెంబర్ 18, ప్రభాతవార్త

సుబ్రహ్మణ్యం కళ్యాణం ఘనంగా జరిగింది. సోమవారం ప్రముఖ పుణ్య దేవాలయం మాధవధార శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సమీపంలో సుబ్రహ్మణ్యం సహిత వల్లి, దేవ సేన కళ్యాణం జరిగింది. అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## రహదారి నిబంధనలను ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్సు సస్పెండ్



మాధవధార, డిసెంబర్ 18, ప్రభాతవార్త

రహదారి భద్రత నిబంధనలకు విరుద్ధంగా వాహనాన్ని నడిపితే కేసు నమోదు చేసి సంబంధిత డ్రైవర్, డ్రైవింగ్ లైసెన్సును 3 నెలలు నుండి 6 నెలల వరకు సస్పెండ్ చేయనున్నట్లు ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు. రహదారి భద్రతపై ఏర్పాటు చేసిన సుప్రీం కోర్టు కమీటీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మోటారు. వాహనముల చట్టంలో సెక్షన్ 206 ప్రకారం మధ్యం లేదా ఇతర మత్తు పదార్ధాలు సేవించి వాహనాన్ని నడిపి, ప్రమాదాలకు కారణమౌడం, వంటి ఉల్లంఘనలపై 2022లో 1140 మంది డ్రైవింగ్ లైసెన్సును సస్పెండ్ చేయడం జరిగింది. మద్యం సేవించి వాహనాన్ని నడిపిన, అత్యవసర వాహనములకు దారి ఇవ్వకుంటే అట్టి డ్రైవర్ల, డ్రైవింగ్ లైసెన్సును 3 నెలల నుండి 6 నెలల వరకు సస్పెండ్ చేయనున్నట్లు తెలిపారు. సస్పెండ్ కాలంలో డ్రైవర్, డ్రైవింగైసెన్సు స్వాధీనం చేసుకొని సస్పెన్షన్ కాలం ముగిసిన తర్వాత సంబంధిత డ్రైవరుకు రవాణాశాఖ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమమునకు హాజరైతే లైసెన్సు తిరిగి ఇవ్వబడుతుంది. వాహనదారులు నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు.

## విద్యుత్ ఆదా చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలి



పీఎం పాలెం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ విద్యుత్ ఆదా చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని జోన్-3 మధురవాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు అన్నారు. విశాఖ జిల్లా ఆనందపురం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయ ఇందన పొదుపు వారోత్సవాల్లో భాగంగా గ్రామాలు, పల్లెల్లోని ప్రజలు, రైతులను, మరి ముఖ్యంగా మహిళల్లో చైతన్యం తీసుకొచ్చే దిశగా ఈ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఆనందపురం మండలానికి చెందిన డ్వాక్రా మహిళలతో మాట్లాడి, విద్యుత్ ఆదా, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లవరాజు, ఎడిఈ కిరణ్ కుమార్ ఏఈ సురేష్ డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు



హుకుంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గిరిజనుల సౌకర్యార్థం అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్నును సోమవారం ఏర్పాటు చేసినట్లు జిల్లా పరిషత్ చైర్పర్సన్ జి.సుభద్ర తెలిపారు. ప్రభుత్వం నుంచి నూతనంగా మంజూరైన అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరికరాలను సోమవారం జిల్లా పరిషత్ చైర్పర్సన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే ఫాల్గుణ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిరుపేద సామాన్య మధ్యతరగతి ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకుగాను జగనన్న ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అల్ట్రా సౌండ్ స్కానింగ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. గతంలో పీహెచ్‌సిల వద్ద రక్త పరీక్షలు మాత్ర మే నిర్వహించే వారని ప్రస్తుతం అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వ హించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ప్రైవేట్ హాస్పిటల్లో వైద్య సేవలు అందించడానికి గాను ప్రభుత్వం 25 లక్షల వరకు చెల్లిస్తుందని చెప్పారు. ఈ పథకాన్ని సోమవారం ప్రారంభించారని ఆమె తెలిపారు. ఇటువంటి మంచి సేవలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో మళ్లీ పట్టం కట్టి జగనన్నకు భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా డిఎంఎండ్ హెచ్ఓ జమల్ భాష, స్థానిక తహశీల్దార్ రాజలక్ష్మి, ఎంపీడీవో వెంకటరావు, ఈవోపీఆర్ డి అప్పలరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించండి

### ప్రభుత్వంపై అంగన్వాడీలు ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు -టిడిపి డివిజన్ నాయకుడు పాంగి పాండు రంగ స్వామీ



ముంచంగిపుట్టు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా మంచింగిపుట్ మండల కేంద్రములో గత ఏడు రోజులు నుండీ అంగన్వాడీల న్యాయ బద్ధమైన సమస్యను పరిష్కరించాలని కోరుతూ మండలంలో ఉన్న ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు టిడిపి సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈసందర్భంగా దారెల సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకుడు పాంగి పాండు రంగ స్వామీ మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు పరిష్కరిస్తారని ఎన్నికల ముందర హామీ ఇచ్చారని గెలిచి నాలుగు నర ఏళ్లు అవుతున్న అంగన్వాడీ టీచర్స్‌ల సమస్యలు పరిష్కరించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలైందనీ అంగన్వాడీలను మోసం చేసింది. వైసిపి ప్రభుత్వం అని కనీస వేతనం ఇవ్వకుండా రేషన్ కార్డులు లేకుండా చెయ్యడం చాలా దుర్మార్గ కరమని ప్రభుత్వా పథకాలలో కోత విధిస్తున్నారని జగన్ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని వైసిపి ప్రజలకూ ఎన్ని అబద్ధాలు చెప్పినా నమ్మే పరిస్థితులలో ప్రజలు ఎవ్వరూ లేరని అంగన్వాడీ సమస్యల్లు పరిష్కారం చెయ్యకపోతే రానున్న ఎన్నికల్లో వైసీపీకి అంగన్వాడిల చెంప దెబ్బ తప్పదని ప్రభుత్వంపై టిడిపి డివిజన్ నాయకుడు పాండు రంగ స్వామీ ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి మాజి సర్పంచ్ రామస్వామి, టిడిపి నాయకులు మజ్జి చిన్ని, చవిటియ గోపాల్, వెచంగి నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టిపూర్తి వేడుకలు



శృంగవరపుకోట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

శ్రీ సుబ్రహ్మణేశ్వర స్వామి షష్టిపూర్తి వేడుకలు మండలంలోని బొడ్డవర శ్రీలక్ష్మి గణపతి ఆలయంలో సోమవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు బొంతుకుర్తి సాయికుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో ఉదయం 7 గంటల నుంచి స్వామి వారికి పంచామృత అబిషేకాలు, రాహు, కేతువు పూజలు నిర్వహించారు. అలాగే మద్యాహ్నాం మూడు గంటలకు సామూహిక శ్రీవల్లి దేవసేన సు బ్రహ్మణేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా స్వామి వారిని గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామంతో పాటు చుట్టుపక్కల ఉన్న పలు గ్రామాల్లో నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చేతికందిన కొడుకు కనిపించకపోవడంతో తల్లడిల్లిన తల్లిదండ్రులు



పాచిపెంట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

చేతికి అందివచ్చిన కుమారుడు ప్రయోజకుడై సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేసిన కుమారుడు కనిపించక పోవడంతో తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన వర్ణణాతీతం. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట గ్రామానికి చెందిన గడగమ్మ, కొండలరావు ఏకైక కుమారుడు లక్ష్మణరావు (29) సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్గా విశాఖపట్నం టెక్ మహేంద్ర కంపెనీలో సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్గా పని చేస్తున్నాడు. ఆయన గత 43 రోజులు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. నవంబర్ ఐదో తేదీన తన కుమారుడు లక్ష్మణరావు షాపింగ్కి తన స్నేహితులతో కలిసి వెళ్తానని చెప్పి సాయంత్రం వరకు రాకపోవడంతో నవంబర్ 6వ తేదీన పెందుర్తి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. తన కుమారుడుకి విశాఖపట్నం టెక్ మహేంద్ర కంపెనీ నుంచి హైదరాబాద్ బదిలీ అయిందని ఆ నిమిత్తంగా షాపింగ్కి వెళ్ళారని ఆయన తెలిపారు. ఇప్పటికే 43 రోజులు కావస్తున్నా తన కుమారుడు ఆచూకీ తెలియక పోవడంతో ఏంచేయాలో తెలియక రాత్రి పగలు కుమారుడు గురించి వేయి కళ్లతో ఎదురు చూస్తున్నామని వారు వాపోయారు. తన కుమారుడికి ఒక స్నేహితుడు ఉండేవాడని వీళ్లద్దరూ వేర్వేరు కంపెనీలో పని ఏస్తున్నారని ఆ స్నేహితుడు శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యక్తిని తెలిపారు. తన కుమారుడు కనిపించిన రోజు నుంచి ఆ స్నేహితుడు కనిపించకపోవంతో తన కుమారుడు అదృశ్యం వెనుక ఆ స్నేహితుడుపై అనుమానం ఉందని ఆయన తెలిపారు. ఆ స్నేహితుడు పూర్తి అడ్రస్ తెలియకపోవడంతో ఏమీ చేయలేక దిక్కుతోచని పరిస్థితిలో భార్యభర్తలిద్దరూ కన్నీరుమున్నీరుతో గడిపేస్తున్నామని తెలిపారు. తన కుమారుడు గురించి పెందుర్తి పోలీస్స్టేషన్ ఫిర్యాదు అన్ని చోట్ల గాలింపు చర్యలు చేస్తున్నారని ఆయన తెలిపారు.

## వినియోగదారుల దినోత్సవంపై ఆటల పోటీలు



రామభద్రపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

రామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వినియోగదారుల దినోత్సవం పోటీలను విద్యార్థులకు నిర్వహించమైంది. వివిధ పాఠశాలల నుంచి 20 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. డిజిటల్ యుగడంలో వినియోగదారుని నిరీక్షణ అనే అంవంపై వ్యాసరచన, క్విజ్, వకృత్వపు పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి ఎ.తిరుమలప్రసాద్ ఆదేశాల మేరకు, ప్రధానోపాధ్యా యులు కామేశ్వరరావు ఆధ్వర్యంలో పోటీలు న్విహించారు. మండల స్థాయి నిర్వహకునిగా న్యాయ నిర్ణేతగా కె.దాలినాయుడు వ్యవహరించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి



బాడంగి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల రైతుభరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ముఖ్య అతిథిగా హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా వేగవంతంగా దాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వైసిపి నాయకులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం ముంగింపు సభకు జనసైనికులు తరలిరండి



గజపతినగరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

తెలుగుదేశం జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సంద ర్భంగా యువగళం నవశకం పేరిట జిల్లా లోని భోగాపురం మండలం పోలిపల్లి గ్రామం వద్ద నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు జనసైనికులు భారీ ఎత్తున తరలిరా వాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యురాలు, మాజీ మంత్రి పడాల అరుణ పిలుపునిచ్చారు. సోమవారం ఆమె తన స్వగృహం వద్ద విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ, జనసేన పొత్తు ఖరారైన తరువాత జరుగుతున్న అతిపెద్ద భారీ బహిరంగ సభకు రెండు పార్టీల అధినేతలు సంయుక్తంగా హాజరు కానుండటం రాజకీయంగా క్యాడర్లో ఉత్సాహం నింపుతుందన్నారు. ఈ నేపథ్యంలో జనసేన నాయకులు, క్యాకర్తలు నియోజకవర్గ నలుమూలల నుంచి భారీ సంఖ్యలో హాజరు కావాలని, ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునకాల జగన్నాథరవు కూడా పాల్గొన్నారు.


## అటల్ ఫ్యాకల్టీ డెవలప్మెంటు ప్రోగ్రాం ప్రారంభం



విజయనగరం అర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ప్రస్తుత పద్దతులు, భవిష్యత్ ట్రెండ్లపై ఎఐసిటి ఈచే స్పాన్సర్ చేయబడిన ఆరు రోజుల అటల్ ఫ్యాకల్టీ డెవలప్మెంటు పొగ్రాంను ఎంవిజిఆర్ సివిల్ డిపార్ట్మెంట్లో ఎఐసిటిఈ నిర్వహిస్తుంది. సోమవారం జరిగిన ఈ ఆరు రోజుల అటల్ ప్యాకల్టీ డెవలప్మెంటు పొగ్రాం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హైదరాబాద్ ఐఐటి ఫ్రొసెసర్ డాక్టర్ కె.వి.ఎల్.సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజర య్యారు. సభను ఉద్దేశించి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వృద్దిని నావిగేట్ చేయడంలో నిర్మాణంలో స్థిరత్వం, నికర జీరో పరిగణలలు అనే అంశం చాలా కీలకమైందని వివరించారు. నిర్మాణ సామాగ్రిలో మూర్తిభవించిన శక్తిని తగ్గించడం, పర్యావరణ అవశ్యకత మాత్రమే కాకుండా ఆర్థిక స్థితి స్థాపకత కోసం ఒక వ్యూహాత్మక చర్యగా మారుతుందని చెప్పారు. విజ్ఞాన ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నుంచి సుమారు 30 మంది ఫ్యాకల్టీ పార్టిషిపెంట్, రీసెర్చ్ స్కాలర్లు ఈ కార్యక్రమంలో ఎంవిజిఆర్ కళాశాల ప్రొఫెసర్ వై.ఎం.సి శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ మార్కొండేయ రాజు, కోఆర్డినేటర్ డాక్టర్ మురళీసాగర్ వర్మ, కన్వీనర్, హెచ్ఒడి, సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణలను అరికట్టాలి



విజయనగరం అర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త

విజయనగరం పట్టణంలో శిల్పారామంను ఆనుకుని ఉన్న భూములను యథేచ్ఛగా కబ్జాకు గురవుతుంటే ప్రజాప్రతినిధు లు, అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని తెలుగుదేశంపార్టీ నాయకులు ఆరోపించారు. సోమవారం గ్రీవెన్స్లో జాయింట్ కలెక్టర్ అశోక్కు వినతిపత్రం అందజేశారు. అందుకు సంబంధిం చిన ప్రతులను కూడా ఆయనకు ఇచ్చారు. ఈ భూములు నీలయ్యమ్మ సత్రంకు చెందిన దేవదాయశాఖ భూములను కొంతమంది కబ్జా చేస్తున్నారని వాటిని దురక్రమణ నుంచి సంరక్షించే బాధ్యత అధికారులను కోరారు. ఈ ప్రభుత్వానికి దేవాదాయదర్మదాయశాఖ భూములు అన్నా, పేదవారి భూములన్నా లాక్కోనేందుకు ముందుకు రావడం అత్యంత దారుణమని కతెలిపారు. తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మిప్రసాద్, ఆల్తి బంగారుబాబు, మాజీ కౌన్సిలర్లు కోండ్రు శ్రీను, మైలపల్లి పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం -నవశకం సభను జయప్రదం చేయాలి

### మాజీ ఎమ్మెల్సీ మీసాల గీత

విజయనగరం అర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం– నవశకం కార్యక్రమం ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని విజయనగరం నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 20వతేదీన భోగాపురం మండలం పోలిపల్లి గ్రామం వద్ద యువగళం–నవశకం కార్యక్రమం ముగింపు కాబట్టి విజయనగరం నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సభకు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నారా లోకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు కాబట్టి అందువల్ల ఆయన భవిష్యత్లో ప్రజలకు ఎలాంటి హామీలు ఇస్తారో ప్రత్యక్షంగా అలకించాలని ప్రజలు పెద్దఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయనగరం మార్కెటింగ్ కమిటీ మాజీ చైర మ్న్ సైలాడ త్రినాథరావు, ఎస్.ఎన్.ఎం.రాజు, మాజీ జడ్పీటీసీ తంపల్లి రమణ పాల్గొన్నారు.

## కేక్యాన్సర్ రోగులకు దుప్పట్లు పంపిణీ



విజయనగరం అర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త

అమ్మసేవాసొసైటీ ఆధ్వర్యంలో వృద్దులకు, విభిన్న ప్రతిభావంతులకు పలువురు వ్యాధిగ్రస్తులకు, క్యానర్స ర్ రోగులకు సుమారుగా యాభై కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమం అమ్మ సేవాసొసైటీ, ఐఆర్డిఎస్ ఎన్జీఒ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్.శ్రీనివాసరావు అమ్మసేవాసొసైటీ ఎంతోమంది నిరుపేదలకు ఉపకారవేతనాలు ఇవ్వడంతో పాటు నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు. ఎంతో మంది ఈ సంస్థ ఆదర్శంగా నలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చిరస్థాయిలో నిలిచిపోతాయని కొనియాడారు. ఎంతో మంది అనాథ పిల్లలకు సేవలు అందిస్తునా ్ననని వారి చేసిన సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్రైట్స్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, స్పందన సేవా సంఘం అధ్యక్షుడు కంది వలస సురేష్, అశ్విని, పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## యువగళం బహిరంగ సభకు తరలిరావాలి : గురాన అయ్యలు



విజయనగరం అర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త

జగన్మోహన్రెడ్డి వింధ్వంస పాలనకు చమరగీతం పాడేందుకు విజయనగరం జిల్లా నుంచే సమిష్టిగా సమరశంఖం పూరించాలని జనసేన నేత గురాన అయ్యలు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జనసేన నేత పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా వస్తున్న తరుణంలో యువగళం, నవశకం బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా జనసేననేత, వీరమహిళలు తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. జిల్లా ప్రజానీకాన్ని ఈ బహిరంగ సభకు సాదారంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయోత్సవ సభ డిసెంబర్ 20వ తేదీ మద్యాహ్నం 3 గంటలు విజయనగరం జిల్లాలో పోలిపల్లిలో ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నారా చంద్రబాబు నాయుడు, నందమూరి బాలకృష్ణ, పవన్కల్యాణ్లు హాజరవుతారన్నారు.

## వైసీపీ ప్రభుత్వం ప్రజలతో ఉయ్యాల జంపాల ఆట



పార్వతీపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రజలతో ఉయ్యాల జంపాల ఆట ఆడుతన్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. సోమవారం ఆమె రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంఆ ఈమె స్థానిక అడ్డశీల వద్ద నిర్మిస్తున్న టిడ్కో గృహాలను సందర్శించారు. టిట్కో గృహాలకు 1918లో నిర్మాణం చేపట్టి 2000 సంవత్సరంలో అందించాల్సి ఉండగా ఇప్పటికి పూర్తి అవ్వకపోవడంపై ఆమె మండిపడ్డారు. టిడ్కో అధికారులు ఇళ్లను రెండు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందిస్తామని చెప్పడంతో ఆమె ఇప్పటికి కరెంటు పనులు, ప్లంబింగ్ పనులు పూర్తవ్వకుండా ఉన్న టిట్కో ఇళ్లను ఎప్పటికీ పేదలకు అందిస్తారని అధికారులపై మండిపడ్డారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని టిడ్కో గృహాలను నిర్మిసు ్తంటే ఆ గృహాలు మొత్తం రాష్ట్ర ప్రభుత్వ నిర్మించి పేదలకు ఇస్తున్నట్లు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ఎటు చూసినా అవినీతి, ఏ రంగంలో చూసి న్యాయం చేసే పరిస్థితి లేదన్నారు. ఈ పర్యటనలో రాష్ట్రంలో తమ పరిస్థితిపై అంచనాలు వేస్తూ పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యకర్తలను నడిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త నాయకులు ఇది తమ బాధ్యతగా తీసుకుని పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో వైకాపా పాలన ముగింపుతోనే అభివృద్ధి



గరివిడి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఔకాపా పాలన ముగింపుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. రాష్ట్రంలో అక్రమ పాలన సాగుతుందని ఆయన ఆక్షేపించారు. సోమవారం సాయంత్రం చీపురుపల్లి నియోజక వర్గం టీడీపీ కార్యాలయంలో నియోకజవర్గ దేశం నాయకులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. లోకేష్ యువగళం పాదయాత్రతో కార్యకర్తల్లో నూతనోత్సాహం వచ్చిందన్నారు. వైసిపి పాలన పోతేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు పాలన కోసం అన్ని వర్గాలు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ కిమిడి మృణాళిని, బూరగడ్డ కృష్ణతేజ్, నియోజకవర్గ టీడీపీ ఆయకులు పైల బలరాం, వెన్నె సన్యాసినాయుడు, దన్నాన రామచంద్రుడు, తాడ్డే సన్యాసినాయుడు, సారేపాక సురేష్, మహంతి అప్పలనాయుడు, శనపతి శ్రీనివాసరావు, గరిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై సీఎం చొరవ చూపాలి : జనసేన ఇన్చార్జి వబ్బిన

శృంగవరపుకోట, డిసెంబర్ 18, ప్రభాతవార్త



అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి సీఎం జగన్ వెంటనే చొరవ చూపాలని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వబ్బిన సత్యనారాయణ తెలిపారు. ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత ఏడు రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా సీఎం జగన్ స్పందించకపోవడం దారుణమన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని వారి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వైసిపి ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని బహిరంగ సభల్లో సీఎం జగన్ ప్రసంగాలు చేస్తారని ఇప్పుడు అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాని న్యాయ బద్దంగా కోరుతున్నా ప్రభుత్వం నుంచి కనీసం స్పందన రాకపోవడం అన్యాయమని తెలిపారు. జగన్ పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే అంగనా ్వడీల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని హామీ లు ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి రాగానే హామీలు గాలికొదిలేశారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా సమ్మె విరమించకపోతే ఉన్న అంగన్వాడీ వర్కర్లను తొలగించి కొత్తవారిని వేసుకుంటామని ప్రభుత్వం బెదిరింపు చర్యలకు పాల్పడటం ఇది ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నిత్యం సేవలందిస్తున్న అంగన్వాడీల సేవలను గుర్తించి వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే సమస్యలను పరిష్కారించే వరకు అంగన్వాడీలకు అండగా ఉంటూ జనసేన పార్టీ పోరాటం సాగిస్తుందని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వబ్బిన సత్యనారాయణ తెలిపారు.

## అంగన్వాడీ సిబ్బంది ఆర్డీవో కార్యాలయం ముట్టడికి యత్నం

గరివిడి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

అంగన్వాడీ సిబ్బంది సోమవారం చీపురుపల్లి ఆర్డీఓ కార్యాలయం ముట్టడికి యత్నించారు. కార్యాలయంకి చేరుకున్న సిబ్బంది దర్నా నిర్వహించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసి నిరసన తెలిపారు. కాగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జమ్ము ఆదినారాయణ వారికి సంఘీభావం తెలిపి ప్రభుత్వం విధానాలపై విరుచుకుపడ్డారు. అంగన్వాడీ సిబ్బంది వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్రెడి ్డ ఇచ్చిన హామీలు తుంగలోకి తొక్కారని మండిపడ్డారు. అంగన్వాడీ సిబ్బంది డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంబళ్ల గౌరునాయుడు, అంగన్వాడీ యూనియన్ నాయకులు వరలక్ష్మి పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా

బొబ్బిలి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తలు, వర్కుల సమస్యలు పై స్పందించాలని సోమవారం ఆర్డిఒ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలను పరిస్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని నంవబర్ 16వతేదీన సమ్మె నోటీసలు ఇవ్వడం జరగింది ఆనేక సార్లు ప్రభుత్వం యూనియన్లుతో చర్చలు జరిపింది అయిన సమస్యపరిస్కాం జరగలేదని సరైన హామీరానందున డిసెంబర్ 12నుండి సమ్మె చేస్తున్నాం. హాక్కులు కోసం శాంతీయుతంగా సమ్మె చేసిన మాకు ప్రభుత్వం నుంచి అనుకూలమైన ఉత్తర్వులు రాలేకదా, అంగన్వాడీ సెంటర్లును బవలవంతంగా సచివాయ ఉద్యోగులు తో తీయండం చట్టపరం మైన నేరాని వడిగట్టడమే అని వారు అన్నారు. తాళాలు పగలగొట్టడం తక్షణ మే నిలిపి వేయాలని, న్యాయమైన డిందమాడ్సు పరిస్కారం చేయాలని వారు కోరుతూ ఆర్డఇఒకు వినతి పత్రం అందజేసారు. అనంతరం గ్రోత్సెంటర్ సౌరస్త్రావద్ద మానవ హారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిఐటియూ జిల్లా అద్యక్షులు శంకరరావు, అంగన్వాడీ జిల్లా గౌరవ అద్యక్షులు వి లక్ష్మి, ప్రోజెక్టు కార్యదర్శి పి జ్యోతి, సహెచ్చ రమణమ్మ, ఎ రోజారమణిజే కామేశ్వరీ జి అరుణ,డి నాగమణి,పాల్గొన్నారు.

## చేతులు తడిపితే చాలు మక్కువలో విద్యుత్ శాఖ పనుల తీరు



మక్కువ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మక్కువ శంబర విద్యుత్ లైన్లో విద్యుత్శాఖ చేపడుతున్న పనులు తీరు విమర్శలకు తావిస్తున్నాయి. మండల కేంద్రంలోని స్థానిక పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు పాఠశాల ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభాలు మార్చిన తీరు చూస్తే ఆర్అండ్బి రోడ్డుకు సమీపానకు మార్చటం పలువుని ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. డ్యామేజ్డ్పోల్ ్స అని, విద్యుత్ తీగలు వదులుగా ఉన్నాయని దాని స్థానంలో కొత్త విద్యుత్ తీగలు స్తాంభాలు అమర్చాల్సి ఉన్నప్పఇకీ అదే స్థానంలో వేయాలన్న నిబంధనను పట్టించుకోకుండా వేరోక స్థానానికి మార్చి వేశారు. ఈ మార్పు వెనకాల పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడ్డారు అన్న ఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని అధికారులు అవినీతి కారణంగా వారి జేబులోకి వెళుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి దర్యాప్తు న్విహించాలని అవినీతి అధికారులపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## బీజేపీకి గుడ్బై చెప్పిన గద్దే బాబూరావు



విజయనగరం అర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి

సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్ల్యే గద్దే బాబూరావు బీజేపీకి రాజీనామా చేశారు. ఏ పార్టీలో చేరనున్నదీ త్వరలో ప్రకటిం చనున్నారు. ఈ విషయాలను ఆయన స్వయంగా వెల్లడించారు. సోమ వారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజాయితీగా రాజకీయాలు చేసినట్లు చెప్పు కొచా ్చరు. చీపురుపల్లి ప్రజలు ఆదరించి తనకు రెండుసారు ్లు ఎమ్మెల్ల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేసే అవకాశం కల్పించారని, వారి రుణం తీర్చుకోలేనని వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ వల్లే ్ తానీ రోజు ఈ స్థాయిలో ఉన్నా నన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు వల్లనే తనకు పదవులు వచ్చాయన్నారు. అయితే, కొన్ని అనివార్య కారణాల వలన టీడీపీని వీడి బీజేపీలో చేరాల్సి వచ్చిందన్నారు. బీజేపీలో మూడేళ్ళ పాటు పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేశానన్నారు. వ్యక్తిగత కారణాల వలన బీజేపీకి రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు. తన పోరాట పటిమ బీజేపీలో చాలా మందికి నచ్చలేదని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కాగా ఆయన మళ్ళీ టీడీపీలో చేరే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని ప్రచారం జరుగుతోంది.

## బొబ్బిలి ఎంపీపీ లక్ష్మికి ఛేంజ్మేకర్ అవార్డు

బొబ్బిలి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మహిళా సాధికారిత ,బాలికాభివృద్దిలో అడుగులు వేస్తూ అభివృద్ధి పధాన్ని కొత్త పుంతలు వేయిస్తున్న మహిళలకు ఇచ్చే ఛేంజ్ మేకర్బ ఆవార్డును బొబ్బిలి మండలాధ్యక్షురాలు శంబంగి లక్ష్మి వేణుగోపాల నాయుడుకు ఈఆవార్డును విశాఖలోని ఒక ప్రవేటు హెటల్నందు ఆదివారం రాత్రి అందజేసారు.స్త్రీ వన్ ఇండియా ప్రతినిధి మేరీ స్టెల్లామైఖేల్ చేతులు మీదుగా ఈ ఆవార్డు బహూకరించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ వరుదు కళా ్యణి, మాజీ కేంద్ర మంత్రి, వైఎస్ఆర్సిపి నాయకరాలుకిల్లి కృపా రాణి హా.రయ్యారు. ఎంపిపి శంబంగి లక్ష్మివేణుగోపాలనాయుడు మాట్లాడుతూ తనకు జరగిన ఈగౌవర వాన్ని నాయొక్క భాద్యతను మరింత పెంచారని అన్నారు.నావంతు మరిన్ని సేవలు అందించేఅందకు నావంతు కృషి చేస్తానని అమె అక్కడకువిచ్చేసిన ప్రతీ ఒక్కరకు కృతజ్ఞతలు తెలియజేసారు.



## ఆరోగ్యశ్రీపై రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం

మెంటాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రెడ్డి సన్యాసినాయుడు ఎంపిడివో, మెంటాడ సర్పంచ్ పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ సిబ్బందితో అంగన్వాడీ సెంటర్లో పూర్తి స్థాయి

మెంటాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని అంగన్వాడీ సెంటర్లు వర్కర్స్ దర్నా భాగంగా సచివాలయ సిబ్బంది విలేజ్ బుక్ పేపర్ సహాయంతో అంగన్వాడీ సెంటర్ పూర్తిస్థాయిగా తీర్చుకుని నిర్వహించడం జరిగింది. వచ్చిన బాలింతలకు గర్భిణీలకు పిల్లలకు పోషక ఆహారం అందించారు. మండల మొత్తం పూర్తిస్థాయిగా అంగన్వాడీ సెంటర్లు తెలుసుకున్నాయని ఎంపిడిఒ తెలియజేశారు.



## ఆరోగ్యశ్రీపై అవగాహన

కొత్తవలస, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ అధ్యక్షతన ఎంపిడిఒ వై.పద్మజ ఆధ్వర్యంలో వైద్యాధికారులు, సిబ్బందితో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిధిలోని వివరిస్తూ ఒక్కక్క కుటుంబానికి సంత్సరానికి 25 లక్షలు పెంచుతూ ముఖ్యమంత్రి వైఎస్సార్ జగన్మోహన్రెడ్డి ప్రారంభించారు. క్యాన్సర్ చికిత్సకి పరిమితి లేదనారు. ఆరోగ్యశ్రీపై ప్రతి ఇంటికి ఆరోగ్య కార్డు క్యూఆర్కోడ్తో కొత్త బ్రోచర్స్ విడుదల చేశారు. ఎ.ఎన్.ఎం, ఆశవర్కర్స్, ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలని తెలిపారు. ఆరోగ్య కింద 2308 కోట్ల, 30 సూపర్ స్పెషలిటీ ఆసుపత్రిరి 3280 ప్రోసీడింగ్స్తో 3600 కోట్లు, ఆరోగ్య ఆసరా కింద 500 కోట్లు ఖర్చు పెట్టి రాష్ట్రప్రజలకి ఆరోగ్య ప్రదాయనిగా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తయారు చేశామని తెలిపారు.వైద్యాధికారులు డాక్టర్ గోపాలకృష్ణ, డాక్టర్ సీతల్వర్మ, మాజీ ఎంపిపి గొరపల్లి శివ, ఎంపిహెచ్ ఈఓలు పాల్గొన్నారు.

## మీడియాది కీలక పాత్ర : వాజీ ఛానల్ ఎండి గణపతినీడ్ శ్రీనివాసరావు



విజయనగరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాది కీలకపాత్ర అని జిల్లా ఎస్పీ దీపికాపాటిల్ అన్నారు. సోమవారం వాజీచానల్ సంస్థ ప్రచురించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆమె తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారిధిగా నిలుస్తూ నాణ్యమైన, నమ్మకమైన, పారదర్శకంగా వార్త ప్రచారాలు అందించే మీడియా ఎప్పుడు సమాజంలో ప్రధాన పాత్ర పోషించి దిశ నిర్దేశం చేస్తుందన్నారు.

## సమస్య పరిష్కారంపై ధన్యవాదాలు తెలిపిన పారినాయుడు


గరుగుబిల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త



పార్వతీపురం కురుపాం ఆర్అండ్బి రహదారి పరిధిలోని తోటపల్లి పాత రెగ్యులేటర్ ఆనుకుని రహదారి మలుపులో ఉన్న కల్వర్టు గోడ నిర్మాణం చేపట్టేందుకు శనివారం ఆర్అండ్బి అధికారులు తగు చర్యలు చేపట్టారు. ఈ కల్వర్టుకు సంబంధించి కొంతమేర గోడ కూలిపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయంను ఆర్అండ్బి అధికారులు కల్వర్టు గోడ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం కల్వర్టు వద్ద గోడ నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం కల్వరు వద్ద గోడ నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని మండల ఆర్ అండ్ బి ఏఈ పెద్దింటి ప్రమీల తెలిపారు. ఇదిలా ఉండగా తమకు ఆనుమతిస్తే రక్షణగోడ మరమ్మతుల పనులు చేపడతామని జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్టు డాక్టర డి.పారినాయుడు గడచిన మూడు రోజులు క్రితం ప్రకటించారు. కల్వర్టు పనులకు సంబంధించి ఈ ప్రాంత వాసులము విరాళాలు పోగు చేసుకుని మరమ్మతుల పనులకు పూర్తి చేస్తామని ఈ సదందర్భంగా పాత్రికేయుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే పార్వతీపురం కురుపాం ఆర్.అండ్బి రహదారి పరిధిలోని తోటపల్లి పాత రెగ్యులేటర్ ఆనుకుని నిర్మాణం చేపట్టిన కల్వర్టు గోడ కూలిన విషయంపై వార్తను ప్రచురించడం జరిగింది. ప్రస్తుతం అధికారులు స్పందించి కల్వర్టు గోడ నిర్మాణం చేపట్టడంతో జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్టు డాక్టర్ పారినాయుడు దన్యవాదాలు తెలియజేశారు.

## బాలికల విద్యాప్రమాణాలపై వివక్ష చూపరాదు

గుర్ల, డిసెంబర్ 18, ప్రభాతవార్త



బాలికల విద్యాప్రమాణాలపై వివక్ష చూపరాదని ఎంపిపి త్రినిధి పొట్నూనరు సన్యాసినాయుడు తెలిపారు. జండర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎపిఎం నారాయణరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నినాదాలు తీశారు. ఈ సందర్భంగా సన్యాసినాయుడు మాట్లాడుతూ చదువు మానేసిన బాలికల చదువు మానేయడానికి గల కారణాలు తెలుసుకుని వారు చదివే విధంగా అవగాహన కలిగించాలని అన్నారు. తల్లిదండ్రులకు బాల బాలికలు సమానమే అని విద్య ప్రాముఖ్యత, విద్య వల్ల వారి జీవితంలో కలిగే అభివృద్ధి వివరించాలని కోరారు. ఎంపిడిఒ కల్యాణి మాట్లాడుతూ విద్య లేకపోతే బాలికలు జీవితంలో ఎన్నో అవకాశాలు కోల్పోవడం జరుగుతుందని అన్నారు. బాల్య వివాహాలు, జెండర్ అధారిత హింస, రక్తహీనత తదితర వాటపైన విఒఎ,విఒలు డ్వాక్రా సమావేశాల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్డి గాయత్రి ఎపిఎంలు నారాయణరావు, భారతి, నాయుడు ఏపిఓ కామేష్, సిసిలు పాల్గొన్నారు.

# తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు: నాని

నాని తాజా చిత్రం హాయ్ నాన్న మంచి బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందింది.. ఈచిత్రంతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.మృణాల్ ఠాకూర్ హీరోయిన్.. బేబి కియారా కీలకపాత్రలో నటించింది.. డిసెంబర్ 7న విడుదలైన అన్నివర్గాల నుంచి ప్రశంసలు అందుకుంది. ఈనేపథ్యంలో యూనిట్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్ జరిపింది... నాని మాట్లాడుతూ, ఇది చాలా స్పెషల్ ఫిల్మ్ అని అన్నారు. ఈచిత్రాన్ని ఇంత మంచిగా ఆదరించిన తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు అని తెలిపారు. టీం



అంతా కష్టపడి పనిచేసిందన్నారు.. తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ జర్నీ ఇంత అద్భుతంగా మొదలైనందుకు థాంక్స్ అన్నారు. నిర్మాత విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ, శౌర్య కథ చెప్పినపుడే ఏడ్పించాడని అన్నారు. చాలా ఎమోషనల్ అయ్యానని అన్నారు. నానిగారు వెంటనే ఓకేచేశారని తెలిపారు. ఆయనకు ధన్యవాదాలు అని తెలిపారు. దర్శకుడు శౌర్యువ్ మాట్లాడూత, మంచి హాయ్‌నాన్నలో భాగం కావటం ఆనందంగా ఉందన్నారు. నానిగారి వలనే ఇంత పెద్ద విజయం సాధ్యపడిందన్నారు. కార్యక్రమంలో ప్రియదర్శి, బేబీ కియారా, హేషం అబ్దుల్ తదితరులు మాట్లాడారు.

# రవితేజ 'ఈగల్' రిలీజ్ డేట్

మాస్‌మహారాజా రవితేజ, యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఈగల్.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కుతోంది.. చిత్రం వచ్చేఏడాదిలో విడుదల కానుంది.. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.. టీజర్ విడుదల తర్వాత ఇటీవల విడుదలచేసిన ఈగల్ ఊరమాస్ ఆంథమ్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. ఈసినిమాలో



రవితేజ మల్టి పుల్ షేడ్స్ ఉన్న పాత్రలో అలరించను న్నారు. అనుపమ పరమేశ్వర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. కావ్యథాపర్ మరో కథానాయిక.. నవదీప్, మధుబాల ఇతర పాత్రల్లో కన్పించనున్నారు.. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. దావ్ జాంద్ సంగీతం అందిస్తున్నారు. 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదల కానుంది.


# 'వాట్ ది ఫిష్'



నిహారిక కొణిదెల, వాట్ ది ఫిష్‌తో కమర్షియల్ కమ్ బ్యాక్ ఇస్తున్నారు.. ఇందులో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. వరుణ్ కోరుకొండ ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది.. సిక్స్ సినిమాస్‌పై విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని పాన్ ఇండియాతోపాటు ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు ప్లాన్‌చేస్తున్నారు. ఫస్ట్‌లుక్‌లో నిహారిక చాలా స్టైల్‌గా నడుస్తూ కన్పించింది. ఎలిగెంట్ అవతార్‌లో మెరిసే వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. యాక్షన్, డ్రివెన్ పాత్రలో ఆమె పాత్ర ప్రేక్షకులను అద్భుతంగా అలరించబోతుందని దర్శకుడు తెలిపారు. శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తున్నారు.

# వ్యవసాయ పట్టభద్రుడి ప్రేమకథ

ఆర్‌పిఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రాగుల ప్రసాదరావు, నిర్మాణ సారథ్యంలో వేణు గుడిపెల్లి దర్శకత్వం వహించిన యువరైతు స్వతంత్ర సినిమాలోని పాటను ప్రముఖ దర్శకుడు జాగర్లమూడి క్రిష్ తన ఫస్ట్ ఫ్రేం ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణ సంస్థలో మధుర ఆడియో ద్వారా విడుదల చేశారు.. ప్రభాకర్ దమ్ము సంగీత దర్శకత్వం వహించారు..క్రిష్ మాట్లాడుతూ, రైతుకి కన్న తల్లి, నేల తల్లి ఇద్దరూ ఒకటే అన్నారు . ఈపాట చాలా బాగుందని అభినందించారు.



వ్యవసాయ పట్టభద్రుడి అందమైన హృద్యమైన ప్రేమ కథని, వ్యవసాయాన్ని జోడించి తీసిన చిత్రమన్నారు. కార్యక్రమంలో నిర్మాత రాగుల ప్రసాదరావు, సంగీత దర్శకుడు ప్రభాకర్ తదితరులు మాట్లాడుతూ, ఇందులోని భావోద్వేగాలు అద్భుతమని, ప్రకృతికి దగ్గరగా తీసుకెళ్లే చిత్రమన్నారు.




# ఆచితూచి అడుగులు

స్టార్ భామ శ్రుతిహాసన్...మళ్లీ తన కెరీర్‌పై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది.. అందుకు ఆమె మానసికంగా కూడ ధృడపడిందని సమాచారం... అన్ని విషయాల్లోనూ ఆచితూచి అడుగులు వేస్తోంది.. అంతేకాకుండా గతంలో మాదిరిగా కాకుండా మీడియాకు దొరక్కుండా ఉంటోందని అంటున్నారు. అవసరమైతే తప్ప అన్ని సందర్భాల్లోనూ మీడియా ముందుకు తీసుకురావటం లేదు.అంతేకాదు వ్యక్తిగత ఫొటోలు షేర్ చేయటం కూడ తగ్గించేసింది... ఏంచేసినా అన్నిటిని రహస్యంగా దాచేస్తోందని అంటున్నారు. వృత్తి, కెరీర్‌పరంగా కూడ అతే జాగ్రత్తలు తీసుకుంటోంది..

# 'డెవిల్' నుంచి 'దూరమే తీరమై..' లిరికల్ సాంగ్

డిఫరెంట్ మూవీస్‌తో తనదైన శైలిలో గుర్తింపు సంపాదించుకున్న హీరో నందమూరి కళ్యాణ్ రామ్.. తాజా చిత్రం డెవిల్.. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేకన నామా దర్శక,నిర్మాతగా ఈసినిమాను రూపొందించారు.. డిసెంబర్ 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఇదొక పీరియడ్ డ్రామా .బ్రిటీషువారు ఇండియాను పరిపాలించిన కాలానికి సంబంధించిన కథతో



తెరకెక్కిన సినిమా కావటంతో నాటి పరిస్థితులను ఆవిష్కరించేలా భారీగా సినిమాను చిత్రీకరించారు.. డెవిల్ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్, పాటలు, టీజర్ ఆకట్టుకున్నాయి.. ఈనేపథ్యంలో సోమవారం మేకర్స్ ఈమూవీనుంచి దూరమే తీరమై. అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. సమీర భరద్వాజ్ ఈపాటను రాసి పాడటం విశేషం.. అభిషేకన పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తూ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు.

# రావు రమేష్ 'మారుతినగర్ సుబ్రమణ్యం'

రావు రమేష్...తెలుగు ప్రేక్షకుల కు పరిచయం అవసరం లేని పేరు. తండ్రి దివంగత రావుగోపాలరావుకు తగ్గ తనయుడిగా, తనదైన డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల ను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఇపుడు ఓ సినిమాలో ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.. ఆయన టైటిల్ పాత్రలో పిబిఆర్ సినిమాస్, లోకమాత్రమే సినిమాటిక్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం మారుతినగర్



సుబ్రమణ్యం..నటి ఇంద్రజ కీలకపాత్రధారి, లక్ష్మణ్ కావ్య దర్శకుడు.. ఈసంద˘ర్భంగా ఆయన మాట్లాడుతూ, రావు రమేష్ గారిని ఇప్పటివరకు చూసిన దానికన్నా పదిరెట్లు ఎక్కువ ఎంటర్‌టైన్ క్యారెక్టర్‌లో కన్పిస్తారన్నారు. చిత్రీకరణ పరవంగా ఆయన ఎంతో సహాయం చేశార న్నారు. తెలుగు ప్రేక్షకులకు ఈచిత్రం ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, హైదరాబాద్ పరిసన ప్రాంతాల్లో షూటింగ్ చేశామన్నారు..

# 'సలార్ సీజ్‌ఫైర్' రిలీజ్ ట్రైలర్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ సలార్ పార్ట్1 సీజ్ ఫైర్..ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందింది.. ఈచిత్రం డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.. సోమవారం ఏకర్స్ ఈ మూవీ నుంచి రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. ఇద్దరు పిల్లల మధ్య స్నేహం, వారు పెరిగి పెద్దయిన తర్వాత కాన్సార్ ప్రాంతానికి రాజు కావాలనుకున్న వాడిపై శత్రువులు దాడిచేస్తే




తన స్నేహితుడి కోసంప్రాణాలు పణంగా పెట్టి పోరాటం చేసే మరో స్నేహితుడు దేవా కథే.. సలార్ సీజ్‌ఫైర్. అని తెలుస్తోంది. ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. విడుదలైన ట్రైలర్, టీజర్, సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. యాక్షన్ సినిమాగానే కాకుండా ఎమోషనల్ కంటెంట్ ఉంటుందని తెలుస్తోంది. నవంబర్ 22న విడుదల కానుంది.

# యదార్ధ సంఘటనల 'ఆపరేషన్ వాలెంటైన్'

సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్ గత ఏడాది విడుదలైన విజయవంతమైన చిత్రం మేజర్ ..తర్వాత మరో దేశభక్తి చిత్రం ఆపరేషన్ వాలెంటైన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, మానుషీ చిల్లర్ జంటగా నటిస్తున్నారు.. ఈచిత్రం మోషన్ టీజర్ గతవారం విడుదలైంది.. ప్రేక్షకుల ఉత్సాహాన్ని రెట్టింపుచేస్తూ సోమవారం ది ఫస్ట్ స్ట్రైక్ టీజర్‌ను విడుదల చేశారు.. శక్తి ప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహిస్తున్నారు. హీరో వరుణ్‌తేజ్ కొన్ని పవర్‌ఫుల్ డైలాగులతోపాటు అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. ఈ సినిమా కథ మన వైమానిక దళ హీరోల ధైర్యసాహ సాలు, దేశాన్ని రక్షించటంలో వారు ఎదుర్కొనే సవాళ్ల నేపథ్యంలో ఉంటుంది.. నిజమైన సంఘటనల నుంచి ప్రేరణ పొంది ఆపరేషన్ వాలెంటైన్ రూపొం దుతోంది.. ఈ చిత్రం వచ్చేఏడాది ఫిబ్రవరి 16న తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# అరాచకంగా ఉండే 'రాచరికం'

చిల్ బ్రోస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ ఈశ్వర్ నిర్మిస్తున్నచిత్రం రాచరికం.. విజయ్ శంకర్ హీరోగా అప్సరారాణి హీరోయిన్‌గా రాబోతున్న ఈ మూవీకి సురేష్‌లంకలపల్లి కథ, కథనం అందిస్తూ దర్శకత్వం వహిస్తునానరు. తాజాగా ఈసినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. తొలిసన్నివేశానికి నిర్మాత రాజ్‌కందుకూరి క్లాప్ ఇచ్చారు. నిర్మాత డిఎస్ రావు




కెమెరా స్విచ్చాన్‌చేశారు. నిర్మాత ఈశ్వర్ స్క్రిప్టును అందజేశారు. వెంగి సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు మాట్లాడుతూ, రాచరికం అనే సినిమా.. గ్లింప్స్‌కు మంచి స్పందన వస్తోందన్నారు. సహకరించిన టీంకు థాంక్స్ అన్నారు.. నిర్మాత ఈశ్వర్ మాట్లాడుతూ, దర్శకుడు సురేష్‌తో ఆరునెలలుగా ప్రయాణం చేశానని, సినిమా అద్భుతంగా వస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో విజయ్ శంకర్, అప్సరా రాణి, ప్రాచీ థాకర్, విజయ రామరాజు మాట్లాడారు.

# 'పిండం' విజయోత్సవం

ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం పిండం.. సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అయ్యారు. అవసరాల శ్రీనివాస్, ఈశ్వరీరావు ముఖ్యపాత్రల్లో నటించారు. ఈనెల 15న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటూ హిట్ టాక్ తెచ్చుకుంది.. ఈనేపథ్యలో యూనిట్ సోమవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో విజయోత్స వ సభను జరిపారు. హీరో శ్రీరామ్ మాట్లాడుతూ, నిజాయితీగా పనిచేస్తే దాన్ని గెలిపిస్తారనే నమ్మకాన్ని మరోసారి అందించారన్నారు. 15ఏళ్ల తర్వాత తనకు సోలో విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు సాయికిరణ్ దైదా, నటుడు రవివర్మ, రచయిత కవి సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.



## బొడ్లపాడులో సీసీ రహదారిని ప్రారంభించిన ఎమ్మెల్యే



వీరఘట్టం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని రేగులపాడు సచివాలయం పరిధిలో బొడ్లపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నిధుల ద్వారా సుమారు 5 లక్షల రూపాయల అంచనా విలువతో 113 మీటర్ల సీసీ రోడ్డును నిర్మించారు. ఈ సీసీ రహదారిని సోమవారం ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రతినిదులైన తమను నేరుగా ప్రజల వద్దకు పంపించి ఇంకేమైనా కష్టాలు ఉన్నాయా, సమస్యలు ఉన్నాయా తెలుసుకుని పరిష్కారానికి నాందిగా గడపగడపకు మన ప్రభుత్వం ఎంతగానో ఉపయోగడపడుతుందని అన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా మునుపెన్నడూ లేని విధంగా రూపొందించిన ఈ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి సచివాలయానికి 20 నుంచి 40 లక్షలు కేటాయిస్తూ ఆ నిధుల ద్వారా సచివాలయ పరిధిలో గల సమస్యలు పరిష్కారం అయ్యేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, వైస్ ఎంపీపీ పత్రి విజయకుమారి, స్థానిక సర్పంచ్ మెరుగుల భవాని, చంద్రమౌళేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ జి.రవి, డీఈ డి.లోకనాధం,పొన్నాడ రాజు, బి.స్వామినాయుడు, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ శిలాఫలకం ధ్వంసం



ఆముదాలవలస, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని కట్యాచార్యులపేట గ్రామపంచాయ తీ హనుమంతుపురం గ్రామానికి వెళ్లే పంచా యతీరాజ్ రోడ్డు నిర్మాణం కోసం చేసిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి ధ్వంసం చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. చీమలవలస ఆర్అండ్‌బి రోడ్డు నుంచి హను మంతుపురం గ్రామానికి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు 1.8 కిలోమీటర్ల పరిధిలో రూ.90 లక్షల వ్యయంతో సీసీ రోడ్డును నిర్మించేందుకు ఆరు నెలల క్రితం శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేశారు. మరో వారం రోజుల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు శిలాఫలకాన్ని ధ్వంసం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వంపై నిందలు చేయడానికి ఇలాంటి పనులు కొందరు వ్యక్తులు చేస్తున్నారని స్థానిక సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు తెలిపారు. శిలాఫలకం ధ్వంసం చేసి అభివృద్ధిని అడ్డుకోలేరన్నారు. హనుమంతుపురం గ్రామానికి గ్రావెల్ రోడ్డును, ప్రస్తుతం వైఎస్సార్ సీపీ హయాంలో సీసీ రోడ్డును వేసేందుకు స్పీకర్ ఎంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

## చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థి ప్రతిభ



పాతపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

రత్నం ఫౌండేషన్ ఆఫ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో పాతపట్నం మండలంలోని సవర సిద్ధమనుగు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సవర గణేష్ జాతీయ స్థాయిలో అవార్డు సాధించాడు. ఈ పోటీల్లో పలు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. గిరిజన సంస్కృతిపై గణేష్ వేసిన చిత్రం బంగారు పతకం సాధించింది. గణేష్‌కు బంగారు పతకం, ప్రశంసాపత్రం హెచ్ఎంటి అన్నాజీరావు అందజేశారు. గణేష్‌కు హెచ్ఎం, ఉపాధ్యాయులు టి.అబ్బాయి, ఎన్.రాజు, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

## పేద గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



పాతపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా 4వ రోజు ఎల్.ఎన్.పేటలోని చొర్లంగిపంచాయతీ జమ్మాయిగూడ, కొత్తవలస, కొత్తగూడ, గోలుకుప్ప గ్రామాల్లోని పేద గిరిజనులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. లోతుగడ్డ తులసి వరప్రసాదరావు మాట్లాడుతూ గిరిజనులు పోడు పట్టాలకి హక్కు కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని గిరిజనుల పట్ల ఎంతో అప్యాయత గల ముఖ్యమంత్రి జగనన్నే అని తులసి వరప్రసాదరావు అన్నారు. అందుకే ఇటువంటి ముఖ్యమంత్రి ఇలాంటి పుట్టినరోజులు మళ్లీమళ్లీ చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బచ్చల చిన్నయ్య, నీటి సంఘం మాజీ వైస్ చైర్మన్ సారిపల్లి గణపతిరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతాడ రాము, బొడ్డేపల్లి సన్యాసిరావు, పల్లి వెంకటరావు, కొమన పల్లి విశ్వనాథం, సవర ఆనపయ్య, కోయిలాపు సంజీవరావు, పడాల వెంకటకృష్ణ, రేగాన తిరుపతిరావు, టొంపల గోపి, దోర్నాన ఎందునాయుడు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎంపీ రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు



పాతపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఎంజీఆర్ క్యాంప్ కార్యాలయంలో శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలను ఎంజీఆర్ శ్రేణులు ఘనంగా జరిపారు. అన్ని కార్యాలయాల్లో కేక్ కట్ చేస్తూ ఎంపీ రామ్మోహన్‌నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంజీఆర్ శ్రేణులు మాట్లాడుతూ ప్రశ్నించే గళ ధైర్యానికి నిలువెత్తు రూపం, తండ్రికి తగ్గ తనయుడు, సిక్కోలు ముద్దుబిడ్డగా పేరు గాంచిన యువకెరటం ఎంపీ రామ్మోహన్‌నాయుడు అని అన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో పది కాలాలపాటు ప్రజలకు మరింత చేరువై తన సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎంజీఆర్ శ్రేణులు తెలుగుదేశం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లు రవీంద్రను కలిసిన ఎంజీఆర్



పాతపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మచిలీపట్నం ఇన్‌చార్జ్ కొల్లు రవీంద్రను శ్రీకాకుళం జిల్లా కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు మర్యాద పూర్వకంగా కలిశారు.

## పెన్‌డౌన్‌తో నిరసన తెలిపిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



పాతపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర, జిల్లా సమగ్ర శిక్ష జెఎసి పిలుపు మేరకు మా డిమాండ్ల సాధన కోసం (ఉద్యోగ భద్రత, పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేయాలని) సోమవారం ఆముదాలవలస ఎంఆర్‌సి ఎదుట రెండవ రోజు సమగ్ర శిక్ష ఉద్యోగులు పెన్‌డౌన్ చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి నరసింగరావు, ఎం.వి.రమణ, శ్రీను, శైలజ, జ్యోతి, చంద్రకళ, ధనలక్ష్మి, శ్రీను, ప్రసాద్, ముత్యాలరావు, వరహాలనాయుడు పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె తప్పదు



టెక్కలి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె పోరాటం కొనసాగుతుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సుధ అన్నారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాడ్యూటీ అమలు చేయాలని, సమస్యలు పరిష్కారం చేయాలని కోరతూ డిసెంబర్ 12 నుంచి నిరవధిక సమ్మె చేపట్టిన అంగన్వాడీలు. సోమవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో పెద్దఎత్తున టెక్కలిలో ప్రదర్శన, సబ్‌కలెక్టర్ ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం టెక్కలి సబ్ కలెక్టర్ నూరల్ కమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.ఈశ్వరరావు, జిల్లా నాయకులు నంబూరు షన్ముఖరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొల్లి ఎల్లయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు బి.ఆదిలక్ష్మి, బి.రమణమ్మ, కె.కొండమ్మ, ఎస్.విమల, బి.సింహాచలం, సిహెచ్.ఇందిర, ఎస్.విమల, డి.లలిత, ఎస్.ఆశాలత, బి.జయ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ జన్మదిన వేడుకలు



టెక్కలి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదినం సందర్భంగా టెక్కలి పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, హనుమంతు రామకృష్ణ, చాపర గణపతిరావు, మామిడి రాము, మట్టా పురుషోత్తం, సుందరమ్మ, ఇప్పిలి జగదీష్, టెక్కలి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో మెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమం



టెక్కలి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

టెక్కలి ఎంపీడీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమం ద్వారా 10 లక్షల నుంచి 25 లక్షల ఆరోగ్యశ్రీ పరిధిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించే కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఎంపీడీఓ, ఎంపీపీ ఆట్ల సరోజినమ్మ, వైస్ ఎంపీపీ మన్నెల కిషోర్, మండల జెసిఎస్ కన్వీనర్ చిగురుపల్లి మోహనరావు, వైద్యాధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## కొత్త హెయిర్ ఆయిల్ సంపూర్ణను విడుదల చేసిన పారాచూట్ అడ్వాన్స్‌డ్

టెక్కలి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మారికో లిమిటెడ్ ప్రీమియం హెయిర్ న్యూరిష్‌మెంట్ బ్రాండ్ అయిన పారాచూట్ అడ్వాన్స్‌డ్ కేశ సంరక్షణలో సరికొత్త ఆవిష్కరణ పారాచూట్ అడ్వాన్స్‌డ్ సంపూర్ణ హెయిర్ ఆయిల్‌ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు తీసుకు వస్తుంది. పారాచూట్ అడ్వాన్స్‌డ్ సంపూర్ణ కోకోనట్ హెయిర్ ఆయిల్ వినియోగదారులకు ఒత్తైన, పొడవాటి, నల్లని జుట్టును అందించడంలో తిరుగులేని పరిష్కారాన్ని అందించడం ద్వారా శిరోజ సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకు రావడానికి సిద్ధంగా ఉంది. ఈ తరహాలో మొట్టమొదటి రకం ఉత్పత్తి కొబ్బరి విశ్వసనీయమైన మంచితనాన్ని ఐదు ప్రత్యేక మూలికలు, ఉసిరి, మందార, అలోవెరా, మెంతి మరియు కరివేపాకు వంటి సుసంపన్నమైన లక్షణాలతో మిళితం చేస్తుంది. ఇది మీ శిరోజాలకు అదనపు సంరక్షణని అందిస్తుంది.

## పెన్‌డౌన్ చేసి నిరసన తెలిపిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

ఆముదాలవలస, డిసెంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర, జిల్లా సమగ్ర శిక్ష జెఎసి పిలుపు మేరకు సోమవారం మా డిమాండ్ల సాధన కోసం (ఉద్యోగ భద్రత, పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేయాలని) ఆమదాలవలస ఎంఆర్‌సి ఎదుట రెండ రోజు పెన్‌డౌన్ చేసి నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు. బొడ్డేపల్లి నరసింగరావు, ఎం.వి. రమణ, శ్రీను, శైలజ, జ్యోతి, చంద్రకళ, ధనలక్ష్మి, శ్రీను, ప్రసాద్, ముత్యాలరావు, వరహాలనాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు



ఆముదాలవలస, డిసెంబర్ 18, ప్రభాతవార్త

టీడీపీ నాయకుడు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలను రాష్ట్ర టీడీపీ బీసీ సంఘం ఉపాధ్యక్షుడు బోర గోవిందరావు, పార్టీ సీనియర్ నాయకుడు బి.వి.రమణమూర్తి (కొండబాబు) ఆ పార్టీ శ్రేణులు ఆముదాలవలసలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రైల్వే సర్క్యులేట్ ప్రాంతంలో ప్రత్యేకంగా టెంట్ వేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. జననేతకు జేజేలు పలుకుతూ ఎర్రన్నాయుడు ఆశయ సాధనలో ముందుకు సాగుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. టీడీపీ జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు నాగళ్ల మురళి యాదవ్, మాజీ తెలకల కార్పోరేషన్ డైరెక్టర్ ఇంజిరాపు విశ్వనాథం, ఎన్ని శ్రీదేవి, షేక్ సలాం మాలిక్, దవల అప్పలనాయుడు, బగాది భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీలో అతిపెద్ద మైలురాయి

### రూ.25లక్షల వరకు ఉచిత వైద్యం -1.48 కోట్ల కుటుంబాలకు, 4.25 కోట్ల మందికి లబ్ధి -కొత్త ఫీచర్లతో ఆరోగ్యశ్రీ ప్రారంభించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి



శ్రీకాకుళం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద చికిత్సల వ్యయ పరిమితిని రూ.25లక్షలకు పెంచుతూ తీసుకున్న చారిత్రాత్మక కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. 4.25 కోట్ల మందికి మెరుగైన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీతో పాటు లబ్ధిదారులకు దిక్సూచిలా పని చేసే ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతి ఒక్కరి సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించే కార్యక్రమం. అలాగే ఉచితంగా వైద్యం ఎలా చేయించుకోవాలి, ఎక్కడకు వెళ్లాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలి అనే సందేహాలన్నింటిని వివరంగా ప్రతి ఇంటిలోనూ వివరించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికి పంపిణీతో పాటు ప్రతి ఇంటిలో కనీసం ఒకరికి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ అయ్యేలా ఎఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, మహిళా పోలీసులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పని చేస్తారని తద్వారా 1.48కోట్ల కుటుంబాలకు, 4.25 కోట్ల మంది లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ సేవలపై విస్తృతంగా పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

### కొత్త ఫీచర్లతో మెరుగైన ఆరోగ్యశ్రీ కార్డులు...

ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్, లబ్ధిదారుని ఫోటో, కుటుంబ యజమాని పేరు, ఫోన్ నెంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో పొందుపర్చిన లబ్ధిదారుని ఆరోగ్య వివరాలు ఉంటాయన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులో పొందుపర్చిన క్యూఆర్‌కోడ్‌తో లాగిన్ అవ్వడం ద్వారా రోగి చేయించుకునే వ్యాధి నిర్ధారణ పరీక్షలు, తీసుకుంటున్న వైద్యం, చికిత్సలు, డాక్టరు సిఫార్సులు, సమీపంలోని ఆసుపత్రులు, ఆ ఆసుపత్రులకు చేరేందుకు గూగుల్ మ్యాప్స్ ద్వారా అనుసంధానించబడిన మార్గాలు, ఆరోగ్యమిత్ర కాంటాక్ట్ నెంబర్లు తెలుసుకునే వెసులుబాటు, తద్వారా రోగి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లకు, సిబ్బందికి పూర్తి అవగాహన, మెరుగైన ఉచిత వైద్యం అందించేందుకు మార్గం సులభతరమవుతుందని చెప్పారు.

### వైఎస్సార్ ఆరోగ్య ఆసరా....

దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకున్న రోగి పూర్తిగా కోలుకుని తిరిగి పనుల్లోకి వెళ్లే వరకు వారి జీవనోపాధికి ఎలాంటి లోటు లేకుండా రోజుకు రూ.225ల చొప్పున నెలకు 5వేలు, రెండు నెలలైతే రూ.10వేలు అలా ఎన్ని రోజులైనా డాక్టర్ల సూచన మేరకు ఆరోగ్య ఆసరా అందిస్తూ దేశానికే ఆదర్శంగా తమ ప్రభుత్వం నిలిచిందని, ఇప్పటి వరకు 25,27,870 మందికి డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా కింద ఏడాదికి రూ.4,100 కోట్లకు పైగా జగనన్న ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. క్యాన్సర్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులకు ఎలాంటి పరిమితులు లేకుండా నాలుగున్నర సంవత్సరాల కాలంలో వీటి మీద రూ.1,897 కోట్లు వ్యయం చేయడంతో పాటు వైద్యం కోసం ఏ పేదవాడు అప్పులు పాలు కాకూడదనే వైద్య రంగంలో సంస్కరణలపై ఈ 55 నెలల్లో జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న మొత్తం వ్యయం దాదాపు రూ.32,279కోట్లని సగర్వంగా తెలియజేస్తున్నట్లు చెప్పారు. జిల్లాస్థాయి కార్యక్రమంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి శాసనసభాపతి తమ్మినేని సీతారాం, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, జిల్లా ఎస్పి జి.ఆర్.రాధిక, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, ఆరోగ్యశ్రీ సమన్వయ కర్త పి.ప్రకాశరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. పలువురికి ఆరోగ్యశ్రీ స్మార్ట్‌కార్డులను అందజేశారు.

## వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం



ఇచ్ఛాపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

బెల్లుపడ శివానందగిరిపై సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్ర హ్మణ్యస్వామి కళ్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. త్రినాధస్వామి ఆలయ యువజన సేవాసంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సుమారు 300 జంటలు కళ్యాణోత్సవంలో పాల్గొన్నాయి. అంతకు ముందు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో కూడా సుబ్రహ్మణ్య స్వామి షష్టి కళ్యాణం, తిరువీధి నిర్వహించారు. ఆలయ ఆవరణలో గల ఉపాలయంలో పూజలు నిర్వహించారు.

## అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించండి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఈ నెల 12 నుంచి అంగన్వాడీలు చేపడుతున్న సమ్మెలో భాగంగా డిమాండ్లు పరిష్కరించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కేశుపురం ఎంపీటీసీ మాసుపత్రి చక్రవర్తిరెడ్డి కోరారు. ఈ మేరకు తహశీల్దార్ మీనాదేవికి వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, మినీ అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సచివాలయం సిబ్బందికి కేంద్రాల పనితీరు అప్పగించడం సమంజసం కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ అలీంఖాన్, ఈరోతు యుగంధర్, ఈరోతు వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పరిమితి రూ.25 లక్షలకు పెంపు పట్ల హర్షం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



ఆరోగ్యశ్రీ పథకం కార్డు పరిమితిని 25లక్షల రూపాయలకు పెంచడం పట్ల వైఎస్సార్ సీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్, వైస్‌చైర్‌పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాభాల స్వర్ణమణి, పట్టణ పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, బచ్చు జగన్, చిడిపోతు జగన్, నీలాపు ఢిల్లీ, సాలిన ఢిల్లీ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

25 Glorious years



## 21వ వార్డులో బోర్‌ప్లాట్‌ఫారం నిర్మాణం



ఇచ్ఛాపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 21వ వార్డు గొల్లవీధిలో బోరు ప్లాట్‌ఫారం నిర్మించారు. కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ల జయదేవ్ బోరు చుట్టు ప్లాట్‌పారం లేకపోవడంతో వాడుక నీరు రోడ్లపైకి వచ్చి ఇబ్బంది పడుతుండడంతో ప్లాట్‌పారంను నిర్మించారు.

## యువగళం విజయవంతం చేయండి

వీరఘట్టం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

యువగళం ముగింపు సభను విజయవంతం చేయాలని టీడీపీ పార్టీ రాష్ట్ర అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ పిలుపునిచ్చారు. వారు సోమవారం మండలంలోని ఎం.రాజపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జయకృష్ణ, చెల్లుబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ యువగళం ముగింపు సభ విజయవంతం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి పంచాయతీ పరిధిలో గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గొట్టుముక్కల కోటేశ్వరరావు, వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్‌భాస్కర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి చింత ఉమామహేశ్వరరావు, టిఎన్‌టియుసి అధ్యక్షులు నివర్తి శశి భూషణరావు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం పదిలం



వీరఘట్టం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చే ఉత్పత్తులతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎంపీపీ దమల పాటి వెంకటరమణనాయుడు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం మండల యాంకర్ మరడాన మారుతి సింహాచలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన మరియు విక్రయాలు స్టాల్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మనం రసాయన ఎరువులతో తయరు చేసిన కూరగాయల్ని ఉపయోగించడంతో రోగాలు పోటీ పడి మరీ వస్తున్నాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే కూరగాయలు తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆయన అన్నారు. యాంకర్ మారుతి సింహాచలం మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే కూరగాయలను మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించడమే కాకుండా విక్రయించడం కూడా జరుగుతుందని ఆయన అన్నారు. తక్కువ రేట్లుకే ఆరోగ్యకరమైన కూరగాయలు లభిస్తాయని ఆయన గుర్తు చేశారు. అక్కడ ప్రదర్శించిన కూరగాయలు పోటీపడి మరి కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వై.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అవసరం



బూర్జ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని బూర్జ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.తవిటినాయుడు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. మండలంలోని ఓ.వి.పేట ఆదర్శ పాఠశాల, కొల్లివలస కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, అంబేద్కర్ గురుకుల పాఠశాల, బూర్జ కెకె రాజపురం, తోటవాడ, ఉప్పినవలస, మామిడివలస, పాలవలస, గుత్తావల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి 8,9, 10 తరగతుల విద్యార్థులు ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొని అద్భుతంగా ప్రదర్శించారు. వీరిలో ఒనిపేట హైస్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థి బి.లాలూప్రసాద్ ప్రదర్శించిన వ్యవసాయానికి సంబంధించిన మల్టీపర్పస్ ప్రాజెక్ట్ ప్రథమ స్థానాన్ని సాధించి జిల్లాస్థాయిపోటీలకు ఎంపికైంది. ఈ విద్యార్థిని తీర్చిదిద్దిన సైన్స్ ఉపాధ్యాయులు ఏ.కృష్ణకు విద్యార్థి లలూ ప్రసాద్‌కు అధికారులు అభినందించారు. ఎంఈఓలు శ్యాంసుందర్, బొడ్డేపల్లి రామకృష్ణ, బూర్జ హైస్కూల్ హెచ్ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న సమస్యలకు విద్యార్థి దశ నుంచే పరిష్కార మార్గాలకు ఆలోచన చేయాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రదర్శనలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. పోటీతత్వం పెరిగి ఒకరిని మించి ఒకరు ప్రదర్శనలు చేయగలిగారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



కోటబొమ్మాళి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినం పురస్కరించుకుని మండలంలోని కురుడు గ్రామంలో శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయంలో ఆ పంచాయతీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్‌ను కోసి అందరికీ పంచిపెట్టారు. అలాగే రామయ్యపేట, కురుడు గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు తదితర సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాళ్ల ఆదినారాయణ (చిన్ని), టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, గంగు సుదర్శనరావు, చింతల సింహాచలం. బోర అప్పారావు, శశిభూషణరావు, వాన భాస్కరరావు, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఘనంగా రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు



కోటబొమ్మాళి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదినం పురస్కరించుకుని స్థానిక ఎన్‌టిఆర్ భవన్‌లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కొత్తమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేక్‌ను కోసి అందరికీ పంచిపెట్టారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే ప్రాంగణంలో ఉన్న స్వర్గీయ ఎన్‌టిఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అన్న క్యాంటీన్ ద్వారా ప్రత్యేక ఆహార పదార్థాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, టెక్కలి నియోజకవర్గం, తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, గొండు లక్ష్మణరావు, కోరాడ పెదగోవింద, చిన్న గోవింద, ఎస్.రామ్‌కుమార్, సిమ్మ సింహాచలం, లొట్టి రాహుల్, తంగుడు సునీల్‌తో పాటు మహిళా నాయకులు బాడాన రమణమ్మ, దేవాది సింహాద్రి, బెండి అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

## సమన్యాయం అందరికీ అందేలా చూడాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 18, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ లక్ష్యమైన సమన్యాయం అందరికీ అందేలా చూడాలని స్థానిక కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయసేవాసంఘం కోటబొమ్మాళి అధ్యక్షులు బి.ఎం.ఆర్. ప్రసన్నలత అన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజల హక్కుల దినోత్సవం పురస్కరించుకుని కొత్తపేటలోని విక్టరీ ప్రైవేటు జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినప్పటికీ ఇంకా వెనుకబడిన వారు ఉన్నారంటే అది ఆలోచించి ప్రజలందరూ సమానస్థాయిలో జీవనాన్ని గడిపేలా చూడాలన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మరియు ప్రతి ఒక్కరు ఇంకొకరికి సహాయం అందించడం ద్వారా దీనిని సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలు కాకూడదన్నారు. ఏదైనా ఔషదం అతిగా తీసుకోకూడదని ఆమె కోరారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యా సంస్థలకు పేరు తెచ్చి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆమె కోరారు. ఈ సదస్సులో న్యాయవాదులు దుంపల నర్సింహమూర్తి, వి.అప్పలనాయుడు, పి.అర్జునరావు, ఎఎస్పై కె.మన్మధరావు, కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నవారిలో ఉన్నారు.




## వన్డేల్లో కివీస్‌పై పాకిస్థాన్ మహిళా జట్టు తొలి విజయం

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** పాకిస్థాన్ మహిళల జట్టు వన్డేల్లో న్యూజిలాండ్‌పై తొలి విజయం సాధించింది. న్యూజిలాండ్ గడ్డపై జరిగిన మూడో వన్డేలో ఉత్కంఠ రేపిన సూపర్ ఓవర్ థ్రిల్లర్‌లో కివీస్‌ను 3 పరుగుల తేడాతో మట్టి కరిపించింది. సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ వికెట్ నష్టపోకుండా 11 పరులు కొట్టింది. అనంతరం న్యూజిలాండ్ 2 వికెట్ల నష్టానికి 8 పరుగులు మాత్రమే చేసింది. దాంతో పాకిస్థాన్ వన్డేల్లో న్యూజిలాండ్‌పై డెవినే చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది.



సూపర్ ఓవర్‌లో తొలుత పాక్ బ్యాటింగ్ చేసి 11 పరుగులు బాదింది. అమేలియా కేర్ వేసిన తొలి బంతికి అలియా బౌండరీ బాదింది. రెండో బాల్‌కు రన్ రాలేదు. మూడు, నాలుగో బంతికి రెండేసి పరుగులు వచ్చాయి. ఐదో బంతికి సింగిల్, ఆరో బంతికి ఫాతిమా సనా రెండు పరుగులు తీసింది. అనంతరం న్యూజిలాండ్ బ్యాటర్ అమేలియా కేర్ సదియా ఇక్బాల్ వేసిన రెండో బంతికే ఔటయ్యింది. ఆ తర్వాత డెవినే ఒకసిక్స్ కొట్టింది. ఆఖరి బంతికి డేవినే ఔట్ కావడంతో న్యూజిలాండ్ 8 పరుగులకే పరిమితమైంది. మొదట ఆడిన న్యూజిలాండ్ 8 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. అమేలియా కేర్ 77 పరుగులు, మడ్డీ గ్రీన్ 65 పరుగులతో అర్ధ శతకాలతో రాణించారు. భారీ ఛేదనలో పాకిస్థాన్ బ్యాటర్లు బిస్మాహ్ మరూఫ్ 68 పరుగులు, అలియా రియాజ్ 44 పరుగులు దంచికొట్టారు. మిగతా బ్యాటర్లు చేతులెత్తేయడంతో పాక్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. స్కోర్లు సమ కావడంతో విజేతను నిర్ణయించేందుకు అంపైర్లు సూపర్ ఓబర్ నిర్వహించారు.




## ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో మళ్లీ నంబర్ 1 స్థానానికి భారత్ జట్టు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ 2023-25 పాయింట్ల పట్టికలో భారత్ జట్టు మళ్లీ నవంబర్ 1 స్థానానికి ఎగబాకింది. ఆస్ట్రేలియాతో జరిగిన పెర్త్ టెస్ట్‌లో పాకిస్థాన్ ఓటమితో రెండో స్థానంలో ఉన్న టీమిండియాకు కలిసొచ్చింది. దీంతో పాయింట్ల పట్టికలో భారత్ మొదటి స్థానానికి చేరుకుంది. ఇక ఆస్ట్రేలియా చేతిలో భారీ ఓటమితో పాకిస్థాన్ రెండో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత్, పాక్ 66.67 శాతం విజయాలతో ఉన్నాయి. 50 శాతం విజయాలతో న్యూజిలాండ్ మూడో స్థానంలో నిలిచింది. స్వదేశంలో న్యూజిలాండ్‌పై చారిత్రాత్మక టెస్ట్ విజయం సాధించిన బంగ్లాదేశ్ నాలుగు, ఆస్ట్రేలియా ఐదు, వెస్టిండీస్ ఆరు స్థానాల్లో పాయింట్ల పట్టికలో కొనసాగుతున్నాయి. వరుసగా రెండు సార్లు వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్ చేరిన టీమిండియా అనూహ్యంగా ఆఖరి మెట్టుప తడబడింది. దాంతో ఈ సారి ఎలాగైనా టెస్ట్ మ్యాచ్‌ను దక్కించుకోవాలనే కసితే భారత్ ఆటగాళ్లు ఉన్నారు. వరల్డ్ టెస్ట్ చాపింయన్ షిప్ 2023-25 సైకిల్‌లో భాగంగా 2024 సంవత్సరంలో భారత్ 16 టెస్ట్‌లు ఆడనుంది. ప్రస్తుతం రోహిత్‌శర్మ నేతృత్వంలోని భారత్ రెండు టెస్టుల సీరిస్ కోసం దక్షిణాఫ్రకాలో పర్యటిస్తోంది. ఈ నెల 26 నుండి ఇరు జట్ల మధ్య టెస్ట్ సమరం షురూ కానుంది. వచ్చే ఏడాది జనవరిలో ఇంగ్లండ్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. నాలుగు టెస్టుల సిరీస్‌లో మొదట టెస్టు 2024 జనవరి 25న హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరగనుంది.

## ఐపీఎల్ మాక్ వేలంలో భారీ ధర పలికిన ఆటగాళ్లు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు (ఐపీఎల్) సంబంధించి జరిగే వేలానికి ముందు నిర్వహించిన మాక్ వేలంలో పలువురు ఆటగాళ్లకు భారీగా ధర పలికింది. వేలానికి ఈ నెల 19వ తేదీన జరిగే వేలానికి ముందు సోమంవారం జియో సినిమా దీన్ని నిర్వహించింది. ఈ వేలంలో భారీధర కొల్లగొట్టిన వారిలో అగ్రస్థానంలో స్టార్క్ ఉండగా,రెండోస్థానంలో కమిన్స్ ఉన్నా డు.




అలాగే ఎవరూ ఊహించని విధంగా శార్దూల్ ఠాకూర్ కూ అధిక ధర పలికింది. ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్‌తో పాటు, ఆ జట్టు సారధి పాట్ కమిన్స్‌లు ఈ మాక్ వేలంలో భారీ ధరను దక్కించుకున్నారు. మిచెల్ స్టార్క్ గతంలో ప్రాతినిధ్యం వహించిన బెంగుళూరుకు చెందిన రాయల్ ఛాలెంజర్స్ అతడిని ఏకంగా 18.5కోట్ల రూపాయలుపెట్టి దక్కించు కుంది. ఇక వన్డే ప్రపంచ కప్‌లో అందరి దృష్టిని ఆకర్షించిన దక్షిణాఫ్రికా స్టార్ పేసర్ రెరాల్డ్ కోయెట్జ్ కూడా 18 కోట్ల రూపాయల మేర ధర పలకగా, ఆసిస్‌కు చెందిన పాట్ కమిన్స్‌ను హైదరాబాద్‌కు చెందిన సన్ రైజర్స్ రూ. 17.50కోట్లు వెచ్చించి సొంతం చేసుకుంది. గత 2సీజన్లలో అటు బ్యాటింగ్ తో పాటు, బౌలింగ్‌లో కూడా విఫలమవుతున్న శార్దూల్ ఠాకూర్ అయితే ఏకంగా రూ.14 కోట్ల చొప్పున ధర దక్కించుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, పార్థీవ్ పటేల్, అనిల్ కుంబ్లేతో పాటు, ఆర్సీబీ మాజీ డైరక్టర్‌ఐక్ హెసెన్, ఇంగ్లండ్ మాజీ సారధి ఇయాన్ మోర్గాన్‌లు ఈ మాక్ వేలంలో పాల్గొన్నారు. హైదరాబాద్ తరపున ఈ వేలంలో పాల్గొన్న మోర్గాన్, కమిన్స్‌కు భారీ ధరకు వెచ్చించగా, గుజరాత్ తరపున పార్థీవ్ పటేల్ కోయెట్జ్ కోసం పోటా పోటీగా వేలం పాడాడు. ఇక తన సుదీర్ఘ కెరీర్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తోనే ఆడిన సురేశ్ రైనా, సీఎస్కే ప్రతినిధిగా వ్యవహరించిన హసరంగ, ట్రావిస్ హెడ్, జోష్ హెజిల్‌వుడ్ వంటి ఆటగాళ్లను దక్కించుకున్నాడు. పంజాబ్ కింగ్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న అనిల్ కుంబ్లే, శార్దూల్ ఠాకూర్‌కు 14 కోట్ల రూపాయల చొప్పున ధర పలకడం విశేషం. లంక యువ పేసర్ దిల్షాన్ మధుశంకను కోల్‌కతా నైట్ రైడర్స్ 10.50 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. అయితే మాక్ వేలంపాటలో అత్యధిక ధర పలికిన ఆటగాళ్లంతా ప్రధానంగా బౌలర్లే కావడం గమనార్హం. దుబాయ్‌లో ఈ నెల 19వ తేదీన జరగనున్న అసలైన వేలంలో కూడా ఈ 10 ఫ్రాంచైజీలు బౌలర్ల మేదే దృష్టి సారించనున్నట్లు సమాచారం.

## నవీన్ ఉల్ హాక్‌కు భారీ షాక్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** గత ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీతో గొడవపడి అతడి అభిమానుల ఆగ్రహానికి గురైన అఫ్గానిస్తాన్ పేసర్ నవీన్ ఉల్ హాక్‌కు భారీ షాక్ తగిలింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా జరిగే ఇంటర్నేషనల్ లీగ్ టీ20 (ఐఎల్‌టీ 20) ఈ అఫ్గానిస్థాన్ పేసర్‌పై 20 నెలల పాటు నిషేధం విధించింది. ఈ లీగ్‌లో షార్జా వారియర్స్ తరపున ఆడుతున్న నవీన్ రెండుతో పాటు, మూడో సీజన్‌కూ దూరమవనున్నాడు. కోహ్లీ అభిమానులతో మ్యాంగో మ్యాన్ అని పిలిపించుకున్న నవీన్ నిషేధానికి కారణం ఏమిటనేది తెలుసుకుంటే ఐఎల్‌టీ 20లో భాగంగా నవీన్ ఉల్ హాక్ షార్జా వారియర్స్ తరపున ఆడుతున్నాడు. అయితే వచ్చే జరుగబోయే రెండో సీజన్ కోసం ఇటీవలే రిటెన్షన్ ప్రక్రియ కూడా మొదలైంది. ముందస్తు ఒప్పందంలో భాగంగా షార్జా టీమ్ నవీన్‌ను రెండో సీజన్‌లో కూడా రిటైన్ చేసుకుంది. ఆ మేరకు అతడికి పేపర్లు పంపినా అగ్రిమెంట్ మీద సంతకం చేయ లేదు. దీనిపై పలు మార్లు అతడిని సంప్రదించినా నవీన్ నుండి ఏ స్పందనా రాకపోవడతో షార్జా జట్టు అఫ్గాన్ పేసర్ నిబంధనలను ఉల్లంఘించాడని ఆరోపిస్తూ ఇంటర్నేషనల్ లీగ్ టీ 20 క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ చేపట్టిన డిసిప్లినరీ కమిటీ నవీన్‌పై ఇంటర్నేషనల్ లీగ్ టీ 20లో 20 నెలల పాటు నిషేధం విధించింది.

## ఐటి రంగంపై ఆర్థికమాంద్యం ఎఫెక్ట్..

**న్యూఢిల్లీ, డిసెంబరు** 18: ఐటి రంగం ఈ యేడా ది తీవ్ర ఒడుదుడుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. గతంలో ఎన్న డూ లేనంతగా ఈ యేడాది వేలాది మంది ఉద్యోగులు కొలువులు కోల్పోయి రోడ్డున పడ్డారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, సేల్స్ ఫోర్స్, ట్విట్టర్ ఇలా ఒకటేమిటి అనేక సంస్థలు ఖర్చు తగ్గింపులో భాగంగా వేలాది మందిని తొలగించాయి. ఇక పింక్‌స్లిప్‌ల బాధ వదిలి పోయిందనుకుంటున్న వేళ ఐటి రంగంలో మరోమారు కుదుపు కనిపిస్తోం ది. ప్రపంచ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో బెంగ ళూరులోని ఐటి సంస్థలు షాకింగ్ నిర్ణ యాలు తీసుకుంటున్నాయి.



ఉద్యోగుల వార్షిక వేతన పెంపు, ఉద్యోగులకు ప్రమో షన్ల నిలిపి వేయాలని నిర్ణ యించాయి. బెంగళూరు కేంద్రంగా పనిచేసే దిగ్గజ ఐటి సంస్థ ఇన్ఫోసిస్ తన ఉద్యోగు లకు ఇచ్చే వార్షిక పెంపును 10శాతం లోపుకే పరిమితం చేసింది. అమెరికా, యూరప్‌లో ప్రధాన కార్యాలయాలు కలిగి బెంగళూరులో సేవలందిస్తున్న గ్లోబల్ ఐటి కంపెనీల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. నిజానికి ఉద్యోగాల తొలగింపులు ఈ యేడాది మొదట్లోనే ప్రారంభమైనప్పటికీ ఆరు నెలల్లో అంతా సమసిపోయి మళ్లీ ఐటి రంగం పట్టాలెక్కుతుందని భావించారు. అయితే పరిస్థితి మళ్లీ మొదటికే రావడం ఆందోళన కలిగిస్తోంది. ఇక కొత్తగా అడుగు పెట్టిన సంస్థలైతే పెంపు మాటనే పక్కనపెట్టే శాయి. సాధారణంగా ఐటి కంపెనీల్లో వార్షిక పెంపు 20శాతం వరకు ఉంటుంది. ప్రమో షన్లు పొందిన వారికి ఇది దాదాపు 50 శాతం వరకు ఉంటుంది. అయితే ఈ సారి ప్రమోషన్లను నిలిపివేశారు. ఇప్పటికే ప్రమో షన్లు పొందిన వారికి కూడా 10 నుంచి 20శాతంలోపే పెంపు ఇస్తున్నట్లు తెలిసింది. అమెరికా ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ఉద్యోగి ఒకరు తెలిపారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే 2007, 2009 నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయని ఐటి నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగుల స్థానాన్ని ఆక్రమిస్తుండడం ఆందోళన కలిగిస్తోందని ప్రముఖ టెక్ కంపెనీ సీనియర్ హెచ్ఆర్ మేనేజర్ ఒకరు తెలిపారు.

## 10% ఉద్యోగులకు ఉడాన్ ఉద్వాసన




ముంబై, డిసెంబరు 18: ఇ-కామర్స్ యూనికార్న్ ఉడాన్ రూ.2,800 కోట్ల మూలధనాన్ని సమీకరించిన తర్వాత తాజాగా 150 మంది ఉద్యోగులను అంటే 10శాతం తొలగించినట్లు తెలిపింది. ఉడాన్ తన సరఫరా గొలుసును బలోపేతం చేయడానికి, తాజా నిధులతో ఇతర సంస్థలతో తమ భాగస్వామ్యాన్ని పెంచడానికి ప్రణాళిక వేసినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు కంపెనీలోని ఎఫ్ఎంసిజి బృందం దేశ వ్యాప్తంగా పనిచేసేదని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కానీ ప్రస్తుతం క్లస్టర్ వారీగా కార్యకలాపాలు నిర్వహించన్నుట్లు కంపెనీ ఒక నివేదికలో తెలిపింది. కొన్ని సంవత్సరాలుగా స్థిరమైన వ్యాపారాన్ని నిర్మించడానికి భారీగా పెట్టుబడులు పెట్టామని, వ్యాపారాన్ని మరింత మెరుగుపరచడానికి, స్థిరంగా వృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. అయితే అందులో భాగం గా కంపెనీ ఇప్పటికే గణనీయమైన పురోగతి సాధించిందని కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. కంపెనీ తాజాగా నవంబర్ లో రూ.990 కోట్ల మేర కన్వర్జబుల్ నోట్లను సేకరిం చిన తర్వాత ఉడాన్10శాతం ఉద్యోగులను తొలగించినట్లు తెలిసింది. కంపెనీ కార్యకలాపాల్లో వస్తున్న మార్పు తో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ యేడాది ఇప్పటి వరకు రూ.2800 కోట్ల మేర నిధులు సమీకరించింది. గతేడాది జూన్ నుంచి నవంబర్ వరకు 500 మంది ఉద్యోగులను తొలగించింది. ఇదిలా ఉండగా, 2025లో ఇనిషి యల్ పబ్లిక్ ఆఫర్‌గా స్టాక్ మార్కెట్లోకి రానున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఉడాన్‌ను 2016లో ముగ్గురు ఐఐటి పూర్వ విద్యార్థులు అమోద్ మాల్వియా, సుజీత్ కుమార్, వైభవ్ గుప్తా స్థాపించారు. వీరు గతంలో ఫ్లిప్‌కార్ట్‌లో పనిచేశారు.


# వాణిజ్యం

## సంపద సృష్టిలో రిలయన్స్ టాప్

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** స్టాక్ మార్కెట్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) హవా కొనసాగుతోంది. గత ఐదేళ్లలో ఈ కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు రూ.9,63,800 కోట్ల సంపద సృష్టించి పెట్టాయి. ఇదే సమయంలో అదానీ గ్రూప్ ప్రధాన కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ టాప్ ఆల్‌రౌండ్ వెల్త్ క్రియేటర్‌గా నిలిచినట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఈ లెక్కన 2018లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ షేరు గత ఐదేళ్ల లో యేటా 78శాతం చొప్పున ఇన్వెస్టర్లకు లాభాలు పంచింది. స్టాక్ మార్కెట్లో కంపెనీల పని తీరు ఆధారంగా ఈ నివేదిక రూపొందించింది. ఇన్వెస్టర్లకు అత్యధికంగా రూ.9,63,800 కోట్ల సంపద సృష్టించడంతో రిలయన్స్ ఇండస్ట్రీస్



వరుసగా ఐదోసారీ ఈ జాబితాలో అత్యధిక సంపద సృష్టికర్తగా నిలిచింది. టిసిఎస్ రూ.6,77,400 కోట్లు, ఐసిఐసిఐ బ్యాంకు రూ.4,15,500 కోట్లు, ఇన్ఫోసిస్ రూ.3,61,800 కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ రూ.2,80,800 కోట్లు వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచాయి. గత ఐదేళ్లలో అత్యంత వేగంగా సంపద సృష్టించిన టాప్ 10 కంపెనీల షేర్లలో రూ.10 లక్షల మదుపు చేస్తే, ఆ పెట్టుబడుల విలువ యేటా 59శాతం వృద్ధితో ఇప్పుడు రూ.కోటికి చేరినట్లు నివేదిక తెలిపింది. కాగా గత ఐదేళ్లలో దేశంలోని టాప్-100 లిస్టెడ్ కంపెనీలు ఇన్వెస్టర్లకు రూ.70.5 లక్షల కోట్ల సంపద సృష్టించి పెట్టాయి. అంతకు ముందు ఐదేళ్లలో సృష్టించిన రూ.92.2 లక్షల కోట్లతో పోలిస్తే ఇది తక్కువే. ఇదే సమయంలో సంపద సృష్టి వేగం కూడా 28శాతం నుంచి 21 శాతానికి పడిపోయింది. అయితే బిఎస్ఇ సెన్సెక్స్ వృద్ధి రేటు 12శాతంతో పోలిస్తే ఇది తొమ్మిది శాతం ఎక్కువని నివేదిక వెల్లడించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.